తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-2-2019 బుధవారం సంపుటి : 25 సంచిక : 6 పేజీలు :16 వెల : 6.50



మంగళవారం కోల్‌కతాలో దీక్ష విరమించిన సందర్భంగా మాట్లాడుతున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ. చిత్రంలో ఏపి సిఎం చంద్రబాబు తదితరులు

దీదీ దీక్ష విరమణ

'సుప్రీం' తీర్పుపై హర్షం వెలిబుచ్చిన మమత

మోడీ గుజరాత్‌కు వెళ్లాల్సిందేనని చురకలు

మమత ఆందోళనకు మద్దతు పలికిన 23 ప్రతిపక్షాలు

దేశంలో ప్రస్తుతం ఎమర్జెన్సీకంటే అధ్వాన్న స్థితి: చంద్రబాబు

కోల్‌కత్తా, ఫిబ్రవరి 5: నగరపోలీస్‌కమిషనర్‌ను అరెస్టుచేసేందుకు 40 మంది సిబిఐ అధికారులను రంగంలోనికి దించిందని కేంద్రప్రభుత్వ తీరును ఎండగడుతూ సత్యాగ్రహం ప్రారంభించిన మమతా బెనర్జీ మంగళవారం తన దీక్షను విరమించారు. ఇది ప్రజాస్వామ్య విజయమని, అత్యున్నతన్యాయస్థానం సైతం తమకు అనుకూలంగా ఉండేవిధంగా ఈరోజు తీర్పుచెప్పిందని, వచ్చే వారం ఇదే విషయమై ఢిల్లీలో పోరాటంచేస్తామని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏజెన్సీలతోపాటు అన్ని సంస్థలను తన గుప్పిట్లో ఉంచుకోవాలని భావిస్తోందని, ప్రధాని మోడీ తన పదవికి వెంటనే రాజీనామాచేసి గుజరాత్‌కు వెళ్లిపోవడం ఖాయమని మమతా అగ్రహావేశాలు వ్యక్తంచేసారు. సిబిఐ అధికారులు నగర కమిషనర్ రాజీవ్‌కుమార్‌నున అదుపులోనికి తీసుకుని ప్రశ్నించేందుకు ఆయన నివాసానికి వచ్చిన సందర్భంగా తీవ్ర దుమారం చోటుచేసుకుంది. మమతా బెనర్జీ అక్కడకుచేరుకుని సిబిఐఅధికారులతో వాగ్వా ≫2



మంగళవారం అసెంబ్లీలో ఓటాన్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి యనమల

రూ.2,26,177.53 కోట్లు కేటాయింపు

- రెవెన్యూ వ్యయం రూ.1.80 కోట్లు
- ఆర్థికలోటు రూ.32,890.68 కోట్లు
- సిఎం యువనేస్తం భృతి రూ.2 వేలకు పెంపు
- రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం
- అన్నదాతా సుఖీభవకు రూ.5వేల కోట్లు
- నీటి పారుదలకు రూ.16,852.27 కోట్లు
- దివ్యాంగులకు రూ.2,133.62 కోట్లు
- సామాజిక పెన్షన్లు రూ.10401.05 కోట్లు
- పసుపు-కుంకుమ కింద రూ.4వేల కోట్లు


అమరావతిలో రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు

వెలగపూడి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త : అమరావతి రాజధాని శిగలో మరోరెండు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు చేరబోతున్నాయి. మా లక్ష్మీగ్రూపు నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థతోపాటు ఐదునక్షత్రాల హోటల్ సైతం నవ్యాంధ్రలో ఏర్పడ ≫2

భారీగా 'ఓటాన్' పద్దు

అమరావతి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర శాసనసభ చివరి ఎన్నికల బడ్జెట్ అనంతరం మరోరెండు మాసాల్లో ముంచుకొస్తున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు సభకు అట్టహాసంగా సమర్పిం చారు. 2019-20ఆర్థిక సంవత్సరంగాను 2,26,177.53 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సమర్పించారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాలను ఆకర్షించేవిధంగా జనరంజకంగా ఇటు సంక్షేమం అటు అభివృద్ధిని కనబరుస్తూ రైతు, మహిళా, యువత, బడుగు, బలహీన వర్గాలు మెచ్చే విధంగా బడ్జెట్‌ను సమర్పించారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతిలో ఈ బడ్జెట్ మూడవ పర్యాయంగా ఆర్థికమంత్రి రామకృష్ణుడు సమర్పించారు. గతవారం రోజులుగా రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులతోపాటు అన్ని శాఖాధికారులు కసరత్తుచేసి ఆర్థిక శాఖమంత్రికి సమర్పించడం ఆయన శాసనసభలో సభకు సమర్పించారు. రాష్ట్ర విభజన అనంతరం 2014-15ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు విభజన హామీల వ్యయాన్ని కేంద్రం రూ.1.16లక్షల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉండగా కేంద్రం కేవలం రూ.52వేల కోట్లు మాత్రమే విడుదల చేసింది. సరిగ్గా 5సంవత్సరాల తర్వాత ఈ బడ్జెట్‌లో అనేక మార్పులు చేర్పులు చేసి అన్ని వర్గాలకు పెద్దపీట వేయ డానికి ఎఫ్ఆర్‌బిఎం(ఫేషియల్ రెస్పాన్సిబిలిటి బడ్జెట్ మేనేజ్‌మెంట్) పరిధిపై కేంద్ర ఆర్థికశాఖ విధించడంతో ఈ బడ్జెట్‌ను సమతుల్యంలో రాష్ట్ర ప్రభుత్వం సిఎం చంద్రబాబు సూచన, ఆదాయ వనరులను సమకూర్చే సామర్థ్య మున్న మేరకే బడ్జెట్‌ను సమర్పించారు. ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా వెనుక ≫2





బడ్జెట్ అకౌంట్లను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

అంతర్గత శాంతి ఒప్పందం

తిరుపతి (ఎస్వీవర్శిటీ), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల పర్వ ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమరం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో రెండు, మూడు నెలల్లో ఎపీలో జరగనున్న 2019 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆర్.పి ఠాగూర్ ఓ గొప్ప ప్రణాళికను రూపొందించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక, తమిళనాడు, ఒడిస్సా, చత్తీష్‌ఘర్, తెలంగాణ డీజీపీలతో మంగళవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో ఐదురాష్ట్రాల అంతర్గత శాంతి ఒప్పందంపై అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డి హాజరు కాలేదు. ఆయన స్థానంలో తెలంగాణ హోం సెక్రటరీ రాజీవ్ త్రివేది హాజరయ్యారు. ఈ భేటీలో ఏపీ డీజీపీ ఆర్.పి ఠాగూర్ ఐదు రాష్ట్రాల డీజీపీలతో సుదీర్ఘం చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

అనంతరం ఆయన నాలుగు రాష్ట్రాల డీజీపీలు, తెలంగాణ రాష్ట్ర హోం సెక్రటరీతో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎపి డీజీపీ ఆర్.పి ఠాగూర్ మాట్లాడుతూ ఏపీలో రెండు, మూడు నెలల్లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, ఒడిస్సా, చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల డీజీపీలతో శాంతి ఒప్పందం మార్గాన్ని ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రం అన్ని విభాగాల్లో అందిపుచ్చుకుంటూ సమన్వయంతో పనిచేయడానికి ఈ భేటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎన్నికల వేళల్లో ఆయా రాష్ట్రాల నుంచి ఎపి రాష్ట్రానికి నక్సల్స్, క్రిమినల్స్, లిక్కర్, నాటుసారా రాకుండా ఉండేందుకు పటిష్టమైన కసరత్తు జరుగుతోందన్నారు. దీనిపై అందరూ ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల భద్రత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్షన్, హెలిక్రాఫ్టర్ పాయింట్స్‌పై ప్రత్యేక దృష్టి ఉంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర,రాష్ట్రాల పోలీస్ బందోబస్తుపై కసరత్తు, పటిష్టబందోబస్తుపై పటిష్ట బందోబస్తు కట్టుదిట్టం చేయనున్నామని చెప్పారు. ఐదు రాష్ట్రాల డీజీపీల సమన్వయంతో ఏపీలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. అయితే ఇప్పటి వరకు ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ భేటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ భేటీ వలన ఐదు రాష్ట్రాల డీజీపీలు, ఉన్నతాధికారులు, ఆయా రాష్ట్రాలతో మంచి సత్సంబంధాలు పూర్తి స్థాయిలో బలపడతాయని చెప్పారు. అంతే కాకుండా ≫2



మంగళవారం తిరుపతిలో జరిగిన సమావేశానికి హాజరైన ఐదు రాష్ట్రాల డిజిపిలు

నక్సల్స్, క్రిమినల్స్, లిక్కర్, నాటుసారాపై ఉక్కుపాదం మోపాలని ఐదు రాష్ట్రాలు నిర్ణయం

సరిహద్దు చెక్‌పోస్టుల్లో భద్రత కట్టుదిట్టం

ఎలక్షన్, హెలికాప్టర్ పాయింట్స్‌పై ప్రత్యేక దృష్టి

కేంద్ర, రాష్ట్రాల పోలీస్ బందోబస్తుపై కసరత్తు

డిజిపిల భేటీలో ఎపి డిజిపి ఆర్.పి ఠాగూర్ కీలక నిర్ణయాలు



రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం మంగళవారం న్యూఢిల్లీలో ధర్నా జరిపిన టిడిపి ఎంపీలు

హోదాకోసం హస్తినలో ధర్నా

కేంద్రాన్ని నిలదీసిన పలువురు టిడిపి ఎంపీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా కల్పించాలంటూ రాష్ట్రానికి చెందిన ఎంపిలు పార్లమెంటు ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ఎంపిలు నినదించారు. ఎంపిలు మాగంటిబాబు, అశోక్గజపతిరావు, మాగంటి మురళీమోహన్, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అవంతిశ్రీనివాస్, జెసి దివాకరరెడ్డి తదితరులు పాల్గొని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేంతవరకూ విశ్రమించేదిలేదని నినాదాలుచేసారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినాదాలుచేసారు. పార్లమెంటుసభ్యులతోపాటు మరికొందరు టిడిపికి చెందిన సీనియర్ నాయకులుసైతం పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిలు కొనకళ్ల నారాయణ, బి.రవీంద్రకుమార్, టిజివెంకటేష్ తదితరులు పాల్గొని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా నిరాకరించడం బిజెపి రాష్ట్రంపై చూపుతున్న కపటప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా సిద్ధించేంతవరకూ విశ్రమించేదిలేదని ఎంపిలు పేర్కొన్నారు.



ఎన్టీపిసి విద్యుత్ కట్

తెలుగు రాష్ట్రాలు సహా దేశంలోని మరికొన్ని ప్రాంతాలకు నిలిపివేత

బకాయిలే కారణం

విద్యుత్ సరఫరాకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో బుధవారం అర్ధరాత్రి నుండి విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపిసి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. ఎన్టీపీసీ నుండి విద్యుత్ కొనుగోలు చేస్తున్నందున అందుకు తెలంగాణ డిస్కంలు 2,152.92 కోట్ల రూపాయలను బకాయిలు పడ్డాయి.

- వివరాలు 'బిజినెస్' పేజీలో

నా భర్త హత్య కుట్రలో శిఖా చౌదరి పాత్ర

నాకు ఎపి పోలీసులపై నమ్మకం లేదు

జయరాం భార్య పద్మశ్రీ

ఈ కేసుపై పునర్విచారణ జరపాలని డిమాండ్



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న పద్మశ్రీ

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రవాస భారతీయుడు చిగురుపాటి జయరాం హత్యలో ఎన్నో చిక్కుముళ్లు పో లీసులకు గజిబిజిగా మారాయి. ఈ కేసులో అడుగంటిన మానవ సంబంధాలు, వివాహేతర సంబంధాలు, డేటింగ్‌లు, లాంగ్ డ్రైవ్‌ల వ్యవహారం పోలీసులతో పాటు పలు కుటుంబాల్లో చిచ్చురేపాయి. తాజాగా ఈకేసులో మరోమలుపు చోటుచేసుకుంది. మృతిచెందిన జయరాంభార్య పద్మశ్రీ తన లాయర్‌తోపాటు తండ్రి పిచ్చయ్య తదితరుతలతో జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదులుచేసింది. తన భర్త హత్యకేసులో శిఖాచౌదరి పాత్రపై పూర్తి దర్యాప్తుచేయాలని కోరారు. అలాగే హత్య హైదరాబాద్‌లో జరిగినందున హైదరాబాద్ పోలీసులే విచారణజరపాలని తమకు ఆంధ్ర పోలీసులపై నమ్మకం లేదని ఆమె వెల్లడించారు. ప్రత్యేకించి శిఖాచౌదరి పాత్రపై పూర్తిదర్యాప్తు జరిపి న్యాయంచేయాలని డిమాండ్‌చేశారు. తనభర్త హత్య తనను చాలా కుంగదీసిందని, తన భర్త హత్యపై తనకు చాలా అనుమానాలున్నాయని ఆమె పేర్కొన్నారు. తనకుమారుడు ఇపుడు తండ్రి లేనివాడయ్యాడని ఆమె వాపోయారు. అంతేకాకుండా శిఖాచౌదరి హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తంచేసారు. హత్య హైదరాబాద్‌లోనే జరిగిందని, తన భర్త హత్యకేసు హైదరాబాద్ పోలీసులే దర్యాప్తుచేయాలని ఆమె డిమాండ్‌చేశారు. ఇదంతా ఒక ఎత్తయితే కోటీశ్వరుడయివుండి, అమెరికాలో సంపన్నవర్గాల్లో ఒకడుగా వున్న జయరాం ఓ చిన్నపాటి నేరగాడి వద్ద 80 లక్షల రూపాయలు అప్పు తీసుకుని, ఈ అప్పు వడ్డీతో కలిపి ఆరు కోట్ల రూపాయలకు చేరుకున్న తరువాత తిరిగి చెల్లించలేక అతని చేతిలోనే హత్యకు గురికావడం విషాదకరంగా చెప్పాలి. మరోవైపు ≫2

ఆర్‌టిసి సమ్మె విరమణ

25% ఫిట్‌మెంట్‌కు ఓకే చెప్పిన మంత్రి

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ఏపిఎస్‌ఆర్‌టిసిలో కార్మికసంఘాలతో మంత్రి అచ్చెన్నాయుడు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో నేటినుండి తలపెట్టిన సమ్మె విరమించుకున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. రవాణా శాఖ మంత్రితో జరిగిన చర్చల్లో ఈయు, కార్మిక పరిషత్‌సహా 9 సంఘాల నేతలు, ఆర్‌టిసి చైర్మన్ వర్ల రామయ్య, ఎండి సురేంద్రబాబు, ఉన్నతాధికారులతో చర్చించారు. కార్మికులకకు తాత్కాలికంగా 25శాతం ఫిట్‌మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించారు. దీనివల్ల సంస్థపై రు.750 కోట్ల అదనపు బారం పడనుంది. భవిష్యత్తులో ఎన్‌జివోలతో సమానంగా ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. ఆర్‌టిసిని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పల్లెవెలుగు వల్ల వచ్చే నష్టాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్దంగా వుందని అన్నారు.

విద్యుత్ శాఖలో అవినీతి అనకొండ

సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డి నివాసాల్లో ఎసిబి సోదాలు

రూ.1.50 కోట్ల ఆస్తులు గుర్తింపు



ప్రభాకర్ రెడ్డి

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: విద్యుత్‌శాఖలో మరో అవినీతి అనకొండ అవినీతి నిరోధకశాఖకు చిక్కింది. నెల్లూరువిద్యుత్ మిలీనియన్ స్టేషన్-2లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నెమళ్లపూడి ప్రభాకర్‌రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయనపై అవినీతి నిరోధకశాఖ నిఘా పెట్టింది. పక్కా ప్రణాళికతో ప్రభాకర్‌రెడ్డి నివాసాలపై మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏకకాలంలో వనంతోపుసెంటర్ సమీపంలోని కొండాయపాళెంలో ఉంటున్న ఆయన నివాసంతోపాటు మరో మూడు చోట్ల సోదాలు చేపట్టారు. అలాగే ప్రభాకర్‌రెడ్డి కార్యా ≫2



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన మొనాకో అధినేత ప్రిన్స్ ఆల్బర్ట్-2

దీదీ దీక్ష విరమణ

≫ దానికి దిగడం, కొందరు సిబిఐ అధికారులను పోలీసులు సమీపంలోని పోలీసు స్టేషన్‌కు తరలించడం వెనువెంటనే వారినిబయటవేయడం, సిబిఐ కూడా ఇదే విషయమై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేయడం చకచకా జరిగిపోయాయి. ఇది తన రాజకీయ లబ్ధికోసం కాదని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి దేశాన్ని నియంతృత్వంనుంచి కాపాడేందుకే చేసానని, తన దీక్ష రాజకీయ రహితమని మమత ప్రకటించారు. కేంద్రం రానురాను ప్రతిపక్ష పాలనలో ఉన్న రాష్ట్రాలను తన చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు సిబిఐ లాంటి సంస్థలను వినియోగిస్తోందని, కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పంజరంలో చిలుకగా మారిందన్న వాదనలు వినిపించారు. ఇక్కడితో ఈ పోరాటం ఆగదని, అన్ని పార్టీల నాయకులతో కలిసి ఢిల్లీలోసైతం పోరాటంచేస్తామని ప్రకటించారు. తన ధర్నా భారతీను పరిరక్షించేందుకేనని, రాజ్యాంగపరిరక్షణ, లౌకికవాద సమాఖ్యతత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతోనే తాను సత్యాగ్రహం నిర్వహించానన్నారు. ధర్నా ప్రారంభించేనాటి నుండి తాను అన్ని రాజకీయపార్టీలనుంచి పూర్తి మద్దతును సాధించానని, ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా మద్దతుపలికారని మమత పేర్కొన్నారు. సేవ్ ఇండియా నినాదంతోనే తాము దీక్షలుచేస్తామని పేర్కొన్నారు. ఇప్పుడు హోంమంత్రిత్వశాఖ కమిషనర్ రాజీవ్‌కుమార్ దీక్షాశిబిరంలో పాల్గొన్నట్లు తప్పుడు సమాచారం ఇస్తోందని, ఆయనపై చర్యలు తీసుకోవాలని హోంమంత్రిత్వశాఖ కోరుతున్నదని ఆమె ఎద్దేవాచేశారు. ఆయన ఎప్పుడు వేదికపైకి రాలేదని, ముఖ్యమంత్రికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్నతస్థాయి పోలీసులకు ఉందని ఆమె గుర్తుచేశారు. రాష్ట్ర దర్యాప్తుసంస్థలనుసైతం వారు గుప్పిట్లో ఉంచుకోవాలనిచూస్తున్నారని అన్నారు. ప్రధాని తక్షణమే రాజీనామాచేసి గుజరాత్‌కు వెళ్లిపోవడం ఖాయమన్నారు. దీక్షాశిబిరానికి మంగళవారం వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మమతతో చర్చలజరిపి దీక్షను విరమించాలనికోరిన విజ్ఞప్తికి మమత సానుకూలంగా స్పందించారు. చంద్రబాబు మాట్లాడుతూ తాను స్వయంగా ఎనిమిది రాజకీయ పార్టీలనాయకులతో మాట్లాడానని ప్రతి ఒక్కరూ మమతాజీ ధర్నాను విరమించాలన్న కోరికను వ్యక్తంచేసారన్నారు. 23 రాజకీయ పార్టీలతరఫున ధర్నాను ఉపసంహరించాలని మమతాజీని కోరుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ప్రజాస్వామ్యపరిరక్షణకు మమతచేసేపోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని వెల్లడించారు. దేశంలో ఇప్పటిపరిస్థితులు కంటే ఎమర్జెన్సీ ఆత్యయికస్థితినాటిరోజులే మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఐపిఎస్ అధికారిని తన గుప్పిట్లో ఉంచుకోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దర్యాప్తుకు మమత వ్యతిరేకం కాదని, వేలాదికోట్ల కుంభకోణంపై దర్యాప్తు జరగాల్సిందేనని, అయితే ఎవ్వరినీ బలిపశువును చేయనీయకూడదని ఆమె పేర్కొన్నారు. దేశంలో కేవలం మోదీ, అమిత్‌షాలు మాత్రమే సచ్ఛీలురుగాను మిగిలినవారంతా అవినీతిపరులే అన్నట్లుగా కేంద్రం ప్రధాని మోదీ వ్యవహరిస్తున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. అలాంటప్పుడు అమిత్‌షా కుమారుడు తన సంపదను ఎలా పెంచుకోగలిగారని అన్నారు. గతంలోకూడా తానుఎప్పుడు ఇలాంటిప్రధానిని చూడలేదని, ఇప్పటికంటే ఆనాటి అత్యవసరపరిస్థితి రోజులే బెటర్‌గా ఉన్నాయని బాబు వెల్లడించారు. బెంగాల్ తన దీక్షను విరమించాలని, టిఎంసి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 42స్థానాలను గెలుస్తుందని పేర్కొన్నారు.

మోదీపై పోరాడితే దర్యాప్తులు: ఆర్‌జెడినేత తేజస్వియాదవ్

కేంద్ర దర్యాప్తుసంస్థ బిజెపిలో ఇటీవలే చేరిన ముకుల్‌రాయ్‌ని ఎందుకు ప్రశ్నించడంలేదని ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. మోదీపై పోరాటం చేస్తున్నవారిపైనే దర్యాప్తులు కొనసాగుతాయని, తన తండ్రి లాలూప్రసాద్‌ను జైలుకు పంపించేందుకు అప్పటి సిబిఐ డైరెక్టర్ ఆలోక్‌వర్మపై మోదీప్రభుత్వం ఒత్తిడితెచ్చిందన్నారు.

ఐపిఎస్ అధికారిపై చర్యలుతీసుకోండి: హోంమంత్రిత్వశాఖ

ఇదిలా ఉండగా హోంమంత్రిత్వశాఖ ఐపిఎస్ అధికారి కోల్‌కత్తా కమిషనర్ రాజీవ్‌కుమార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఐపిఎస్ నిబంధనలను ఉల్లంఘించినందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంగళవారం లేఖరాసింది. రాజీవ్‌కుమార్‌మరికొందరు పోలీస్ అధికారులతో ధర్నాలో కూర్చుని ఉన్నారని, ముఖ్యమంత్రితో పాటే ఆయన ఉన్నారని అన్నారు. ఇదే నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రాథమిక సాక్ష్యాలుగా ఉన్నట్లు తెలుపుతూ వెంటనే చర్యలు తీసుకోవాలనికోరారు.

శాంతి ఒప్పందం

≫ పూర్తి స్థాయిలో ఐదు రాష్ట్రాల పోలీస్ డిపార్ట్‌మెంట్స్‌లో మంచి అనుబంధం ఉంటుందని తెలిపారు. తద్వారా సంబంధాలు మరింత బలపడడంతో ఏపీలో క్రైం రేటును తగ్గించేందుకు ఈ మార్గం ఎంతో ఉపయోగ పడుతుందని, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని కట్టుదిట్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఆయా రాష్ట్రాల పోలీస్ బలగాలతో పాటు కేంద్ర పారా మిలటరీ బలగాల అవసరాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని చెప్పారు. దీంతో పాటు ఈ భేటీ వలన ఆయా రాష్ట్రాల ఇంటిలిజెన్స్ విభాగం మరింత పటిష్టంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

వారం - వర్జ్యం

6-2-2019 బుధవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం,
పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
విదియ పూర్తి
ధనిష్ట ఉ 9.09
వ. సా. 5.15ల 7.03వ
రా. మ. 12.00-1.30
యమ ఉ.7.30-9.00

వార్తాఫలం

మేషం: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమవుతాయి. అన్నింటా ధన లాభం.

వృషభం: విద్యా వైజ్ఞాన రంగాలందు విస్తృత శ్రమ. ఫలితాలు పొందుతారు. ధనప్రాప్తి యోగం.

మిథునం: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

కర్కాటకం: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమౌతాయి. ధనలాభం అన్నింటా పొందుతారు.

సింహం: ధనలాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహ లాభాలు కలుగుతాయి.

కన్య: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమౌతాయి. ధనలాభం అన్నింటా పొందుతారు.

తుల: ఖర్చులు ఎక్కువై, ఆర్థిక ఇబ్బందులకు అవకాశం. ఆలోచనలతో వృత్తి చేయాలి.

వృశ్చిక: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమౌతాయి. ధనలాభం అన్నింటా పొందుతారు.

ధనస్సు: ఖర్చులు బాగా యుండి లాభాలు కన్పించవు. ఆలోచనలతో వృత్తిచేయాలి.

మకరం: మీరు చేపట్టిన కార్యాలు విజయవంతమౌతాయి. ధన లాభాలు పొందుతారు.

కుంభం: ఖర్చులు బాగాయుండి లాభం కన్పించదు. ఆలోచనలతో వృత్తిచేయాలి.

మీనం: ఆధ్యాత్మిక విషయాల్లో చురుకుదనం మంచిదికాదు. మంచి మార్గంపై దృష్టి అవసరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

'ఓటాన్' పద్దు

≫ బడిన అగ్రవర్ణాలవారికి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు వరాలు కురిపించారు.రైతులకు ఆకట్టుకునే విధంగా అన్నదాత సుఖీభవ క్రింద రూ.5వేల కోట్లు,రైతులకు మార్కెట్లో నిధి క్రింద రూ.1,000కోట్లు, వ్యవసాయ మెకనైజేషన్ క్రింద రూ.300.17కోట్లు,లైవ్‌స్టాక్ ఇన్సూరెన్స్ క్రింద రూ.200కోట్లు, ఫాడర్, ఫీడ్ క్రింద రూ.200కోట్లు,ఉద్యానకార్యక్రమాలకు రూ.124కోట్లు,పేదల అభివృద్ధికి రూ.100కోట్లు కేటాయింపులు చేయగా వ్యవసాయం, మార్కెటింగ్, సహకార పరపతి సంస్థలకు రూ.12,732.97కోట్లు, పశుసంవర్ధక డైరీ అభివృద్ధి, మత్స్య అభివృద్ధికి రూ.2,030.87కోట్లు కేటాయింపులు చేశారు.రైతు సంక్షేమంలో భాగంగానే సాగునీరు నిమిత్తం ప్రాజెక్టు నిర్మాణాలు,జలవనరుల అభివృద్ధికి రూ.16,852.27కోట్లు కేటాయించి రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారు.అలాగే గ్రామీణాభివృద్ధి పంచాయితీ రాజ్ శాఖకు రూ.35,182.61కోట్లు కేటాయింపుచేయగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు,రహదార్ల నిర్మాణం,పారిశుద్ధ్యం మెరుగుకు,వీధి దీపాలు ఏర్పాటు స్వచ్ఛమైన నీరు అందించడంతోపాటు గ్రామ స్వరాజ్యం తీసుకురావడానికి బడ్జెట్‌లో పెద్దఎత్తున కేటాయింపులు చేశారు.అలాగే పురపాలక,నగరపాలక సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రూ.7,979.34కోట్లు కేటాయింపులు చేశారు.మైనార్టీలను ఆదుకోవడానికి ఈ బడ్జెట్‌లో రూ.1,308.73కోట్లు కేటాయింపులు చేస్తూ వారికి వివిధ పథకాల క్రింద రుణాలు ఇవ్వడానికి అదనంగా రూ.1,304. 43కోట్లు చంద్రన్న పెండ్లికానుక (దుల్హన్)కింద.100కోట్లు,ముస్లింలకు సంబంధించి మందిరాలు,దర్గాలు పనిచేసే ఇమాంలు,మౌజన్‌లకు రూ.100కోట్లు తదితర పథకాలకు కేటాయింపులు చేశారు.ఇక ఎస్సీ,ఎస్టీ వర్గాలను ఆదుకునేందుకు ఎస్సీయాక్షన్ ప్లాన్ క్రింద రూ.14,367. 34కోట్లు, శాఖాపరంగా రూ.6,861.60కోట్లు, ఇక ఎస్టీల సబ్‌ప్లాన్ క్రింద రూ.5,385.31కోట్లు,ఎస్సీ ఎస్టీలకు చంద్రన్న పెండ్లి కానుక క్రింద రూ.128.21కోట్లు,ఎస్టీలకు చంద్రన్న పెండ్లి కానుకగా గిరిపుత్రులకు రూ.15కోట్లు కేటాయింపులు చేశారు.వెనుకబడిన తరగతులకు వివిధ రకాల సంక్షేమ పథకాలకు రూ.3వేల కోట్లు కార్పొరేషన్లకు,చంద్రన్న బీమా క్రింద రూ.354.02కోట్లు, అలాగే సాధారణ బిసి వెల్ఫేర్ శాఖకు రూ.8,242.64కోట్లు, చంద్రన్న పెండ్లికానుక క్రింద రూ.175కోట్లు, గిరిపుత్రులకు రూ.76.31కోట్లు,ప్రతి పేదవారికి ఎన్టీఆర్ గృహనిర్మాణం క్రింద గృహనిర్మాణానికి రూ.4,079.10కోట్లు బడ్జెట్,ఇండ్ల నిర్మాణాలకు స్థలసేకరణ నిమిత్తం రూ.500కోట్లు వివిధ సౌకర్యాలకు రూ.100కోట్లు కేటాయించారు.అలాగే ఎన్టీఆర్ వృద్ధాప్య,వితంతు పెన్షన్ల క్రింద రూ.10,401.05కోట్లు,దివ్యాంగులకు 2,133.62కోట్లు,అలాగే క్రిస్టియన్ మైనార్టీ సంస్థ బలోపేతానికి రూ.100కోట్లు,బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు రూ.100కోట్లు,వైశ్య కార్పొరేషన్‌కు రూ.50కోట్లు,క్షత్రియ సంక్షేమానికి రూ.50కోట్లు కేటాయింపులు చేశారు.ముఖ్యమంత్రి యువనేస్తం క్రింద భృతి నిమిత్తం రూ.1,000ల నుంచి రూ.2వేలు పెంచారు. యువతను ఆదుకోవడానికి రూ.1,200కోట్లు కేటాయింపు చేశారు.వడ్డీలేని రుణాల క్రింద డ్వాక్రా మహిళలకు రూ.1100కోట్లు కేటాయించారు.ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద అన్ని సంక్షేమాలకు కలిపి రూ.800కోట్లు, అన్నక్యాంటీన్లకు రూ.300కోట్లు కేటాయింపు చేశారు.ముఖ్యంగా విద్యాభివృద్ధికి ప్రాథమిక,సెకండరీ విద్యకు రూ.22,783.37కోట్లు, ఉన్నతవిద్యకు రూ.3,171.63కోట్లు కేటాయింపులు చేశారు.ఆరోగ్యం, విద్య, కుటుంబ సంక్షేమం రూ.10,032.15కోట్లు,కార్మిక ఉపాధి రంగానికి రూ.1,225.75కోట్లు ఐటి ఈసీ రూ.1,006.81కోట్లు, రెవెన్యూకు రూ.5,546.94కోట్లు, పరిశ్రమలు మరియు కామర్స్‌కు రూ.4,114.92 కోట్లు, ఆహారం, పౌరసరఫరాలకు రూ.3,763.42కోట్లు, పర్యావరణం, అటవులకు రూ.491.93కోట్లు,న్యాయశాఖకు రూ.918.81కోట్లు,ప్లానింగ్ రూ.1,403.17కోట్లు,ఆర్థిక శాఖకు రూ.51,841.69కోట్లు,లెజిస్లేచర్ రూ.149కోట్లు,రవాణా,రోడ్లు భవనాల శాఖకు రూ.5382.83కోట్లు,స్త్రీ ..శాఖ, దివ్యాంగులు సీనియర్‌సిటిజన్ల కోసం రూ.3,408.66కోట్లు,స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.458.66కోట్లు,యూత్ మరియు స్పోర్ట్స్ రూ.1,982.74కోట్లు చొప్పున కేటాయింపులు చేశారు.అలాగే అమరావతి అభివృద్ధి నిమిత్తం ల్యాండ్ పూలింగ్ కోసం రూ.226.27కోట్లు ,కోర్ నెట్‌వర్క్ రోడ్ల పనులకు రూ.331.24కోట్లు,రైల్వేలైన్ల నిర్మాణాలకు 50శాతం రాష్ట్రప్రభుత్వం చెల్లించే విధంగా రూ.180కోట్లు,మహాత్మగాంధీ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం క్రింద అదనపు పనులు కల్పించేందుకు రూ.1,000కోట్లు, ఎంఎస్ఎంఈఎస్ అభివృద్ధికి రూ.500కోట్లు చొప్పున కేటాయింపులుచేశారు.ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌పై ప్రసంగం చేసేంతసేపు ప్రతి పథకానికి కేటాయింపులను సభలో చదువుతున్నంతసేపు అధికార టిడిపి, ఎమ్మెల్యేలు,మంత్రులు చప్పట్లతో సభను మారుమ్రోగించారు.మొత్తంమీద ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రజారంజక బడ్జెట్‌గానే కేటాయింపులు చేశారు.



మంగళవారం బడ్జెట్ పత్రాలతో అసెంబ్లీకి వస్తున్న ఆర్థిక మంత్రి యనమల

ప్రాజెక్టులు

≫ నున్నాయి.పెట్టుబడుల ఆకర్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్థలకు భూములు కేటాయించగా,మాలక్ష్మీ గ్రూప్ తనదైన శైలిలో వేగంగా ముందడుగు వేసింది.నిర్ణీత కాలంలోనే ప్రతిష్టాత్మక సంస్థలను ఏర్పాటు చేసేలా యుద్ధ ప్రాతిపదికన కార్యక్రమాలకు పూర్తిచే స్తోంది. ప్రతిష్టాత్మక సంస్థలకు సంబంధించిన భూమి పూజ బుధవారం జరగనుంది. రూ.200కోట్ల అంచనా వ్యయంతో మాలక్ష్మీ డబుల్ ట్రీ బై హిల్టన్ పేరిట ఏడునక్షత్రాల హోటల్ రూపుదిద్దు కోనుందని ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు వై.హరిశ్చంద్ర ప్రసాద్ తెలిపారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో మాలక్ష్మీ డబుల్ ట్రీ అమరావతికే ప్రతిష్టాత్మకంగా అవతరించనుందన్నారు.2వేల మంది ఏకకాలంలో వీక్షించగలిగేలా కన్వెన్షన్ సెంటర్, వరల్డ్‌క్లాస్ స్విమ్మింగ్‌పూల్,సర్వీస్ అపార్టుమెంట్స్ సైతం ఈ నిర్మాణంలో అంతర్భాగంగా ఉంటాయన్నారు.నిజానికి రాష్ట్రాధినేత చంద్రబాబు పలు సంస్థలకు భూములు కేటాయించనప్పటికి వివిధ ఒప్పందాల తదుపరి తాము తొలిగా భూమిపూజకు రాగలగటం ఆనందాన్ని ఇస్తుందని హరిశ్చంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గ్లెండేల్ విద్యాసంస్థల డైరెక్టర్ అంజుమ్ బాబుఖాన్ మాట్లాడుతూ ఇక్కడ కేంబ్రిడ్జ్ సిలబస్‌ను చిన్నారులకు బోధించడం జరుగుతుందని,విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి పరంగాను తాము నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్నామని తెలిపారు.సాధారణ బోర్డింగ్ విధానానికి భిన్నంగా చిన్నారులు తమ తల్లితండ్రులకు దగ్గరగాఉండేలా డే బోర్డింగ్,వీక్ బోర్డింగ్, వంటి సేలను అందుబాటులో ఉంటాయన్నారు. డేబోర్డింగ్‌లో మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తామని,వీక్ బోర్డింగ్ సోమవారం ఉదయం ప్రారంభమై శుక్రవారం సాయంత్రం ముగుస్తుందన్నారు.సీడ్ యాక్సెస్ రోడ్డులో తిరుమల తిరుపతి దేవస్థానముల నేతృత్వంలో నిర్మాణం జరుపుకుంటున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవలయం ఎదురుగా ఫిబ్రవరి ఆరవ తేదిన బుధవారం భూమిపూజ చేపట్టనున్నారని ప్రసాద్ వివరించారు.వెంచర్ల ద్వారా అద్భుత అమరావతి నిర్మాణంలో తాము భాగస్వాములం అవుతున్నందుకు సంతోషంగా ఉందని,తమకు నిరంతర సహకారం అందిస్తు అమరావతి నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు పంచాయితీ రాజ్ శాఖమంత్రి లోకేష్‌కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.సీఎంకు చేదోడు వాదోడుగా వ్యవహరిస్తున మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ శ్రీధర్, ఇతర అధికారుల సేవలు కూడా మరువలేమన్నారు.మరోవైపు సామాజిక బాధ్యతను గుర్తెరిగి మాలక్ష్మీ,గ్లెండెల్ సంస్థలు అమరావతి ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోవాలని నిర్ణయించారు.

అవినీతి అనకొండ

≫ లయాలతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇళ్లల్లో చేపట్టిన సోదాల్లో దాదాపు కోటిన్నర విలువైన ఆస్తులను గుర్తించారు. ఇవికాక ఆయన పేరుమీద ఉన్న నివాసం, ఆత్త,మామల పేరు మీద ఉన్న నివాసాలు, 26 ఎకరాల వ్యవసాయభూమి, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. మరో రెండు బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. ఏసీబీ అధికారులకు దొరికిన విద్యుత్‌శాఖ సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డి రెండు చేతుల సంపాదించడంలో దిట్ట. ఓ పక్క ఉద్యోగాన్ని వెలగపెడుతూ మరో పక్క ఆయన తండలు..రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని చేస్తూ సంపాదనలో మునిగితేలేవాడు. విధి నిర్వహణలో కూడా ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల ప్రభాకర్‌రెడ్డి వెంకటగిరికి బదిలీ అయినప్పటికీ తిరిగి ఆయన తన పలుకుబడితో నెల్లూరుకు వచ్చారు. విధులకు డుమ్మా కొట్టి తన సొంత వ్యాపారాలను చక్కపెట్టుకోవడంలో ఎక్కువ శ్రద్ధ చూపేవారని ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులను సైతం ప్రభాకర్‌రెడ్డి లెక్కచేసేవారు కాదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిఇలావుంట ఎసిబి అధికారులకు దొరికిన ఆయన తాను నిజాయితీపరుడిననిఎవరో ఉద్దేశపూర్వకంగా నాపై ఎసిబిని ఆశ్రయించారని, నిజా నిజాలు త్వరలోనే తేలుతాయని ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

శిఖా చౌదరి పాత్ర

≫ జయరాం హైదరాబాద్‌లో హత్యకు గురైతే ఈ కేసును ఎపిలోని కృష్ణా జిల్లా పోలీసులు ఇక్కడకు బదిలీ చేయక పోవడం చెప్పుకోదగ్గ అంశం. ఇక ఈ కేసులో ముఖ్యమైన విషయం జయరాం హత్య కేసులో తెలంగాణకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు సంబంధాలు వుండడం. ఇదే సమయంలో ఈ కేసులో తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్న జయరాం మేనకోడలు శిఖా చౌదరికి నిందిగామ పోలీసులు విచారణ సమయంలోనే క్లీన్ చిట్ ఇవ్వడంపై హతుడి సతీమణి పద్మశ్రీ తీవ్రంగా విమర్శించారు. తన భర్త హత్య కేసును విచారిస్తున్న ఎపి పోలీసులపై తనకు నమ్మకం లేదని, దీనిపై పునర్విచారించాలని హైదరాబాద్ పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేయడం కొసమెరుపు.

ఈ కేసులో అనుమానితురాలుగా వున్న జయరాం మేనకోడలు శిఖా చౌదరి వ్యవహారం కూడా పోలీసులకు చికాకు కలిగించింది. ఆమె వ్యక్తిగత అంశాలు పోలీసులకు చాలాసేపు అర్థం కాలేదు. జయరాం హత్య కేసులో అసలు నిందితుడు కౌకుంట్ల రాకేష్ రెడ్డి సైతం అనేక మంది మహిళలతో వివాహేతర సంబంధాలు కలిగి వుండడంతో వారిని సైతం పోలీసులు విచారించాల్సి వచ్చింది. నేర చరిత్ర కలిగిన రాకేష్ రెడ్డితో కోటీశ్వరుడైన జయరాం సంబంధం కలిగి వుండడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన రాకేష్ రెడ్డి వల్ల తనకు మేలు జరుగుతుందని జయరాం భావించినప్పటికీ ఆఖరుకు అతని చేతిలోనే హత్యకు గురవడం సంచలనంగా చెప్పాలి. ఇండియాలో అనేక వ్యాపారాలు కలిగివున్న జయరాం ఒక్క ఫోన్ చేస్తే కావాల్సినంత డబ్బు తెప్పించుకునే సామర్థ్యం కలిగివున్నా రాకేష్ రెడ్డి వద్ద అధిక వడ్డీకి 80 లక్షల రూపాయలు అప్పు చేయడం, ఈ అప్పు సకాలంలో చెల్లించక పోవడంతో అదికాస్తా ఆరు కోట్ల రూపాయలకు చేరుకోవడం చివరకు ఈ డబ్బుల కోసం రాకేష్ రెడ్డి ఇంట్లో రెండు రోజుల పాటు బంధీగా వుండడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. రెండురోజులపాటు రాకేష్‌రెడ్డి ఇంట్లో బందీగా వున్న జయరాం తాను ఇబ్బందుల్లో వున్న విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పక పోవడం, ఆఖరుకు పోలీసులకు సైతం సమాచారం ఇవ్వక పోవడం గమనార్హం. ఇంతా చేస్తే జయరాం ఫోన్ చేసిన వ్యక్తులు కేవలం ఆరు లక్షల రూపాయలు మాత్రమే సర్దుబాటు చేయగలిగారు. ఆఖరుకు వారు కూడా జయరాం ప్రమాదంలో వున్న విషయాన్ని గ్రహించి దీనిపై పోలీసులకు సమాచారం అందించలేక పోయారు. జయరాం అనుచరులు ఇలా చేసివుంటే అతను జీవించి వుండే వాడని పోలీసులు అంటున్నారు. తనకు రావాల్సిన డబ్బులు రాకపోవడంతో ఆగ్రహం చెందిన రాకేష్ రెడ్డి, తన వద్ద బందీగా వున్న జయరాంను పిడిగుద్దులతో చంపేశాడు. ఇకజయరాం హత్య హైదరాబాద్‌లో జరగడంతో ఈ కేసును ఇక్కడి పోలీసులే విచారించాల్సి వున్నా నందిగామ పోలీసులు న్యాయ సలహా పేరిట తామే విచారించి నిందితులను అరెస్టు చేశారు. ఈ అంశాన్ని న్యాయ నిపుణులను తప్పుపడుతున్నారు.

రాకేష్ రెడ్డితో పోలీసు అధికారుల సంబంధాలు.

ఇదిలావుండగా జయరాం హత్య కేసులో తెలంగాణకు చెందిన ఎసిపి మల్లారెడ్డి, నగరంలోని నల్లకుంట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లపై ఆరోపణలు రావడం. వీరిని ఉన్నతాధికారులు బదిలీ చేసినా జయరాంను హత్య చేసిన రాకేష్ రెడ్డితో వీరు కొనసాగించిన సంబంధాలు పోలీసు శాఖలో హాట్ టాఫిక్‌గా మారింది. ఇందులో ముఖ్యమైనది ఒక నేరగాడితో పోలీసు అధికారులు సంబంధాలు కొనసాగించడం. గతంలో పలు నేరాలతో సంబంధం వున్న రాకేష్ రెడ్డి కేసులను వీరిద్దరు విచారించినట్లు సమాచారం. ఈ విషయం అలావుంచితే జయరాంను హత్య చేసిన తరువాత రాకేష్ రెడ్డి దీనిపై ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు ఫోన్ చేసినట్లు ఈ కేసును విచారిస్తున్న ఎపిలోని నందిగామ పోలీసులు గుర్తించారు. జయరాంను తాను చంపేశానని, ఇప్పుడు ఏం చేయమంటారని రాకేష్ రెడ్డి ఇద్దరు పోలీసు అధికారులకు చెప్పాడని, ఆనక వారి సూచనల మేరకు జయరాం శవాన్ని తన వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తి సహాయంతో కారులో నందిగామకు తరలించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు నందిగామ పోలీసులు తేల్చారు. ఈ విషయం ఇప్పుడు తెలంగాణ పోలీసు విభాగంలో కలకలం రేపింది. ఓ వ్యక్తిని హత్య చేసినట్లు ఓ నేరగాడు ఫోన్ చేస్తే ఈ విషయాన్ని వెంటనే పైఅధికారులకు లేదా సమీప పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాల్సిన ఇద్దరు పోలీసు అధికారులు దానికి భిన్నంగా నేరగాడికి సహాయం చేయడం వివాదాలకు తావిచ్చింది. హత్య కేసును రోడ్డు ప్రమాదంగా మార్చాలని, నిందితుడికి ఇద్దరు అధికారులు సూచనలు ఇవ్వడం మరో వివాదానికి తావిచ్చేలా వుంది. మామూలుగా అయితే ఇద్దరు పోలీసు అధికారులపైనా కేసు నమోదు చేసి, వారిని అరెస్టు చేయాల్సి వుందని విశ్రాంత పోలీసు అధికారులు చెబుతున్నారు. దీనిపై తెలంగాణ పోలీసుఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో...? చూడాల్సి వుంది.

ఎపి పోలీసులపై నమ్మకం లేదంటున్న జయరాం సతీమణి

కాగా జయరాం సతీమణి పద్మశ్రీ ఎపి పోలీసులపై సంచలన ఆరోపణలు చేయడం మరో మలుపుగా చెప్పాలి. తన భర్త కేసును విచారిస్తున్న ఎపి పోలీసుల పై తనకు నమ్మకం లేదని ఆమె మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తన భర్తను కుటుంబ సభ్యులే హత్య చేశారని, ముఖ్యంగా ఈ కేసులో శిఖాచౌదరిపై ఆమె మండిపడ్డారు. కేసు విచారణలో వుండగానే శిఖా చౌదరికి ఎలా క్లీన్ చిట్ ఇస్తారని జయరాం సతీమణి మండి పడ్డారు. తన భర్త హత్య కేసులో శిఖా చౌదరితో పాటు ఆమె కుటుంబ సభ్యుల పాత్ర వుందని పద్మశ్రీ ఆరోపించారు. జయరాం హత్యను పునర్విచారించాలని పద్మశ్రీ హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త హత్యకేసులో శిఖా చౌదరి హస్తం వుందని ఆమె ఆరోపించారు. దీనిపై నిగ్గు తేల్చాలని ఆమె కోరారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:191 DrawDate on:05/02/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 894651
2nd Prize Rs.7.000/- 77875
3rd Prize Rs.3.500/-
02527 21129 25802 45018 55296
66608 67646 68228 88205 98114
4th Prize Rs.200/-
0089 0863 1674 2563 3494 5376 6328
8242 8424 9437
5th Prize Rs.100/-
0976 1754 2130 3268 5153 5413 6021
6595 7341 8939
6th Prize Rs.50/-
0010 2096 3189 5165 6953 8408 9507
0048 2216 3466 5393 7023 8438 9524
0064 2220 3593 5411 7053 8763 9530
0122 2278 3639 5555 7065 8789 9625
0321 2319 3771 5693 7102 8800 9717
0407 2366 3783 6384 7117 8840 9740
0813 2439 3849 6612 7147 8858 9848
1066 2502 4112 6673 7173 8881 9924
1110 2560 4277 6719 7400 8914 9948
1224 2593 4535 6738 7728 9082 9986
1524 2724 4787 6763 7814 9085
1592 2780 4887 6829 7823 9176
1805 2980 4957 6834 7861 9263
1928 3135 5107 6894 8031 9311
1996 3149 5108 6909 8132 9328

KUIL SERIES
1st Prize Rs.50.000/- 837696
2nd Prize Rs.7.000/- 43806
3rd Prize Rs.3.500/-
09456 31399 35879 36151 51858
63525 72164 90472 91474 95022
4th Prize Rs.200/-
1388 2168 3697 4498 5310 5546 5964
7720 7831 9389
5th Prize Rs.100/-
0315 0766 3516 5172 6848 7376 7719
8331 8478 8617
6th Prize Rs.50/-
0121 1276 2934 4120 5419 7466 8201
0131 1297 2952 4125 5479 7487 8223
0447 1304 2968 4163 5527 7514 8405
0542 1402 2973 4228 5574 7739 8801
0556 1715 3064 4346 5617 7773 8813
0603 1900 3267 4349 5772 7827 8869
0675 2027 3285 4461 6134 7971 9120
0676 2212 3347 4508 6204 8075 9212
0773 2246 3354 4538 6457 8081 9591
0902 2350 3468 4611 6470 8141 9942
1083 2431 3608 4701 6653 8144
1116 2577 3612 4826 6655 8154
1142 2653 3665 4961 7007 8160
1148 2776 3709 5139 7022 8170
1274 2909 4110 5262 7027 8195

ROSA DEER SUPER TUESDAY
Draw No:191 DrawDate on:05/02/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 467119
2nd Prize Rs.7.000/- 43737
3rd Prize Rs.3.500/-
05991 17125 22457 44030 52859
73998 74869 79229 80191 93634
4th Prize Rs.200/-
0069 0200 1865 2270 4576 4790 5700
6599 8689 9860
5th Prize Rs.100/-
0452 4286 4499 6590 7215 7242 7261
8991 9037 9560
6th Prize Rs.50/-
0099 1117 2200 3324 4572 6507 8254
0156 1170 2248 3344 4653 6558 8318
0256 1282 2388 3363 4940 6569 8375
0290 1288 2599 3418 4946 6681 8579
0306 1443 2602 3623 5285 6863 9143
0409 1596 2616 3638 5327 7050 9486
0517 1711 2639 3712 5332 7190 9588
0541 1834 2693 3782 5550 7229 9705
0601 1910 2771 3816 5606 7262 9713
0658 1936 2790 3968 5769 7448 9853
0718 2021 2843 4061 5830 7589
0762 2040 3014 4309 6054 7642
0915 2041 3179 4330 6066 7695
0995 2122 3185 4385 6210 7911
1009 2137 3273 4401 6450 7991

DEER SERIES
1st Prize Rs.50.000/- 364675
2nd Prize Rs.7.000/- 28541
3rd Prize Rs.3.500/-
07535 09469 39151 43578 62486
72299 79462 88069 89580 95210
4th Prize Rs.200/-
0642 2381 2395 2742 3456 5625 5948
7031 8232 9067
5th Prize Rs.100/-
0771 1680 1955 3173 4886 6377 7370
8105 8774 9260
6th Prize Rs.50/-
0033 1877 3227 5137 6509 8073 9275
0299 1893 3372 5273 6579 8177 9331
0301 1904 3536 5455 6615 8181 9338
0342 1982 3850 5515 7409 8236 9400
0403 2133 4024 5638 7444 8238 9461
0414 2257 4224 5680 7491 8363 9696
0569 2345 4231 5696 7567 8388 9731
0950 2360 4270 5828 7577 8394 9803
1058 2482 4421 5848 7594 8582 9910
1186 2583 4483 5856 7701 8607 9953
1225 2594 4517 5900 7755 8615
1243 2619 4745 5915 7929 8719
1408 2694 4756 5962 7962 8791
1764 2953 4791 6219 7979 9099
1768 2979 4835 6379 8008 9264

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:191 DrawDate on:05/02/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 992184
2nd Prize Rs.7.000/- 23808
3rd Prize Rs.3.500/-
13836 21084 24101 35478 35943
64887 72534 77036 91332 96381
4th Prize Rs.200/-
1611 1817 3202 3454 3803 4447 4792
5654 6202 7101
5th Prize Rs.100/-
0389 2735 3121 3299 4137 6195 7241
8045 9448 9599
6th Prize Rs.50/-
0366 1819 3711 4805 6006 7600 9210
0380 1937 3764 4824 6035 7665 9341
0828 2261 3767 4879 6057 7693 9439
0843 2325 3902 4907 6189 7759 9543
0914 2361 3918 5038 6196 7837 9640
1028 2668 4084 5199 6407 7860 9666
1034 2801 4135 5241 6446 8052 9807
1270 2928 4189 5374 6475 8196 9815
1379 3055 4275 5384 6480 8212 9894
1425 3059 4293 5526 6663 8463 9897
1521 3113 4342 5602 6815 8487
1545 3253 4433 5604 6914 8883
1607 3365 4482 5677 7096 8920
1713 3440 4540 5832 7528 9052
1750 3699 4779 5928 7576 9207

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 461252
2nd Prize Rs.7.000/- 07386
3rd Prize Rs.3.500/-
13679 21868 23502 28194 40269
48017 59807 67652 97002 97215
4th Prize Rs.200/-
1318 1355 1481 2669 2842 6708 6870
8186 9245 9535
5th Prize Rs.100/-
0160 0912 3613 4335 5168 5518 5620
5634 6350 7558
6th Prize Rs.50/-
0007 0895 2829 3890 5220 7097 9422
0304 1080 2867 3934 5228 7379 9511
0381 1209 3093 3990 5351 7666 9525
0396 1400 3191 4072 5573 7716 9554
0455 1437 3377 4114 5719 8152 9558
0496 1483 3404 4203 5858 8211 9561
0551 1574 3448 4221 6097 8633 9571
0579 1575 3555 4232 6220 8642 9780
0597 1577 3597 4243 6224 8758 9859
0656 1617 3690 4398 6237 8782 9863
0687 1710 3722 4464 6453 8857
0803 2038 3734 4708 6675 8871
0836 2047 3779 4735 6686 8951
0858 2589 3801 4786 6703 9077
0884 2684 3835 5209 6840 9195

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:191 DrawDate on:05/02/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 324905
2nd Prize Rs.7.000/- 34433
3rd Prize Rs.3.500/-
00060 12344 20870 30576 33813
52039 69212 77098 84125 86638
4th Prize Rs.200/-
1418 1527 1697 2416 4351 4781 4993
5817 7960 9090
5th Prize Rs.100/-
1642 2578 3491 3871 4023 4424 5903
8057 8540 9096
6th Prize Rs.50/-
0125 1559 3276 4770 6513 7930 9078
0242 1616 3520 4868 6674 7959 9374
0286 1753 3609 4963 6705 7986 9465
0427 1756 3646 5216 6739 8000 9478
0456 1775 3682 5267 6900 8029 9590
0458 1815 3717 5324 7026 8042 9629
0930 1999 3780 5414 7047 8202 9691
1088 2064 3957 5781 7170 8297 9708
1160 2518 4219 5786 7332 8385 9851
1219 2567 4296 5882 7382 8432 9972
1364 2803 4362 5902 7721 8597
1398 2892 4414 5966 7779 8663
1456 2922 4578 6208 7865 8888
1470 2940 4661 6408 7892 8992
1489 3142 4754 6420 7903 9056

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 928714
2nd Prize Rs.7.000/- 42193
3rd Prize Rs.3.500/-
16329 18566 47002 56807 67632
84807 85514 91178 91859 93131
4th Prize Rs.200/-
2454 2834 2936 4083 4739 5352 6337
7486 7709 7939
5th Prize Rs.100/-
2005 2179 2415 4172 6343 6990 7556
8975 9169 9749
6th Prize Rs.50/-
0172 1916 3304 4970 7009 8041 9548
0205 2148 3327 5100 7113 8064 9549
0230 2217 3351 5115 7171 8240 9614
0282 2227 3669 5224 7267 8398 9624
0310 2251 3841 5274 7279 8589 9770
0999 2348 3950 5340 7526 8668 9772
1063 2411 4033 5803 7564 8806 9789
1162 2475 4254 5942 7579 8988 9896
1331 2576 4260 5999 7592 9103 9916
1466 2635 4308 6193 7613 9250 9982
1480 2856 4403 6442 7732 9273
1670 3026 4563 6497 7812 9354
1698 3033 4677 6753 7915 9370
1800 3072 4831 6780 7950 9418
1855 3089 4875 6956 8037 9441

SWARNALAXMI CORAL TUESDAY
Draw No:191 DrawDate on:05/02/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 783836
2nd Prize Rs.7.000/- 57239
3rd Prize Rs.3.500/-
01002 07573 15199 16930 48682
61734 72388 86275 87078 87586
4th Prize Rs.200/-
0038 2654 3469 3953 5622 6715 6742
8505 8805 9978
5th Prize Rs.100/-
1460 2990 3029 3482 3936 3983 5368
8094 8925 9380
6th Prize Rs.50/-
0032 1227 2412 4003 5877 7225 9159
0135 1229 2413 4013 5919 7307 9164
0153 1526 2520 4288 6016 7415 9171
0317 1540 2542 4350 6250 7700 9339
0367 1608 2638 4476 6306 7714 9575
0473 1780 2670 4858 6435 7990 9611
0482 1830 3032 4968 6668 8061 9616
0488 1929 3098 5033 6733 8217 9732
0549 1977 3110 5077 6793 8341 9835
0712 2048 3328 5092 6856 8393 9839
0772 2118 3348 5316 6864 8445
0958 2184 3464 5449 6979 8755
1030 2190 3637 5588 6986 8990
1180 2357 3947 5614 6989 9004
1187 2393 3962 5827 7216 9122

● పీఎం కిసాన్‌కు మార్గదర్శకాలు

రైతు కుటుంబమే యూనిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: సన్న, చిన్నకారు రైతులకు తోడ్పాటు నందించేందుకు ఏర్పాటు చేసిన పీఎం కిసాన్ పథకం అమలులో రైతు కుటుంబమే యూనిట్‌గా పరిగణించనున్నట్లు కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకానికి ఆధార్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. రైతులు తమ గుర్తింపు కార్డు కింద ఆధార్ నంబర్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. మార్చి నెలలో ఇచ్చే తొలివిడతలో మాత్రం ఇది ఐచ్ఛికమే నని (ఆప్షనల్) పేర్కొంది. 2019-20 వార్షిక బడ్జెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం కింద రైతులకు 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించింది. తొలివిడత ఈ పథకం కింద లబ్ధిపొందే రైతులు ఆధార్ కార్డుకు బదులుగా డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు ఐడీకార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే సరిపోతుంది.

రెండో విడత నుండి నగదు పొందాలంటే ఆధార్ నంబర్ ఉండాల్సిందే. 2018 డిసెంబర్ 1వ తేదీ నుండి ఈ పథకాన్ని రైతులకు వర్తింప చేయనున్నారు. దీనికి సంబంధించి పలు మార్గదర్శకాలను సూచించింది. 2019 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి ఉన్న భూమి దస్త్రాలనే కేంద్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోనుంది. అర్హులైన రైతుల గుర్తింపునకు సంబంధించి రైతు కుటుంబాన్ని లెక్కలోకి తీసుకుంటారు. ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి 6 వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తారు. నాలుగు నెలలకు ఒకసారి 2 వేల రూపాయలు చొప్పున అందజేస్తారు. 2018 డిసెంబర్ 1వ తేదీ నుండి 2019 మార్చి 31వ తేదీ వరకూ ఉన్న కాలానికి ఒక విడత మొత్తాన్ని మార్చిలోగానే నాటికి 2 వేల రూపాయలను చెల్లిస్తారు. రైతు కుటుంబ యూనిట్‌గా అంటే భర్త, భార్య, ఇద్దరు పిల్లలు (18 ఏళ్లలోపు) వీరందరికీ కలిపి 5 ఎకరాలలోపు సొంత సాగుభూమి ఉండాలి. ఈ పథకానికి లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్రాల్లో ఉండే భూదస్త్రాల నమోదు విధానాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. 2019 ఫిబ్రవరి 1లోగా భూయాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలు ఆన్‌లైన్‌లో నమోదై ఉన్న వారినే అర్హులుగా గుర్తిస్తారు. ఒక రైతు కుటుంబానికి వివిధ గ్రామాలు, రెవెన్యూ గ్రామాల్లో ఉన్న భూములన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. ఫిబ్రవరి తర్వాత కొత్తగా భూమి యాజమాన్య హక్కులు వచ్చే వారికి వచ్చేఏడాదికా ఈ పథకానికి పరిగణనలోకి తీసుకోరు. అప్పటికే పథకం వర్తించే ఖాతాలకు సంబంధించిన భూముల యాజమాన్య హక్కులను వారసులకు బదిలీచేస్తే పథకం ప్రయోజనాన్ని వర్తింపచేస్తారు. కొన్ని రాష్ట్రాల్లో కౌలు రైతులు ఈ పథకం ప్రయోజనాలకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఆయా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న నమూనా కౌలుదారు చట్టాన్ని అనుసరిస్తుండడమే ఇందుకు కారణంగా అధికారవర్గాలు వెల్లడించాయి. మరోవక్క పీఎం కిసాన్‌కు అర్హుల జాబితాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. రైతుకు ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో భూములు ఉన్నట్లు గుర్తిస్తే ఆ భూములన్నింటిని కలిపి పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే పీఎం కిసాన్ పథకం అమలుకు సంబంధించి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఫిర్యాదుల పరిష్కార సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ పథకం అమలుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో నోడల్ యూనిట్లను, కేంద్రం స్థాయిలో పర్యవేక్షణ విభాగాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది.

దక్షిణ మధ్యరైల్వే జిఎంగా గజానన్ మాల్యా



సికింద్రాబాద్ (మెట్టుగూడ) ప్రభాతవార్త: దక్షిణ మధ్యరైల్వే నూతన జనరల్ మేనేజర్‌గా గజానన్ మాల్యా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ జనరల్ మేనేజర్‌గా ఇక్కడ పనిచేసిన కులశ్రేష్ఠ స్థానంలో గజానన్ మాల్యా నూతన జిఎంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఎంఇ) కి చెందిన గజానన్‌మాల్యా 1979 బ్యాచ్‌కి చెందిన స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్‌గా రైల్వేలో తన సర్వీసును ప్రారంభించారు. ఆయన బీహార్‌లోని జమాల్‌పూర్ ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సంస్థ డైరెక్టర్‌గా పని చేశారు. గజానన్ మాల్యా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెటలర్జీలో ఎంఎస్ డిగ్రీని పొందారు. దీనితో పాటు లండన్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ ద్వారా ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా పొందారు. భారతీయ రైల్వేలో వివిధ విభాగాల్లో విశిష్ట సేవలందించిన గజానన్ మాల్యా విశేషమైన అనుభవం గడించారు.

దక్షిణ మధ్యరైల్వేలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా, రాంచీ డివిజన్ డిఆర్‌ఎంగా, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చీఫ్ ప్రాజెక్టు మేనేజర్‌గా, రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్ జనరల్ మేనేజర్‌గా, దక్షిణమధ్య రైల్వేలో లోకో, క్యారేజ్ అండ్ వ్యాగన్ వర్క్‌షాప్ ప్రొడక్షన్ ఇంజనీర్‌గా పని చేయడం పాటు వివిధ విభాగాల్లో విధులను సమర్థవంతంగా పని చేసిన అనుభవజ్ఞులు. భారతీయ రైల్వేలో విభిన్న రంగాల్లో విశిష్ట సేవలందించి అనేక అవార్డులను పొందారు. భారతీయ రైల్వే విభిన్న రంగాల్లో విశిష్ట సేవలందించిన మాల్యాకు అనేక అవార్డులు, బహుమతులు వరించాయి. వడోదరలోని రైల్వే స్టాఫ్ కాలేజ్‌లో ఫౌండేషన్ అండ్ ఇండక్షన్ కోర్సులలో ప్రథమ స్థానంలో డిస్టింక్షన్ సాధించినందుకుగాను ప్రిన్సిపల్స్ మెడల్ అఫ్ మెరిట్ అవార్డు ప్రకటించారు. 1988-91 మధ్య ఐసిఎఫ్‌లో సేలందించినప్పుడు ప్రతిభావంతమైన పనితీరు ప్రదర్శనకు వరుసగా మూడు సంవత్సరాలపాటు నగదు బహుమతులను కూడా అందుకున్నారు.

ఇది ప్రజావిజయం: మమతా బెనర్జీ



- ● పోలీస్ కమిషనర్ విచారణకు హాజరు కావాలని 'సుప్రీం' ఆదేశం
- ● ... అయితే అరెస్ట్ చేయొద్దన్న కోర్టు
- ● 'సుప్రీం' ఆదేశాలపై హర్షం వ్యక్తం చేసిన దీదీ

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కేంద్రం, బెంగాల్ ప్రభుత్వాల మధ్య మొదలైన పంచాయితీ సుప్రీంకోర్టుకు చేరిన సంగతి తెలిసిందే. శారదా, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ కుంభకోణాలకు సంబంధించి కోల్‌కతా పోలీస్ కమీషనర్ రాజీవ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకోవాలన్న సిబిఐని బెంగాల్ పోలీసులు ఆదివారం అడ్డుకున్నారు. కోర్టు అనుమతి లేకుండా సిబిఐ దౌర్జన్యం చేస్తోందని ఆరోపిస్తూ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో సిఎం మమతా బెనర్జీ నిరసన దీక్ష కూడా చేశారు. రాజీవ్‌కుమార్‌ను విచారించేందుకు అనుమతించాలంటూ సిబిఐ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. సిబిఐ ఎదుట కమీషనర్ హాజరు కావాలని సుప్రీం స్పష్టం చేసింది.

కమీషన్ హాజరైతే తప్పేంటని ప్రశ్నించిన సుప్రీం: కోల్‌కతా నగర పోలీస్ కమీషనర్ సిబిఐ విచారణకు హాజరైతే తప్పేంటి అని ప్రశ్నించింది సర్వోన్నత న్యాయస్థానం. శారదా చిట్‌ఫండ్ కుంభకోణంలో ఆధారాలు మాయం చేశారంటూ సుప్రీంకోర్టులో సిబిఐ అఫడవిట్ దాఖలు చేసింది. శారదా కుంభకోణం దర్యాప్తుపై సుప్రీంకోర్టులో మంగళవారం వాడీవేడీగా చర్చ జరిగింది. కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ సహకరించడం లేదని, అంతేగాక సాక్ష్యాలను మరుగున పరచాలని చూస్తున్నారని ఆరోపిస్తూ సిబిఐ సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సిబిఐ తరుపున అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ వాదనలు వినిపించారు. ఈకేసులో కోల్‌కతా పోలీసులు నకిలీ కాల్‌డేటా రికార్డులను సమర్పించారని అటార్నీ జనరల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ తరుపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదిస్తూ, సిబిఐ అధికారులు మంచి పేరు తెచు ్చకునేందుకు ఈ చర్యకు దిగారని ఆరోపించారు. రాజీవ్ కుమార్‌పై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్నఅనంతరం, రాజీవ్ కుమార్ దర్యాప్తుకు సహకరిం చాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లోని సిబిఐ కార్యాలయంలో ఆయన దర్యాప్తు హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఈకేసులో అధికారులు సత్వర చర్యలకు దిగకూడదని రాజీవ్ కుమార్‌ను అరెస్టు చేయకూడదని కోర్టు స్పష్టం చేసింది. మరోవైపు కోర్టుదిక్కరణ పిటిషన్లపై పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరీ, డిజికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 18 లోగా వారి స్పందన తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తరుపరి విచారణను ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది.

ప్రజా విజయమన్న మమతా బెనర్జీ: సుప్రీంకోర్టు ఆదేశాలపై మమతా బెనర్జీ ఘాటుగా స్పందించారు. సుప్రీంకోర్టుకు ధర్యవాదాలు. ఇది ప్రజా విజయం అంటూ వ్యాఖ్యానించారు. సిబిఐ దర్యాప్తును తాము ఎన్నడూ అడ్డుకోలేదన్న దీదీ సిబిఐ వైఖరిని మాత్రమే తప్పుపడుతున్నట్లు చెప్పారు. మోడీ ప్రభుత్వంపైనే మా యుద్ధం తప్ప రాజకీయంచేసే ఉద్దేశం తమకు లేదన్నారు. మోడీ, అవినీతి షా ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరంగా మారారని చెప్పుకొచ్చారు. మోడీ ప్రభుత్వంపైనే తమ యుద్ధమని ఉద్ఘాటించారు. ఈతీర్పుతో దీదీకి గట్టి షాక్ తగిలింది. విజయం మాదే అని ఎన్‌డిఏ పక్షాలు వ్యాఖ్యానిస్తుండగా, దీదీ మాత్రం నైతిక విజయం మాదేనంటూ సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

12వ తేదీ అర్ధరాత్రి వరకు తెల్‌తుంబ్డేను అరెస్టు చేయం : పుణె పోలీసులు

ముంబై, ఫిబ్రవరి 5: భీమా-కోరేగావ్ హింస కేసులో నిందితుడైన రచయిత, హక్కుల కార్యకర్త ఆనంద్ తెల్‌తుంబ్డేను ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి వరకు అరెస్టు చేయబోమని పుణె పోలీసులు మంగళవారం బొంబాయి హైకోర్టుకు తెలియచేసింది. ముందస్తు బెయల్ కోసం తెల్‌తుంబ్డే పెట్టుకున్న పిటిషన్‌ను సింగిల్ బెంచ్ జస్టిస్ ఎన్.డబ్ల్యు సంబ్రే విచారిస్తున్నారు. ఈ కేసును సీనియర్ న్యాయవాది మిహిర్ దేశాయి వాదిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ వరకు తెల్‌తుంబ్డేను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు తాత్కాలిక రక్షణ కల్పించినప్పటికీ ఈనెల 2న వేకువజామున ముంబై విమానాశ్రయంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. తనపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కోరుతూ తెల్‌తుంబ్డే పెట్టుకున్న పిటిషన్‌ను హైకోర్టుకు చెందిన డివిజన్ బెంచ్ తోసిపుచ్చిందని పుణె పోలీసుల తరుపున హాజరైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరుణాకామత్ పాయ్ కోర్టుకు విన్నవించారు. ఆ దృష్ట్యా ఈ పిటిషన్‌కూడా తిరస్కరించాలని ఆమె అన్నారు. ఆమె విజ్ఞప్తి కోర్టు తిరస్కరించింది. ఈ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 9న అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది.

ఎన్ఆర్ఐ జయరాం హత్య ఎఫెక్ట్

రాచకొండ ఎసిపి, హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్‌పై బదలీ వేటు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం హత్య కేసులో ఆరోపణలు ఎదురొ్కంటున్న రాచకొండ పరిధిలో ఇబ్రహీంపట్నం ఎసిపిగా వున్న మల్లారెడ్డితో పాటు నగర పోలీసు విభాగంలో నల్లకుంట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌పై వేటు పడింది. ఇందులో శ్రీనివాస్‌ను ఇప్పటికే బదిలీ చేయగా ఎసిపి మల్లారెడ్డిని మంగళవారం బదిలీ చేశారు. జయరాంను హత్య చేసిన కౌకుంట్ల రాకేష్ రెడ్డితో ఎసిపి మల్లారెడ్డితో పాటు నల్లకుంట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు సంబంధాలు వున్నట్లు ఆరోపణలు రావడం తెలిసిందే.

జయరాంను హత్య చేసిన రాకేష్ రెడ్డి హత్యానంతరం ఈ విషయాన్ని ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి చెప్పి వారి సూచనల మేరకు జయరాం శవాన్ని కృష్ణా జిల్లా నందిగామ వద్దకు తరలించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించడం విదితమే. ఇదే విషయాన్ని ఎపిలోని కృష్ణా జిల్లా ఎస్‌పి సర్వశ్రేష్ట్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. రాకేష్‌రెడ్డి కాల్ డెటాలో వీరిద్దరి నంబర్లు వుండడం, దీనిపై మీడియాతో మాట్లాడిన ఎసిపి మల్లారెడ్డి, రాకేష్ రెడ్డి తనకు ఫోన్ చేసిన మాట వాస్తవమేనని చెప్పడంతో పాటు జయరాంను హత్య చేసిన విషయం మాత్రం తనకు చెప్పలేదని తెలిపారు. దీంతో ఈ వ్యవహారం ముదరక ముందే మొదట అంబర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీని వాస్‌ను సిటీ పోలీసు కంట్రోల్ రూంకు బదిలీచేయగా ఎసిపి మల్లారెడ్డిని అంబర్‌పేట్ లోని సెంట్రల్ పోలీస్ లైన్స్‌కు మంగళవారం ఉదయం బదిలీ చేశారు. జయరాం హత్యలో వీరి ప్రమేయం వుందని తేలితే తదుపరి చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు వెల్లడించారు.

నాలుగు రైల్వే జోన్లకు జిఎంల నియామకం

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : భారతీయ రైల్వేలోని నాలుగు జోన్లకు జనరల్ మేనేజర్‌లను నియమిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ ఆదేశాలు జారీ చేసింది. నార్తన్‌రైల్వే జనరల్ మేనేజర్‌గా గతంలో గుంతకల్లు డీఆర్ఎంగా పనిచేస్తున్న తేజేంద్రపాల్‌సింగ్, దక్షిణమధ్య రైల్వే జనరల్‌మేనేజర్‌గా గజననమాల్యా, నార్త్ వెస్ట్ రైల్వే జీఎంగా రాజేష్ తివారీ, ఈస్ట్‌కోస్ట్ రైల్వే జీఎంగా విద్యాభూషణ్, చెన్నైలోని ఐసీఎఫ్ జనరల్ మేనేజర్‌గా ఆర్.జైన్‌లను నియమించారు. దక్షిణ మధ్య రైల్వే జీఎంగా పనిచేస్తున్న వినోద కుమార్‌యాదవ్ పదోన్నతిపై రైల్వేబోర్డు చైర్మన్‌గా వెళ్లడంతో ఖాళీగా వున్న జీఎం పోస్టును బీహార్‌లోని జమాల్ పూర్‌లో వున్న ఇండియన్ రైలే ఇన్స్‌టూట్‌ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డైరెక్టర్గఆ పనిచేస్తున్న గజానన్ మాల్యాను నియమించిన విషయం విధితమే.

అవకాశమిస్తే ఆప్కో, చేనేతకు మహర్దశ

సిఎంను కలుసుకున్న కర్నాటక వాసి ప్రసాద్ బిదప్ప

విజయవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: తమకు అవకాశమిస్తే మూడేళ్ళల్లోనే ఆప్కో, చేనేత పరిశ్రమకు 400% టర్నోవర్ సాధిస్తామని కర్నాటక వాసి బిదప్ప అసోసియేట్స్ వ్యవస్థాపకుడు ప్రసాద్ బిదప్ప సిఎం చంద్రబాబుకు తెలిపారు. మంగళవారం ఆయన సిఎంను మర్యాద పూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ లక్షల విలువైన అద్భుత చీరలను తయారుచేసే సృజన ఆంధ్రప్రదేశ్‌నేత కార్మికులకు వుందన్నారు. ప్రాంతాలవారీగా చేనేత క్లస్టర్లున్నాయన్నారు. వాటిని ప్రమోట్ చేయాలన్నారు. అంతర్జాతీయంగా ఈ బ్రాండ్లకు పేరు వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్రంలో చేనేత కళాకారులకు వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఏపి చేనేత మాస్టర్ వీవర్స్‌ను ప్రపంచస్థాయికి ప్రమోట్ చేస్తామని ప్రసాద్ బిదప్ప సిఎంకు వివరించారు.

అంతరాష్ట్ర దొంగనోట్ల ముఠా అరెస్ట్

● రూ. 31 లక్షల విలువైన దొంగ నోట్లు స్వాధీనం

మన్సూరాబాద్(హైదరాబాద్), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గుట్టు చప్పుడు కాకుండ దొంగ నోట్లను ముద్రించి చలమణి చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను రాచకొండ ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 12 మంది ముఠా సభ్యులు ఉండగా 10 మందిని పోలీసులు అరెస్ట్ చేయగా ఇద్దరు పరారీలో ఉన్నారు. మంగళవారం ఎల్‌బినగర్ సిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సిపి మహేశ్ భగవత్ వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అదిలాబాద్‌జిల్లా చెన్నూరు మండలం మీరవాడకు చెందిన ఇప్పనపల్లి రాజేష్ ప్రైవేట్ ఉద్యోగి. రాజేష్ గతంలో నకిలీ సర్టిఫికేట్ల తయ్యారు చేస్తున్న కేసులో కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని నెలలుగా రాజేష్ బైరామల్‌గౌడలోని డాక్టర్స్ కాలనీలో నివాసం ఉంటు చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి బాలాజి కాలనీకి చెందిన రోషన్ మహబూబ్‌షేక్, వెస్ట్ గోదవరి ఏలూరు విద్యానగర్‌కు చెందిన బోతపాటి సుఖేస్, తంగిలమోడి కి చెందిన ఇన్‌వాలి దుర్గ ప్రసాద్, విజయనగరంకు చెందిన రాజశేఖర్, సురేష్ నాయుడు, విజవాడకు అరుందల్ పేట్‌కు చెందిన పాలదాసు ధరణ్, రాజమండ్రి లలితనగర్‌కు చెందిన కొప్పుల శ్రీనివాస్‌లు, ఈస్ట్ గోదవరి రావులపాలెం ఓబలంకకు చెందిన ఇన్‌వాలి శ్రీనివాస్ చంద్రశేఖర్‌లు రెండు గ్రూపులుగా విడి పోయి దొంగనోట్ల సరఫరా చేస్తున్నారు. మొదటి గ్రూపు రాజేశ్‌తో కలసి తన నివాసంలో దొంగ నోట్లను ముద్రించి మరో గ్రూపుకు ఇస్తాడు. రాజేష్ కోసం తప్పుడు చిరు నామలతో సిమ్ కార్డులను మీర్‌చౌక్ మండిమైలారంకు చెందిన మహ్మద్ ఇస్మైల్ సరఫర చేస్తుంటాడు. నగర శివార్లలలో పశువుల సంతలను ఎంచుకోని మంచి నోట్ల మధ్య దొంగ నోట్లను సరఫరా చేస్తున్నారు. నగరంలోని ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహ్మద్ బాబ, చంద్రయణగుట్ట హాఫేజ్ భాబనగర్‌కు చెందిన మహ్మద్ షేకిల్‌లు పశువులను కొని అమ్మె వ్యాపారం చేస్తుంటారు. తమ దొంగ నోట్ల సరఫరాకు వీరిద్దరిన వినియోగించుకోని గత కొన్ని నెలలుగా ముఠా సభ్యులు నగరంతో పాటు నగర శివారు ప్రాంతాలను, అమయుకులను ఎంచుకోని దొంగ నోట్లను సరఫరా చేశారు. దొంగ నోట్ల సరఫరపై విశ్వశనియ సమచారం అందుకున్న రాచ కొండ ఎస్ఓటి పోలీసులు బైరామల్‌గూడ డాక్టర్స్ కాలనీ దొంగ నోట్ల ముద్రిస్తున్న కేంద్ర



వివరాలను వెల్లడిస్తున్న సిపి మహేష్ భగవత్

పై దాడి చేసి వారి వద్ద నుంచి 12 లక్షల 28వేలు విలువైన 614 రెండువేల నోట్లు, 18 లక్షల 97 వేల ఐదువందల విలువైన 3795 ఐదువందల నకిలీ నోట్లతో పాటు (ఏపి 03బివి 3068) నెంబరు కారుని, కలర్ ప్రింటర్‌ను, స్కానర్, ప్రిటింగ్ మెటిరియల్, ఆకుపచ్చ పేపర్, కట్టర్, 7 మెబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. రాజేష్, మహబూబ్‌షేక్, సుఖేస్, దుర్గప్రసాద్, బాబ, షకిల్, ధరణి, శ్రీనివాస్, చంద్రశేఖర్, ఇస్మైల్‌లను పోలీసులు ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా రాజశేఖర్, సురేష్‌నాయుడులు పరారీలో ఉన్నారు.

దొంగ నోట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిపి

దొంగ నోట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగ నోట్లు సరఫర చేసేవారు ప్రధానంగా అమాయకులను ఎంచుకోని వాటిని అంటగడుతారని తెలిపారు. దొంగ నోట్లను గుర్తించడం సులభంమని ఓరిజన్ నోట్లు రుద్దితే శబ్దం వస్తుందని దొంగ నోట్లకు శబ్దం రాదని తెలిపారు. అలాగే వైట్ పేపర్ కింద నోటుని పెట్టి దానిపై పెన్సిపల్‌తో రుద్దుతే ఓరిజనల్ నోటుపై ఉన్న అక్షరాలు గాంధీ గోమ్మ ఆర్‌బిఐ అక్షరాలు వైట్ పేపర్‌పై కనిపిస్తాయని అదే దొంగ నోట్లకు కనిపించవని అన్నారు. ఎవ్వరికైన దొంగ నోట్లు వస్తే వాటిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనుమానం ఉంటే స్థానికంగా ఉన బ్యాంక్‌లో సిబ్బందికి చూపిస్తే వెంటనే అది ఓరిజనల్ లేద దొంగ నోట అని చెప్తారని అన్నారు.


తెలంగాణ పట్టుకు జాతీయ అవార్డు

● రాష్ట్రంలో విస్తరిస్తున్న పట్టు పరిశ్రమ

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నాణ్యమైన పట్టు (సిల్క్)ను ఉత్పత్తి చేసే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ అవార్డును సాధించింది. దేశంలో అత్యంత నాణ్యమైన (బై-వోల్టెన్ కకూన్) పట్టు గుడ్లను ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా గుర్తించిన కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రానికి ఈ ఏడాది జాతీయ స్థాయి అవార్డును ప్రకటించింది. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖకు కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ అధికారులు ఒక లేఖ రాశారు. దీనికి సంబంధించి ఈనెల 9వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును రాష్ట్ర వ్యవసాయ, పట్టు పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి సి పార్థసారథి అందుకోనున్నారు. కాగా నాలుగేళ్ల కాలంలో అధిక దిగుబడినిచ్చే బైవోల్టిన్ పట్టు గూళ్లను తెలంగాణ రాష్ట్రం 100 శాతం ఉత్పత్తి చేసింది. రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే పట్టుని పూర్తిస్థాయిలో స్థానికంగా వినియోగించేకునే స్థాయికి తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమశాఖ ఎదిగింది. గద్వాల, పోచంపల్లి, నారాయణ పేట్, కొత్తపేటల్లో పనిచేస్తున్న పట్టు మగ్గంనేత పనివారికి ఈ నాణ్యమైన పట్టును అందచేస్తున్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ఈ పట్టు పరిశ్రమను చేపట్టే రైతులను ప్రోత్సహించేందుకు ఉద్యానవన, పట్టు పరిశ్రమల ఆధ్వర్యంలో పలు చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ఉత్పత్తిదారులకు కిలోకు 75 రూపాయల చొప్పున అదనపు ప్రోత్సహాన్ని అందిస్తోంది. అంతేకాకుండా ఉపాధి హామీ పథకం ద్వారా 20 లక్షల మల్బరీ మొక్కలను నర్సరీల్లో పెంచేందుకు ఏర్పాట్లు చేసింది. దీంతో రైతులు పట్టు పురుగుల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. సంప్రదాయ పంటలతో ఏటా నష్టపోతున్న అన్నదాతలు పట్టు పరిశ్రమవైపు దృష్టి సారించారు. వాణిజ్య పంటలకు పెట్టుబడులు పెరిగిపోవడం, అందుకు అనుగుణంగా పంటలకు మార్కెట్‌లో ధరలు రాని పరిస్థితుల్లో పలువురు రైతులు పట్టు పరిశ్రమపట్ల ఆసక్తి కనపరుస్తున్నారు. పసుపు, చెరకు వంటి పంటలను సాగుచేసి ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులు లాభాలు సాధించే పట్టుపురుగుల పెంపకంవైపు మొగ్గు చూపుతున్నారు. షెడ్డు నిర్మాణానికి సెంటర్ ఫర్ సిల్క్స్ నుండి 35 వేల రూపాయలు, చంద్రికలు, ట్రైలా వంటి పరికరాల కొనుగోలుకు మరో 35 వేల రూపాయలను అందచేస్తున్నాయి. పట్టుసాగులో రైతులకు అధికారులు పలు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. పట్టు సంరక్షణ చర్యలు చేపట్టేందకు ఆర్థికంగా ప్రభుత్వం చేయూతనిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రాయితీలను అందిస్తున్నాయి. పట్టు సాగులో రోగ నిరోదక చర్యలకు రైతులు 5 వేల రూపాయలను చెల్లిస్తే మరో 5 వేల రూపాయలను ప్రభుత్వం కలిపి మొత్తంగా 10 వేల రూపాయలను పట్టుసాగు రైతులకు అందిస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద మల్బరీ సాగు, షెడ్డు నిర్మాణానికి ఎకరానికి 1.50 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయిస్తోంది. మల్బరీ సాగుకు వినియోగించే వేపపిండిని సైతం 50 శాతం సబ్సిడీపై అందించే వీలుంది. ప్రధానంగా ఏ పంటలైనా ఏడాదికి రెండు పంటలను పండిస్తుంటారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలను పండిస్తారు. అతివృష్టి, అనావృష్టి తదితర కారణాలతో పంటలు దెబ్బతింటే ఆ ఏడాదంతా రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆర్థిక నష్టాలను చవి చూడాల్సి వస్తోంది. అయితే పట్టు సాగులో ఆ పరిస్థితి ఎదురయ్యే అవకాశం లేదు. రెండెకరాల భూమిలో సాగు చేసినట్లయితే ప్రతీ 25 రోజులకు ఒక పంట చొప్పున, ఏడాదికి 7 నుండి 8 పంటలను రైతులు తీసే వీలుంది. బెంగుళూరులోని సెంటర్ ఫర్ సిల్క్‌బోర్డ్‌కు పట్టు పురుగుల కోసం ఆర్డర్ పెట్టుకుంటే వారే గుడ్లను సరఫరా చేస్తున్నారు. మల్బరీసాగు చేస్తున్న ఒక్కోరైతు ఎకరానికి సుమారు 150 నుండి 200 కిలోల సిల్క్ నెలరోజుల్లో మార్కెట్‌లో విక్రయించే అవకాశాలు ఉన్నాయి. దీంతో రైతులు పట్టుపరిశ్రమ వైపు మళ్లుతున్నారు.

మొన్న ప్రియాంక.. నేడు రాజవంశం నుంచి ప్రియదర్శిని

లోక్‌సభ ఎన్నికలకు సింధియా కుటుంబం నుంచి అరంగేట్రం



భోపాల్, ఫిబ్రవరి 5: కాంగ్రెస్ రాజకీయాలకు స్టార్ అట్రాక్షన్‌గా ప్రియాంక గాంధీ వాద్రా రావడంతోఆపార్టీలో కేడర్‌కు కొత్త ఉత్సాహం పెరిగింది. అదేరీతిలో ఇపుడు గడచిన కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న క్రియాశీలక నేతల భార్యలుసైతం ఇపుడు కాంగ్రెస్ రాజకీయాల్లోనికి వస్తున్నారు. ప్రియాంకను ఎఐసిసి జాతీయ కార్యదర్శిగా నియమించిన రాహుల్ ఆమెను యూపి ఈస్ట్‌కు బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే.ప్రియాంకతోపాటే కాంగ్రెస్ స్టార్ నాయకుడు జ్యోతిరాదిత్యసింధియాకు సైతం యుపి బాధ్యతలుఅప్పగించారు. అదే రాజకుటుంబానికి చెందిన సింధియా సతీమణి ప్రియదర్శిని సింధియా ఇపుడు కాంగ్రెస్ క్రియాశీలక రాజకీయాల్లోనికి వస్తున్నారు. ప్రియదర్శిని ఇప్పటివరకూ ప్రత్యక్షరాజకీయాల్లోనికి వచ్చిన సందర్భాలు అతి తక్కువగా మాత్రమే ఉన్నాయి. కేవం తన భర్తతరపున లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం మాత్రమే చేసారు. ఎంపి కాంగ్రెస్‌లో ఆమెరాక అనివార్యంగా మారుతుందని, అత్యంత నిరాడంబరంగా ఉండే ప్రియదర్శిని పలువురు నాయకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటారని చెపుతూ కేబినెట్ మంత్రి ప్రదుమ్నసింగ్ తోమర్ సైతం ఆమె రాకను స్వాగతించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రాధాన్యతను మరింత పెంచుతుందని, యుపి కాంగ్రెస్‌కు ప్రియాంకజీ ఎలా కీలకమో ఎంపి రాజకీయాలకు ప్రియదర్శినిజీ కూడా అంతేకీలకమని పేర్కొన్నా రు. యువత, మహిళల్లో ఆమె రాక కొత్త ఉత్తేజాన్ని నింపుతుందని తోమర్ వెల్లడించారు. గుణ శివపురి పార్లమెంటరీ స్థానం సిందియాకు మంచి పట్టుఉన్న స్థానంగా కొనసాగుతోంది. అంతకుముందు ఈ స్థానాన్ని రాజ్‌మాతా విజయ్‌రాజేసింధియా గెలిచారు. అలాగే జ్యోతి రాదిత్య తండ్రి మాధవరావు సింధియా కూడా గెలిచారు. 2002 నుంచి లోక్‌సభ స్థానంనుంచి జ్యోతి రాదిత్యసింధియా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి ప్రియదర్శిని గుణస్థానంనుంచి పోటీచేస్తే తాను గ్వాలియర్ నుంచి పోటీ చేసేందుకు జ్యోతిరాదిత్య సిద్ధం చేసుకుం టున్నారు. మరో కాంగ్రెస్ నాయకుడు యోగేంద్ర లుంబా మాట్లా డుతూ జ్యోతిరాదిత్య యుపిలోని మొత్తం 46 లోక్‌సభ స్థానాలకు కీలక ప్రాతినిధ్యం వహిస్తున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో ఆయన్ను మరోచోటి నుంచి పోటీచేయిస్తే ప్రియదర్శిని మాత్రం గుణ స్థానం నుంచి పోటీ చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందుకు సంబం ధించి ఒకసమావేశం కూడా నిర్వహించి గుణ స్థానంపై అభ్యర్థిగా నింపాలని కోరింది. అయితే సింధియా ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం చేయ లేదు. జ్యోతిరాదిత్య కుమారుడు మహారాయమాన్ ఇప్పటికే బహిరంగసభల్లో తరచూ కనిపిస్తున్నారు. గ్వాలియర్, శివపురి, గుణ ఇతర ప్రాంతాల్లో గత ఏడాదినుంచే విస్తృతంగా పాల్గొంటున్నారు. బరోడాకు చెందిన రాయల్ కుటుంబం గైక్వాడ్‌లో జన్మించారు. కుమార్ సంగ్రామ్‌సింగ్ గైక్వాడ్, ఆషారాజే గైక్వాడ్ కుమార్తెగా ప్రియదర్శిని జ్యోతిరాదిత్యను వివాహమాడారు. నేపాల్ లోని రాణా వంశానికి చెందిన రాజకుటుంబంగా వీరిని పేర్కొంటారు. 2012లో ప్రియదర్శినిని అత్యంత సౌందర్యవనితల్లో ఒకరుగా ఎంపిక చేసింది. జైవిలాస్ మహల్, ఉషాకిరణ్‌ప ఏలస్‌లను పునరుద్ధరణలో కీలకపాత్ర పోషించిన ప్రియదర్శిని చిన్నపిల్లలకు ప్రాజెక్టులు అనేకం రూపకల్పన చేసారు.

● అటార్నీ జనరల్‌కు సుప్రీం చురకలు

ఎన్ఆర్‌సికి ముందు నుంచీ హోంశాఖ అడ్డంకులే!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: జాతీయ పౌరపత్రం గణన కొనసాగింపు మీకు ఎంతమాత్రం ఇష్టం లేనట్లుగా ఉందని, ఇపుడు ఎన్నికల సాకుతో తాత్కాలికంగా నిలిపివేయాలని కోరుతున్నారని, మూడువేల కంపెనీలసాయుధ దళాలుంటే ఎన్ఆర్‌సికి కేవలం 168 కంపెనీలు మాత్రమే అవసరం అవుతాయని, అయినప్పటికీ పెండింగ్‌లో ఉం చాలని కోరుతున్నారని సుప్రీం ధర్మాసనం హోంమంత్రిత్వశాఖకు చురకలు వేసిం ది. ప్రభుత్వం తరపున హాజరైన అటార్నిజనరల్ కెకె వేణుగోపాల్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, సరిహద్దు బందోబస్తుదృష్ట్యా ఎన్ఆర్‌సిని వాయిదా వేయాలని కోరారు. ఈ వాదనపై సుప్రీం చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ అధ్యక్షతన ఉన్న బెంచ్ అటార్ని జనరల్ వాదనను తీవ్రంగా పరిగణించింది. ఎన్ఆర్‌సిని ముందు నుంచీ కొనసాగించేందుకు మీకు సుతరామూ ఇష్టంలేదని, ఏదో ఒక సాకు తో వస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. రంజన్‌గగోయ్‌తోపాటు జస్టిస్ రోహిన్‌టన్ నారిమన్‌లతో కూడిన బెంచ్ హోంమంత్రిత్వశాఖ వాదనను తీవ్రంగా వ్యతిరేకిం చింది. 167 కంబైన్డ్ సాయుధ దళాల కంపెనీలు ప్రస్తుతం ఎన్ఆర్‌సి పనిలో ఉన్నాయని, వీటిని ఇపుడు అస్సాంనుంచి ఉపసంహరించి దేశవ్యాప్తంగా ఎన్నికల విధులకు నియమించాల్సి ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా శాంతిభద్రతలకోసం 2700 కంపెనీల సాయుధ దళాలు అవసరం అవుతాయని వీటికితోడు ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున వాతావరణానికి అనుగుణంగా బందోబస్తు అవసరం అవుతుందని, ఏకకాలంలో ఎన్ఆర్‌సి అటు ఎన్నికల విధులు కష్టం అవుతున్నం దున వాయిదా వేయాలనికోరారు. దీనిపై బెంచ్ తీవ్ర వ్యాఖ్యలుచేస్తూ ముందునుంచి ఎన్ఆర్‌సి సర్వే కొనసాగించడం మీకు సుతరాము ఇష్టం లేనట్లుం దని, అన్ని విధాల సాకులతో వస్తున్నారని, ప్రారంభంనుంచి ఎన్ఆర్‌సిని చెడగొట్టే విధానాన్నే అనుసరిస్తున్నారని చీఫ్‌జస్టిస్ గగోయ్ చురకలు వేసారు. ఎన్ఆర్‌సి కొనసాగించాలనుకుంటే వెయ్యి మార్గాలుంటాయని, ప్రభుత్వానికి ఇపుడు ఒకే మార్గం కనిపిస్తోందని కేంద్ర హోంశాఖ కార్యదర్శిని పిలవమంటారా అని గగోయ్ తీవ్రస్వరంతోప్రశ్నించారు. మీకు 3000 కంపెనీల సాయుధ దళాలున్నాయని, 2700 కంపెనీల దళాలు ఎన్నికలకు అవసరం అయితే ఎన్ఆర్‌సి విదులకు కేవలం 167 కంపెనీల దళాలే అవసరం అవుతాయని, ఇందులో మీకు సమస్య ఏముందని ప్రశ్నించారు. ఈపరిస్థితుల్లో ఎన్ఆర్‌సి కొనసాగింపును నిలిపివేస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని బెంచ్ వ్యాఖ్యానించింది. 2019 జులై 31వ తేదీనాటికి ఎన్ఆర్‌సి పనులు పూర్తి కావాల్సిందేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

వార్త

వయసు మీరిన తర్వాత మనకు అవసరమైన ఆశ్రయాన్ని ఇవ్వగలిగింది విజ్ఞానమే!

-ఛెస్టర్ ఫీల్డ్

ఆర్థిక నేరస్తులపై కార్యాచరణ షురూ!

బ్యాంకులను బురిడీకొట్టించి రుణాలు తీసుకుని ఎగవేస్తున్న బడాబాబులు కొందరైతే, బ్యాంకులు ఇచ్చే స్వల్పకాలిక రుణ గ్యారంటీలసాయంతో వాటిని డొల్లకంపెనీల సాయంతో విత్‌డ్రాచేసి విదేశాలకు ఉడాయిస్తున్న వ్యాపారులు పారిశ్రామికవేత్తల భరతం పట్టేందుకు కేంద్రం ఉడుంపట్టేపడుతుందని చెప్పాలి. ఒకప్పుడు మద్యం ఉత్పత్తిరంగంలో రారాజుగా వెలిగిన యుబి గ్రూప్ అధినేత విజయ్ మాల్యాకేసుతో ఇపుడు పారిశ్రామికవేత్తలకు వణుకుపుడుతున్నదనే చెప్పాలి. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారన్న లక్ష్యంతో బ్యాంకుల్లో పెరిగిపోతున్న నిరర్థక ఆస్తులకు ఒకవిధంగా వీరే కారణమని చెపుతున్న పాలకులు ఇపుడిపుడే కళ్లు తెరిచారనిపిస్తోంది. ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా ముద్రపడిన పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా బ్రిటన్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. వివిధ దేశాలతో ఉన్నద్వైపాక్షిక ఒప్పందాలను అనుసరించి పరారీ ఆర్థికనేరస్తులను అప్పగించే కార్యక్రమం కింద కేంద్ర దర్యాప్తు సంస్థలు ఒకపక్క, దేశ విదేశాంగశాఖ మరోపక్క చేసిన యత్నాలు ఇపుడు ఓ కొలిక్కివచ్చాయి. 9వేల కోట్ల బకాయిలను వసూలు చేసేందుకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని 16 బ్యాంకుల కూటమి బకాయిలు వచ్చేందుకు వీలు కలుగుతున్నదనే చెప్పాలి. ఇప్పటికే డెట్‌రికవరీ ట్రిబ్యునల్, హైకోర్టు,సుప్రీంకోర్టుల్లో మాల్యాపై నడుస్తున్న వ్యాజ్యాలకు తోడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు నమోదుచేసిన మనీలాండరింగ్ అభియోగాల కింద విచారణ మరోపక్క పారిశ్రామికవేత్తను వెంటాడుతున్నాయి. మాల్యాతోపాటే ఇపుడు వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ, ఆయన మేనమామ మెహుల్‌చోక్సీలనుసైతం భారత్‌కు రప్పించేందుకు యత్నాలు ముమ్మరం అయ్యాయి. నీరవ్‌మోడీ ఆచూకీ కోసం రెడ్‌కార్నర్ నోటీసులు జారీచేయించిన ఇడి,సిబిఐ సంస్థలు ఇపుడు మెహుల్ చోక్సీని యాంటిగ్వా నుంచి రప్పించేందుకు యత్నాలు చేస్తున్నాయి. చోక్సీకి ఉన్న ద్వంద్వపౌరసత్వం కారణంగా యాంటిగ్వాలో భారత్ పౌరసత్వాన్ని వదులుకున్న చోక్సీ ఇపుడు యాంటిగ్వా చట్టాలప్రకారం భారత్‌కు అప్పగింత కింద రావాల్సి ఉంటుంది. అయితే యాంటిగ్వా అధికారులు చోక్సీని అప్పగించేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. భారత్‌లో ఇటీవలే అగస్టా వెస్ట్‌ల్యాండ్‌కేసులో వెల్లువెత్తిన 3600 కోట్ల హెలికాప్టర్ల కుంభకోణం కేసుకు సంబంధించి మధ్యవర్తిగా వ్యవహరించిన క్రిస్టియన్ మైఖేల్‌ను సౌదీ దేశం సాయంతో దుబాయి నుంచి భారత్‌కు రప్పించిన సంగతి తెలిసిందే. అదేదారిలో సౌదీ వ్యాపారవేత్త సక్సేనానుసైతం భారత్‌కు రప్పించి కోర్టులో హాజరుపరిచారు. ప్రస్తుతం వీరిని ఇడి,సిబిఐ అధికారులు విచారణచేస్తున్న సంగతి తెలిసిందే. ఇదేకోవలో మరికొన్ని కేసులున్నాయి. రొటొమాక్ పెన్నుల కంపెనీ అధినేత, మద్రాసుకు చెందిన జైన్ అనే ఆభరణాల వ్యాపారి కేసు ఇలా చెప్పుకుంటూ పోతుంటే జాబితా చాంతాడంత పెరుగుతూనే ఉంది. గతంలో ఇలా కుంభకోణాలకు పాల్పడి విదేశాల్లో తలదాచుకుంటున్న నిందితులను ఇప్పటికీ తీసుకుని రాలేకపోయిన మన యంత్రాంగం ఇపుడిపుడే కళ్లుతెరిచింది. ముందుగాచోక్సీ, నీరవ్‌మోడీ, విజయ్‌మాల్యాలను భారత్‌కు రప్పించగలిగితే వారి బకాయిలపరంగా కొంతమేర సత్ఫలితాలు సాధించిన సంగతి తెలిసిందే. ఇక మాల్యా పరంగాచూస్తే ట్విట్టర్ వేదికగా పలు ఆరోపణలు సైతం చేసిన సంగతితెలిసిందే. తాను రుణాలు చెల్లిస్తానంటే ఇపుడు వద్దంటున్నారని సైతం పేర్కొన్నారు. తనను పోస్టర్‌బాయ్‌గా చూసారని, ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారు ఎంతమాత్రం కాదని ఆయన కోర్టుల్లో వాదించారు. విలాసవంతమైన పారిశ్రామికవేత్తగా పేరున్న మాల్యా తనకంటే ఎక్కువ బకాయిలున్న పారిశ్రామికవేత్తలందరూ ఇపుడు చిద్విలాసంగా ఉన్నారని, తనను అధికార ప్రతిపక్ష పార్టీలు టార్గెట్‌గాచేసుకుని వేధిస్తున్నాయని సైతం వెల్లడించారు. ప్రస్తుతం బ్రిటన్ హోంశాఖ కార్యదర్శి నేరస్తుల అప్పగింత ఒప్పందంకింద భారత్‌కు మాల్యాను అప్పగించే ఉత్తర్వులపై సంతకం చేయడంతో ఇపుడు మాల్యాకు అప్పీలు మాత్రమేశరణ్యం అయింది. కేవలం 14 రోజుల వ్యవధిలో అప్పీలు చేసుకోవడం ఆపై వాదనలు వినేందుకు మరికొంత వ్యవధి పట్టే అవకాశం ఉంది. హైకోర్టులో అప్పీలులో మాల్యా విఫలం అయినా మాల్యాకు మరిన్ని అవకాశాలున్నాయని చెపుతున్నారు. సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకునే అవకాశం ఉందని, అదేసానుకూలం అయితే మాల్యాకు మరికొంతకాలం గడువు లభించినట్లవుతుందన్న వాదనలు సైతం లేకపోలేదు. భారత్ న్యాయవాదులు వినిపించే వాదనల ఆధారంగా మాత్రమే ఈ ఆర్థికనేరస్తులకు కళ్లెంవేసేందుకు వీలు కలుగుతుందని చెప్పవచ్చు. ఒక్క మాల్యానే కాదు. దేశంనుంచి ఈ తరహా వెళ్లినవారిలో ఐపిఎల్ మాజీ ఛైర్మన్ లలిత్‌మోడీ కూడా ఒకరు. సుమారు డజను మందికిపైగా ప్రముఖులు ఇపుడు రుణాలు ఎగవేయడం, లేదా దివాలా ప్రక్రియ కింద న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలుచేయడం జరుగుతున్నది. మరికొందరు అయితే ఏకంగా చడీచప్పుడులేకుండా విదేశాలకు పరారయ్యారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకును 13 వేల కోట్లకు ముంచేసిన ఇద్దరు బడా వ్యాపారులు ఇదే తరహాలో విదేశాలకు చెక్కేసారు. వజ్రాలవ్యాపారి నీరవ్‌మోడీ, గీతాంజలి జెమ్స్ అధినేత మెహుల్‌చోక్సీ ఆయన కుటుంబసభ్యులను ఇపుడు భారత్‌కు రప్పించే యత్నాలు భారత్ ముమ్మరంచేసింది. భారత్ ఈదిశగా ముమ్మర కార్యాచరణను అమలుచేయకుంటే భారత్‌లో రుణాలు తీసుకుని ఎగవేసి విదేశాలకు చెక్కేయడం సులువేనన్న వాదన బలంగా పాతుకుపోతుంది. ఫలితంగా అధికారంలోని ప్రభుత్వానికి ప్రపంచదేశాల్లో ఉన్న ప్రతిష్ఠ సైతం మసకబారుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

చట్టాలు అమలు చేసే విభాగాల మధ్య వివాదం తలెత్తడం సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తికి విరుద్ధం.ఇది అరాచకానికి దారితీస్తుంది.



రాజ్‌నాథ్ సింగ్
కేంద్ర హోంశాఖ మంత్రి

న్యాయవ్యవస్థ బలహీనపడే పరిస్థితి వస్తే అది తీవ్ర ప్రజాస్వామ్య సంక్షోభానికి దారితీస్తుంది.



జస్టిస్ జాస్తి చలమేశ్వర్
సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి

ప్రజావాక్కు



దిగజారుతున్న విద్యాప్రమాణాలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో నానాటికీ విద్యాప్రమాణాలు దిగజారుతున్నాయని హైకోర్టు ఆవేదన వ్యక్తం చేయడం సమంజసంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత ఏడాదికేడాది తగ్గిపోతుండడంబాధాకరం.నిర్బంధ విద్యాహక్కు చట్టంకింద 25 శాతం పేదవారికి సీట్లు కేటాయించాల్సిన నిబంధన అమలు కాకపోగా వారికి భారీ మొత్తంలో రుసుములు చెల్లించే విధానం అహేతుకంగా ఉంది. 2018 ఎఎస్ఇఆర్ వార్షిక నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ బడుల నాణ్యతలో తెలంగాణరాష్ట్రం మూడు ర్యాంకులు దిగజారి ప్రస్తుతం 165వస్థానంలో నిల్చింది.రాష్ట్రంలో అత్యవసరంగాభర్తీ చేయాల్సిన ఉపాధ్యాయపోస్టులు 1800 ఉండగా గత నాలుగేళ్లలో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

- సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

యువతకు అవకాశాలు

క్రీడాకారులు ముఖ్యంగా క్రికెట్ ఆడేవాళ్లు తమ ఆటతీరు బాగున్నప్పటికీ ఫిజికల్ ఫిట్‌నెస్‌లో ఫామ్‌లో ఉన్నప్పటికీ యువకులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో రిటైర్ అయి తప్పుకుంటు తమ క్రీడాజీవితానికి స్వస్తి పలుకుతూ ఉంటారు. రాజకీయాలలో మాత్రం ఇలా జరగడం లేదు. 60 సంవత్సరాలు,70సంవత్సరాలు,80సంవత్సరాలుఅంతకన్న ఎక్కువ వయస్సున్న వారు కూడా రాజకీయాలలో ఉంటున్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. వయసులో పెద్దవారు అనుభవం ఉన్నవారు అనేక కారణాలు చెబుతూ వివిధ రాజకీయ పార్టీల వారు ఇటువంటి వారికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఇలా చేయడం సమంజసంకాదు. తమశక్తి సామర్థ్యాలను నిరూపించుకునే అవకాశం యువతకు కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

పథకాల వైఫల్యం

రేపటి పౌరుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల బాధ్యతను మన ప్రభుత్వాలు విస్మరించడం బాధాకరం. ఇటీవలి ప్రపంచ పోషకాహార సంస్థ తాజానివేదిక మాతాశిశు సంరక్షణ, పౌష్టికాహార పంపిణీ, టీకాల పథకం వైఫల్యం వంటి అంశాలలో ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిని ప్రస్ఫుటంగా తెలియచేసింది. ఒక్క 2017 సంవత్సరంలోనే న్యూమోనియా, డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల పాలిటబడి మనదేశంలో రెండున్నర లక్షల అయిదేళ్లలోపు పిల్లలు మరణించారన్న గణాంకాలు ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపిస్తున్నాయి.

-కె.రామకృష్ణ, నల్గొండ

జోరుగా సాగుతున్న కల్తీ

అంతా కల్తీమయం. ఈ జగమంతా కల్తీమయంగా మారింది. పాలు, పండ్లు, నూనె, తేనె, ఉప్పు, పప్పు, సబ్బులు, కారం, పసుపు ఇలా చెప్పుకుంటూపోతే అన్నీ కల్తీ. కల్తీకి కాదేదీ అనర్హం అన్నట్లు మారింది రాష్ట్రవ్యాప్తంగా కల్తీ పరిస్థితి. కల్తీ పదార్థాలు అని తెలిసినా కట్టడి చేయలేని పరిస్థితి. అధికారుల దుస్థితికి నిదర్శన. రాష్ట్రంలో ఆహారతనిఖీ అధికారులు అంటూ ఉన్నారా?అసలు వీరు వస్తువులు అమ్మే దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తున్నారా? అందరిలో మెదిలే ప్రశ్నలు. మార్కెట్లో దొరికే ప్రతీ వస్తువు రెండవ, మూడవ రకం అమ్మడం పరి పాటిగామారింది. ఆఫర్లపేర నకిలీవస్తువులను అంటగడుతున్నారు. కల్తీ నియంత్రణపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

దీదీ దీక్షకు అర్థం ఉందా?

పశ్చిమబెంగాల్‌లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు వివిధరంగుల్ని సంతరించుకుంటున్నాయి. అటు మమతా బెనర్జీకి, ఇటు భారతీయ జనతాపార్టీకి కీలక యుద్ధరంగంగా ఆ రాష్ట్రం తయారై,ప్రస్తుతానికి ప్రతీ సంఘటనలో రాజకీయ లబ్ధి వైరిపక్షాలు తొందరపడుతున్నాయి.నలభై రెండులోక్‌సభ స్థానాలతో,అక్కడి పాలక పక్షంపై ప్రభుత్వ వ్యతిరేక భావనతో, ప్రతిపక్షాల అనైక్యతతో పశ్చిమబెంగాల్ బిజెపికి ఆకర్షణీయంగా కనబడుతోంది.అదృష్టాన్ని పరీక్షించుకునేలా ముందుకి నెడుతోంది. ఇరవై మూడుపార్టీలను కూడగట్టి కోల్‌కతాలో భారీర్యాలీ నిర్వహించిన మమతా రానున్న ఎన్నికలకు మోడీ వ్యతిరేకత కూటమి నాయకురాలిగా నిలిచేభావనలో ఉన్నారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ముందు జాగ్రత్తలు ముఖ్యం

జబ్బువచ్చాక నయం చేసుకునేందుకు డబ్బు ఖర్చు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలు. ఈ నేపథ్యంలో ఉన్నతస్థాయి వైద్యానికి ప్రాధాన్యమిస్తూనే ప్రాథమిక ఆరోగ్యమంత్రాన్ని నిత్యం పఠించాలన్న నీతి ఆయోగ్ నిర్ణయం సముచితంగా ఉంది. ప్రాథమిక వైద్యఆరోగ్య రంగానికి కేటాయింపులు 20 శాతం పెంచాలని, ప్రాథమిక ఆరోగ్యంలో కింది స్థాయిలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాలను మరింత బలోపేతం చేసి వాటిని హెల్త్ వెల్‌నెస్ సెంటర్లుగా తీర్చిదిద్దాలన్న ఆలోచన హర్షణీయం.జీవనశైలివ్యాధుల నియంత్రణకు ప్రాథమిక స్థాయిలోనే అధికప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామస్థాయిలో ఆరోగ్య ప్రమాణాలను నిస్సందేహంగా అభివృద్ధి చేయవచ్చు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఎన్నికలే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

ఏప్రిల్, మే నెలల్లో లోక్‌సభకు ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి పథకాల పెంపు, వాటికి ఘనంగా కేటాయింపులు, పన్నురాయితీలు,ప్రోత్సాహకాలు, మినహాయింపులు బడ్జెట్ నిండా చోటు చేసుకున్నాయి. వీటి కోసం ప్రజలు ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. కాబట్టి ఇది తాత్కాలిక బడ్జెట్ అయినప్పటికీ, వాటన్నింటినీ పేర్కొనాల్సి వచ్చిందని, పన్ను రేట్లను, శ్లాబులతో సహాయ యథాతథంగా కొనసాగిస్తామని మంత్రి పీయూష్ గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టంగా చెప్పారు. ఈ తాత్కాలిక బడ్జెట్‌లో రెవెన్యూ, పెట్టుబడి రాబడుల, గురించి ప్రస్తావించలేదు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సర్వేను కూడా ప్రచురించలేదు!



వి.జయరాముడు

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ 2019-20 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను లోక్‌సభలో 2019 ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ (తాత్కాలిక బడ్జెట్) అయినప్పటికీ, ఇది పూర్తిస్థాయి బడ్జెట్‌ను తలపిస్తున్నది. వార్షిక వ్యయాన్ని రూ. 27,84,200 కోట్లుగా అంచనా వేశారు. అందులో రెవెన్యూ వ్యయం రూ. 24,47,908 కోట్లు కాగా, పెట్టుబడి వ్యయం రూ. 3,36,292 కోట్లుగా పేర్కొన్నారు. దేశ రక్షణ శాఖకు రూ. 3,00,000 కోట్లు కేటాయించారు. కేంద్ర ప్రతిపాదిత పథకాలకు (సిఎస్ఎస్) రూ. 3,27,679 కోట్లు, జాతీయ విద్యాకమిషన్‌కు రూ. 38,572 కోట్లు, సమగ్రపిల్లల అభివృద్ధి పథకానికి (ఐసిడిఎస్) రూ. 27,584 కోట్లు కేటాయించారు. అలాగే ఎస్సీల అభివృద్ధి పథకాలకు రూ. 76,801 కోట్లు, ఎస్టీల అభివృద్ధి పథకాలకు రూ. 50,086 కోట్లు కేటాయించారు. రైల్వేల పెట్టుబడి వ్యయం రూ. 1,58,658 కోట్లుగా పేర్కొంటూనే,అందుకు రూ.64,587 కోట్లను బడ్జెట్ మద్దతుగా ప్రకటించారు.2019 ఏప్రిల్, మే నెలల్లో లోక్‌సభకు ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి పథకాల పెంపు, వాటికి ఘనంగా కేటాయింపులు, పన్నురాయితీలు,ప్రోత్సాహకాలు, మినహాయింపులు బడ్జెట్ నిండా చోటు చేసుకున్నాయి. వీటి కోసం ప్రజలు ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. కాబట్టి ఇది తాత్కాలిక బడ్జెట్ అయినప్పటికీ, వాటన్నింటినీ పేర్కొనాల్సి వచ్చిందని, పన్ను రేట్లను, శ్లాబులతో సహాయ యథాతథంగా కొనసాగిస్తామని మంత్రి పీయూష్ గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టంగా చెప్పారు. ఈ తాత్కాలిక బడ్జెట్‌లో రెవెన్యూ, పెట్టుబడి రాబడుల, గురించి ప్రస్తావించలేదు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సర్వేను కూడా ప్రచురించలేదు!

బడ్జెట్‌లో ప్రధాన మంత్రి కిసాన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ప్రకారం ఐదు ఎకరాలలోపు వ్యవసాయ భూమిని కలిగి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ. 6000 నగదును నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమచేయడం జరుగుతుంది. అయితే రూ. 6000లకు మూడు వాయిదాలలో వాయిదాకు రూ. 2000 చొప్పున జమచేస్తారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2018 డిసెంబరు ఒకటి నుండి అమలులోకి వస్తుంది. అంటే 2019 మార్చి 31లోపల లబ్ధిదారులకు వారి ఖాతాల్లో మొదటి వాయిదా డబ్బును జమచేస్తారు. ఈ పథకం కింద కేంద్రం 12 కోట్ల మంది సన్నకారు, చిన్నకారు రైతులను గుర్తించింది. ఈ పథకం అమలుకుగాను బడ్జెట్‌లో రూ. 75వేల కోట్ల ఖర్చును ప్రతిపాదించారు. ఇది మంచి పథకమే కాని సంవత్సరానికి కేవలం రూ. 6000లను మాత్రమే పేద రైతు ఖాతాకు జమచేయడం చాలా తక్కువ మొత్తం. అందులో ఈ తక్కువ మొత్తాన్ని మూడు వాయిదాలలో చెల్లిస్తామని చెప్పడం, రైతు సహాయం కిందికి రాదు. వ్యవసాయ ఇన్‌పుట్స్‌ల ధరలు, ఇతర పనిముట్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఏటా రూ. 6000 చొప్పున మూడు వాయిదాలలో చెల్లిస్తామని చెప్పడం పెట్టుబడి సహాయం కిందికి రానేరాదు. కనుక ఈ సహాయాన్ని ఏటా రూ. 10వేలకు పెంచి, ఆ మొత్తాన్ని రెండు వాయిదాలలో వాయిదాకు రూ. 5000 చొప్పున రైతు బ్యాంక్ ఖాతాలో వేయాలి. మొదటి వాయిదా డబ్బును జూన్ నెలలో, రెండవ వాయిదా డబ్బును నవంబర్ నెలలో చెల్లించాలి. ఈ పెంపువల్ల కేంద్రానికి అదనంగా రూ. 50వేల కోట్లు ఖర్చు కాగలవని అంచనా. ఈ ప్రతిపాదనను అంగీకరించి, అమలుచేస్తే కేంద్రానికి మొత్తం వార్షిక ఖర్చు రూ. 1,125,000 కోట్లు. అనవసర పథకాలకు కేటాయించిన నిధులను, ఇటు మళ్లించవచ్చును. దేశానికి అన్నం పెడుతున్నఅన్నదాత కోసం ఎంత ఖర్చు చేసినా తక్కువే అవుతుంది సుమా!

వ్యక్తిగత ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచారు. అంటే మినహాయింపును రెట్టింపు చేశారు. అయితే పెన్షనర్లకు ప్రస్తుతమున్న పన్నుమినహాయింపు పరిమితిని రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షలకు పెంచలేదు. అంటే రెట్టింపు చేయలేదు. వారికి కూడా రూ. 5 లక్షలకే కుదించారు. ఆదాయంపన్నుమినహాయింపు పరిమితిని రెట్టింపు చేయడం వల్ల దేశంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఇతర మధ్యతరగతి ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేగాక, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఈ సంవత్సరం నుండి ఇస్తున్న స్టాండర్డ్ డిడక్షన్ రూ. 40వేలను రూ. 50వేలకు పెంచారు. పై రెండు రాయితీల మూలంగా దేశంలో మూడు కోట్ల మంది లబ్ధిపొందుతారని అంచనా. అలాగే ఉద్యోగుల రిటైర్‌మెంట్, గ్రాట్యూటీ సీలింగ్‌ను రూ.10లక్షల నుండి రూ. 20లక్షలకు పెంచడం హర్షణీయం. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగి 10 శాతం కాంట్రిబ్యూషన్‌కు తోడుగా, ప్రభుత్వం ఇస్తున్న 10 శాతం కాంట్రిబ్యూషన్‌ను 10 శాతం నుండి 14 శాతానికి పెంచారు. ఈ కొత్త కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం దేశంలోని ఉద్యోగులందరికి పెనుశాపంగా మారింది. కనుక దీనిని తక్షణం రద్దు చేసి పాతపెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలి. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చే ఇలాంటి విధానాలకు దోపిడీ పాలకులు స్వస్తి చెప్పాలి. పైన పేర్కొన్న రెండు పన్నురాయితీల మూలంగా మొత్తం లబ్ధి రూ. 23,200 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది. అలాగే ఇంటి అద్దెపై పన్ను మినహాయింపు పరిమితిని రూ. 1,80,000 నుండి రూ. 2,40,000లకు పెంచారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు ఈ బడ్జెట్‌లో రూ. 60వేల కోట్లు కేటాయించామని మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. కాని ఇది ఒక అనుత్పాదక (ఉత్పత్తిరహిత) పథకంగా కనపడుతున్నది. దీనిమూలంగా ఎవ్వరికీ ఆస్తులు సమకూరడం లేదు. అయితే ఈ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే ఉపయుక్తంగా ఉండగలదు. ప్రభుత్వం ఈ సూచనపై ఆలోచించి తక్షణంనిర్ణయం చేయాలి. ఆహార సబ్సిడీకి రూ. 1,70,000 కోట్లు కేటాయించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గత ఐదు సంవత్సరాలలో పేదలకు రూ. 1.53 కోట్ల ఇళ్లను నిర్మించామని బడ్జెట్‌లో గొప్పగా చెప్పుకున్నారు. కాని అవి నివాసయోగ్యంగా లేవు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించినట్లుగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించాలి. రైతుల పేరుతో పంట రుణాలను ప్రతి ఏటా రూ. 10 లక్షల కోట్లను భూస్వాములు, రాజకీయనాయకులు, దళారులు పొందుతూ నగరాలలో, పట్టణాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలను చేసుకుంటున్నారు. కొందరు గ్రామాలలో ఆ డబ్బుతో రైతులకు, ఇతర పేదలకు వడ్డీకి రుణాలను ఇస్తున్నారు. రైతులు వాటిని చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2004 నుండి 2019 వరకు జాతీయ బ్యాంకుల నుండిప్రభుత్వం దాదాపు రూ. 80 లక్షల కోట్లను పంటరుణాలుగా మంజూరు చేయించింది. ఇది నిలువు దోపిడీ. పైగా రుణమాఫీలు. ఒక్క 2018-19 సంవత్సరంలోనే పంట రుణాలను రూ. 11,68 లక్షల కోట్లకు పెంచామని బడ్జెట్ ప్రసంగంలో గొప్పగా చెప్పుకున్నారు. ఇవి నేరపూరితమైన దేశద్రోహ చర్యలు. వీటికి స్వస్తి చెప్పాలి. ఇలాంటి చర్యలు సమాజంలో మనుషుల మధ్య ఆర్థిక, అసమానతలు పెరగడానికి దారితీస్తున్నాయి. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు ప్రతి యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. అయితే హామీలు నీటి మూటలుగానే ఉండిపోయాయి. నేషనల్ శాంపుల్ సర్వేసంస్థ (ఎన్ఎస్ఎస్ఒ) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగ రేటు మామూలు గణన పద్ధతి ప్రకారం అయితే అది 45 సంవత్సరాల కింద ఉన్నస్థాయి 6.1 శాతానికి పడిపోయిందని పేర్కొంది. అయితే ఈ సంస్థ నివేదికను ప్రభుత్వంప్రకటించలేదు. కాని వారాంతపు స్టేటస్ పద్ధతి ప్రకారం నిరుద్యోగ రేటు 2017- 18లో 8.9 శాతంగా నమోదైందని ఆ సంస్థ వెల్లడించింది.గడచిన సంవత్సరాలలో దేశంలోకి రూ. 16.80 లక్షలకోట్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. అధికార మార్పిడి జరిగి 72 సంవత్సరాలు కావస్తున్నా పాలకులు నిరుద్యోగ సమస్యను ఏమాత్రం పరిష్కరించలేకపోయారు. అయితే ఇక్కడ ఒక వాస్తవాన్ని గమనించాలి. అదేమంటే భూస్వామ్య, పెట్టుబడిదారీ బూర్జువా దోపిడీ వ్యవస్థలో నిరుద్యోగ సమస్య అనివార్యంగా ఉంటుంది. ఎందుకంటే ఉత్పత్తి సాధనాలు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉంటాయి. యజమానులు తక్కువ మందితో ఎక్కువ శ్రమ చేయిస్తారు. అంతేకాక, ఉత్పత్తి సమాజపరం కాలేదు. కాబట్టి ఉత్పత్తి శక్తులు అభివృద్ధికావు. కనుక నిరుద్యోగం తాండవిస్తున్నది. ఇటువంటి సమాజాన్ని విప్లవం ద్వారా మార్చడమే నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం. జబ్బు తీవ్రతను బట్టి వైద్యం ఉండాలి సుమా! అయితే దేశ ఆర్థిక దుస్థితికి ఈ బడ్జెట్ అద్దంపడుతున్నది. ●

(రచయిత: ప్రభుత్వ ఉపకార్యదర్శి (రిటైర్డ్)

డిజిటైజేషన్‌తోనే సంపూర్ణ స్వరాజ్యం



పుల్లయ్య దూదేకుల

గ్రామీణ భారతాన్ని డిజిటల్ పుంతలు తొక్కించేందుకు కేంద్ర ప్రభుత్వం తన తుది బడ్జెట్‌లో గట్టి ప్రయత్నమే మొదలుపెట్టింది. భారత్ డిజిటల్ పథకం కింద అనుసంధానించే 2.5 లక్షల గ్రామపంచాయతీలో కనీసం లక్ష గ్రామాలను డిజిటల్ గ్రామాలుగా తీర్చిదిద్దామని ఆర్థికశాఖ మంత్రి తెలియచేశారు. ప్రస్తుతం డిజిటల్ యుగం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ డిజిటల్ సాంకేతిక నైపుణ్యంతో సంపూర్ణంగా పరిణామం చెందింది. ఈ నైపుణ్యం నేడు వ్యాపార, ప్రభుత్వ నిర్వహణ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించడంలో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్నది. మానవ అభివృద్ధిని సూచించడానికి గతంలో ఎన్నో ప్రమాణాలు,కొలమానాలు ఉన్న ఇన్ఫర్మేషన అండ్ కమ్యూనికేషన్‌లో సౌలభ్యం పెరిగిపోయాక అభివృద్ధి అంతా డిజిటల్ ఫార్మెట్లోకి మారిపోయింది. డిజిటల్ యుగంలోకి అడుగు పెట్టాక ప్రభుత్వాలకు, ప్రజలకు కనెక్టివిటీ పెరిగిపోయింది. కాబట్టి భారతదేశ గ్రామీణ అభివృద్ధిలో డిజిటల్ టెక్నాలజీ పాత్ర గణనీయమైందిగా పేర్కొనాలి. 2015లో డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పనిలోవేగం, పారదర్శకంగా, ప్రజాభాగస్వామ్యం పెంపు, నైపుణ్యంతో కూడిన సేవలు అందచేసి ఘనంగా లక్ష్యాలను అందుకోవడంలో డిజిటల్ టెక్నాలజీ పాత్ర ఎనలేనిది. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయంతో మొదలుపెట్టి పారిశ్రామిక విప్లవం, అనంతరం సాంకేతిక విప్లవం మొత్తం మానవుల తీరునే మార్చేశాయి. ప్రస్తుతం డిజిటల్ విప్లవం చిరునామాను మార్చివేసింది. ఈ డిజిటల్ విప్లవం సమాజాన్ని, సంస్కృతిని, జీవన విధానాలను మార్చడానికి అనేకమార్గాలను చూపిస్తుంది. డిజిటల్ విప్లవం తన గమ్యాన్ని ప్రారంభించింది. అయితే ఈ డిజిటల్ విప్లవం వేగవంతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రారంభంలో డిజిటల్ ఆవిష్కరణలు కేవలం రికార్డులను భద్రంగా ఉంచడానికి వినియోగించారు. కార్యాలయ నిర్వహణకు, సమాచార విశ్లేషణకు వినియోగించేవారు. గత కొద్దిసంవత్సరాల నుండి అభివృద్ధి పదాన్ని మార్చే విధంగా అవకాశాలను సృష్టిస్తున్నది. అంతర్జాలం నుండి కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ ఎన్నో మార్గాలు ఆర్థిక ప్రగతి పథంలో సమూలంగా మార్చివేశాయి. దేశంలోని మారుమూలలకు ఆర్థిక వ్యవస్థలోని ప్రతిరంగానికి చేరుకునేలా ప్రతి పౌరుడి జీవితాన్ని ప్రభావితం చేసేలా డిజిటల్ ఇండియాను తీర్చడంలో ప్రైవేట్, ప్రభుత్వ లావాదేవీలు డిజిటలీకరణ చేయడంలో అనేక విజయాలు సాధించాయి. యువత ప్రారంభిస్తున్న అసంఖ్యాక అంకుర సంస్థలు, వారు సృష్టిస్తున్న లక్షల ఉద్యోగాలు ఈ గమ్యంవైపు నడిపిస్తున్నాయి. నూతన సాంకేతిక పరిజ్ఞానం కృతిమ మేధస్సు గ్రామాలకు సైతం చేరువ చేయడానికి జాతీయ కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నది. రానున్న ఐదు సంవత్సరాలలో లక్ష గ్రామాలను డిజిటల్ గ్రామాలుగా అభివృద్ధిపరచనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిజిటల్ గ్రామాల వ్యవస్థ మొత్తం కామన్ సర్వీస్ సెంటర్ల కేంద్రంగా నడుస్తాయి. వచ్చే ఐదు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా లక్ష వరకు గ్రామాల్లో ఈ కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ ప్రజల చెంతకు చేర్చాలన్నది లక్ష్యం. గ్రామంలో డిజిటల్ టెక్నాలజీ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కూడా ఈ కామన్ సర్వీసెస్ సెంటర్లపై ఉంచారు. దేశంలో ఇప్పటికే దాదాపుగా మూడు లక్షల కామన్ సెంటర్లు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అనేక ప్రభుత్వ సర్వీసులు విధానాలను డిజిటల్ రూపంలోకి మార్చివేసింది. వీటన్నింటి ఆధారంగా 2030నాటికి ఆర్థిక వ్యవస్థను అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేశారు అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మానవాళి మనుగడ కోసం ప్రతి కాలంలోనూ కొత్తదనం అవతరిస్తూనే ఉంటుంది. ఏ విషయమైనా మానవాళి అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను వివేకంతో వినియోగించకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. ●

ఎపిలో సమాచార విప్లవం



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

సమాచార సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలో నెంబర్‌వన్ స్థానానికి చేరింది. ఇ-ప్రగతి ప్రభుత్వంలోని అన్ని శాఖలకు విస్తరిస్తోంది. ఈ 'ప్రగతి' మొదటిదశ కింద ముందుగా 14 శాఖల అనుసంధాన ప్రక్రియ పూర్తి చేస్తారు. రెండు,మూడు దశల్లో మిగిలిన శాఖలను అనుసంధానిస్తారు. ఇన్నోవేషన్, హ్యాక్‌థాన్, ఆర్టీజీ, ఫైబర్‌గ్రిడ్, ఐవోటీ పురోగతిపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. డెవలప్‌మెంట్ ప్లాట్‌ఫామ్, బిగ్‌డేటా ప్లాట్‌ఫామ్ పూర్తయ్యాయి. 'ఈ ప్రగతి' ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది. పంచాయతీరాజ్, వ్యవసాయ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి, పరిపాలన తదితర శాఖలలో ఈ-ప్రగతి ప్రవేశపెట్టడంతో పనులలో వేగం పెరిగింది. ప్రజల సంతృప్తిని కొలిచేందుకు కూడా ఈ-ప్రగతి దోహదపడుతుంది. ఇదంతా ఒక ఎత్తయితే సమాచారం మొత్తం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మరో ఎత్తు. అన్ని శాఖల సమాచారం అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సమాచార విప్లవానికి స్వాగతం పలుకుతోంది. అన్ని ప్రభుత్వ శాఖలలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం, అభివృద్ధికి దారితీసిన అంశాలు, అభివృద్ధి క్రమం, వ్యవసాయం, పరిశ్రమలు, సేవలరంగాలలో నూతన పోకడలకు సంబంధించి సమగ్ర సమాచారం అటు ప్రభుత్వ అధికారులకు, ఇటు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కంటెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది.2018 ఫిబ్రవరి రెండున జరిగిన మంత్రిమండలిసమావేశం ఎపి కంటెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. ఎపి రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ (ఎపిఎస్ఎఫ్ఎల్)కు అనుబంధంగా దీనిని ఏర్పాటు చేశారు. దీనికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతోపాటుగ సిఇఒను కూడా ప్రభుత్వం నియమించింది. అంతేకాకుండా ఎపిఎస్ఎఫ్ఎల్ ఎండి కంటెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉంటారు. ఆర్థిక, విద్యుత్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, విద్య,వైద్య, వ్యవసాయ సహకార శాఖల అదనపు కార్యదర్శి లేక జాయింట్ సెక్రటరీ లేక డిప్యూటీ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్, సమాచార పౌరసంబంధాల శాఖల నుంచి ఒక్కొక్కరిని నామినేట్ చేస్తారు. ప్రతి మనిషికి సమాచారం, విషయ పరిజ్ఞానం ప్రాథమిక అవసరంగా ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ శాఖలు, వివిధ అంశాలకు సంబంధించిన సమస్త విజ్ఞాన సమాచారాన్ని ఈ కార్పొరేషన్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇది ఓ సమాచార గని. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్పొరేషన్ సమాచారాన్ని సేకరిస్తుంది. ఉదాహరణకు వ్యవసాయ రంగంలో పొలం దున్నే దగ్గర నుంచి వ్యవసాయ ఉత్పత్తులు చేతికి రావడం, ఆ ఉత్పత్తులకు డిమాండ్ ఉన్న ప్రాంతాలు, రవాణా, మార్కెటింగ్ వంటి అంశాలకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా వచ్చిన మార్పులు, సాంకేతిక వినియోగం, ఎరువులు, పురుగుల మందులు లేని ప్రకృతి వ్యవసాయం,ఉత్పత్తుల నాణ్యత వంటి సమగ్ర సమాచారం సేకరించి అందుబాటులో ఉంచుతుంది. ఇలాగే చిన్న, పెద్దతరహా పరిశ్రమలు, విద్యుత్, పర్యాటక, నిర్మాణ, సేవల రంగాలు, రెవెన్యూ, విద్య, వైద్యం, కుటుంబ సంక్షేమం,కార్మిక, ఆర్థిక మొదలైన అన్ని శాఖల సమాచార గనిని ఒక్క క్లిక్‌తో ఓపెన్ చేయవచ్చు. సమాచారం పుస్తకం రూపంలో, మాస,వార, దినపత్రికలలో డాక్యుమెంట్ల రూపంలో సమాచార, పౌరసంబంధాల శాఖ వద్ద, ఇంకా ఇతరత్రా ఉంటుంది. అంతేకాకుండా చాలా మందికి తెలియకుండా కూడా వివిధ రూపాలలో రాష్ట్రంలో ఎంతో సమాచారం గుప్తంగా ఉంటుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల గురించి కూడా చాలా మందికి తెలియదు. అటువంటి మొత్తం సమాచారాన్ని ఈ కార్పొరేషన్ సేకరిస్తుంది. అన్ని రకాల సమాచారాన్ని సేకరించి, ఒక చోట చేర్చి అందరికీ అందుబాటులో ఉంచడమే ఈ కార్పొరేషన్ పని. ఒక్క మాటలో చెప్పాలంటే సమాచార సేకరణ ఇది సింగిల్ సోర్స్ విజ్ఞాన భండాగారం. ప్రతి ఒక్కరికి తాము పనిచేసే రంగాల్లో అభివృద్ధి, సమాచారం తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. దేశంలో ఈ తరహాగా విజ్ఞానాన్ని అందించే కార్పొరేషన్ మరెక్కడా లేదు. ఈ పోర్టల్ అందుబాటులోకి వస్తే ఉన్నత చదువుల ప్రవేశపరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు, ఉపాధి అవకాశాల కోసం వివిధ రకాల పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. సమాచార దాపరికానికి తావుండదు. సమాచార సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసిన ముందడుగుగా దీనిని భావించవచ్చు. ●



ప్రశాంతతను కోల్పోకుండా..

సెకన్లు
గడిచిపోతుంటాయి క్షణాలు
ముగిసిపోతుంటాయి. నెలలు, సంవత్సరాలు
వెళ్లిపోతుంటాయి. వీటితో పాటు ప్రశాంతతా
మనకు దూరం కాకూడదు. ఇదివరకు ఎరగని
సంతోషం చవి చూస్తుండాలి
అందుకోసం...

◆ సాంకేతిక రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా నూతన అడుగులు వేస్తూ వస్తున్నాం. దీనివల్ల జీవితంలో కొన్ని సాధారణమైన అనుభూతులను కోల్పోతున్నాం. ఏదో ఒక రోజున తిరిగి పాత ఫ్యాషన్‌ని ఆశ్రయిస్తూ, మిత్రురాలికి ఉత్తరం రాస్తే... ఈనాటి ఆధునిక సాంకేతికతలో భాగంగా ఇ-మెయిల్‌లో పలకరిస్తూ చేతిరాతను మరిచిపోతున్నాం... కానీ, చేతిరాతతో అందించే సందేశంలోని అనుభూతిని ఎన్నటికీ మరువలేం కదా!

◆ జీవితంలో మనందరికీ లక్ష్యం ఉంటుంది. దాంతో పాటే తీర్చుకోవాలనే చిన్న చిన్న కోరికలు. అవి వెంటనే అమల్లో పెట్టండి. ఇది పొంది నప్పుడు అనుభవించే ఆనందంలో గొప్ప శక్తి వస్తుంది.

◆ ఇందుకు నిర్దిష్టమైన ప్రణాళికను రూపొం దించుకుని, చాకచక్యంగా అమలు పరిచేలా అవి భవిష్యత్తులో తీపి గురుతులుగా ఉండేలా ఆచరణకు ఉపక్రమించాలి.

◆ బాధ్యతలు విస్మరించగూడదు. కుర్రకారు ఎప్పుడూ ప్రత్యేకమైన శక్తియుక్తులకు వొడ్డి అందమైన సాయంత్రాలను మీ ముందుంచాలని ప్రయత్నిస్తారు. అయితే మీ బాధ్యతను విస్మరించరాదు.

◆ అన్ని వేళలలో మీ బుర్రంతా గజిబిజిగా ఉంటే మీరెలా ప్రశాంతతగా ఉండగలుగుతారు? ఇందుకు తొలుత మీలోని గందరగోళాన్ని తుడిచిపెట్టండి. ఆ తర్వాత జరిగే ప్రక్రియకు మీ బుర్రను పదునుపెట్టండి.

◆ ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించండి. మీ సన్నిహిత మిత్రులను కలుసుకునే బదులుగా, ఒకరికొకరుగా లక్ష్యాలను నిర్ధారించు కోవాలి. ఇందువల్ల చేసిన ప్రమాణాన్ని కాలరాయకుండా ఉంటారు.

◆ మీకంటూ మీ సొంత సమయాన్ని కేటా యించుకోవాలి. నెలలో ఓ రోజును ఎంచుకోవాలి. వార్తాపత్రికల క్లిప్పింగ్స్‌ని సేకరించాలి. మీది, మీ కుటుంబ సభ్యులను ఫోటోలను తీయించు కోవాలి. వాతావరణ వివరాలను నోట్‌బుక్‌లో రాసుకోవాలి. ఈ తరహా హాబీలను రోజూ చేయాలి. ఇలా చేయడం వల్ల కొన్ని సంవత్సరాల జ్ఞాపకాలు, అనుభవాలు, సంఘటనలను తిరిగి తెలుసు కోగలుగుతాం.

◆ రోజంతా ఫన్నీగా ఉండాలి. ఈ అనుభవాలను భద్రపరచుకోవాలి. వాస్తవానికి కాల సముద్రంలో కలిసిపోయే వీటిని పట్టుకోవడం సాధ్యపడదు. అందుకే డైరీ మన అభిరుచులు, జ్ఞాపకాలు, అనుభూతులకు అద్దంపడుతుంది. ❐





సోఫాను తినేద్దాం!

కేక్ అంటే చాలామంది ఇష్టంగా తింటారు. ఇది విదేశీ నుంచి వచ్చిన పదార్థం అయినా, మన సంప్రదాయ వేడుకల్లో ఒకటిగా మారిపోయింది. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి వేడుకల్లో కేక్‌లదే ప్రథమ స్థానం. మరి ఈ సోఫాల్ని మీరు ఇష్టంగా చప్పరించేయొచ్చు.. మంచాల్ని నమిలేయొచ్చు.. కుర్చీల్ని గుటుక్కుమనిపించొచ్చు.. ఇదంతా చదివి.. ఇదెక్కడి విడ్డూరం, గ్రహాంతరవాసులేమైనా భూమిమీదికొచ్చారా.. అని ఆశ్చర్యపోకండి. ఎందుకంటే ఇక్కడ కనిపించేవి అసలైన సోఫాలూ కుర్చీలూ కాదు కాబట్టి.

నిశ్చితార్థమూ మొదటి పుట్టినరోజూ మొదటి పెళ్ళిరోజూ లాంటి వేడుకలను ఘనంగా జరుపుకోవడం, ఆ సమయంలో కేకు కట్ చేయడం ఈ మధ్య సర్వసాధారణం అయిపోయింది. ఇక వేడుక సమయంలో వేసుకునేందుకు రెండు మూడు షాపులు తిరిగి మరీ మంచి డ్రెస్‌ని కొంటాం. నానా పాట్లు పడైనా వాటికి బాగా సూటయ్యే నగలూ యాక్ససరీలను జతచేస్తాం.



మేకప్, హెయిర్‌స్టైల్స్.. వీటికి అదనం. అదేమంటే.. ఆతిథ్యమిచ్చేవాళ్ళు అందరి మధ్యలో సెంటర్‌ఆఫ్ ఎట్రాక్షన్‌గా ఉండాలి కదా అంటాం. అలాంటిది వేడుకకు చిహ్నంగా కట్‌చేసే కేకు విషయంలో మాత్రం లైట్ తీసుకుంటామా ఏంటీ..అందుకే అవీ రకరకాలుగా ముస్తాబై వస్తున్నాయిప్పుడు. మనం చీరలూ లెహంగాలూ జీన్సులూ అని పార్టీకోరకం డ్రెస్సుల22కా హెయిర్‌స్టైల్స్ మార్చినట్లూ కేకులు కూడా మార్బుల్‌కేకులూ యాంటీగ్రావిటీ, ఫ్లవర్‌బొకే, సక్యులెంట్ ప్లాంట్ కేకులూ అంటూ రకరకాల కొత్తరూపాల్లోకి మారిపోతున్నాయి. అందులో కొత్త ట్రెండే ఈ ఫర్నీచర్ కేకులు. సోఫాలూ కుర్చీలూ మంచాలూ టీ టేబుళ్ళూ ఆఫీసు డెస్కుల రూపంలో తయారవుతున్న ఈ ఫ్యాన్సీ కేకులు చూడ్డానికి అచ్చం సహజమైన ఫర్నీచర్‌లానే ఉంటాయి. ఎంతలా అంటే లెదర్ కుర్చీటూ సోఫాల్లా చేసిన కేకుల్ని చూస్తే గభాల్న అక్కడ కనిపించేది నిజమైన లెదర్‌తో చేసిన ఫర్నీచరే అనుకోవాల్సిందే. మంచాలూ, టీపాయ్‌ల కేకుల్లోనూ అంతే.. చెక్క మంచం దానిమీద కప్పిన రంగు దుప్పట్లూ దిండ్లూ, టీ పాయ్‌మీద పెట్టిన కప్పులూ సాసర్లూ అన్నీ చాలా సహజంగా కనిపిస్తాయి.సైజు ఒక్కటే తేడా. అన్నట్లూ ఫర్నీచర్ కేకుల్లో డెస్క్ టేబుల్ కేకులు కూడా ఉంటాయి. అచ్చం ఆఫీసు టేబులూ దానిమీద కంప్యూటర్, పెన్నుల స్టాండూ ఫోనూ ఫైల్సూ పేపర్లూ అన్నట్టుగా తీర్చిదిద్దే ఈ కేకులు కూడా చూసేవారి కళ్ళను ఆశ్చర్యంలో ముంచెత్తుతాయనడంలో అతిశయోక్తిలేదు. సోఫాలూ కుర్చీలూ మంచాల్లాంటి కేకుల్ని మామూలు వేడుకలకు కట్ చేస్తుంటే ఆఫీసు డెస్కు తరహావాటిని ఉద్యోగం వచ్చినప్పుడూ ఆఫీసులో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడూ పదవీ విరమణ పొందిన సందర్భాల్లోనూ కట్‌చేసేందుకు మక్కువచూపుతున్నారు. ఇంకెందుకాలస్యం.. ఈ సారి వేడుకకు సెంటర్‌ఆఫ్ ఎట్రాక్షన్‌గా ఈ కేకుల్ని పెట్టి, మీరూ అతిథుల్ని అవాక్కయ్యేలా చెయ్యండి మరి..! ❐



ప్రమాణాసనం

అజ్ఞానమనే చీకట్లను తొలగిస్తూ మానవాళికి విజ్ఞానమనే వెలుగును ప్రసాదించే సూర్యభగవానుని ప్రభావం అతీతమైనది. అనంతమైనది. రాతి యుగం నుండి, రాకెట్‌యుగం వరకూ మనిషిలో ఎంతో విజ్ఞానాన్ని నింపుతోంది సూర్యశక్తి.

సూర్యోదయ సమయంలో సూర్యకిరణాలు మానవశరీరాన్ని తాకడం వలన ఎన్నో రకాలైన వ్యాధులు దరిజేరకుండా ఉంటాయనే ఎన్నో విషయాలు, శాస్త్ర ప్రామాణికమయ్యాయి.

పతంజలి యోగశాస్త్రంలో సూర్యనమస్కారముల వలన ఎన్నో ఆరోగ్య విషయాలకు ప్రాధాన్యత నివ్వడం జరిగింది.

ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకుని, సూర్యోదయ ఆరంభం నుండి సూర్యనమస్కార విధానాలను ప్రారంభించాలి. సూర్యనమస్కార ఆసనాలను ఆరుబయట కొంచెం ఎత్తైన ప్రదేశంలో సూర్యో దయానికి అభిముఖంగా ఉండి చేయాలి. ఈ ఆసనాలు చేస్తున్నపుడు సూర్యుని పన్నెండు నామాలను పారాయణం చేయడం ప్రధానం.

ఓం మిత్రాయ నమః
ఓం రవయే నమః
ఓం సూర్యాయ నమః ఓం భానవే నమః
ఓం ఖగాయ నమః ఓం పూష్ణే నమః
ఓం హిరణ్య గర్భాయనమః ఓం మరీచాయ నమః
ఓం ఆదిత్యాయ నమః ఓం సవిత్రే నమః
ఓం ఆర్కాయ నమః ఓం భాస్కరాయ నమః

ప్రమాణాసనం

నేలమీద నించుని, రెండు పాదాలు బాగా దగ్గరగా అనుకునేట్లు కాళ్లను దగ్గరకు చేర్చాలి. కాళ్ల నుండి తల వరకూ శరీరాన్ని నిటారుగా ఉంచాలి. శ్వాసను బాగా తీసుకుంటూ రెండు చేతులనూ జోడించి, ఛాతికి మధ్యభాగంలో బొటనవేళ్లూ అనుకునేలా నమస్కార ముద్రలో వేయాలి. వీలయినంత ఎక్కువసేపు శ్వాసను కుంభించి ఉంచి, నిదానంగా వదలాలి. దీని వలన ఎంతో మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఎలాంటి ఆలోచనలు, ఆందోళనలు లేకుండా ఏకాగ్రత వృద్ధి చెందుతుంది. శరీరమంతా రక్తప్రసరణ బాగుంటుంది. శ్వాసక్రియ వలన ఊపిరితిత్తులు, గుండె శక్తివంతమవుతాయి. శరీరం లావుకాకుండా ఉంటుంది. ❐



కానుక

★ వంకాయ ముక్కల్ని బియ్యం కడుగునీళ్లలో తరిగితే అవి నల్లబడకుండా ఉండి కూర రుచిగా ఉంటుంది.

★ క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి కూరల్ని ఉప్పు లేక వెనిగర్ కొద్దిగా వేసిన నీళ్లలో కొంచెం సేపు ఉంచితే చిన్నచిన్న క్రిములేమైనా ఉంటే బయటకి వచ్చేస్తాయి.

★ కొబ్బరి నూనెలోగాని, ఆలివ్‌నూనెలో గాని నిమ్మరసాన్ని కలుపుకుని తలకు రాసుకుంటే చుండ్రు నివారణ పోతుంది. వెంట్రుకలు రాలడం కూడా తగ్గుతుంది.

★ కామెర్లతో బాధపడేవారు కరక్కాయ చూర్ణాన్ని తేనెతో రెండు పూటలా తీసుకుంటుంటే త్వరలో ఆ వ్యాధి తగ్గుతుంది.

★ పాలు, తేనె కలిపి రాత్రిపూట తాగితే నరాల బలహీనత తగ్గుతుంది.

★ వాము, ధనియాలు, జీలకర్ర సమభాగాలుగా తీసుకుని వేయించి కషాయం కాచి తాగితే వాంతులు కట్టేస్తాయి.

★ బియ్యం డబ్బాలో కొంచెం ఉప్పు పొడిని చల్లితే బియ్యం తాజాగా ఉండటమే కాదు, పురుగు పుట్రా చచ్చిపోతాయి.

★ పాత పెయింటింగ్‌ల మీద కోసిన ఉల్లిపాయ నున్నని భాగంతో రుద్దితే పెయింటింగ్ క్రొత్తదిగా కన్పిస్తుంది.

★ ఫ్లవర్‌వేజ్‌లో ఉప్పునీళ్లు పోస్తే పువ్వులు వారం రోజుల వరకు వాడకుండా తాజాగా ఉంటాయి. పువ్వుల్ని, ఇతర సువాసన స్తువుల్ని పాలథీన్ కవర్లో మూసి ఉంచిన తరువాతే ఫ్రిజ్‌లో పెడితే సువాసన వ్యాపించదు. ❐

ఆరోగ్యానికి అలోవెరా మంచిది



మధుమెహం,గుండె, జబ్బులకు, దీర్ఘవ్యాధులకు మరియు వృద్ధాప్య నివారణకు, దీర్ఘాయుషుకు మన పూర్వీకుల కలబంద (అలొవెర) ను నిత్యం సేవించేవారు.కలబంద రసం లో మేలిరకం కణ నిర్మాణ ద్రవాలు ఉన్నాయి. అమిత వ్యాధి నిరోధక శక్తి ఉంది. ఆశ్చర్యం అనిపించే గొప్ప చికిత్సా గుణాలూ ఉన్నియి ! వీటిని చూసి ప్రపంచ వైద్య శాస్త్రజ్ఞులే నివ్వెరపోయారు.ఇదోక మహత్తులుగల మెక్క మానవ జాతికి ప్రకృతి ప్రసాదించిన వరం అన్నారు. కలబంద రసంలో రకరకల వ్యాధులపై తక్షన ప్రతిక్రియ జరిపే ప్రోస్టా గ్లాండిన్స్ ఉన్నాయి. గాయాలు, నొప్పులు,వాపులను తీసివేసే ఆంత్రాక్వినాన్స్ ఉన్నాయి. గ్యాస్‌ను,అల్సర్‌ను నివారించే అలో ఎయొడిన్ ఉంది. శరిరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించే మధుమేహం ను అదుపులో పెట్టే ఔషధ గుణాలు ఉన్నాయి. కాలిపోయిన చర్మము, కండరాల స్థానంలో కొత్త కణ నిర్మానవతో వేగంగా చర్మం తొడిగే చిత్రమైన కెరలొటిన్ పనితనం ఉంది! శరీర కణాలు,కండరాల నిర్మాణానికి కావలసిన 17 రకాల అమినో ఆమ్లాలు,మనం తీసుకునే ప్రోటీనులను జీర్ణం చేసి చక్కెరగా మార్చే 92 రకాల ఎంజైమ్‌లు.ఆరోగ్యానికి ప్రధానాధారమే అయినా సాధారణంగా మనలో లోపించే 20 రకాల మినరల్సు కూడా ఉన్నాయి.ఇవన్ని ప్రకృతి సిద్ధంగా కలబంద రసంలో ఒక్కచోటనే మనకు లభిస్తున్నాయి. ❐

ఇల్లాలికి చిట్కాలు

☛ స్టీలు బాణలికి చిల్లుపడితే మరో 10-15 చిల్లులు మేకుతో చేశారంటే బియ్యం, పప్పులు కడిగిన కూరలు లాంటివి వడబోసుకొనేందుకు ఎంచక్కా ఉపయోగపడుతుంది.

☛ అరటికాయలు, వంకాయల్లాంటివి నల్లగా మారిపోకుండా ఉండాలంటే నీటితోనే తరగాలి.

☛ అల్లం టీ జీర్ణశక్తిని పెంచుతుంది. రుచిగా ఉంటుంది. ఆస్మా వ్యాధిగ్రస్తులు ఆహారంలో నీరుల్లిపాయ ఎక్కువగా వాడాలి.

☛ వాంతులు అవుతుంటే నాలుగు గంటలకోసారి పావు ఔన్సు చొప్పున ధనియాలు కషాయం తీసుకోవాలి. శరీరంపైన ఉన్న ఉరుపులు త్వరగా తగ్గాలంటే నీటిలో జీలకర్ర పొడిని కలిపి రయాలి.

పౌడర్ అద్దుకునేటప్పుడు

స్నానం చేసిన తర్వాత చాలామందికి టాల్కమ్ పౌడర్ రాసుకుపే అలవాటుంటుంది. పౌడరని అరచేతిలో ఒంటిపై చల్లుకునేటప్పుడు కొంత పౌడర్ ఎగిరి గాలిలో కలుస్తుంది. నిరంతరం పౌడర్ వాసన పీలిస్తే ఊపిరితిత్తులకు హానికరం కలుగవచ్చు. బ్రాంకైటిస్ ఆస్తమాలతో బాధపడేవారు పొగతాగేవారు పౌడర్ వాసన పీల్చకుండ జాగ్రత్తపడాలి. కొందరు తల్లులు ప్రేమ, వాత్సల్యాలను కురిపిస్తూ తమ పసిపిల్లలపై చాలా పౌడరు చల్లి దాన్ని వారి ఒంటికి మందంగా పులిమేస్తారు. టాల్కమ్ పౌడరుని పీలాస్తే పిల్లలకి ఎలర్జీ కలిగి దగ్గు, జలుబు వచ్చి ఒకపట్టాన వదలవు. టాల్కమ్ పౌడరుని కొద్దిగా అరచేతిలో చల్లుకొని దీన్ని మృదువుగా ముఖానికి రాసుకోవాలి. పౌడరు పులుముకునే సరైన పద్ధతి అదే. పౌడర్ ఎగిరి మీ చుట్టూవున్న గాలిలో కలవకుండా జాగ్రత్తపడడం చాలా మంచిది.

పెరుగుతో జాగ్రత్తలు

పల్చని బట్టతీసుకొని రెండు మడతలుగా చేసి దాన్ని మజ్జిగలో ముంచి తీసి ముఖంమీద పెట్టుకొని ఓ పది నిమిషాలు ఉంచుకోండి. మరోసారి మజ్జిగలో ముంచి పది ని॥లు ముఖం మీద పెట్టుకొని తీసేయాలి. ఆ తర్వాత నీళ్ళతో కడగకూడదు. మరో పల్చని బట్ట వేడినీళ్ళల్లో మడత ముంచి దానితో ముఖాన్ని మెత్తగా అద్దుకోవాలి. రాత్రి పడుకొనేముందు ఇలాచేసి పడుకోండి. చిన్నగిన్నె పెరుగులో బియ్యప్పిండి కలిపి పేస్టులాగాచేసి, ఈ పేస్టును మెడకి, చేతులకు,కాళ్ళకు, ముఖానికి రుద్ది పదిహేను ని॥లు తర్వాత స్నానం చేయవలెను.

పెరుగు తింటే కేన్సర్‌గాని, గుండెజబ్బుగాని మనదరిదాపులకు రావు.

కంఠస్వరం బాగుండాలంటే

ప్రతిరోజూ ఉదయాన్నే ఒకస్పూన్ నిమ్మరసాన్ని కలిపి తాగాలి. ఆ సమయంలో ఇంక ఏమీ తినకూడదు. ఆ తర్వాత ఒక అరగంట ఆగి ఒక టొమాలోని తినాలి టొమాటోలో ఓ రొట్టెనను వెన్నతో తిని, టీ తాగితే వెంటనే (బ్రైట్‌గా) గాత్రం బాగుంటుంది. ఉల్లిపాయల్ని ఉడికించి చిన్న క్యారెట్‌లను కలిపి శాండివిచెస్‌గా చేసి తింటే కంఠం బాగా పలుకుతుంది. యాపిల్ పళ్ళు ఎక్కువగా తింటే మంచి గాత్రం వస్తుంది. పాటపాడే ముందు రోజు వంటలో ఉప్పు బాగా తగ్గించాలి. చక్కని కంఠస్వరం రావాలంటే వీలైనంతవరకు శాకాహారం మంచిది. పుదీనా ఆకు వాసన మనిషికి ఎంతో మంచి మూడ్‌నిస్తుంది. తలనొప్పికి ఈ అకును రుబ్బి కట్టుకుంటే (నుదుటకు) తగ్గుతుంది. పుదీనాఆకులో ఉండే మింథాల్ మెదడు, గుండెకి చేరేరక్తనాళాలని వెడల్పు చేస్తుంది. ❐



ఆత్మానుభూతియే ఈశ్వరధ్యానం

ఆకులలో పచ్చదనం...ఆదిత్యునిలో వెచ్చదనం...మల్లెలలో కమ్మదనం...తేనెలలో తియ్యదనం...ఏమిటని? ఎవరిదని? ఎంతగా ప్రశ్నించినా, మరెంతగా పరిశీలించినా వేరువేరుగా తెలిసే వీటన్నిటిలో వేరుగానిదేదో ఉందని, ఈ విశ్వము వెనుక వైభవము అదేనని తేలిపోతుంది. ఈ ప్రపంచమేమిటో తెలుసుకోవాలని ప్రయత్నించిన వారందరు ఎంతో తెలుసుకున్నా, తెలుసుకుంటున్నా, తెలిసింది మాత్రం 'ఇంతే' అనే నిరాశలో పడ్డారనేది మాత్రం నిజం, విశ్వాన్ని గ్రహించడ మంటే విశ్వాత్మను గ్రహించడమే అనే సత్యం తెలిసినపుడే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మారేది విశ్వం...మారనిది విశ్వాత్మ. మారే దానిని తెలుసుకుంటూ పోవడమే తెలివి అయితే, అలా తెలుసుకొనే తెలివి కూడా మారిపోతూ, జారిపోతూ జాడ లేకుండా పోతుంది. నేడు అందరిలోను తెలిసో, తెలియకో ఇదే జరిగిపోతూ ఉంది. నీడలు నిలబడుతున్నాయి. నిజాలు జారిపోతున్నాయి. అందుకే ఉపనిషత్తు.

అహోను చిత్రం యత్సత్యం బ్రహ్మ తద్విస్మృతం నృణామ్

'ఆహా... ఏమి ఆశ్చర్యము! సత్యమైన దానినే జనులు మరచిపోయారు కదా!' అన్నది. ప్రపంచాన్ని తెలుసుకోవాలని మానవులు చేసే ఈ భగీరథ ప్రయత్నంలో చిక్కకుండా ప్రపంచం జారిపోవడానికి కారణమేమిటి? ఏమీ లేదు. దానికి కారణం ఒక్కటే. ప్రపంచం అర్థం ప్రపంచంలో లేకపోవడమే. ప్రపంచం ఎలాగైనా తెలియనీ, ఎవరికి తెలుస్తూ ఉంది? అని ప్రశ్నిం చినపుడు–'నీకే' అని మాత్రం నీవు అంగీకరించక తప్పదు. ఎవరెవరి ప్రపంచం వారివారికి తెలుస్తూ ఉంది. ఒకరి విషయం ఇక్కడ అనవసరం. అది నీకు ఎలాగూ అర్థం కాదు. ఎందుకంటే, వారూ ప్రపంచంలో ఉన్నవారే. ప్రపంచం ఎప్పుడు అర్థంకావడం లేదో, అందులోని వారే కనుక వారు కూడా అర్థం కారనే సత్యాన్ని వేరుగా చెప్పనవసరం లేదు.

నీవు ప్రపంచాన్ని తెలుసుకుంటున్నావు. ప్రపంచమేమిటో ప్రపంచం చెప్పడం లేదు. నీవు చెబుతున్నావు. కనుక ప్రపంచం అర్థం నీలో ఉందేగాని ప్రపంచంలో లేదు. ప్రపంచము జ్ఞానం నీకు ఎలా కలిగింది? అది నీవు కాకపోతే, దానికి సంబంధించిన జ్ఞానము నీకు ఎలా కలుగుతుంది? విశ్వాన్ని తెలుసుకోవాలని భావించేవాడు విశ్వంలోనే ఉన్నాడు. విశ్వానికి వేరుగా లేడు. విశ్వంలో అనుక్షణము ఎన్నో మారుతున్నా, మరణిస్తున్నా విశ్వం మాత్రం కొనసాగుతూనే ఉంది. ఈ మారని తత్వం విశ్వంలో ఏమిటి? అదే విశ్వాత్మ. మార్పులకు అతీతమైన తీర్పు. మనదేహంలో అనేక అవయవాలున్నాయి. అవన్నీ మార్పు చెందుతూ ఉన్నాయి. కానీ ఆత్మమారడం లేదు. అంగాలు మనలో ఎన్నో, కాని ఆత్మ ఒక్కటే. అంగాలన్నీ ఉన్నా ఆత్మ లేకుంటే శవమే. ఆత్మ ఉంటే అంగవిహీనమైనా శివమే. వ్యక్తిలో ఆత్మలాంటిదే విశ్వంలో విశ్వాత్మ. మనదేహంలో ఆత్మలేనిదెక్కడ? అయితే, ఈ విశ్వంలో విశ్వాత్మ లేనిదెక్కడ? విశ్వాత్మ విశ్వమంతటా ఉంది. అదే సత్యమైతే విశ్వంలో ఉన్న నీవు విశ్వాత్మకన్నా అన్యంగా ఎలా ఉండ గలవు? నీ దేహంలోని అంగం నీకు దూరంగా ఉండగలదా? విశ్వాత్మయే వ్యక్తి ఆత్మగా ఉంది.

స వా అయమాత్మా సర్వేషాం భూతానం అధిపతిః

"సమస్త ప్రాణులకు అధిపతిగా తెలిసే విశ్వాత్మయే ఈ ఆత్మ (జీవాత్మ)గా తెలుస్తూ ఉంది"అన్నది ఉపనిషత్తు. ఇదే సత్యమైతే, అలాంటప్పుడు శ్రమించి విశ్వాత్మను తెలుసుకోవడం కన్నను సున్నితంగా వ్యక్తి ఆత్మను తెలుసుకుంటే సరిపోతుంది కదా? అవును. సరిపోతుంది. కాదు, సరిపడి ఉంటుంది. దీనినే స్థాలీపులాక న్యాయము అంటారు. వంట చేసుకొనే పాత్రను "స్థాలి" అంటారు. "పులాకము" అంటే మెతుకు అని అర్థం. వంట పాత్రలో బియ్యం ఉంచి పొయ్యిమీద వంట చేసేటప్పుడు బియ్యం ఉడికినట్లేనా? లేదా? అనే సందేహం కలిగితే వెంటనే పాత్రలోని అన్నములో ఒక్క మెతుకును పట్టుకొని చూస్తారు. అది ఉడికి ఉంటే పాత్రలోని బియ్యము అంతయూ ఉడికిందని అర్థం. లేనిచో అంతయూ ఉడకలేదని భావం. దీనినే స్థాలీపులాక న్యాయము అంటారు. అలాగే వ్యక్తి ఆత్మను గ్రహిస్తే విశ్వాత్మను గ్రహించినట్లే అవుతుంది. వ్యక్తిలో ఉన్నదే విశ్వంలో ఉంది. విశ్వంలో ఉన్నదే వ్యక్తిలో ఉంది. ప్రతి వ్యక్తి తనలో తానే ఒక ప్రపంచం. స్వాత్మానుభూతిలో విశ్వాత్మానుభూతి కలుగుతూ ఉంది. విశ్వాత్మ అనుభూతిగా అందినపుడు విశ్వం అనుభవానికి దూరం కాలేదు. ఇప్పుడు అర్థమైంది కదూ! విశ్వాన్ని గ్రహించడమంటే విశ్వాత్మను గ్రహించడం. విశ్వాత్మను గ్రహించడమంటే స్వాత్మను సందర్శించడం. ప్రపంచాన్ని తెలుసుకోవాలని భావించడం తప్పు కాదు. కానీ అలా తెలుసుకోవాలంటే ముందుగా మనల్ని మనం తెలుసుకోవాలి అనేది తెలియకపోతే మాత్రం ప్రపంచం ఎప్పుడూ తెలియనిది గానే మిగిలిపోతుంది. ఇక్కడే మనదృష్టిని ఒక్కసారిగా మరొక కోణంలోకి త్రిప్పారు మన మహర్షులు. బాహ్యం నుండి అంతరంగానికి ప్రయాణం కట్టించారు. నీవు అర్థం చేసుకోవాలని ఆరాటపడే ప్రపంచం బయటలేదని **"నిజాంతర్గతం"**అని నిరూపించారు. ప్రపంచాన్ని తెలుసుకోవడానికి ప్రతిదానిని పరిశీలించి పరీక్షించనవసరం లేదని, 'స్థాలీపులాక న్యాయం'గా నిన్ను నీవు తెలుసుకుంటే సరిపోతుందని, అప్పుడు నీవు అన్వేషించే విశ్వము నీకన్నా అన్యంగాదని, మాయచే బాహ్యంలో ఉన్నట్లు తెలుస్తున్నా, మహిమగా ఆంతర్యంలో ఉన్నదేనని నీకు ప్రత్యక్షంగా తెలిసిపోతుందని మహర్షులు ప్రవచించారు.

"అదియే ఆత్మ. అదియే నీవు" అని ఛాందోగ్యోపనిషత్తు చారపథాన్ని నిర్మించింది. సత్యపథాన్ని నిరూపించింది.

ఓం తత్ సత్. ❐



'4 లెటర్స్' సక్సెస్ కావాలి: వెంకటేష్



ఓం శ్రీచక్ర క్రియేషన్స్ బ్యానం ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న చిత్రం 4 లెటర్స్.. ఈ శ్వర్, టువ చక్రవర్తి, అంకిత మహారాణా హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని ఆర్.రఘురాజ్ దర్శకత్వంలో దొమ్మరాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్‌కుమార్ నిర్మిస్తు న్నారు.. ప్రముఖహీరో విక్టరీ వెంకటేష్ ట్రైలర్‌ను చూసి చిత్ర హీరో, దర్శక,నిర్మాతలకు అభినందనలు తెలిపారు. ఈచిత్రం విజయవంతం కావాలని అన ఆనరు. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఎ సర్టిఫికెట్ అందుకుంది. ఈనెల 15న ఈచిత్రం ను విడుదల చేయనున్నామని నిర్మాత ఉదయ్‌కుమార్ తెలిపారు.. నిర్మాతలు మాట్లాడుతూ ఈచిత్రం ద్వారా ఈశ్వర్‌ను పరిచయం చేయటం ఆనందంగా ఉందన్నారు.. సత్యానంద్‌వద్ద శిక్షణ తీసుకున్న ఈశ్వర్ ఈసినిమా కోసం హార్డ్‌వర్క్ చేశాడని తెలిపారు..దర్శకుడు రాఘురాజ్ మాట్లా డుతూ, ప్రేమ,పెళ్లి విషయాల్లో నేటితరం యువత ఆలోచనలు ,అభిప్రాయాలు, వాస్తవాలు ఏమిటన్నది విషయాలను వాస్తవానికి దగ్గరగా ఉండేలా చిత్రీకరించటం జరిగిందన్నారు..



సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన 26వ చిత్రాన్ని క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే.. అక్రమ రవాణా చేసే మాఫియా నేపథ్యంలో తెరకెక్కబోతోంది చిత్రం..అయితే ఈసినిమా స్క్రిప్టు విషయంలో

సుక్కు కసరత్తు

సుకుమార్ తర్జనభర్జన పడుతున్నారట.. ముఖ్యంగా మహేష్‌బాబు క్యారెక్టరైజేషన్‌కు సంబంధించి రెండు, మూడు రకాలుగా అనుకున్నారట.. అయితే ఏది ఫిక్స్ చేయాలనేది సమాలోచనల్లో ఉన్నారని తెలిసింది.. ఈసినిమాలో హీరోయిన్ కోసం యూనిట్ ఓ స్టార్ హీరోయిన్‌ను ఫైనల్ చేసే పనిలో ఉంది.. సుకుమార్ ఈసినిమాపై బాగానే సన్నద్ధం అవుతున్నారని టాక్.



లొకేషన్‌లో బర్త్‌డే సెలబ్రేషన్స్..

సెన్సి బుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల పుట్టిన రోజు వేడుకలు యూనిట్ సభ్యుల సమక్షంలో జరిగాయి.. ఎమిగోస్ క్రియేషన్స్ సమర్పణలో ఎపిఎన్ గ్రూప్ నిర్మి స్తున్న మూవీ లొకేషన్‌లో నిర్మాతలు.. శేఖర్ కమ్ములతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో నిర్మాతలు సునీల్ నారంగ్, పి. రామ్మోహన్‌రావుతోపాటు ఎషియన్ గ్రూప్ పార్టనర్ సదానంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ భాస్కర్, ఎగ్జిబిటర్ శ్రీధర్, సినమాటోగ్రాఫర్ విజయ్.సి. కుమార్, బృందం పాల్గొన్నారు.. అంతా కొత్తవారితో నిర్మిస్తున్న ఈ మ్యూజికల్ లవ్‌స్టోరీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.



గ్రాఫిక్స్ వర్క్ సగం పూర్తి

యంగ్‌రెబల్‌స్టార్ ప్రభాస్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సాహో.. గ్రాఫిక్స్ వర్క్ 50 శాతం పూర్తయింది.. ఇండియాలోనే భారీ విజువల్స్‌తో రానున్న తొలిచిత్రం ఇదే కావటం గమనార్హం.. మే నెల కల్లా చిత్రం పూర్తి వర్క్ పూర్తికానుంది.. జూలై నుంచి ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసి ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, హిందీ, తమిళ భాషల్లో భారీస్థాయిలో విడుదల చేయనున్నారు. సుజీత్ తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో శ్రద్ధాకపూర్ హీరోయిన్‌గానటిస్తోంది.. భారీ బడ్జెట్‌తో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి శంకర్ ఎహసాన్ లాయ్ సంగీతం అందిస్తున్నారు.. హాలీవుడ్ స్టంట్ మాస్టర్లుకంపోజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు ఈచిత్రంలో హైలెట్‌గా నిలవనున్నాయి..

ఎక్స్‌పెన్సివ్ గిఫ్ట్



పూరిజగన్నాథ్ ప్రస్తుతం రామ్‌తో ఇస్మార్ట్ శంకర్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా చిత్రీకరణలో పూరి చాలా స్పీడ్‌గా ఉంటారన్న విషయం తెలిసందే..రీసెంట్‌గా పూరికి హీరో రామ్ ఒక ఎక్స్‌పెన్సివ్ గిఫ్ట్‌ఇచ్చారు.. అది ఏమిటంటే.. ఎక్స్‌పెన్సివ్ కాఫీ ప్యాకెట్లు. ఈవిషయాన్ని పూరి స్వయంగా తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపారు.. కాఫీ సాచెట్ల ఫొటోలతో పాటుగా కాఫీతాగుతూ ఉన్న మరో ఫొటో పోస్ట్‌చేసి మేరా ఇస్మార్ట్ శంకర్ రామ్ నాకు ఈ ప్రపంచంలో అత్యంత ఖరీదైన కోపి లువాక్ కాఫీని గిఫ్టుగా ఇచ్చాడు.. అంటూ పేర్కొన్నారు పూరి..అదండీ సంగతి..

వైఎస్ నిర్వహించిన పాదయాత్రలో ముఖ్యఘట్టాలను ఆధారంగా తీసుకుని నిర్మిస్తున్న చిత్రం యాత్ర... 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత విజయ్ చిల్లా, శశిదేవిరెడ్డి తమ మూడవ చిత్రంగా మహి.వి.రాఘవ్ దర్శకత్వంలో యాత్ర చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసందర్భంగా విజయ్ చిల్లా యాత్ర విశేషాలను వెల్లడించారు.



ప్రతీ సీన్ నమ్మేలా ఉంటుంది.

ఆనందో బ్రహ్మ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కోసం చెన్నై వెళ్లినపుడు మహి నాకు ఈ ఐడియా చెప్పారు.. మహి నాకు ఫస్ట్ కథ చెప్పలేదు.. జస్ట్ నేను విన్నాను.నేను ఉన్నాను.. డైలాగ్‌కు సంబంధించిన సీన్ చెప్పాడు..అపుడు ఒకే మాట చెప్పా... ఒకవేళ సినిమా మొత్తం ఇదే ఎమోషన్ ఉంటే గనక చేసేద్దాం అని.. మము మ్మట్టి గారిని శ్యామ్ దత్‌గారి ద్వారా అప్రోచ్ అయ్యాం.. మొదటిసారి లైన్ చెప్పినపుడు కంప్లీట్ స్క్రిప్టుతో రమ్మన్నారు.. మొత్తం స్క్రిప్టు విన్నారు. .రాజశేఖర్‌గారి లైఫ్ ఇన్సిడెంట్‌లో జరిగిన నిజాలే.. ఈ సినిమాలో ఉంటాయి ..కాకపోతే సినిమాటిక్ లిబర్టీతో సినిమా ఫార్మాట్‌లో కాస్త ముందు వెనకగా ప్లాన్ చేసు కున్నాం.. మేము ఈ సినిమాలో చెప్పే ప్రతిదీ నమ్మేలా ఉంటుంది. జగన్‌గారిని పాదయాత్రలో ఉన్నపుడు యాత్ర పోస్టర్ చూపించటానికి జగన్‌గారిని కలవటం జరిగింది.. అపుడు ఆయన అన్న మాట ఒక్కటే.. ' మా నాన్న చేసిందే చూపించండి.. చేయనివి చూపించకండి.. అని..అంతకు మించి ఈ బయోపిక్‌లో ఆయన ప్రమేయం లేదు.కనీసం స్టోరీ కూడ అడగలేదాయన.. యాత్ర సినిమా పక్కా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్..2 గంటలపాటు ఆడియెన్స్ ఎమోషన్‌తో ఎంగేజ్ అవుతారు.. పాదయాత్ర నాటికి వైఎస్ లుక్స్‌కు, సినిమాలో మమ్ముట్టి లుక్స్‌కు చాలా తేడా ఉంది.. డైలాగ్ మాడ్యులేషన్ విషయంలో కూడ మేము ఎక్కడా మమ్ముట్టి గారిని వైఎస్‌గారి పద్ధతిలో మాట్లాడమని చెప్పలేదు.

లక్ష్మీ పెండ్యాల సమర్పణలో సాయికృష్ణా ఫిలిమ్స్ బ్యానర్‌పై సాయికృష్ణ పెండ్యాల నిర్మాతగా శివకార్తికేయన్, సమంత, కీర్తిసురేష్‌లు హీరో హీరోయిన్లుగా పొన్‌రాం దర్శకత్వంలో తెరకెక్కిన సీమరాజా సినిమాను తెలుగులో ఫిబ్రవరి 8న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత సాయికృష్ణ పెండ్యాలతో ఇంటర్వ్యూ..

ప్రొడ్యూసర్ గా ఇది ఎన్నో సినిమా?

నేను నిర్మాతగా దండపాళ్యం3, అర్జున్ 150వ సినిమా కురుక్షేత్రం, మారి2 తర్వాత సీమరాజా.. నిర్మాతగా నా నాల్గవచిత్రం.. మంచి సక్సెస్ సాధిస్తాననే నమ్మకం ఉంది.

సీమరాజా సినిమాను తెలుగులో విడుదల చేయటానికి కారణం?

ఈసినిమాను తాను తెలుగులో విడుదల చేయటానికి కారణం.. చెన్నైలో ఉండే నా మిత్రుడు. తను ఈ సినిమాలో ఒక డైలాగ్ మనిషి బ్రతకాలంటే మిత్రుడు ఎంత ముఖ్యమో.. శత్రువు అంతే ముఖ్యం..నాకు పంపటం జరిగింది.. ఆ డైలాగ్ విని ఈసినిమాను తమిళ్‌తోపాటు తెలుగులో కూడ ఒకేసారి విడుదల చేద్దామని నిర్ణయించుకున్నాను.కానీ కుదరలేదు..

సీమరాజా తమిళ వెర్షన్‌కు మార్పులు చేశారా?



తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా

అవును..తమిళం సినిమా చూసిన ఫీలింగ్ ఉండకూడదు.. అని ఈసినిమాను దాదాపు 45 నిముషాల ట్రిమ్ చేయటం జరిగింది.. ఆరు పాటలను చంద్రబోస్, వెన్నెలకంటి రాయటం జరిగింది.. డబ్బింగ్ కూడ చాలా చక్కగా కుదిరింది.

ఆడియోట్రైలర్ స్పందన ఎలా ఉంది?

ఆడియోకు తెలుగులో మంచి స్పందన వస్తోంది.. ఈసినిమాలో మేం విడుదల చేసిన వన్నెలాడి పాట ఒక్కరోజులోనే 1 మిలియన వ్యూస్‌ను రాబట్టుకుంది.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది..

ఈసినిమాలో నటీనటుల గురించి?

హీరో శివకార్తికేయన్ తెలుగులో మొదటి సినిమా రెమో ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే.. దర్శకుడు పోనురాం హీరో శివకార్తికేయన్ మూడు మంచి హిట్ సినిమాలు ఇచ్చారు.. తెలుగు నేటివిటీకి తగ్గట్టు ఈసినిమాలో సమంత టీచర్‌గా నటించి అందరినీ ఆకట్టుకుంది.. ఈసినిమాలో సమంత యాక్షన్ సీన్స్‌లో అద్భుతంగా నటించారు. ఈసినిమాలో కీర్తిసురేష్ 30 నిముషాల పాటు యువరాణి గెటప్‌లో నటించారు. హీరో తండ్రి పాత్రలో నెపోలియన్ నటించారు.. ప్రధానంగా సిమ్రాన్‌గారు ఈసినిమాలో నెగెటివ్ క్యారెక్టర్ చేశారు. తన డైలాగ్స్‌తో అందరినీ థ్రిల్ చేస్తారామె..

బెస్తవాని పాత్రలో వైష్ణవ్‌తేజ్



హీరో సాయిధరమ్‌తేజ్ తమ్ముడు వైష్ణవ్‌తేజ్ నూతన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవ్వబోతున్న సంగతి తెలిసిందే. మైత్రీమూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. వాస్తవిక ప్రేమకథ ఆధారంగా తెరకెక్కబోతున్న ఈచిత్రం బెస్తవాళ్ల బ్యాక్‌డ్రాప్‌లో ఉం టుందని తెలుస్తోంది.. ఈచిత్రం ప్రారంభో త్సవం రోజు యూనిట్ విడుదల చేసిన పోస్టర్‌లోకూడ వైష్ణవ్‌తేజ్ పూర్తిస్థాయి మాస్‌లుక్‌లో బెస్తవాడిగా అద్భుతంగా ఉన్నారు.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..

50 రోజులు..హుషారు..



బెక్కం వేణుగోపాల్ , రియాజ్ నిర్మాతలుగా రూపొందినచిత్రం హుషారు.. శ్రీహర్ష కొనుగంటి దర్శకుడు. తేజస్ కంచర్ల, తేజ్ కూరపాటి,అభినవ్ మంచు, దినేష్ తేజ్,. దక్షనగార్కర్ , ప్రియావడ్లమాని, హేమ ఇంగ్లే ప్రధాన తారాగణంగా రూపొందిన చిత్రం డిసెంబర్ 14న విడుదలై 50 రోజులుపూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రసాద్‌ల్యాబ్స్‌లో 50రోజుల వేడుకను నిర్వహించారు. నిర్మాత బెక్కెం మాట్లాడుతూ, మా హుషారు సినిమాను ఇంతపెద్ద సక్సెస్ చేసిన ప్రతిఒక్కరికీ థ్యాంక్స్ అన్నారు.కొన్ని ఏరియాల్లో షిఫ్టింగ్‌తో శ్రీ మయూరిలో ఫుల్‌రన్‌తో 50 రోజుల వరకు సినిమాన్ రన్ అయ్యిందన్నారు.. ఈసినిమాకోసం ఏడాదిన్నపాటు కష్టపడ్డామన్నారు.. ఈసినిమాకు వచ్చిన స్పందనతో తమలో నమ్మకం బాగా పెరిగిందన్నారు.. శ్రీహర్ష చాలా ఓపికగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశాడని అన్నారు.. దిల్‌రాజు మాట్లాడుతూ, సినిమా ఫస్ట్‌సాంగ్ రిలీజ్ రోజునే సినిమా బాగా ఉందని, అదేలా ఉందని చెప్పానన్నారు. నిజంగానే ప్రేక్షకులకు ఆదరించారన్నారు.. కార్యక్రమంలో తేజ్ కొర్రపాటి, దినేష్, తేజస్‌కంచర్ల, ప్రియా వడ్లమాని, దక్షానగర్కార్, శ్రీహర్ష కొనుగంటి తదితరులు మాట్లాడారు.



పూజా హెగ్డే... ఇండస్ట్రీకి వస్తూనే యువ హీరోల సరసన నటించేసి అటుపై బన్ని సరసన డీజేలో నటించింది.. ప్రస్తుతం మహేష్ సరసన మహర్షిలో చేస్తోంది.. ప్రభాస్‌తో జాన్ అనే ప్రేమకథా చిత్రంలో ఆడిపాడుతోంది.. వీటితోపాటు బాలీవుడ్‌లో పలు భారీ చిత్రాలకు కమిట్ అవుతోంది.. ఇంత బిజీగా ఉన్నా

అమ్మడు టైమింగ్

రెగ్యులర్‌గా ఈ అమ్మడు ఫొటోషూట్లతో సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడు తోంది.. ప్రస్తుతం ముంబైలో లాక్మే ఫ్యాషన్ ఈవక్‌లో 2019లో అదిరిపోయే క్యాట్ వాక్ చేసి ఔరా అన్పించింది.. ఒక క్షణంలో హైదరాబాద్‌లో షూటింగ్‌లో ఉంటే మరో క్షణం విదేశీ లొకేషన్‌లో ప్రత్యక్షమవుతోంది.. ఆ తర్వా త ముంబైలో ఎలా వాలిపోతుందో తెలియటం లేదని అంటున్నారు. ఈ అమ్మడి టైమింగ్ డిఫరెంట్ అంటూ పొగిడే స్తున్నారు.








సైటెక్

వార్త, విజయవాడ, బుధవారం ఫిబ్రవరి 6 2019

ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్

ప్రస్తుతం మన ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తున్న నేటివ్ యాప్స్‌కి భిన్నంగా పనిచేసేవే ఈ ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్. వీటి గురించి మనకు అర్థం కావాలంటే, ముందుగా ప్రస్తుతం మనం వాడుతున్న నేటివ్ అప్లికేషన్ల గురించి వివరంగా తెలుసుకోవాలి. ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్ మామూలు వెబ్‌సైట్‌ల మాదిరిగానే పనిచేస్తాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే ఇంటర్నెట్‌లో నచ్చిన వెబ్‌సైట్ ఎలాగైతే బ్రౌజర్లలో వేగంగా లోడ్ అవుతుందో, సరిగ్గా అదే విధంగా ప్రోగ్రెసివ్ వెబ్ యాప్ కూడా నేరుగా ఇంటర్నెట్ ఆధారంగా అప్పటికప్పుడు ఫోన్లోకి, లేదా కంప్యూటర్‌లోకి లోడ్ అవుతుంది. అంతే తప్పించి ప్రత్యేకంగా నేటివ్ యాప్‌లా ముందే ఫోన్లో ఇన్‌స్టాల్ చేయాల్సి అవసరం లేదు. అంటే పరోక్షంగా.. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఒలా వంటివి తరచూ వాడే అనేక సర్వీసులు పొందటం కోసం ప్రత్యేకంగా గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుండి యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన ఇబ్బంది లేదు. పరోక్షంగా ఇది మన ఫోన్లోని డివైజ్ స్టోరేజ్‌ని ఆదా చేస్తుంది కూడా! ఇకపోతే ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్ అన్ని రకాల డివైజ్‌లలోనూ ఒకే రకమైనా ప్రయోజనాలు అందిస్తూ ఉంటాయి. ఉదాహరణకు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నా, ఐ ఫోన్ ఉన్నా, లేదా లేటెస్ట్ ఐఫోన్ ఉన్నా, ఐదేళ్ల క్రితం ఫోన్ ఉన్నా ప్రోగ్రెసివ్ వెబ్ యాప్ అన్నిచోట్ల ఒకేలా పనిచేస్తుంది.



నేటివ్ యాప్ అంటే యాప్‌స్టోర్ ద్వారాగానీ ఫోన్‌లోకి పూర్తిస్థాయిలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలుపడే అప్లికేషన్లను నేటివ్ అప్లికేషన్స్ అంటారు తర్వాత చెప్పుకోబోయే ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్‌తో పోలిస్తే, ఈ నేటివ్ యాప్స్ పనితీరు అద్భుతంగా ఉంటుంది. అవి వేగంగా లోడ్ అవుతాయి కూడా. అంతేకాదు, ఇలాంటి నేటివ్ యాప్స్ ఫోన్లో పొందుపరచబడిన బ్లూటూత్, ఎన్ఎఫ్‌సి, ఫ్లాష్‌లైట్ వంటి ఇతర సెన్సార్లని కూడా అవసరాన్ని బట్టి యాక్సెస్ చేయగలుగుతాయి. ఫోన్ ద్వారా పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందాలంటే నేటివ్ యాప్స్‌ని మించిన ప్రత్యామ్నాయం అప్లికేషన్ తయారు చేయాలి. క్యాబ్ బుక్ చేయడానికి యాప్ తీసుకుంటే ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే ఫోన్ల కోసం సంస్థలు ప్రత్యేకంగా యాప్ డెవలప్ చేయాలి. దాన్ని యధాతథంగా ఐఫోన్లలో వాడడానికి సాధ్యపడదు. మళ్లీ ప్రత్యేకంగా సంబంధిత ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లను ఆసరాగా తీసుకుని కోడ్ రాయవలసి ఉంటుంది.


పి.డబ్ల్యు.ఎ

ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్ కొత్తగా వచ్చిన టెక్నాలజీ ఏం కాదు. చాలా మందికి వెబ్ యాప్స్ గురించి తెలిసే ఉంటుంది. అనేక సర్వీసులు ప్రత్యేకంగా డివైజ్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం లేకుండా నేరుగా సంబంధిత వెబ్ సైట్ల ద్వారా మనకు కావలసిన పనులు చేసి పెడుతూ ఉండేవి. ఆన్‌లైన్ ఫొటో ఎడిటర్ వెబ్ యాప్స్ అనేకం ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. వీటిలోకి ఒక ఫొటో అప్‌లోడ్ చేసిన వెంటనే నేరుగా ఆన్‌లైన్‌లోనే బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్, మేకప్ లాంటివన్నీ చేసుకుని, అవసరం అయితే టెక్ట్స్ కూడా జత చేసుకుని ఫైనల్ ఫొటో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇలా చాలాకాలం నుండి ఉన్న వెబ్ యాప్స్ నుండి స్ఫూర్తి పొంది మరింత ఫ్లెక్సిబుల్‌గా అందుబాటులోకి తీసుకురాబడిన కాన్సెప్టే ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్.

ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. యాప్‌కి సంబంధించిన కీలకమైన ప్రోగ్రామింగ్ మాడ్యూళ్లు అన్నీ ఆ సంస్థ సర్వర్ నుండి గానీ లేదా అమెజాన్ క్లౌడ్ సర్వీసెస్ వంటి చోట్ల హోస్ట్ చెయ్యబడి గానీ లోడ్ అవుతాయి. నేరుగా ఇవి సర్వర్ నుండి లోడ్ అవుతున్నప్పటికీ చాలా లైట్ వెయిట్ కలిగి ఉండటం వలన నిజంగా మన ఫోన్లో ఇన్‌స్టాల్ అయినట్లే వేగంగా లోడ్ అవుతున్నప్పటికీ చాలా లైట్ వెయిట్ కలిగి ఉండటం వలన నిజంగా మన ఫోన్లో ఇన్‌స్టాల్ అయినట్లే వేగంగా లోడ అవుతాయి. వాస్తవానికి ఏదైనా ప్రోగ్రేసివ్ వెబ్ యాప్‌ని మొదటిసారి మన ఫోన్‌లో ఓపెన్ చేసినప్పుడు కొద్దిగా ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఆ తర్వాత ఆ యాప్‌కి సంబంధించిన క్యాషే డేటా కొంత మన ఫోన్లోనే పదిలంగా భద్రపరచబడడం వల్ల మళ్లీ మళ్లీ ఆ యాప్ ఓపెన్ చేసేటప్పుడు మునుపటికంటే వేగంగా ఓపెన్ అవుతుంది.

ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్ దాదాపు మనం గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకునే నేటివ్ యాప్స్ మాదిరిగా పనిచేస్తాయి.

ఏదైనా వెబ్‌సైట్ ఓపెన్ చేసినప్పుడు, వెంటనే స్క్రీన్ పై భాగంలో యాడ్‌టు హోమ్ స్క్రీన్ అనే ఎ ా ు ే స జ ్ చూపించబడినట్లయితే ఆ వెబ్‌సైట్‌కి ప్రోగ్రెసివ్ వెబ్ అప్లికేషన్ ఉన్నట్లు భావించాలి.



ప్రతి వెబ్‌సైట్‌కు ప్రత్యేకంగా మొబైల్ వెర్షన్ లభిస్తోంది. సరిగ్గా ఆ మొబైల్ వెర్షన్ నుండి ప్రోగ్రెసివ్ వెబ్ యాప్స్‌ని తయారు చేయవచ్చు. గూగుల్ క్రోమ్ వాడే వారు లైట్‌హైస్ అనే ఎక్స్‌టెన్షన్ ఇన్‌స్టాల్ చేసుకుని తాము నిర్వహిస్తున్న వెబ్‌సైట్ ప్రోగ్రెసివ్ వెబ్ యాప్‌గా మార్చుకోవడానికి అనుకూలంగా ఉందో లేదో పరీక్షించుకోవచ్చు. అలాగే ప్రోగ్రెసివ్ యాప్ కోసం ప్రత్యేకంగా ఒక ఐకాన్ రెడీ చేసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటు.. వెబ్‌సైట్ యొక్క ఇండెక్స్ ఫైల్‌లో సర్వీస్ వర్కర్ స్క్రిప్ట్‌ని జత చేయడం ద్వారా, ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోయినప్పటికీ యూజర్ ఫోన్లో సైట్ పనిచేసేలా ఏర్పాటు చేయవచ్చు అలాగే లోగోలు వంటి మారని రిసోర్సులకు సంబంధిచిన క్యాషేని డివైజ్‌లో స్టోర్ చేయడం కోసం ఓ క్యాషే ఫైల్‌ని క్రియేట్ చేయాలి. హోమ్ స్క్రీన్‌లో జత చేయడం కోసం ఒక మేనిఫెస్ట్ ఫైల్‌ని రెడీ చేసుకుంటే సరి. అంతే ప్రోగ్రెసివ్ వెబ్ యాప్ సిద్ధమైనట్లే.

రచనలకు ఆహ్వానం

సైటెక్ పేజీలో ప్రచురణకుగాను శాస్త్ర, సాంకేతిక రంగాలు, ఆధునిక టెక్నాలజీ, వివిధ సాంకేతిక కోర్సులకు సంబంధించిన వ్యాసాలు, పరిశోధనలను రచయితలు పంపవచ్చు.
చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
ఇ మెయిల్: features@vaartha.com

టైల్స్‌కి అంటించేలా..

గోడలకు కొట్టినట్లు టైల్స్‌కి ఎక్కడపడితే అక్కడ మేకులు కొట్టలేం. కొట్టినా బాగుండదు. టైల్స్‌కి అంటుకుపోయే సక్కింగ్ హుక్‌లకు షాంపూలు, కండిషనర్ బాటిళ్ల లాంటివి తగిలించే వీలుండదు. ఈ సమస్యకు పరిష్కారంగా ఇప్పుడు రెండు వైపులా అంటుకుపోయే లక్షణం ఉన్న డబుల్ సైడెడ్ సక్షన్ కప్ ప్యాడ్‌లు మార్కెట్లోకి వస్తుఆన్నయి. వీటిని బాత్‌రూమ్‌లోను వంటగదిలోనూ ఉన్న టైల్సుకి చెక్కలకీ ఎక్కడైనా సులభంగా అంటించేయవచ్చు. తర్వాత ఆ సక్షన్ ప్యాడ్‌ల మీద మనం ఏ వస్తువును పెట్టినా కింద పడిపోయకుండా పట్టి ఉంచుతాయి. చెయ్యి, కాలు, చేప, సీతాకోకచిలుక, ఆపిల్‌లంటి రకరకాల రూపాల్లోనూ రంగుల్లోనూ వస్తున్న ఇవి చూడ్డానికి ఆకర్షణీయంగా ఉంటాయి.





మసాజ్ చేసే బ్యాగ్

చాలా మందికి బ్యాక్‌ప్యాక్ మోయకుండా గడవని రోజు ఉండకపోవచ్చు. బ్యాగుని మోసీ మోసీ భుజాలు, వీపు అప్పుడప్పుడు నొప్పిగా అనిపిస్తాయి. మనమే నొక్కుకుని మసాజ్ చేసుకునే సందర్భాలు అనేకం. మరి, ఈ ఇబ్బందిని అధిగమించేలా వీపుపై వేలాడే బ్యాగే మసాజ్ చేస్తే! బాగుందిగానీ బ్యాగు వెనక అందుకు తగిన సిస్టమ్ ఉంది. పైనా, కిందా మసాజర్లకు ఏర్పాటు చేశారు. బ్యాగుకి ఉన్న బటన్‌ని నొక్కి మసాజ్ చేయించుకోవచ్చు. అంతేకాదు బ్యాగులో బిల్ట్‌ఇన్‌గా పవర్‌బ్యాంకుతో కూడిన యూఎస్‌బి ఛార్జర్ ఉంటుంది. రెండు పోర్టులతో ఫోన్, ట్యాబ్‌లను ఛార్జి చేసుకోవచ్చు.



గోడలో కలిసిపోయే టివి



హాలు అందంగా కనిపించేందుకు ఎదురుగా ఉండే గోడకు మంచి సీనరీ ఉన్న వాల్‌పేపర్‌ని అంటించడమో చూడచక్కని పెయింట్ వేయించడమో చేస్తాం. కానీ ఇప్పుడొచ్చే టీవిలు ఆ అందమైన గోడను కప్పేసేంత పెద్దగా ఉంటున్నాయి. టివి ఆన్ చేసినపుడు పర్లేదుగానీ ఆఫ్ చేసినపుడు నల్లగా కనిపించే ఆ స్క్రీన్ గోడ అందానికి అడ్డంగా కనిపిస్తుంటుంది. క్యూఎల్‌ఈడీయాంబియంట్ మోడ్ టివి ఊసరవెల్లిలా రంగులు మార్చి ఎక్కడ పెడితే ఆ గోడ స్క్రీన్‌లో పూర్తిగా కలిసిపోతుంది. దీనికోసం ఈ టీవీని పెట్టే గోడని ముందుగా ఓ ఫొటో తీసి టివిలో అప్‌లోడ్ చేస్తే చాలు.

ఆఫ్ చేసినప్పుడు టివి యాంబియంట్ మోడ్‌లోకి వెళ్లిపోయి మనం అప్‌లోడ్ చేసిన ఫొటో ప్రత్యక్షమైపోతుంది. దాంతో టివి గోడలో కలిసిపోయి, అక్కడ టివి పెట్టకముందు గోడ ఎలా ఉందో అలాగే కనిపిస్తుంది. ఈ ఊసరవెల్లి టివితో కొత్తవాళ్లను సర్‌ప్రైజ్ కూడా చేయవచ్చు.

రిఫ్లెక్టెడ్ అల్ట్రావయొలెట్ ఇమేజింగ్ సిస్టమ్

రిఫ్లెక్టెడ్ అల్ట్రావయోలెట్ ఇమేజింగ్ సిస్టమ్‌తో హంతకులు తుడిచేసిన, కడిగేసిన ఆధారాలే కాదు, నేలపై పడి ఆరిపోయిన చెమట చుక్కలూ, పెనుగులాటలో రాలిన వెంట్రుకలు.. వంటివి ఉన్నా చాలు ఇది చూపించగలదు. ఎక్స్‌- క్యాట్ ఒక మొబైల్ ల్యాబ్‌లాంటిది. నేరస్తులు వాడే ఎలాంటి రసాయనానికి సంబంధించిన అనుపానుల్నైనా పట్టించేస్తుంది. ముఖ్యంగా మాదకద్రవ్యాల రవాణా కేసుల్లో కొన్ని నిమిషాల్లోనే నేరస్తులు పట్టుబడేలా సహకరిస్తుంది. సూపర్‌లైట్, ఎక్స్‌క్యాట్ ఇవి రెండూ క్లూస్ టీమ్ అమ్ముల పొదిలో కీలకమైన అస్త్రాలు. ఇవేకాకుండా పోలీసులు కోర్టులో నేరం జరిగిన తీరుని నివేదించడానికి ఉపయోగించేందుకు త్రీడి స్కానర్ పరికరాలు, విజో డ్రాయింగ్ సాఫ్ట్‌వేర్‌లూ, ఆయిల్ డిటెక్టర్‌లూ ఉపయోగపడుతున్నాయి.





చీకటి పట్ల అవగాహన

పగల్లానే రాత్రి కూడా కాంతితో మెరిసిపోవడానికి శాస్త్రవేత్తలు కృత్రిమ జీవం పోశారు. కాంతి అవసరమే కానీ అవసరానికి మించి కళ్లు మిరమిట్లుగొలిపే కాంతి అవసరమో అనే విషయం గురించి ఆలోచించలేదు. ముఖ్యంగా వీధిలైట్ల కోసం వాడే ఎల్‌ఈడి లైట్ల కాంతిపుంజాలు అవసరానికి మించి ఉండటంతో కాంతి దుర్వినియోగం పెరుగుతూ వచ్చింది. గత పదేళ్లలో ఈ సమస్య మరీ తీవ్రతరం అయ్యింది. ఈ కృత్రిమ కాంతి అద్భుతాలు నిండిన ఆకాశాన్ని చూడనివ్వకుండా అడ్డుకోవతంతోపాటు మానసిక సమస్యలు పెరగడానికీ కారణముతోంది. మరోపక్క రాత్రిపూట సంచరించే నిశాచర జీవుల పాలిట శాపంగా మారి పర్యావరణ సమతుల్యతకి పెనుసవాలుగా మారింది.



ఈ పరిస్థితులని నివారించి స్వచ్ఛమైన తారలు నిండిన ఆకాశాలని కాపాడుకునేందుకు ఇంటర్నేషనల్ డార్క్‌స్కై అసోసియేషన్ సంస్థ ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిమ్మచీకటి ప్రాంతాలని గుర్తించి వాటిని సంరక్షించడం, పట్టణప్రాంతాల్లో కృత్రిమ కాంతి చొరబడకుండా చేసి చీకటిని కాపాడటం, డార్క్‌స్కై పార్కులు ఏర్పాటు చేయడం, ప్రజల్లో చీకటి పట్ల అవగాహన తీసుకురావడం, నిశాచరజీవులూ, సముద్ర తాబేళ్ల జీవనానికి ఇబ్బందులు రాకుండా వాటి సంతతి పెరిగేటట్టు చేయడం ఇంటర్నేషనల్ డార్‌స్కై లక్ష్యాల్లో కొన్ని. సముద్ర తాబేళ్లు రాత్రిపూట చీకట్లో మాత్రమే గుడ్లని పొదుగుతాయి. కానీ ఫడ్‌లైట్ల వల్ల తాబేళ్ల సంతతి గణనీయంగా తగ్గిపోతూ వచ్చింది. ఇక మనుషుల విషయాని వస్తే ఊబకాయం, ఆందోళన, నిద్రలేమి సమస్యలు, మధుమేహం,



సంతానఫాఫల్యత తగ్గిపోవడం, చర్మ క్యాన్సర్లు రావడానికి కృత్రిమ కాంతికి సంబంధం ఉందని ఈ సంస్థ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. రాత్రి, పగలు.. అందుకు అనుగుణంగా శరీరం స్పందించే తీరు ఒకటి ఉంటుంది. దీనినే సర్కాడియమ్ క్లాక్ లేదా జీవగడియారం అంటారు. దీని పనితీరు బాగుంటే మెలటోనిన్ విడుదల సవ్యంగా ఉంటుంది. మంచినిద్రకి, థైరాయిడ్, పాంక్రియాస్, అండాశయాల పనితీరు, అడ్రినల్ గ్రంథి పనితీరు సవ్యంగా జరగడానికి ఈ మెలటోనినే కారణం. క్రమంగా ఇప్పుడు మెలటోనిన్ విడుదలలోనూ సమస్యలు ఎక్కువవుతున్నాయి. కాంతి వృధాని అరికట్టడమే దీనికి పరిష్కారం అంటున్నారు నిపుణులు.

బేషరతు పూచీకత్తుకు రుణదాతల డిమాండ్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఎస్సెల్ గ్రూప్ వివాదంతో సంక్షోభంతో చిక్కుకున్న జి ఎంటర్‌టైనె మ్ంట్ అధినేత సుభాష్ చంద్రకు మరో కొత్త చిక్కు వచ్చిపడింది. తాజాగా జి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వాటాదారులు, రుణదాతలు, రుణ చెల్లింపుల విషయంలో సుభాష్ వ్యక్తిగత పూచికత్తు సమర్పించాలని డిమాండ్ చేశారు. మార్పులేని, షరతులు లేని విధ ంగా చెల్లింపుల బాధ్యతకు వ్యక్తిగత హామీని ఇవ్వాలని వారు డిమాండ్ చేయడంతో సుభాష్ చంద్ర పరిస్థితి ఘోరంగా మారింది. గతంలో జి ఎంటర్‌టైన్‌మెంట్‌కు రుణదాతల కమిటీ(సిఒఎల్)కి మధ్య జరిగిన అధికారిక ఒప్పందం ప్రకారం మీడియా ఆస్తుల మీద రుణదాతలకు ఎక్కువ నియంత్రణ దొరికట్లైంది. ఆస్తుల విక్రయాలు, రుణ చెల్లింపుల కోసం నిధుల సమీకరణ సిఒఎల్ కమిటీ కనుసన్నల్లో జరగాలని ఉంది. ఇప్పటికే రుణదాతల వద్ద లిస్టెడ్ కంపెనీలైన జి ఎంటర్ టైన్మెంట్, డిష్ టివి ఈక్విటీ వాటాలు ఉన్నాయి. రుణదాతలు అడిగిన వ్యక్తిగత హామీని, లేదా పూచికత్తు డిమాండ్‌ను జి గ్రూప్ అధినేత సుభాష్ చంద్ర ఒప్పుకు న్నారు. దీనికి సంబంధించి రుణదాతల బృందానికి, జి సంస్థకు మధ్య ఒక ఒప్పందం కూడా జరిగింది. దీని ప్రకారం రుణ దాతల బృందానికి జి పై అపరిమిత అధికారాలు సంక్రమించాయి. రుణదాతలకు జి గ్రూప్ దాదాపు రూ.13,500 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీనికి గాను జి ఎంటర్‌టైన్మెంట్, డిష్ టివిల్లో వాటాలను హామీగా ఇచ్చారు. దీనిపై జీ సంస్థ స్పందిస్తూ ఆదివారం చెప్పినట్లుగానే మా రుణదాతలు దివాలా ప్రక్రియను ప్రారంభించారు. ఎస్సెల్ గ్రూప్ కోలుకొని వ్యూహాత్మక వాటాలను విక్రయించేందుకు తగిన సమయం ఇస్తారు. దీనివల్ల ఎస్సెల్ గ్రూప్ వాటాలను తక్కువకు విక్రయించాల్సిన అవసరం రాదు. గోప్యత దృష్ట్యా ఈ ఒప్పంద వివరాలను వెల్లడించలేము అని పేర్కొంది. వ్యూహాత్మక వాటాల విక్రయం నుంచి రుణదాతలకు లాభాన్ని ఇవ్వడంతోపాటు వారి సొమ్ముకు వ్యక్తిగత పూచికత్తు ఇచ్చినట్లు స్పష్టమైంది. దీనికి సెబి, అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్ ఇండియాలు కూడా పరిశీలించాయి. జి వాటాదారుల పెట్టుబడులపై ప్రభావం చూపకుండా ఈ ప్రక్రియ పూర్తికావాలని సెబి సూచించింది. జి గ్రూప్‌కు రుణాలు ఇచ్చిన వారిలో అత్యధిక శాతం మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలే ఉండటం విశేషం. వీటిలో ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఎంఎఫ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్స్, ఫ్రాంక్లిన్ టెంప్లెషన్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎంఎఫ్ వంటి కంపెనీలు జి గ్రూప్‌కు పెద్ద మొత్తాల్లో రుణాలిచ్చాయి. అయితే, కంపెనీ ఆస్తుల విక్రయాలకు సంబంధించి వారానికి ఒకసారి, నెలకొక సారి రుణదాతలు, వాటాదారులతో సమావేశాలు నిర్వహించి విక్రయ పురోగతులను తెలియపరుస్తామని జి గ్రూప్ ఎండి పేర్కొన్నారు. నేటి మార్కెట్లో జి షేర్లు పుంజుకొన్నాయి. ట్రేడింగ్ ప్రారంభంలో లాభాలతో మొదలైన జి షేరు ట్రేడింగ్ జరిగే కొద్ది మరింత పెరిగింది. నేటి మంగళవారం మార్కెట్లో దాదాపు 2.88శాతం లాభంతో రూ.357.75వద్ద ట్రేడవుతోంది. రుణదాతలతో ఒప్పందం కొలిక్కి రావడంతో ఇన్వెస్టర్లు విశ్వాసాన్ని నింపింది.

బులియన్ ధరలు

	4 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	403	Hyderabad
నెక్ రేట్లు (6 - 2 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ4.65		(Retail Price Rs.4.65)
విజయవాడ	401	Vijayawada
గోదావరి	401	Godavari
విశాఖపట్నం	406	Visakha
వరంగల్	405	Warangal
చిత్తూరు	438	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	456	Mumbai
న్యూఢిల్లీ	427	New Delhi
కోల్‌కతా	430	Kolkata
బెంగళూరు	435	Bangalore
నమక్కల్	430	Namakkal

స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 5: దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు మంగళవారం ఎక్కడి సూచీలు అక్కడే అన్నట్లు ముగిసాయి. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరించడంతో ట్రేడింగ్ ప్రారంభం నుంచీ సూచీలు హెచ్చుతగ్గుల మధ్య సాగాయి. చివరికి స్వల్ప లాభాలతో సెన్సెక్స్, నిఫ్టీ ముగిసాయి. సెన్సెక్స్ 34పాయింట్లు పెరిగి 36617వద్ద స్థిరపడగా, నిఫ్టీ 22 పాయింట్లు పెరిగి



10,934వద్ద స్థిరపడింది. టెక్ దిగ్గజాలకు డిమాండ్ పెరగడంతో సోమవారం అమెరికా స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిసాయి. ఎన్ఎస్ఇలో మీడియా 2.3శాతం, ఆటో ఒక శాతం చొప్పు పెరిగాయి. అయితే రియల్టీ 2.25శాతం, మెటల్, ఎఫ్ఎంసిజి ఒక శాతం చొప్పున నీరసించాయి. నిఫ్టీ దిగ్గజాలలో జీ, టైటాన్, యుపిఎల్, డాక్టర్ రెడ్డీస్, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఎంఅండ్ఎం, ఐషర్ ఇండియా 5నుంచి 2 శాతం మధ్య పెరిగాయి. ఇతర బ్లూచిప్స్‌లో కోల్ ఇండియా, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎస్ బ్యాంకు, ఒఎన్‌జిసి, ఇన్‌ఫ్రాటెల్, ఐఒసి, ఐబి హౌసింగ్, ఐటిసి, సన్‌ఫార్మా 2.7శాతం నుంచి ఒక శాతం మధ్య డీలాపడ్డాయి. రియల్టీ స్టాక్స్‌లో ఇండియా బుల్స్ ఆరు శాతం క్షీణించగా, గోద్రెజ్ ప్రాపర్టీస్, ఫీనిక్స్, యూనిటెక్, బ్రిగేడ్, డిఎల్ఎఫ్, ఒబెరాయ్ 4.4శాతం నుంచి 1.5శాతం మధ్య క్షీణించాయి. ఒడుదుడులను వదిలి మార్కెట్లు లాభాలతో నిలవగా, చిన్న షేర్లలో అమ్మకాలు పుంజుకున్నాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.5శాతం, స్మాల్ క్యాప్ 0.75శాతం చొప్పున పతనమయ్యాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1696నష్టపోగా, 864మాత్రమే పుంజుకున్నాయి. నగదు విభాగంలో సోమవారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.112కోట్లు, దేశీయ ఫండ్స్ రూ.65కోట్లు చొప్పున పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు.

తగ్గిన ఎఫ్‌డిఐ నిధుల రాక!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గడచిన తొమ్మిదినెలల్లో 11శాతం క్షీణించి 22.66 బిలియన్ డాలర్లకు చేరింది. ఏప్రిల్ సెప్టెం బరు మధ్యకాలంలో వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదలచేసిన గణాంకాలను చూస్తే గత ఏడాది తొమ్మిదినెలలో 25.35 బిలియన్ డాలర్లు వచ్చాయి. సింగపూర్ నుంచి అత్యధికంగా ఎఫ్‌డిఐ ఏప్రిల్ సెప్టెంబరు నెలల్లో 8.62 బిలియన్ డాలర్లు వచ్చినట్లు తేలింది. మారిషస్ 3.88 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. భౌగోళికంగా ఇటీవల నెలకొన్న పరిణామాలు, అసెంబ్లీ ఎన్నికల్లో అధికారపక్షం వెనుకబడటం వంటి అంశాలు విదేశీ ఇన్వెస్టర్లకు అంచనాలను తారుమారు చేసాయి. భౌగోళికంగా అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలుసైతం ఇందుకు దోహదంచేసాయి. భారత్‌పరంగా ఆర్థికవృద్ధి లక్ష్యాలు, ఉత్పత్తిరంగం, ద్రవ్యోల్బణం సూచీలు వంటి వాటిపరంగాచూస్తే భారత్ కొంత విదేశీ పెట్టుబడుల గమ్యస్థానంగా ఉన్న స్థాయిని మార్చివేస్తున్నట్లు అంచనా. క్రమేపీ ఇపుడు



ఎన్నికల సంవత్సరం కావడంతో జులై నెల తర్వాత కానీ పెట్టుబడులపరంగా కొంత పెరుగుదల కనిపించకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
డాక్టర్‌రెడ్డీస్	2821.45	3.15
బజాజ్‌ఆటో	2710.65	2.58
గెయిల్‌ఇండియా	332.10	0.71
వేదాంతా	162.60	0.77
అపోలోటైర్స్	202.50	1.17
మారుతిసుజుకి	7093.60	1.51
యాక్సిస్‌బ్యాంకు	729.50	1.25
ఎంఅండ్ఎం	684.90	1.55
టెక్‌మహీంద్రా	751.00	0.25
హిండాల్కో	204.75	0.27
హెచ్‌సిఎల్	1047.75	0.28

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

భెల్	58.85	-9.39
పిజిజ్యుయెల్లరీ	65.85	-5.86
వక్రంగీ	42.60	-4.91
లూపిన్	837.70	-2.13
ఒఎన్‌జిసి	142.95	-2.26
డిఎల్ఎఫ్	159.75	-2.35
టాటామోటార్స్	175.80	-2.47
కోల్‌ఇండియా	216.40	-2.57
ఎన్ఎండిసి	93.90	-1.52
అంబుజాసిమెంట్స్	209.25	-1.53
కెనరాబ్యాంకు	231.15	-1.64

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్సడ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

జూబిలెంట్ డల్, బలరామ్ పూర్ జోరు


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: జిఎస్‌టి రేట్లలో ప్రభుత్వం చేపట్టిన కుదింపును కస్టమర్లకు అందించకుండా బిజినెస్ నిర్వహించిన నేపథ్యంలో ఎన్ఎఎ రూ.41.4కోట్ల మేర జరిమానా విధించినట్లు జూబిలెంట్ ఫుడ్ వర్క్స్ స్టాక్ ఎక్ఛేంజీలకు వెల్లడించింది. అయితే ధరల పెంపుకంటే ఇన్‌పుట్ క్రెడిట్ విత్‌డ్రాయల్ అధికం కావడంతో నష్టం ఏర్పడినట్లు వివరించింది. ఈ అంశాన్ని ఎన్ఎఎ పరిగణించలేదని వివరించింది. కాగా, రెస్టారెంట్లపై జిఎస్‌టిని 5 శాతానికి కుదించడం వ్యాపారాభివృద్ధికి దోహదం చేయనున్నట్లు అభిప్రాయపడింది. చట్టాల అమలుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంటూ, జిఎస్‌టి లబ్ధిని వెనువెంటనే వినియోగదారులకు అందించనున్నట్లు తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 5 శాతం క్షీణించి రూ.1327వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.1365నుంచి 1323మధ్య ఊగిసలాడింది. అదేవిధంగా బలరామ్‌పూర్ కూడా ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో నికర లాభం రెట్టింపునకు పెరిగి రూ.120కోట్లను దాటింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.1008కోట్ల నుంచి రూ.963కోట్లకు



పడిపోయింది. ఇది 4 శాతం క్షీణత కాగా, ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 3శాతం పెరిగి రూ.105వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.109వరకూ పెరిగింది. కంపెనీలో ప్రమోటర్లకు 40.98శాతం వాటా ఉంది.

ఎయిర్‌టెల్ డౌన్, ఎబి ఫ్యాషన్ అప్

ముంబై, ఫిబ్రవరి 5: దేశీయ మొబైల్ సేవల దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ రేటింగ్‌ను గ్లోబల్ దిగ్గజం మూడీస్ ఇన్వెస్టర్ సర్వీసెస్ డీలాపడింది.



క్యాష్‌ఫ్లోపై ఒత్తిడి కొనసాగుతున్న నేపథ్యంలో జంక్ స్టేటస్‌కు ఎయిర్‌టెల్ రేటింగ్‌ను సవరించింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 1.6శాతం క్షీణించి రూ.302వద్ద ట్రేడవుతోంది. ఎయిర్‌టెల్ రేటింగ్‌ను మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ బిఎ3 నుంచి బిఎ1కు సవరించింది. దీనివల్ల ఔట్‌లుక్‌ను ప్రతికూలంగా ప్రకటించింది. ఎబి ఫ్యాషన్ రిటైల్ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించడంతో ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రిటైల్ షేరు వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 3 శాతం పెరిగి రూ.214వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.217వరకూ పెరిగింది. ఈ ఆర్థిక సంత్సరం మూడవ త్రైమాసికంలో ఈ సంస్థ నికర లాభం రెట్టింపునకు పెరిగి రూ.70కోట్లను దాటింది. మొత్తం ఆదాయం కూడా 23శాతం పెరిగి రూ.2295కోట్లకు చేరింది. లూయిస్ ఫిలిప్, వేన్ హుస్సేన్, అలెన్ సోలీ తదితర సుప్రసిద్ధ బ్రాండ్ల ఈ కంపెనీలో ప్రమోటర్లకు 59.24శాతం వాటా ఉంది.

పిఎన్‌బికి ఫలితాల జోష్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: పిఎస్‌యు దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 3శాతం పెరిగి రూ.75.5వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.76.5నుంచి 74మధ్య ఊగిసలాడింది. ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో పిఎన్‌బి 7శాతం వృద్ధితో రూ.246.5కోట్ల నికర లాభం సాధించింది. నికర వడ్డీ ఆదాయ కూడా 7.6శాతం పెరిగి రూ.4290కోట్లకు చేరింది. రూ.2754కోట్ల మేర



ప్రొవిజన్లు చేపట్టింది. గతేడాది మూడవ త్రైమాసికంలో ఇవి రూ.4467 కోట్లుగా నమోదయ్యాయి. కాగా స్థూల మొండి బకాయిలు 17.16శాతం నుంచి 16.33 శాతానికి మెరుగుపడగా, నికర ఎన్‌పిఎలు కూడా 8.9శాతం నుంచి 8.22శాతానికి తగ్గాయి. ఫ్రాడ్‌కింద రూ.2014 కోట్ల మేర ప్రొవిజన్‌ను చేపట్టినట్లు బ్యాంకు తెలియచేసింది. ఐబిసి ఖాతాల నుంచి రూ.163కోట్ల ప్రొవిజన్లను రైట్‌బ్యాక్ చేసినట్లు వెల్లడించింది.


400స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు.. మరి మీరు..?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఈ సంవత్సరంలో భారతీయ మార్కెట్లు ఆశావహ ధృక్పధంతో ఉంటాయన్న నమ్మకంతో పలువురు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐఎస్), గత డిసెంబరు 2018లో దాదాపు 400 కంపెనీల్లో తమ పెట్టుబడులను పెంచారు. దేశీయ మార్కెట్లలో నెట్ సెల్లర్స్‌గా పేరొందిన ఈ ఎఫ్ఐఐలు ఈక్విటీస్, డెట్ రంగాల్లో తమ పెట్టుబడులను పెంచారు. గత డిసెంబరు త్రైమాసిక వరకూ వారు ఏఏ స్టాక్స్‌లో పెట్టుబడులను పెంచారో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఏస్ ఈక్విటీ వివరాలను వెల్లడించింది. వాటి ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు హెచ్‌డిఎఫ్, భారత్ ఫైనాన్షియల్స్ ఇన్‌క్లూజన్, ఇండియా బుల్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్, భారతీ ఇన్‌ఫ్రాటెల్, జీ ఎంటర్‌టైన్‌మెంట్, హీరో మోటోకార్ప్ వంటి వాటిలో అత్యధికంగా పెట్టుబడులను పెంచారు. సెబి వెల్లడించిన సమాచారం మేరకు 2018 అక్టోబర్లో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో దాదాపు రూ.21,000 కోట్లను పెట్టుబడులు పెట్టారు. డిసెంబరులో రూ.17,000కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. 2018 సంవత్సరం మొత్తం మీద చూస్తే, రూ0.75000కోట్ల వరకూ నగదు ఉపసంహరించుకున్నారు. అమెరికా డాలర్ బలపడటం, దేశీయంగా క్రూడాయిల్ ధరల పెరుగదల వంటి అంశాలు దీనికి కారణంగా నిలిచాయి. దేశీయ మార్కెట్లు విశ్లేషకులు మాత్రం విదేశీ ఇన్వెస్టర్లు మళ్లీ భారతీయ మార్కెట్లవైపే చూడబోతున్నారని, బడ్జెట్‌లో కూడా రానున్న ఐదు సంవత్సరాల్లో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతీయ ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ప్రకటించడం వంటి కారణాల వల్ల దేశీయ ఎమర్జింగ్ మార్కెట్లలోకి మళ్లీ విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ప్రవాహం వెల్లువెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా విదేశ3ఈ ఇన్వెస్టర్లు గత డిసెంబరు నాటికి దాదాపు 568కంపెనీల్లో తమ షేర్లను తగ్గించుకున్నారు. వీటిలో యాక్సిస్ బ్యాంకు, కెపిఐటి టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంకు, యుపిఎల్, కాక్స్‌అండ్ కింగ్స్, హెచ్‌డిఎఫ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఎన్ఐఐటి టెక్నాలజీస్, ఎస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఐడిఎఫ్‌సి, మైండ్ ట్రీ, సియాంట్, ఎంఅండ్ఎం, రిల్, సిప్లా వంటి కంపెనీలు ఉన్నాయి. ఇక ఎఫ్ఐఐలు పెట్టుబడులు పెంచకుండా, తగ్గ్ంచకుండా నిలకడగా వాటాలు ఉంచుకున్న కంపెనీలు దాదాపు 384ఉన్నాయి. వీటిలో టాటా స్టీల్, విసా స్టీల్, గ్లోబస్ పవర్, డిఎఫ్ఎం ఫుడ్స్, కిర్లోస్కర్ ఇండస్ట్రీస్, వోల్డ్‌ఆంప్ ట్రాన్స్ఫార్మర్స్, కామ్సన్ బయోటెక్ వంటివి ఉన్నాయి.

రబ్‌ఫిలా, ఆర్‌సిస్టమ్స్ పైపైకి

ముంబై, ఫిబ్రవరి 5: లేటెక్స్ రబ్బర్ త్రెడ్ తయారీకి అనుకూలంగా ఆరు ప్రొడక్షన్ లైన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలియచేసింది. దీంతో 15,000మెట్రిక్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని నెలకొల్పనున్నట్లు వివరించింది. అంతేకాకుండా 20వేల ఎంటి పేపన్ ఉత్పతి తసామర్థ్యాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. లెదర్, ఫుట్‌వేర్, టైర్ రీట్రేడింగ్ తదితర పరిశ్రమలకు అవసరమయ్యే అధెసివ్స్‌ను తయారు చేసే కంపెనీలో ప్రమోటర్లకు 57శాతం వాటా ఉంది. కాగా ప్రస్తుతం బిఎస్ఇలో రబ్‌ఫిలా షేరు దాదాపు 5 శాతం పెరిగి రూ.38వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా ఆర్ సిస్టమ్స్



ఇంటర్నేషనల్ కూడా అమెరికాలో అనుబంధ కంపెనీ ద్వారా షికాగో సంస్థ ఇన్నోవిజంట్ ఎల్ఎల్‌సి కొనుగోలు ప్రక్రియను పూర్తిచేసినట్లు ఆర్‌సిస్టమ్స్ ఇంటర్నేషనల్ తాజాగా తెలిపింది. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సర్వీసులను అందించే ఈ సంస్థ క్లయింట్లకు అడ్వాన్స్‌డ్ ఎనలిటిక్స్, డేటా ఇంజినీరింగ్, డిజిటల్ కనెక్టెడ్ సిస్టమ్స్ తదితర సేవలను సమకూర్చుతోంది. ఆర్ సిస్టమ్స్ ఇంటర్నేషనల్‌లో ప్రమోటర్లకు 51.17 శాతం వాటా ఉంది. కాగా, ప్రస్తుతం బిఎస్ఇలో ఆర్ సిస్టమ్స్ షేరు దాదాపు 3 శాతం పెరిగి రూ.50వద్ద ట్రేడవుతోంది.

సేవలరంగం వృద్ధి అంతంతమాత్రమే!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారత్ సేవలరంగం వృద్ధి వరుసగా రెండోనెలలో కూడా మందగించింది. ఉపాధి కల్పన అంతంతమాత్రంగానే ఉండటంతో రెండోనెలలో కూడా తగ్గిందని నిక్కీ పిఎంఐసూచీ వెల్లడించింది. కొత్త ఆర్డర్లు పెరిగినా గడచిన నాలుగునెలల వృద్ధితో పోలిస్తే నత్తనడకన ఉంది. కంపెనీలు నియామకాలు కొనసాగించడంలో కూడా తగుస్థాయిలో లేదని అంచనా. నిక్కీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ కార్యకాలాపాల సూచి డిసెంబరులో 53.2 పాయింట్ల నుంచి 52.2 పాయింట్లకు జనవరినెలలో తగ్గింది. 50 పాయింట్లకు పైబడితే వృద్ధిగాను, తగ్గితే వృద్ధి నష్టంగాను పరిగణిస్తారు. ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ ప్రస్తుతం నిర్వహించే రెపోరేట్ల సమీక్షలో కొంతమేర సవరణలు చేస్తుందన్న అంచనాలు కూడా ఉన్నాయి. మానిటరీ పాలసీ సమీక్ష ఈ నెల 7వ తేదీ జరగాల్సి ఉంది. నిక్కీ ఇండియా కాంపోజిట్ పిఎంఐ ఉత్పత్తిసూచి జనవరినెలలో 53.6 పాయింట్లుగా నమోదయింది. డిసెంబరు నెలతో పోలిస్తే ఏమాత్రం తగ్గలేదని అంచనా. ఇదిలా ఉంటే ప్రభుత్వం జనవరి 31వ తేదీ ఆర్థికవృద్ధి అంచనాలను 7.2శాతంగా అంచనా వేసింది. గత ఏడాది 6.7శాతం నుంచి వృద్ధి క్రమేపీ పెరిగి 7.2శాతంగా ఉంటుందని, వ్యవసాయరంగం రాబడులు, దిగుబడులు పెరిగి గ్రామీణ ఆర్థికవృద్ధికి ఊతం వేస్తారన్న అంచనాలతో క్రమేపీ ఆర్థికవృద్ధి పెరుగుతుందని అంచనా.

బడ్జెట్ అంచనాల్లో ఆర్థికలోటు 112%



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఆర్థికలోటు ఏప్రిల్ డిసెంబరు మాసాల్లో బడ్జెట్ అంచనాల్లో 112 శాతానికి చేరింది. దీనివల్ల సవరించిన అంచనాలపై ఎక్కువ ఒత్తిడి పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. తొమ్మిదినెలల కాలంలోనే 112శాతం చేరుకుందంటే మిగిలిన కాలానికి మరింతపెరిగే అవకాశం ఉందని అంచనా. ఆర్థికలోటు అంటేనే ఆదాయం, వ్యయం మధ్యతేడానే పరిగణనలోకి తీసుకుంటారు. ప్రభుత్వం ఆర్థికలోటు లక్ష్యాలను 3.3శాతంగా నిర్ణయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఈలోటును తాత్కాలిక బడ్జెట్‌లో 3.4శాతంగా ఉంటుందని వెల్లడించారు. ఆర్థిక మంత్రిపియూష్‌గోయల్ మాట్లాడుతూ రైతు బంధుకు రూ.20వేల కోట్లు కేటాయింపులవల్ల కొంత భారం పెరిగిందని అందువల్ల ఆర్థికలోటును లక్ష్యాలకు అనుగుణంగా చేరువలోకి తీసుకురాగులుగతామని వెల్లడించారు. గత గణాంకాలను చూస్తే సోమవారం కాగ్ విడుదల చేసిన సంఖ్యలనుచూస్తే మొదటిసారి తొమ్మిదినెలలకుగాను 7.01 లక్షల కోట్లకు చేరింది. బడ్జెట్ అంచనాలు 6.24 లక్షల కోట్లుగా మాత్రమే ఉన్నాయి. సుమారు సగటు శాతంగా చూస్తే బడ్జెట్ అంచనాలకు 112.4శాతానికి పెరిగింది. 2017-18 ఆర్థికసంవత్సరంలో ఈ లోటు 113.6శాతంగా నిలిచింది. పన్నులపరంగాచూస్తే ప్రభుత్వం సుమారుగా బడ్జెట్ అంచనాల్లో 63శాతం మాత్రమే సమీకరించగలిగింది. జిఎస్టీ వసూళ్లు కూడా గతంలో కంటే తగ్గాయి. ఇక వ్యయంపరంగా చూస్తే 75శాతంగా ఉంది. మూడుత్రైమాసికాల్లో ఇదేతీరు కనిపించింది. రాబడి వ్యయం 75శాతం ఉంటే మూలధన వ్యయం 70శాతంగా ఉంది. నిపుణుల అంచనాలను చూస్తే కొంతమేరకయినా ప్రభుత్వ వ్యయాన్ని కుదించి పునరేకీకరణకు కృషిచేయాల్సిన అవసరం ఉంది. ఇండియా రేటింగ్స్ ఆర్థికవేత్త దేవేంద్ర కుమార్ పంత్ మాట్లాడుతూ 2019 ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలను చూస్తే రాబడులు జనవరి మార్చి నాటికి 1.8 రెట్లు సగటు పెరగాల్సి ఉంది. తొమ్మిదినెలల్లో సాధించిన ఈ రాబడులు ఈ మూడునెలల్లో కనీసం కొంతవరకైనా ఉండాల్సిన అవసరం ఉంది. 2018 మార్చి నాటికిచూస్తే మూలధన వ్యయం ప్రతికూల స్థానంలో ఉంది. 2019 సంవత్సరానికిగాను 31,900కి తగ్గింది. తొలిత్రైమాసికంలో 31,900 కోట్ల నుంచి రూ.24,300కోట్లకు చేరింది. నాలుగో త్రైమాసికంలో 2019 మూలధన వ్యయం అదేస్థాయిలో నిలిచింది. ప్రభుత్వం వద్ద 55,600 కోట్లవరకూ బఫర్ నిల్వలున్నా యి. ఏలెక్కన చూసినా ఆర్థికలోటు లక్ష్యాలకు చేరువ కావడం కష్టమేనని తెలుస్తోంది. ఫలితంగా లోటు భర్తీకోసం ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను అయినా ఆకర్షించాలి లేదా పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను చేరుకోవాలి. అదీకాదనుకుంటే ఆర్‌బిఐ ఆధ్వర్యంలో బాండ్ల జారీద్వారా నిధులసేకరణకు ఉపక్రమించాల్సిన అవసర ంఎంతో ఉందని తెలుస్తోంది.

ఇకపై రైతులకు, ఎన్ఆర్ఐలకు 'యోనో' సేవలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఎస్‌బిఐ ఆధ్వర్యంలో అమలవుతున్న యోనోయాప్‌ను వచ్చే ఏప్రిల్ నుంచి బిజినెస్ రంగం, ఎన్ఆర్ఐలు, రైతులకు సైతం అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు ఎండి రజనీష్‌కుమార్ వెల్లడించారు. యోనో



అంటే యు ఓన్లీ నీడ్‌వన్ అని అర్ధం వచ్చేటట్లుగా ఈ యాప్‌ను రూపకల్పన చేసారు. 20-30 ఏళ్లమధ్యవయసు ఉన్న వారు వినియోగించే యోనోయాప్ ఇపుడు తన ఉనికిని విస్తరించింది. లైఫ్‌స్టైల్, బ్యాంకింగ్ సేవలకు వినియోగించే ఈ ప్లాట్‌ఫామ్‌ను ఇపుడు రోజుకు మూడులక్షలవరకూ లాగిన్‌లు అవుతున్నాయి. యోనో యువతలో విజయవంతం కావడంతో ఇదే సేవలను బిజినెస్ మెన్, రైతులు, ప్రవాసభారతీయులకు సైతం విస్తరించనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏప్రిల్ నుంచే ఈ సౌకర్యం అమలవుతుంది. యోనో రైతు సేవలకింద రైతు రుణాలు, అనేక వ్యవసాయ సంబంధిత సేవలు విత్తనాలు వాతావరణం సమాచారం, కిసాన్‌క్రెడిట్‌కార్డ్, రుణాలు బంగారం రుణాలు ఆన్‌లైన్ మండి లేదా మార్కెట్ సమాచారం అందిస్తుందని వెల్లడించారు. తొలుత ఆరు భాషల్లో ఈ యాప్ విడు దల చేస్తామన్నారు. 2017 నుంచి యోనో సుమారు 61 లక్షల మందికిపైగా వినియోగదారులు రిజిష్టరు అయినట్లు ఎండి వెల్లడించారు. ప్రతిరోజూ ఐదువేలకు తక్కువకాకుండా అప్లికేషన్లు వస్తున్నాయని, సుమారు 50 కోట్ల వరకూ పంపిణీ జరిగిందని అన్నారు. బ్యాంకు ఈసారి యోనో ఎస్‌బిఐ 20 అండర్ ట్వెటీ అవార్డులను పంపిణీ చేసిందని ఆయన వెల్లడించారు. సూపర్‌స్టార్‌ఫేమ్ జైరా వాసిమ్, రాజస్థాన్ జానపద గాయకుడు జసుఖాన్, భారతీయ క్రీడా షూటర్ మనుభాకర్ వంటి వారున్నారు. మొత్తం 20 మంది విజేతలకు అవార్డులు పంపిణీ చేసారు.

ప్రభుత్వానికి ఆర్‌బిఐ డివిడెండ్ రూ.69వేల కోట్లు!

ముంబయి, ఫిబ్రవరి 5: భారతీయ రిజర్వుబ్యాంకు ఈ ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వానికి రూ.69 వేల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లిస్తే ఆర్థికలోటు భర్తీకి కొంత సానుకూలత ఎదురవుతుందని నిపుణులు అటు ప్రభుత్వం కూడా అంచనా వేస్తున్నాయి. 2019-20 ఆర్థికసంవత్సరం అంచనాల్లో రూ.82,911 కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి డివిడెండ్ల రూపంలో రావాల్సి ఉంటుందని అంచనా వేసారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం సమకూరితే కొంతమేర ఆర్థికలోటు భర్తీ అవుతుందని నిపుణుల అంచనావేస్తున్నారు. ఇందులోభాగంగానే వచ్చే ఆర్థికసంవత్సరం ప్రారంభం ఏప్రిల్ నుంచి మొదలవుతున్నందున ఆ సంవత్సరంలోనే 69వేల కోట్లు డివిడెండ్ రూపంలో అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ తన తాత్కాలిక బడ్జెట్‌లో వచ్చే ఆర్థికసంవత్సరంలో వివిధ బ్యాంకుల నుంచి ఆర్థిక సంస్థల నుంచి ప్రభుత్వానికి 82,911 కోట్ల డివిడెండ్ అందుతుందని అంచనాలున్నట్లు వెల్లడించిన



సంగతి తెలిసిందే. ఈ లోపు ఆర్థికవ్యవస్థలో నగదు కొరతను తగ్గించేందుకు ఆర్‌బిఐ తనదైన శైలిలో నగదు సమీకరణ చేపట్టాల్సి ఉంది. జిసెక్స్ వేలంద్వారా నిధులు సమకూర్చుకోవడం ఒక ఎత్తు అయితే బ్యాంకులను విదేశీ బాండ్లు, మసాలా బాండ్ల రూపంలో నిధుల సమీకరణకు అనుమతించడం, విదేశీ ఫండ్ ఇన్వెస్టర్లకు సరళీకృత ఆంక్షలతో పెట్టుబడులను ఆమోదించడం వంటి అంశాలు ముందుముందు చోటు చేసుకోవాల్సి ఉంటుందని అంచనా. ఇందులోభాగంగా ముందు ఎన్‌బిఎఫ్‌సి రంగానికి ఎదురవుతున్న నగదు సంక్షోభాన్ని పరిష్కరించాల్సిన రిజర్వుబ్యాంకు బ్యాంకుల క్రమబద్ధీకరణలో భాగంగా తక్షణ సర్దుబాటు కార్యాచరణ(పిసిఎ) నుంచి కొన్ని బ్యాంకులను మినహాయించాల్సిన అవసరం కూడా ఉంది. ఈలోపు ఎన్‌సిఎల్‌టిలో బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిల రికవరీపై తరచూ సమీక్ష చేయడం ఇపుడు మూడులక్షల కోట్ల వరకూ ఉన్న రికవరీని రెండురెట్లు పెంచాల్సిన ఆవశ్యకత కూడా ఉంది. వీటన్నింటికంటే భిన్నంగా ముందు బ్యాంకులను పట్టిపీడిస్తున్న మొండి బకాయిల సమస్యను తక్షణమే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. సుమారు ఎనిమిది లక్షల కోట్లకుపైబడిన బ్యాంకు బకాయిలను తక్షణమే వసూలుకు ఉపక్రమిస్తే కొంతవరకైనా ఆర్థికవ్యవస్థలోకి నగదును చొప్పించవచ్చు. తద్వారా ఆర్థికలోటునుసైతం భర్తీచేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఫ్లిప్‌కార్ట్‌కు వాల్‌మార్ట్ గుడ్‌బై..?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారీ ఎత్తున పెట్టుబడులతో భారత్‌లోకి ప్రవేశించిన వాల్‌మార్ట్ భారత్ కార్యకలాపాల నుంచి నిష్క్రమిస్తోందా? ఇందుకు కారణాలేమిటి? ఆర్థిక వాతావరణం ఎలా ఉంది? భారత్ నుంచి ఎదురవుతున్న ఆంక్షలు ఏమిటి అన్న అంశాలపైనే ఇపుడు మార్కెట్లలో ఎక్కువగా ప్రచారం సుడులు తిరుగుతోంది. వాల్‌మార్ట్ ఇండియా ఇటీవలే ఫ్లిప్‌కార్ట్‌లో 77శాతం వాటాలను 16 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇ-కామర్స్ రంగంలో మరింత శక్తివంతం అయి దేశీయంగా గుత్తాధిపత్యం ఎదుర్కొంటున్న అమెజాన్ ఇండియా, ఇతర సంస్థలకు పోటీ ఇవ్వడం ద్వారా భారత్ మార్కెట్‌ను శాసించాలని చూస్తున్న ప్రణాళికలకు గండిపడింది. ఆర్థికసేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనాల ప్రకారంచూస్తే వాల్‌మార్ట్ భారత్ మార్కెట్ నుంచి నిష్క్రమించే అవకాశాలున్నాయని వెల్లడించింది. అమెరికా రిటైల్ దిగ్గజం దీర్ఘకాలికంగా ఎలాంటి లాభదాయకత ఉండకపోవచ్చుని అంచనా వేసిందని చెపుతోంది. అదే పోటీసంస్థ అమెజాన్ చైనాలో ఇదే చేసింది. కొత్త ఇ-కామర్స్ నిబంధనలు భారత్‌లో తెరపైకి వస్తున్న తరుణంలో బిజినెస్ నిర్వహణ మరింత వ్యయభరితం అవుతుందని, ఫ్లిప్‌కార్ట్ నష్టాల నుంచి రికవరీకూడా కొంత వ్యవధి పడుతుందన్న అంచనాలున్నాయి. భారత్ ఇ-కామర్స్ మార్కెట్ మరింతగా సంక్లిష్టంగా మారుతోందని మోర్గాన్ ఆస్టన్లీ అంచనావేసింది. 2017లో చైనాలో అమెరికా అమెజాన్ వైదొలిగిన చందంగా భారత్‌లో వాల్‌మార్ట్ అదేతీరును అనుసరిస్తుందని అంచనావేసింది. గత ఏడాది



మే నెలలోనే అమెరికా రిటైల్ దిగ్గజం ఇఆల్‌మార్ట్ 16 బిలియన్ డాలర్లతో ఫ్లిప్‌కార్ట్‌లో 77శాతం వాటా కొనుగోలుకు అంగీకరించింది. దేశీయంగా పెరిగిన ఫ్లిప్‌కార్ట్ మార్కెట్ విలువలు 20 బిలియన్ డాలర్లుగా అంచనావేసారు. మరింత వ్యయభరితం అవుతుందని అంచనా వేసారు. గత ఏడాది డిసెంబరు 26వ తేదీ దీపమ్ విభాగం ఇ-కామర్స్ మార్కెట్‌సంస్థలకు భారత్‌లో నిర్వహిస్తున్న సంస్థలకు కొత్త నిబంధనలు వెల్లడించింది. అమెరికాలో గట్టిపోటీ ఇస్తున్న అమెజాన్ డాట్ కామ్‌కు పోటీగా అవతరించవచ్చన్న అంచనాలతోనే ఈ కొనుగోళ్లుచేసింది. కొత్త నిబంధనల రూపంలోచూస్తే భారత్‌లో బిజినెస్ నిర్వహణ బి2బి విక్రయాలు హోల్‌సేల్ సంస్థగా ఉన్న మార్కెట్‌ప్లేస్ నుంచి విక్రేతలు 25శాతానికి మించి విక్రయించేందుకు వీలులేదు. అలాగే విక్రయసంస్థల్లో ఉత్పత్తిదారు ఎంతమాత్రం ఈక్విటీ వాటాలను కలిగి ఉండకూడదన్న నిబందనలు విధించింది. ఈ నిబంధనలు ఒకవిధంగా ఇకామర్స్ మార్కెట్‌ను దెబ్బతీస్తుందని మోర్గాన్‌స్టాన్లీ అంచనా వేసింది. దీనివల్ల వారి విక్రయాల్లో 70-80శాతం ఆన్‌లైన్ విక్రయాలకు భారీ గండిపడుతుందని సైతం అంచనావేసాయి. ఇక ఫ్లిప్‌కార్ట్ నష్టాలు కూడా 20 నుంచి 25శాతానికి పెరుగుతాయని, వాల్‌మార్ట్ 2019 రాబడుల్లో 1.5శాతం ప్రభావితంచేస్తాయన్న అంచనాలున్నాయి. ప్రతి వాటాకు వచ్చే రాబడి నిష్పత్తి కూడా తగ్గుతుందన్న అంచనాలున్నాయి. కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాత అమెజాన్ తన జాబితా నుంచి సుమారు నాలుగులక్షల ఉత్పత్తులను తొలగించిందని అంచనా. అదేస్థాయిలో ఫ్లిప్‌కార్ట్, వాల్‌మార్ట్‌లు కూడా ప్రయత్నిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. అంతకుముందు మోర్గాన్ స్టాన్లీ నిపుణులు వేసిన అంచనాలప్రకారం ఇ-కామర్స్ టర్నోవర్ 200 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నది తెలిసిందే. ఇ-కామర్స్ కొత్త నిబంధనల కారనంగా విదేశీ సంస్థలు మరికొన్ని భారత్ మార్కెట్ నుంచి వైదొలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

గెయిల్ నికరలాభం రూ.1681 కోట్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5: ప్రభుత్వరంగంలోని గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థ మూడో త్రైమాసికంలో నికరలాభం రూ.1681 కోట్లు అంచనా వేసింది. మార్కెట్‌నిపుణుల అంచనాలను తారుమారుచేస్తూ లాభాలుపెరిగాయి. డిసెంబరు 31వ తేదీతో ముగిసిన త్రైమాసికంలో గత ఏడాది 1262 కోట్ల కంటే మెరుగైన పలితాలను సాధించింది. 33.2శాతం లాభాలు పెరిగాయని అంచనా వేసింది. మూడోత్రైమాసికంలో నికర లాభాలు డాలర్లలో చూస్తే 234.32 మిలియన్ డాలర్లుగా నిలిచిందని కంపెనీ ప్రకటించింది. మొత్తం 16 మంది మార్కెట్ నిపుణులు వేసిన అంచనాలను చూస్తే లాభాలు మరింతగా పెరిగాయి. పెట్రోకెమికల్స్ రవాణాలో కీలకంగా పనిచేస్తున్న గెయిల్ సహజవాయువును పంపిణీ చేస్తోంది. ఈ త్రైమాసికంలో 1551కోట్లు రావచ్చని వేసిన అంచనాలను అధిగమించింది. గెయిల్ రాబడుల పరంగా చూస్తే 37.3శాతం పెరిగి 19,789కోట్లకు చేరాయి.



రాబడులపరంగా సహజవాయువు మార్కెటింగ్ విభాగంలో చూస్తే మొత్తంరాబడుల్లోమూడొంతులు వాటాను సాధించిందని, 46శాతం రాబడులు పెరిగాయని గెయిల్ అంచనావేసింది. మార్కెట్‌నిపుణుల అంచనాలను మించిన లాభాలుసంస్థ పనితీరును అద్దంపడుతున్నట్లు గెయిల్ వెల్లడించింది.

విద్యుత్ బకాయిలతో 3రాష్ట్రాలకు విద్యుత్ నిలిపివేత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: దక్షిణాది లోని మూడు రాష్ట్రాలకు ఎన్‌టిపిసి విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించింది. చెల్లింపులు చేయకపోవడం వల్ల వచ్చే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించింది. ఆపై రోజుల్లో ఉత్తరప్రదేశ్‌కు సైతం విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈనెల 9వ తేదీ నుంచే ఈ మూడు రాష్ట్రాలకు విద్యుత్‌సరఫరా నిలిచి పోనున్నది. ఎన్‌టిపిసికి మొత్తం బకాయిలు 7859 కోట్ల వరకూ ఉన్నాయి. అన్ని రాష్ట్రాల నుంచి ఈ బకాయి వసూలు కావాల్సి ఉంది. ఈ మొత్తంలో జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎక్కువ బకాయిలున్నట్లు సంస్థ అధికారులు చెపుతున్నారు. ఈ మూడు దక్షిణాదిరాష్ట్రాల్లో బకాయిలను రెండు నెలలుగా చెల్లించడం లేదు. మొత్తం బకాయిలు ఈ మూడు రాష్ట్రాలనుంచి రూ. 4890 కోట్ల వరకూ ఉన్నట్లు అంచనా. ఎన్‌టిపిసి జారీచేసిన నోటీసు లకు ఈ రాష్ట్రాలు అంతంతమాత్రంగానే స్పందించాయి. సిఇఆర్‌సి నిబంధనలను అనుసరించి జారీ చేసిన నోటీసులకు స్పందన కరువయితే ఒప్పందం ప్రకారం చర్యలకు ఉపక్రమిస్తుంది. ఒప్పందంలో పొందుపరిచిన ప్రకారం బకాయిలు పెరిగితే నోటీసు ఇచ్చిఆపై సరఫరాను తగ్గించడం లేదా నిలిపివేయ డం జరుగు తుంది. ప్రాథమికంగా బకాయిలు తీర్చేంతవరకూ మూడునెలలపాటు ఈ చర్యలు కొనసాగిస్తాయి. మరో రెండునెలల్లో దేశం మొత్తం సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్‌టిపిసి నిర్ణయం ఈ రాష్ట్రాలకు కొంత శాపంగానే సాగుతుంది. అలాగే ఎన్‌టిపిసి నిర్ణయం అటు కేంద్రానికి సైతం ప్రతికూలత తెచ్చేఅవకాశం ఉంది. ఎన్‌డిఎ ప్రభుత్వం బిజెపి లే కావాలని కుట్రచేసి ఈ నోటీసులు జారీచేయిస్తోందని ఇప్పటి వాతావరణం ప్రకారం ఆరోపణలు చేసినా ఆశ్చర్యపోనవసరంలేదు. ఎక్కువ రాష్ట్రాలు విద్యుత్ బిల్లులు చెల్లించే ఆర్థికస్థోమతలో కూడా లేవు. 2019 మొదటి ఆరునెలల కాలంలో అనే విద్యుత్ పంపిణీ కంపెనీలు చెల్లితంచలేనిస్థితిలో ఉన్నాయి. ఉదయ్ స్కీం అమలయిన తర్వాత కూడా కోలుకోలేదు. తెలంగాణకు ఈ సందర్భంగా రూ.8904 కోట్లవరకూ ఈతిబాధలుంటే కర్ణాటకకు నష్టాలు రూ.804 కోట్లవరకూ ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌కు అత్యంత ఎక్కువగా 30,943 కోట్ల వరకూ నష్టం వచ్చింది. ఇపుడు ఎన్‌టిపిసి అధికారులు విద్యుత్‌సరఫరా ప్రకారంచూస్తే తదుపరి చర్యలు తీసుకునేలా ఉంది. మొత్తం యుపి బకాయిలు 6127 కోట్ల వరకూ ఉన్నాయి. ప్రాప్తి డేటా పోర్టల్‌ను నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖ గణాంకాలే వీటిని వెల్లడిస్తోంది. రాజస్థాన్ నుంచి 2404 కోట్లు రావాల్సి ఉండగా పంజాబ్ 1041 కోట్ల వరకూ ఉంది. 500 రోజులకు సంబంధించి ఈ బకాయిలు ఉన్నాయి. ఇపుడు ఎన్‌టిపిసి బకాయిలున్న రాష్ట్రాలకు నోటీసులు జారీచేసి విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించుకోవాలని సూచించింది. లేని పక్షంలో ఈనెల 9వ తేదీ నుంచే ముందు మూడు రాష్ట్రాలకు విద్యుత్ సరఫరాను పూర్తిగా తగ్గిచడం, లేదా నిలిపివేయడం వంటివి చేస్తారు.

మూడురాష్ట్రాల బకాయిలు రూ.4890 కోట్లు
రాష్ట్రాలకు ఎన్‌టిపిసి నోటీసులు జారీ

విదేశాల నుంచి రాగానే రాహుల్‌తో ప్రియాంక భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: గత నెలలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన ప్రియాంక గాంధీ, విదేశీ సర్యటనను ముగించుకుని రాగానే, తన సోదరుడు రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. సోమవారం న్యూఢిల్లీలో ల్యాండ్ అయిన ఆమె, ఆ వెంటనే నేరుగా తుగ్లక్ రోడ్డులో ఉన్న రాహుల్ నివాసానికి వెళ్లారు. ఆపై వీరిద్దరి మధ్యా ఉత్తరప్రదేశ తూర్పు ప్రాంతంలో



ఎన్నికల వ్యూహంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఇదే సమావేశంలో పశ్చిమ యుపి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జోతిరాదిత్య సింధియా కూడా పాల్గొన్నారు.కాగా, గురువారం నాడు పార్టీ ముఖ్యుల కీలక సమావేశం జరుగనుండగా, ఈ సమావేశానికి కూడా ప్రియాంక గాంధీ హాజరవుతారని తెలుస్తోంది. మరి కొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో, ప్రాంతీయ పార్టీలతో పొత్తులపై ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఎన్నికలకు సిద్ధమయ్యే విషయమై, విపక్ష పార్టీలతో తరచూ చర్చిస్తున్న రాహుల్, గత నెలలో ప్రియా ంక రాజకీయ అరంగేట్రంపై ప్రకటన వెలువరించిన సంగతి విదితమే.


మమత దీక్షపై పెదవి విప్పిన ముగ్గురు నేతలు!

కోల్‌కత్తా, ఫిబ్రవరి 5: పశ్చిమ బెంగాల్‌లో మోడీ వర్సెస్ దీదీలా మారిన రాజకీయ పరి ణామాలు దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాం శమయ్యాయి. వివిధ రాజకీయ పార్టీలన్నీ ఈ ఘటనపై స్పందిస్తుండగా తెలంగాణాలోని అధికార పార్టీ టిఆర్ ఎస్, ఒడిశాలోని బిజెడి, తమిళనాడు లోని అన్నా డిఎంకెలు పెదవి విప్పకపోవడంపై జాతీయ మీడియాతో విస్తృ త కథనాలు వస్తున్నాయి. మమత బెనర్జీ ధర్నాపై ఈ మూడు పార్టీలు పెదవి విప్పకపోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నా యని, ఎన్నికల అనంతర రాజకీయానికి ఇది సంకేతమని అంటున్నారు. ఫెడరల్ ఫ్రంట్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్న టిఆర్ఎస్ అధినేత కెసిఆర్.. అందులో భాగంగా తొలుత కలిసింది మమతనేనని, కానీ ఇప్పుడామె బిజె పిపై పోరాడుతుంటే కెసిఆర్ మౌనం దాల్చా రని పేర్కొన్నారు. మరోవైపు ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ కూడా ముఖం చాటేశారు. బిజెపితో రహస్య ఒప్పందం కారణంగానే ఆయన ఈ వివాదంపై స్పందించ లేదని పేర్కొన్నారు. తమిళనాడులోని ప్రతిపక్ష డిఎంకె మమతకు సంఘీభావం ప్రకటించడం వల్లే అన్నా డిఎంకె ఈ వివాదానికి దూరంగా ఉన్నట్టు జాతీయ మీడియా తమ కథనాల్లో పేర్కొంది.

"కాశ్మీర్‌కు ముషారఫ్ అన్యాయం చేశారు"

లాహోర్, ఫిబ్రవరి 5: కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకపోవడానికి జనరల్ పర్వేజ్ ముషారఫే కారణమని మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సన్నిహితుడు, పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్ చట్టసభ్యుడు రషీద్ వెల్లడించారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే ముషారఫ్ కార్గిల్ యుద్ధానికి దిగి, భారత్‌తో చర్చలను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆయని క్కడ విలేకరులకు పలు విషయాలు వెల్లడించారు. "షరీఫ్ సర్కారును పడగొట్టడంచిన విషయం. అంతకంటే పెద్ద అపరాధానికి ముషారఫ్ పాల ్పడ్డారు. క్యాశ్మీరీలకు తీరని అన్యాయం చేశారు. అప్పటి భారత ప్రధా ని వాజ్‌పెయి కాశ్మీర్ సమ స్య పరిష్కారానికి ఎంతో ఆసక్తి కనబరిచారు. నాటి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌తో చర్చలు జరిపేందుకు లాహోర్ కూడా వచ్చారు. కానీ నాడు (1999)లో సైనాధ్యక్షుడిగా ఉన్న ముషారఫ్ ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్గిల్ యుద్ధానికి దిగారు. ఈ దుస్సాహసంతో రెండు దేశాల మధ్య చర్చలు నిలిచిపోయాయి. ఈ సమస్య అపరిష్కృతంగా మిగిలిపోవడానికి ఆయనే కారణం. క్యాశ్మీరీలకు వ్యతిరేకంగా నేరానికి పాల్పడినందకుగానూ ముషారఫ్‌ను న్యాయస్థానం ముందు నిల బెట్టాలి" అని రషీద్ డిమాండ్ చేశారు.

వరదలు.. మధ్యలో మొసళ్ళు ఆస్ట్రేలియన్లకు కొత్త కష్టాలు



కాన్‌బెర్రా,ఫిబ్రవరి 5: ఆస్ట్రేలియాలో వరదలు ఏ రేంజ్‌లో వచ్చాయో వారం నుంచీ చూస్తునే ఉన్నాం. ఆ వరద నీటిలో ఈదుకుంటూ పాములు మొసళ్లు చుట్టుపక్కల ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. రోడ్లపైనా ఇళ్లదగ్గర చెట్లపైనా సెల్లార్లలో ఇలా ఎక్కడ చూసినా మొసలో పామో కనిపిస్తున్నాయి. వాటిని చూసి పై ప్రాణాలు పైనే పోతున్నాయి. వారం నుంచీ ఈశాన్య ఆస్ట్రేలియాలోని క్విన్స్‌ల్యాండ్‌ను వరదలు ముంచేస్తున్నాయి. ఆల్రెడీ చాలా మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. అలా వెళ్లిన వాళ్లంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో తలదాచుకుం టున్నారు. ఐతే క్విన్స్‌లాండ్ తీరంలో ఉండే మొసళ్లు పాములు కూడా వర దలకు కొట్టుకొచ్చేస్తున్నాయి. ఎటు వెళ్లాలో తెలియక వరద నీరు ఎటు తీసు కెళ్తే అటు వెళ్తున్నాయి. చివరకు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లోకి వెళ్లి అక్కడ తిరుగుతున్నాయి. ఎపుడు ఎక్కడ ఏ మొసలి కనిపిస్తుందోనని హడలి టపోతున్నారు జనం.

ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారం! అటార్నీ జనరల్ పిటిషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం.నాగేశ్వరరావు నియామకంపై సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అనుచితంగా వ్యాఖ్యానించారు. తద్వారా ఆయన కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని అటార్నీ జనరల్ (ఏజీజీ) కె.కె. వేణుగోపాల్ ఆరోపించారు. భూషణ్‌పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం ఆయన అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. నాగేశ్వరరావు నియామకంపై ఈ నెల 1న భూషణ్ ట్విట్టర్‌లో స్పందిస్తూ – "కేంద్ర ప్రభుత్వ సు ప్రీంకోర్టును తప్పుదోవ పట్టించినట్టుంది. బహుశా సిబిఐ డైరెక్టర్ నియామకానికి సంబంధించి అత్యున్నత కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మార్పులుచేసి వాటిని కోర్టుకు సమర్పించి ఉండోచ్చు". అని వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల్లో ఇసు మంతైన నిజంలేదని ఏజీజీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కమిటి తీర్మానాల ప్రతిపై కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున ఖర్గే సహా సభ్యులంతా సంతకాలు చేశారని, ప్రభుత్వందానికి ఎలాంటి మార్పులు చేయలేదని చెప్పారు. భూషణ్ తన వ్యాఖ్యల ద్వారా ప్రభుత్వానికి ఏజీజీకి దురు ద్దేశాలు ఆపాదించేందుకూ కోర్టును తక్కువ చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.

సునందా కేసు సెషన్స్‌కోర్టుకు బదిలీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ భార్య సునంద పుష్కర్ హత్యకేసు సోమ వారం కీలక మలుపు తిరిగింది. ప్రస్తుతం కేసును విచారిస్తున్న డిల్లీకోర్టు తదుపరి విచారణను అదనపు సెషన్స్ కోర్టుకు బదిలీ చేసింది. నిఘా నివేధికను జాగ్రత్త గా ఉంచాలని డిల్లీ పోలీసులను ఆదేశించింది. అభియోగపత్రంలో ఆత్మ హత్యకు ప్రేరేపించినట్లు సెక్షన్ 306 కింద నమో దు చేశారు. ఈ సెక్షన్ కింద విచారించే పరిధి సెషన్స్‌కోర్టుకు మాత్రమే ఉంది. జనవరి 17,2014న ఓ హోటల్ గదిలో సునంద అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే.

శబరిమల వెళ్లేందుకు మరోసారి అనుమతివ్వండి: బిందు, కనకదుర్గ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: శబరిమల ఆలయంలోకి ప్రవేశించిన ఇద్దరు మహిళలు బిందు, కనకదుర్గలు మరోసారి సుప్రీం తలుపుతట్టారు. శబరిమల తీర్పు విషయంలో వేసిన రివ్యూ పిటిషన్లలో తమను వ్యాజ్యదారులుగా చేర్చుకోమని వాళ్లు కోరారు. అలాగే శబరిమల ఆలయ తలుపులు మరోసారి తెరిచిన సమయంలో తాము వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వాళ్లిద్దరూ ఈ పిటిషన్ వేశారు. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. శబరిమల ఆలయంలోకి ప్రవేశించినందుకు తమకు బెదిరింపులు వస్తున్నాయని,ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ ఇటీవల ఆ ఇద్దరు మహిళలు గత నెల సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం బిందు, కనకదుర్గలకు 24/7రక్షణ కల్పించాలంటూ కేరళ ప్రభుత్వాన్ని ఆదేశించింది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలు ప్రవేశించవచ్చని గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈనేపథ్యంలో జనవరి 2వ తేదీన బిందు, కనకదుర్గలు ఆలయంలోకి వెళ్లారు. దీంతో పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. ఆలయంలోకి వెళ్లిన అనంతరం వారిద్దరూ కొన్ని రోజుల పాటు అజ్ఞాత ప్రదేశంలో తలదాచుకున్నారు. జనవరి 15న కనదుర్గ ఇంటికి వెళ్లగా...ఆమె అత్త కనకదుర్గపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. నీవల్ల మా కుటుంబం పరువుపోయిందని, ఇంట్లోకి రావాలంటే అయ్యప ్ప భక్తులకు క్షమాపణలు చెప్పిరావాలని ఆంక్షలు విధించింది. ఈపరిణామాల నేపథ్యంలోనే బిందు,కనకదుర్గలు తమకు రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

జనవరి 2న ఆలయంలోకి ప్రవేశించిన బిందు, కనకదుర్గ. రుతుస్రావం కారణంగా చూపుతూ 10నుంచి 50ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి అనుమతించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26లకు విరుద్ధమని 2018, సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. పురుషులతో పాటు మహిళలకు కూడా సమానహక్కులున్నాయని గుర్తుచేసింది. సుప్రీం మహిళా హక్కులకు ప్రత్యేక చట్టాలు అవసరంలేదని అభిప్రాయపడింది. శబరిమల ఆలయంలోకి ఎవరైనా వెళ్లొచ్చని ఆయాలు ప్రైవేటు ప్రాపర్టీ కాదని తేల్చి చెప్పింది. ఆలయాల్లోకి వెళ్లి ప్రార్థన చేసుకోవచ్చని తెలిపింది. అన్నివయసుల స్త్రీలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం కల్పించాలన్న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత తొలిసారిగా ఇద్దరు మహిళలు గత జనవరి 2 ఆలయంలోకి




ప్రవేశించారు. కేరళకు చెందిన కనకదుర్గ (44), బిందు (42)లు ఆలయంలో పూజలు నిర్వహించారు. మలప్పురంకు చెందిన కనకదుర్గ పౌరసరఫరాల శాఖలో ఉద్యోగికాగా, కోజికోడ్‌కు చెందిన బిందు కళాశాల లెక్చరర్‌గా పని చేస్తున్నారు.వీరిద్దరూ అనేక ఉద్రిక్తతల మధ్య ఆరోజు ఆలయంలోకి ప్రవేశించారు.

బిజిపిపై నిప్పులు చెరిగిన అన్నాహజారే



అహ్మద్‌నగర్, ఫిబ్రవరి 5: భాజపా పై సామాజిక కార్యకర్త అన్నాహజారే మరోసారి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "2014 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించేందుకు భాజపా నన్ను వాడుకుంది. లోక్‌పాల్‌పై నేను చేసిన పోరాటం వల్ల భాజపా, ఆమ్‌ఆద్మీపార్టీలు అధి కారంలోకి వచ్చిన విషయం అందరికి తెలుసు. ఇపుడు వారితో అన్నీ సంబంధాలను తెంచుకున్నాను" అని అయన తన స్వగ్రామమైన రాలెగావ్ సిద్ధిలో సోమవారం అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలను పక్కదోవ పట్టి స్తోందని, దేశంలో నిరంకుశ పాలన నడుస్తోందని ఆయన విమర్శించారు.మహారాష్ట్ర భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాలుగెళ్లుగా ప్రజలకు అబద్ధాలు చెబుతోందన్నారు. ఆ అబద్ధాల పాలన ఇంకా ఎంత కాలం కొనసాగుతుందని ప్రశ్నించారు. లోక్‌పాల్ విషయంలో 2011-2014లో రాజ కీయ లబ్ధి పొంది అధికార పీఠమెక్కిన వారు ఇపుడు ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న నిరాహార దీక్షలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాల్గొనేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. అయితే తనతో కలిసి వేదికను పంచుకునేందుకు కేజ్రీవాల్‌కు అనుమతి లేదని ఆయన తేల్చి చెప్పారు. ప్రభుత్వం డిమాండ్‌లను నేరవేర్చని పక్షంలో తనకిచ్చిన పద్మభూషణ్ అవా ర్డును ప్రభుత్వానికి వెనక్కి ఇచ్చేస్తానని హెచ్చరించారు. తన ఆరోగ్యం బాగానే ఉందని, ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

మాది మోడీలా ప్రజలను ప్రలోభ పెట్టే బడ్జెట్ కాదు: కర్ణాటక సిఎం!



బెంగళూరు, ఫిబ్రవరి 5: ఈ నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్న కర్ణాటక ముఖ్య మంత్రి కుమారస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ.. తమ బడ్జెట్‌లో ఎటువంటి ప్రలోభాలు ఉండవని, కేంద్ర బడ్జెట్‌లా మాయాజాలం చేయబోమని పేర్కొ న్నారు. 'ఆపరేషన్ లోటస్'ను బిజెపి నేతలు నిరభ్యంతరంగా చేసుకోవ చ్చని, వారికి తన నుంచి ఎటువంటి అడ్డంకి ఉండబోదన్నారు. ఎవరి ఇష్టం ప్రకారం వారు ప్రయత్నాలు చేసుకోవచ్చన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి దేశ ప్రజలు ఎంతో నిరాశకు గురయ్యారన్న కుమార స్వామి ఆ పరిస్థితి రాష్ట్ర ప్రజలకు రాని వ్వబోనన్నారు. విదేశాల్లోని నల్ల ధనాన్ని దేశానికి తీసుకు వస్తానన్న మోడీ సాధించింది శూన్య మన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వందల కోట్ల రుపాయల ఆశ చూపి కొనుగోలు చేయాలని బిజెపి చూస్తోందని ఆరోపించారు. అంత డబ్బు వారికి ఎక్కడ నుండి వస్తోందని కుమారస్వామి ప్రశ్నించారు.

కాంగ్రెస్ టిఎంసిల వింత రాజకీయ నాటకం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రధాని నరేంద్రమోడీ దుర్వినియోగం చేస్తున్నారంటూ. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేపట్టిన ఆందోళనకు దేశవ్యాప్తంగా ఉన్న బిజెపియేతర పక్షాలన్ని మద్దతు తెలిపాయి. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం అక్కడ వియ్యం ఇక్కడ కయ్యం అన్నట్లుగా వ్యవహారిస్తుండడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. సిబిఐ తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగిన దీదీకి ట్విట్టర్ వేదికగా మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ. మమత పోరాటానికి భుజం భుజం కలుపుతామని స్పష్టం చేశారు. అయితే పశ్చిమ బెంగాళ్ రాష్ట్ర కాంగ్రెస్ మాత్రం అందుకు భిన్నంగా స్పందిస్తోంది.

ఏ తప్పూ చేయనపుడు మమతా బెనర్జీ సిబిఐకి ఎందుకు అడ్డుపడుతోందని ప్రశ్నిస్తోంది. దీంతో జాతీయ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మమత హయాంలో జరిగిన అవినీతి కేసులపై విచారణ వేగవంతం చేయాలంటూ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. జాతీయ స్థాయిలో తృణముల్ సహా ఇతర బిజెపియేతర పక్షాలన్నింటికి కాంగ్రెస్ మద్దతు తెలిపినప్పటికి పశ్చిమ బెంగాళ్‌లో మాత్రం ప్రతిపక్షంగా తమ పోరాటం కొనసాగిస్తామని పిసిసినేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తృణముల్ కాంగ్రెస్‌లమైత్రి ఎలా కొనసాగుతుందనే విషయమై సందిగ్ధత ఏర్పడింది.

'మోసపు విధానాలకే మోడీ మొగ్గు'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని అతి గొప్పగా చెప్పుకుంటాం. కానీ ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నది ఆర్థిక శక్తే అన్నది ఒప్పుకోం. ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా దేశ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నది మాత్రం ప్రధానంగా డబ్బే. ఎవరు ఎక్కువ డబ్బిస్తే, అంటే.. ఎవరు ఎక్కువ ఎన్నికల నిధులను విరాళంగా ఇస్తే వారికే మన దేశ రాజకీయ పార్టీలు ఊడిగం చేస్తాయి. అంటే.. వారి ప్రయోజనాలకు అనుగుణంగానే పార్టీల విధానాలు ఉంటాయి. అధికారంలోకి వస్తే ఆ విధానాలనే అమలు చేస్తాము. వారి కోసం ప్రజా ప్రయోజనాలను పణంగా పెడతాయి. ఇలా జరగడానికి ప్రధాన కారణం ఎన్నికల విధానాల్లో పారదర్శకత లేకపోవడం. అమెరికా, యూరప్ దేశాల్లో ఎన్నికల నిధుల్లో పారదర్శకత కొనసాగుతోంది. ఎవరు, ఏ పార్టీకి ఎక్కువ విరాళాలు ఇచ్చారో ఓటరుకు తెలిసిపోతుంది. ఏ పార్టీ విరాళాలు ఇచ్చిన వారి ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఇస్తున్నదో, ఏ పార్టీ ప్రజల ప్రయోజనాలకు ప్రాముఖ్యతనిస్తున్నదో ఆయా దేశాల్లోని ఓటరు బేరీజు వేసుకొని ఓటు వేయగలరు. దేశ, విదేశాల్లో మూలుగుతున్న నల్ల డబ్బును వెలికి తీసుకురావడమే కాకుండా పార్టీలకు విరాళాల రూపంలో వస్తున్న నల్ల డబ్బును కూడా అరికడతామని అధికారంలోకి వచ్చిన కొత్తలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంలో నల్ల డబ్బును ఏ మాత్రం అరికట్టలేకపోగా, కట్టలు తెంచుకుని నల్ల డబ్బు పారేలాగా వెయ్యి, పదివేలు, లక్ష, పదిలక్షలు, కోటి రుపాయల ఎన్నికల బాండులను 2017 బడ్జెట్ ప్రతిపాదనల ద్వారా ప్రవేశపెట్టింది. 2017-18 సంవత్సరానికి ఏయే పార్టీ ఏయే రూపంలో ఎన్ని విరాళాలు వచ్చియో 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్ స్' సంస్థ ఇటీవల ఓ జాబితాను విడుతల చేసింది.

'తప్పు చేస్తున్నామని విద్యార్థులకు తెలుసు'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: అమెరికాలో భారత విద్యార్థుల అరెస్టుపై ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి అభ్యంతర పత్రం (డెమార్ష్) జారీ చేయడంపై అక్కడి ప్రభుత్వం స్పందించింది. భారత విద్యార్థులకు తప్పు చేస్తున్నామన్న విషయం ముందే తెలుసని చెప్పుకొచ్చింది. "ఈ విషయంలో అరెస్టయిన విద్యార్థులందరికీ తప్పు చేస్తున్నామన్న విషయం ముందే తెలుసు. ఫార్మింగ్‌టన్ విశ్వవిద్యాలయంలో బోధనా వ్యవస్థ లేదన్న విషయం కూడా వారికి తెలుసు. అక్రమంగా అమెరికాలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వారు అలా చేశారు" అని అమెరికాకు చెందిన ఓ అధికార ప్రతి నిధి ఆరోపిస్తున్నారు.



అయితే ఈ అంశంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న భారత ప్రభుత్వం.పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా విద్యార్థులను కలవడానికి భారత దౌత్య అధికారులను అనుమతించాలని కోరింది. దళారులను, విద్యార్థులను ఒకేలాగా చూడోద్దని విజ్ఞప్తి చేసింది. వీలైనంత త్వరగా వారిని విడుదల చేయాలని కోరింది. విద్యార్థులను బలవంతంగా అక్కడి నుంచి పంపోద్దని తెలి పింది. అలాగే భారత రాయబార కార్యాల యంలో 24గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. అలాగే ఫార్మింగ్‌టన్ విశ్వ విద్యాలయం నకిలీదని భారత విద్యార్థులకు తెలియదని ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇప్పటికే అమెరికా ప్రభుత్వానికి వివరించారు. విదా ర్థి వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నవారిని పట్టుకోవాలని భావించి అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఓ నకిలీ విశ్వవిద్యాలయాన్ని సృష్టించారు. అందులో భాగంగా 8మంది దళారులను, వారి ద్వారా చేరిన 130 మంది విద్యార్థులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఫార్మింగ్‌టన్ వర్సటీ మాత్రం జాతీయ గుర్తింపు ఉందని, ఆన్‌లైన్ తరగతులు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రకటించుకోవడం గమనార్హం. ఒకసారి వారు తిరిగొస్తే మళ్లీ లభించడం అసాధ్యమని నిపుణుల అంటున్నారు. దీంతో ఉన్నత చదువుల కోసం వెళ్లిన విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పారిస్‌లో భారీ అగ్ని ప్రమాదం: ఏడుగురి మృతి

పారిస్, ఫిబ్రవరి 5: ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ఎనిమిది అంతస్తుల నివాస భవనంలో మంటలు చెలరేగి ఎడుగురి మృతిచెందారు. పారిస్‌లోని 16వ అరోన్‌డిసెమోంట్‌లో గల రు ఎర్లాంగర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. రు ఎర్లాంగర్‌లోని ఓ నివాస భవనం సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే భవనమంతా మంటలు వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు యత్నించారు. మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే ఏడుగురు సజీవ దహనమ య్యారు. మరో 28 మందిని రక్షించి బయటకు తీసుకొ చ్చారు. ఇంకా కొందరు మంటల్లో చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. వారిని రక్షించేందుకు సహాయ టకచర్యలు కొనసాగుతున్నాయి. దాదా పు 200 మంది అగ్నిమాపక సిబ్బంది సహా యక చర్యల్లో పాల్గొన్నారు.

7,8 వ అంతస్తులో మంటలు ఇంకా చెలరేగుతున్నాయి. మంటల తాకిడి ఎక్కువగా ఉండ టంతో పక్కనే ఉన్న భవనాలను కూడా అధి కారులు ఖాళీ చేయించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశ మున్నట్లు తెలుస్తోంది.




51 మంది మహిళలు కాదు ఇద్దరే! కేరళ సర్కారు యు-టర్న్!

శబరిమల, ఫిబ్రవరి 5: కేరళ, శబరిమలలోని అయ్యప్ప ఆలయాన్ని 51 మంది హహిళలు దర్శించారని గతంలో సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేసిన కేరళ ప్రభుత్వం యు-టర్న్ తీసుకుంది. ఆలయంలోకి 51 మంది మహిళలు వెళ్లినట్టు తామిచ్చిన అఫిడవిట్ సరికాదని తేలిందని, ఇప్పటి వరకు ఇద్దరు మహిళలు మాత్రమే అయ్యప్పను దర్శించుకున్నట్టు స్పష్టంగా తెలుస్తోందని తాజాగా పేర్కొంది. మకరవిళక్కు సమయంలో బిందు అమ్మణ్ణి, కనకదుర్గలు పోలీసుల ఆలయంలోకి వెల్లగా, ఆలయాన్ని మూసివేసి, తిరిగి శుద్ధి కార్య క్రమాల అనంతరం స్వామి దర్శనానికి భక్తులను అనుమతించిన సంగతి తెలిసిందే. అయ్యప్ప ఆలయంలోకి ఏ వయస్సు వారైనా వెళ్లవచ్చని, సుప్రీంకోర్టు గత సంవత్సరంలో తీర్పు ఇచ్చిన తరువాత, ఆలయాన్ని నాలుగు సార్లు తెరువగా, ఇద్దరు మహిళలు



జనవరి తొలివారంలో స్వామి సన్నిధికి వెళ్లి చరిత్ర సృష్టించారు. పలువురు మహిళలు ఇదే ప్రయత్నం చేసి నప్పటికీ భక్తుల నిరసనల కారణంగా స్వామిని చేరలేక పోయారు.

మీ సరదా కోసం చిన్నారిని హింసిస్తారా?



కౌలాలంపూర్, ఫిబ్రవరి 5: ప్రపంచ పర్యటనకై డబ్బులు సేకరించేందుకు ఓ రష్యన్ జంట తమ చిన్నారిపై క్రూరంగా ప్రవర్తించింది. వీధుల్లో నాలుగు నెలల పసికందుతో విన్యాసాలు చేస్తూ తమాషా చేసింది. దీంతో ఆగ్రహించిన మలేషియా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. రష్యాకు చెందిన ఓ వ్యక్తి తన భార్యతో కలిసి ప్రపంచ పర్యటన చేయాలని భావించాడు. ఇందులో భాగంగా కౌలాలంపూర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో పర్యటన ఖర్చుల నిమిత్తం డబ్బు సేకరించేందుకు సదరు వ్యక్తి తన కూతురిని గాల్లోకి ఎగురవేస్తూ వివిధా రకాల విన్యాసాలు చేశాడు. ఆమె ఏడుస్తున్నా పట్టించుకోకుండా తలకిందులుగా వేలాడదీస్తూ తన ఆటను కొనసాగించాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న చిన్నారి తల్లి.. 'మేము ప్రపంచ పర్యటన చేస్తున్నాం' అనే ప్లకార్డు పట్టుకుని కూర్చుని ఉంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. కాగా ఈ వీడియోపై నెటిజన్లు మండిపడుతూ కామెంట్లు చేయసాగారు.





Career
విద్య-ఉపాధి-వికాసం

ఆర్కిటెక్ట్ అవ్వాలంటే..



నాటా నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్ బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కోర్సుల్లో ప్రవేశాలకునిర్వహించే నాటా పరీక్షను ఈ విద్యాసంవత్సరానికి గాను నోటిఫికేషన్ విడుదలైంది. ఈ విద్యాసంవత్సరం నుంచి దికౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నాటాను ఏటా రెండుసార్లు నిర్వహించనుంది. నాటాలో పొందే స్కోర్ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆర్కిటెక్చర్ కళాశాలల్లో బిఆర్క్ కోర్సులో చేరొచ్చు. బ్యాచులర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కోర్సును బిఆర్క్ అంటారు. ఈ కోర్సు కాలవ్యవధి ఐదేళ్లు ఉంటుంది. దీనికి కావల్సిన అర్హతలు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో కనీసం 50%మార్కులతో మొత్తంగా కనీసం 50%మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత సాధించాలి. ఇంటర్ సెంకడియర్ చదువుతున్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. 2019 జులై 31 నాటికి 17 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే అర్హులు.

పరీక్షా విధానం: ఈ పరీక్ష మొత్తం 200మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో రెండు విభాగాలుంటాయి. అవి పార్ట్-ఎ, పార్ట్-బి.

నాటా పరీక్షకు నోటిఫికేషన్ విడుదల

పార్ట్-ఎకు 120 మార్కులు ఉంటాయి. దీనికి కాలపరిమితి గంట. ఇందులో మాథ్సమెటిక్స్ నుంచి 20 ప్రశ న్నలు, జనరల్ ఆప్టిట్యూడ్నుంచి 40 ఆబ్జెక్టివ్ప్రశ న్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. అంటే మాథ్స్ 40మార్కులకు, జనరల్ ఆప్టిట్యూడ్కు 80 మార్కులకుఉంటుంది. పార్ట్-బి డ్రాయింగ్ పరీక్ష, పరీక్ష వ్యవధి రెండు గంటలు. ఎ4 సైజు పేపర్పై రెండు ప్రశ్నలకు బొమ్మలు గీయాలి. ఒక్కోప్రశ్నకు 40 మార్కుల చొప్పున మొత్తం 80 మార్కులకు డ్రాయింగ్పరీక్ష జరుగుతుంది. అభ్యర్థులు రెండు సెక్షన్లలో విడివిడిగా కనీసం 25% మార్కులు సాధిస్తే అర్హత లభిస్తుంది.

జులై 7న నిర్వహించే పరీక్ష కూడా ఇదే విధానంలో ఉంటుంది. మెరుగైన ర్యాంకు కోసం లేదా మొదటిసారి పరీక్ష రాయలేని వారు రెండోసారి జరిగే పరీక్షకు హాజరుకావచ్చు.



సిలబస్ : పార్ట్-ఎలోని మాథ్స్, జనరల ఆప్టిట్యూడ్ విభాగాల్లో ప్యూర్ మాథ్స్ నుంచి ప్రశ్నలు ఉంటాయి, ఆల్జ బ్ర, లాగరిథమ్స్, మాట్రిసెస్,ట్రిగనామెట్రీ, కోఆర్డినేట్ జామెట్రీ, త్రి డైమెన్షనల్ కో ఆర్డినేట్ జామెట్రి, థియరీ ఆఫ్ క్యాలిక్యులస్, అప్లికేషన్ ఆఫ్ క్యాలికులస్, పరుమ్యుటేషన్ అండ్ కాంబినేషన్, స్టాటిస్టిక్స్ అండ్ ప్రాబబిలిటి అధ్యాయాల నుంచి మాథ్స్ సెక్షన్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. జనరల్ ఆప్టిట్యూడ్ సెక్షన్లో మాథమెటికల్ రీజనింగ్, సెట్స్ రిలేషన్స్, ఆర్కిటెక్చర్ అండ్ నిరా ్మణాలకు సంబంధించిన ఆబ్జెక్ట్స్, డ్రాయింగ్కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. వీటితోపాటు జాతీయ, అంతర్జాతీయ ఆర్కిటెక్ట్స్, ప్రఖ్యాత ఆరికటెక్చరల్ క్రియేషన్స్ మీద జనరల్ అవేర్నెస్ ప్రశ్నలుంటాయి. అనలిటికల్ రీజనింగ్,మెంటల్ ఎబిలిటీ పై కూడా ప్రశ్నలు ఎదురవుతాయి.

పార్ట్ బి డ్రాయింగ్ టెస్ట్లో అభ్యర్థిలోని సృజనాత్మకతను పరీక్షించే విధంగా డ్రాయింగ్ టెస్ట్ ఉంటుంది. ఇందులో నిర్ణీత ఆకారం లేదా వస్తువును అభ్యర్థి ముదుంచి దాని ఆధారంగా ఊహాశక్తితో డ్రాయింగ్ వేయమంటారు. ఒక వస్తువును పలు కోణాల్లో చిత్రించమనడం,నిర్ణీత ఆకారానికి ఆకట్టుకునే రంగులు వేయడం వంటి ప్రశ న్నలు ఎదురవుతాయి. నిజజీవితంలో ఎదురైన సంఘటనలను ఊహించుకుంటూ వాటికి సంబంధించిన పెన్సిల్ చిత్రాలు గీయమంటారు. దీనిని ఒకరి కంటే ఎక్కువమంది ఎగ్జామినర్లు చేస్తారు. వారు ఇచ్చిన మార్కులను సగటు చేసి తుది మార్కులు కేటాయిస్తారు. ఇది అభ్యర్థి డ్రాయింగ్ నైపుణ్యాలు, ఊహాశక్తి, పరిశీలన దృక్పథాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది.

ఆర్కిటెక్చర్ల విధులు:

అద్భుతమైన కట్టడాలు, నిరా ్మణాలు,వంతెనలు, టవర్స్కు ఆద్యులు ఆర్కిటెక్చర్ ఇంజినీర్లు. పెద్దపెద్ద అపార్ట్మెంట్లు, విశాలమైన హోటల్స్, భారీ ఆసుపత్రుల డిజైన్, నిరా ్మణంలో ఆర్కిటెక్చర్లు ప్రధాన పోషిస్తారు. సుందరమైన డిజైన్లతో వెలుస్తున్న కట్టడాలు, నిరా ్మణాల వెనుక సివిల్ ఇంజినీర్లతో పాటు ప్రధాన పాత్ర ఆర్కిటెక్టుదే.

ఇటీవల కాలంలో సృజనాత్మక ఆర్కిటెక్టులకు డిమాండ్ కనిపిస్తుంది.

క్లయింట్లకు నచ్చిన విధంగా కట్టడాలను ప్లాను గీయడం, అందరూ మెచ్చే రూపమివ్వడం ఆరి ్కటెక్చర్ ఇంజినీర్ల ప్రధానం విధి. నిర్మాణ ప్లాన్ రూపొందించడం నిరా ్మణం ప్రారంభించడం కోసం సంబంధిత శాఖల అనుమతులు సివిల్ ఇంజినీర్లు, సర్వేయర్లు తదితర నిపుణుల బృందంతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది.

ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్ ఔత్సాహికులకు సృజనాత్మకత, పరిశీలన జ్ఞానం, విశ్లేషణ నైపుణ్యాలు, మ్యాథమెటికల్ ఎబిలిటీ, డ్రాయింగ్ స్కిల్స్ ఉండాలి. ఈరంగంలో వస్తున్న మార్పులను నిరంతరం అందిపుచ్చుకునే నేర్పు సొంతం చేసుకోవాలి.

ఉన్నతవిద్య: బిఆర్క్ కోర్సు పూర్తయ్యాక ఆసక్తి ఉంటే అనేక ఉన్నత విద్యావకాశాలు సొంతం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఉన్నత విద్య పరంగా ఎజి స్థాయిలో ఎంఆర్క్ కోరు ్సలో చేరొచ్చు. పిజిలో అర్బన్ డిజైనింగ్,రీజనల్ ప్లానింగ్ వంటి అనేక స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. ఎజి తర్వాత ఆసక్తి ఉంటే పిహెచ్డి సైతం చేయొచ్చు.

ఉపాధిమార్గాలు: బిఆర్క్ పూర్తిచేసిని వారికి ఇటీవల కాలంలో ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులు ప్రైవేటు రంగంతోపాటు ప్రభుత్వ రంగంలోనూ జాబ్స్ సొంతం చేసుకోవచ్చు. టౌన్ ప్లానింగ్, మౌలిక వసతులసముదాయాలు, రియల్ ఎస్టేట్ వెంచర్స్ వంటి వాటిల్లో అవకాశాలను పొందొచ్చు. ఆర్కిటెక్చర్ డిజైన్ సంస్థలు, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్ సేవల కంపెనీలు, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్, అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వంటి వాటిల్లో అవకాశాలు పొందొచ్చు. దాంతోపాటు ప్రైవేట్ రంగంలోని నిర్మాణ సంస్థల్లోనూ అవకాశాలు లభిస్తాయి. సొంతంగా ఆర్కిటెక్చర్ కన్సల్టెంట్గా కూడా ఉపాధి పొందొచ్చు. ఏదైనా సంస్థలో కొంత కాలం పనిచేసి అనుభవం సొంతం చేసుకున్నాక సొ ంతంగా కన్సల్టెంట్లుగా కెరీర్ ప్రారంభించొచ్చు.

మొదటి పరీక్షకు దరఖాస్తుఆఖరుతేదీ: మార్చి11. **రెండవసారి పరీక్షకుదరఖాస్తుఆఖరుతేదీ:** జూన్12. **పరీక్ష కేంద్రాలు :** తెలంగాణలో హైదరాబాద్, వరంగల్, ఎపిలో గుంటూరు, కాకినాడ, కర్నూలు, రాజమండ్రి, తిరు పతి, విజయవాడ, విశాఖపట్నం. **పరీక్షతేదీ:** ఏప్రిల్14, **ఫలితాలు:** మే3. **రెండోసారి జరిగే పరీక్షతేదీ:** జులై7, **ఫలితాల విడుదల** జులై21, **ఫీజువివరాలు:** రూ.1800/-, ఎస్సి, ఎస్టిలకు రూ.1500/-

వెబ్సైట్: http://www.nata.in

జూనియర్ ఇంజినీర్ ఎగ్జామినేషన్

కేంద్రప్రభుత్వ పరిధిలోని పలు శాఖల్లో ఖాళీగా ఉన్న జూనియర్ ఇంజినీర్ పోస్టుల కోసం నిర్వహించే జెఇ ఎగ్జామినేషన్కు ప్రకటన విడుదలైంది. పోస్టు:జూనియర్ ఇంజినీర్ గ్రూప్బి, నాన్ గెజిటెడ్, పేస్కేల్: రూ.35,400/-నుంచి 1,12,400/-విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, క్వాంటిటీ సర్వేయింగ్అండ్ కాంట్రాక్ట్స్. సంస్థలవారీగా పోస్టులు: మిలిటరీ సెంట్రల్ వాటర్ కమిషన్-జెఇ, ఇంజినీరింగ్సర్వీసెస్-జెఇ, డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్-జెఇ, క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్స్లో మిలటరీ సర్వీసెస్ -జెఇ, ఫరక్కా బ్యారేజ్ ప్రాజెక్టు-జెఇ, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్-జెఇ , సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్ స్టేషన్-జెఇ, డైరెక్టరేట్ఆఫ్ క్వాలి టీ అస్యూరెన్స్-జెఇ, నేషనల్ టెక్నికల్ రిసెర్చ్ ఆర్గనైజేషన్-జెఇ.

వయోపరిమితి: ఆగస్టు 1 నాటికి సిడబ్ల్యూసి, సిపిడబ్ల్యూడి శాఖలకు 32 సంవత్సరాలు, పోస్టల్ డిపార్ట్మెంట్కు 27 సంవత్సరాలు, ఎంఇ ఎస్, నేవల్, సిడబ్ల్యూపిఆర్, ఎన్టిఆర్వో శాఖల్లోపోస్టులకు 30 సంవత్సరాలు మించ రాదు. రిజర్వ్డ్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

అర్హతలు: గుర్తింపు పొందిన విద్యాసంస్థ నుంచి సంబంధిత బ్రాంచీలో డిగ్రీ లేదా డిప్లొమా ఉత్తీర్ణత. క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్స్ పోస్టులకు మూడేండ్ల సివిల్ఇంజినీరింగ్ డిప్లొమా లేదా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సర్వేయర్స్ నుంచి బిల్డింగ్స్ అండ్ క్వాంటిటీ సర్వేయింగ్ సబ్ డివిజన్-2 ఇంటర్ ఉత్తీర్ణులు. కొన్ని పోస్టులకు అనుభవం తప్పనిసరి. **పరీక్ష విధానం:** రెండుపేపర్లు ఉంటాయి. పేపర్-1, కంప్యూటర్ ఆధారిత పరీక్ష పేపర్-2 వివరణాత్మక విధానంలో నిర్వహిస్తారు. పేపర్-1లో జనరల్ ఇంటెలిజెన్స్ అ ండ్ రీజనింగ్-50, జనరల్ అవేర్నెస్-50, జనరల్ ఇంజినీరింగ్ -100 మొత్తం 200 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష కాలపరిమితి రెండుగంటలు. పేపర్-2 జనరల్ ఇంజినీరింగ్ -300మార్కులు. కాలవ్య వధి రెండు గంటలు. **దరఖాస్తు విధానం:** ఆన్లైన్లో, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 25,**ఫీజుచెల్లింపుకు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 27, **పరీక్ష తేదీలు:** పేపర్-1-సెప్టెంబర్23-27, పేపర్-2 డిసెంబర్29.**వెబ్సైట్:** https://ssc.nic.in

ఆర్మీలో ఎన్సిసి స్పెషల్ ఎంట్రీ

ఇండియన్ ఆర్మీషార్ట్ సర్వీస్ కమిషన్ ఎన్సిసి స్పెషల్ ఎంట్రీస్కీం కింద ఎన్సిసి సర్టిఫికెట్ కలిగిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

ఎన్సిసి స్పెషల్ ఎంట్రీ 46వకోర్సు-అక్టోబర్2019, **ఖాళీలసంఖ్య:** 55ఎన్సిసిమెన్-50, ఎన్సిసి ఉమెన్-5, **అర్హతలు:** ఎన్సిసి సర్టిఫికెట్ ఉన్నవారు కనీసం 50% మార్కులతో ఏదైనా డిగ్రీతోపాటు ఎన్సిసిలో సీనియర్ డివిజన్లో కనీసం బిలేదాసి సర్టిఫికెట్లను కలిగి ఉండాలి. **వయోపరిమితి:** జులై 1 నాటికి 19 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపికవిధానం:** ఎస్ఎస్బి ఇంటర్వ్యూ ద్వారా, దీనిలో ఎంపికైన వారిని రెండు అంచెలంచెల పద్ధతిలో పరీక్షించి శిక్షణకుఎంపిక చేస్తారు. చెన్నైలోని ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో 49



వారాల శిక్షణ ఉంటుంది. విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి లెఫ్టినెంట్ హోదాతో ఆర్మీలో ఉద్యోగావకాశం కల్పిస్తారు. **దరఖాస్తు విధానం:** ఆన్లైన్ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి7, **వెబ్సైట్:** www.joinindianarmy.nic.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా:

ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

యునైటెడ్ ఇండియాలో

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మెడికల్విభాగంలో ఖాళీగా ఉన్న అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ స్కేల్-1పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. **పోస్టు:** అడ్మినిస్ట్రేటివ్ మెడికల ఆఫీసర్, ఖాళీలసంఖ్య: 12 ఇందులో జనరల్-6, ఒబిసి-3, ఎస్సి-2,ఎస్టి-1. **అర్హత:** ఎంబిబిఎస్/ తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయోపరిమితి:** 2018డిసెంబర్ 31 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. **పేస్కేల్:** రూ.32,795-62,315 న్యూపెన్షన్ స్కీమ్, లీవ్ ట్రావెల్ సబ్సిడీ ఇతర అలవెన్సులు కలుపుకొని సుమారుగానెలకు రూ. 63,000/- జీతం వస్తుం ది. **శిక్షణాకాలం:** పర్సనల్ ఇంటర్వ్యూ, **దరఖాస్తు విధానం:** ఆఫ్లైన్లో, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి28, **వెబ్సైట్:** www.uiic.co.in

ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం ఏది?

పోటీపరీక్షల ప్రత్యేకం

1.హరి ఓం ఆశ్రమం అలెంబిక్ రీసెర్చ్ అవార్డు-2016 విజేత? (1)
1.నీనా శ్రీవాత్సవ 2.రాకేష్ కుమార్
3.పి.సుందరేశన్ 4.ఎన్.రాజశేఖరన్

2.ఇటీవల డెబ్బీ తుఫాను ఏ దేశంలో సంభవించింది? (3)
1.ఆస్ట్రేలియా 2.చైనా
3.జపాన్ 4.బ్రెజిల్

3.వరల్డ్ సైబర్ సెన్సార్షిప్ వ్యతిరేక దినం ఏ రోజున నిర్వహిస్తారు? (2)
1.మార్చి 11 2.మార్చి 13
3.మార్చి 12 4.మార్చి 10

4.ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్షిప్-2017 ఆతిథ్య దేశం? (1)
1.జపాన్ 2.భారతదేశం
3.చైనా 4.దక్షిణ కొరియా

5.నావల్ స్ట్రైక్ బాలిస్టిక్ క్షిపణి "హర్మూజ్-2ను పరీక్షించిన దేశం? (4)
1.ఇరాన్ 2.ఇజ్రాయిల్
3పాకిస్తాన్ 4.ఇండియా

6.సరిహద్దు రక్షణ బలోపేతం చేయడం కొరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన కమిటీ? (1)
1.మహ్మద్ బషీర్ కమిటీ
2. జె.జె.టి. ముఖర్జీ కమిటీ
3.హెచ్.ఆర్.నాగేంద్ర కమిటీ
4. మధుకర్గుప్తా కమిటీ

7.ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్పై ఇంటర్నే షనల్ విజన్ జీరోకాన్ఫరెన్స్ను ఎక్కడ నిర్వహిం చారు? (3)
1.న్యూఢిల్లీ 2.చెన్నై
3.పుణె 4.కోల్కతా

8ప్రపంచ శాంతి ఇండెక్స్ 2017లో తొలి స్థానంలో ఉన్నదేశం? (1)
1.ఆస్ట్రియా 2.పోర్చుగల్
3.న్యూజిలాండ్ 4.ఐస్లాండ్

9ఇండియా-ఆఫ్రికా ప్రాజెక్ట్ పార్ట్నర్షిప్పై 12వ సీఐఐ ఎగ్జిమ్ బ్యాంక్ కాన్క్లేవ్ ఎక్కడ జరిగింది? (2)
1.న్యూఢిల్లీ 2.చెన్నై
3.పుణె 4.కోల్కతా

10.ఆపదలో ఉన్న మహిళల కొరకు 24X 7 టోల్ఫ్రీ హెల్ప్లైన్ నంబర్ "181ను ప్రారంభించిన రాష్ట్రం? (2)
1.అస్సాం 2.ఒడిషా
3.పశ్చిమ బెంగల్ 4.హర్యానా

11.భారత్లో మొట్టమొదటి నగదురహిత టౌన్షిప్ అయిన జీఎన్ఫ్సీ టౌన్షిప్ ఏ రాష్ట్రంలో ఉంది? (4)
1.మహారాష్ట్ర 2.గుజరాత్
3.పశ్చిమ బెంగాల్ 4.అస్సాం


12. 2017 గేట్ వే ఆఫ్ ఇండియా జియో ఎకానమిక్ డైలాగ్ ఆతిథ్య రాష్ట్రం? (2)
1.కేరళ 2.ఆంధ్రప్రదేశ్
3.కర్ణాటక 4.మహారాష్ట్ర

13.హమారి దరోహర్ పథకంలో భాగంగా కల్చరల్ హార్మోని కాన్క్లేవ్ను నిర్వహించనున్న కేంద్ర మంత్రిత్వశాఖ ? (4)
1.హోం 2.మైనారిటీ వ్యవహారాలు
3.మానవ వనరుల అభివృద్ధి
4.ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్

14.భారత్ బోధ్ (ఐడియా ఆఫ్ ఇండియా)అంతర్జాతీయ సమావేశం అతిథ ్య నగరం? (3)
1.పుణె 2.ముంబై
3.చెన్నై 4.న్యూఢిల్లీ

15.బ్రహన్ నృత్యా ంజలి 2017 డాన్స్ ఫెస్టివల్ ఆతిథ్య రాష్ట్రం? (1)
1.కేరళ 2.కర్ణాటక
3.తమిళనాడు 4.ఆంధ్రప్రదేశ్

16.స్వచ్ఛ భారత్ మిషన్ నూతన అంబాసిడర్ ఎవరు? (2)



1.శిల్పాశెట్టి 2.ప్రియాంకా చోప్రా
3.దీపికా పడుకొనే 4.కంగనా రనౌత్

17.ప్రపంచంలో కెల్లా పొడవైన ఎలివవేటెడ్ బైక్ మార్గం ఏ దేశంలో ప్రారంభించబడింది?(4)
1.జపాన్ 2.చైనా
3.ఫ్రాన్స్ 4.బ్రెజిల్

18.విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క నూతన అధికార ప్రతినిధిగా ఎవరు నియమితులయ్యారు? (3)
1.గోపాల్ బగ్లే 2.సుధీర్కుమార్
3.వికాస్ స్వరూప్ 4.పి.బాషయ్య

19.దేశంలో మొట్టమొదటి సోషల్ ఇన్నోవేషన్ సెంటర్ కాకాతీయ హబ్ ఫర్ సోషల్ ఇన్నోవేషన్ ప్రారంభించినరాష్ట్రం? (3)
1.తమిళనాడు 2.ఆంధ్రప్రదేశ్
3.తెలంగాణ 4.కేరళ

20.ప్రభుత్వ అధికారులకు అవినీతి వ్యతిరేక ప్రేరణ శిక్షణ తప్పనిసరి చేసిన రాష్ట్రం? (1)
1.అస్సాం 2.సిక్కిం
3.కేరళ 4.రాజస్థాన్

21.ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం? (2)
1.జార్ఖండ్ 2.బీహార్
3.మధ్యప్రదేశ్ 4.రాజస్థాన్

22.క్రీడాకారుల కొరకు భారత్లో మొట్టమొదటి విభిన్నమైన ప్రావీణ్యత కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు? (2)
1.తెలంగాణ 2.గుజరాత్
3.కేరళ 4.తమిళనాడు

23.ఐఎంసి రామకృష్ణ బజాజ్ నేషనల్ కోటా అవార్డు పొందిన స్వచ్ఛంద సంస్థ? (3)
1.అభినవ్ 2.అన్నామృత
3.అక్షయపాత్ర 4.స్వయం శిక్షణ

24.2017 న్యూజిలాండ్ గ్రాండ్ ప్రిక్స్ విజేత జెహన్ దరువల ఏ దేశానికి చెందినవాడు? (4)
1.పాకిస్థాన్ 2.నేపాల్
3.ఇండియా 4.అఫ్ఘానిస్థాన్

25.2016 వ్యాస్ సమ్మాన్ కోసం ఎవరు ఎంపికయ్యారు? (3)
1.విశ్వనాథ్ త్రిపాఠి 2.పద్మ సచ్దేవ్
3.సురేంద్రవర్మ 4.సునీతాజైన్

26.2016 నేషనల్ ఎంటర్ప్రె న్యూర్షిప్ అవార్డులలో బెస్ట్ ఐటీస్టార్టప్ ఆఫ్ ఇండియా అవార్డు గెలుచుకున్నస్టార్టప్?(2)
1.మిత్రా బయోటెక్ 2.జీవాంక్ష
3.లూసిడ్యుస్ 4.స్వధ ఎనర్జీస్

27.మెహికల్ టెక్నాలజీపై టాటా మోటార్స్ ఏ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది? (2)
1.ఇన్ఫోసిస్ 2.గూగుల్
3.మైక్రోసాఫ్ట్ 4.విప్రో

28.అన్ని ప్రైవేట్ పాఠశాలలకు సోలార్ సిస్టమ్ను తప్పనిసరి చేసిన రాష్ట్రం? (2)
1.పంజాబ్ 2.హర్యాన
3.రాజస్థాన్ 4.మధ్యప్రదేశ్

29.సెక్స్ రేషియా మానిటరింగ్ డాష్బోర్డు పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం? (4)
1.ఉత్తరప్రదేశ్ 2.హర్యాన
3.పశ్చిమ బెంగాల్ 4.రాజస్థాన్

30.2017 మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ ఆతిథ్య నగరం? (1)
1.లండన్ 2.టోక్యో
3.బెర్లిన్ 4.బార్సిలోనా

31.భారతదేశంలో మొదటి హిల్ స్టేషన్ సైకిల్ మార్గం ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు? (3)
1.పశ్చిమ బెంగాల్ 2.త్రిపుర
3.మిజోరం 4.త్రిపుర

32.తాజా వరల్డ్ వెల్త్ రిపోర్టు ప్రకారం ఇండియాలో అత్యంత ధనిక నగరం ఏది? (2)
1.బెంగళూరు 2.చెన్నై
3.ముంబై 4.న్యూఢిల్లీ

33.నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ కాంగ్రెస్ -2017 ఆతిథ్య రాష్ట్రం? (1)
1.పంజాబ్ 2.కర్ణాటక
3.మధ్యప్రదేశ్ 4.అరుణాచల్ప్రదేశ్

వైభవంగా నాగోబా జాతర

◆కౌస్లాపూర్‌లో భక్తుల పరవశింపచేస్తున్న పండుగ


నాగోబా జాతర దృశ్యం

మంచిర్యాలప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరల్లో ఒకటి నాగోబా జాతర. ఈ పండగ ప్రత్యేక సర్పజాతిని పూజించడమే. అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా(శేషనారాయణమూర్తి) పురివిప్పి నాట్యమాడుతాడని గిరిజనుల నమ్మకం. అమావాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడని, వారందించే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్యమవుతాడని గిరిజనులు విశ్వసిస్తారు. అదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవత. నాగోబా దేవాలయం ఆదిలాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కేస్లాపూర్ గ్రామంలో ఉంది. కేస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను రాష్ట్ర పండగగా ప్రకటించింది. కేస్లాపూర్ జనాభా 400కు మించదు. కానీ పండగ నాడు లక్షలాది మందితో అది జనారణ్యంగా మారుతుంది. యేటా పుష్యమాసము అమావాస్య రోజున జాతర ప్రారంభమవుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లు తుందని, రోగాలు మటుమాయమవుతాయని గిరిజనుల నమ్మకం.

▪పూర్వగాథ: నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పుకుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయిమోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్టలు కావాలో, సాంప్రదాయం కావాలో తేల్చుకోమనగా గౌరి సాంప్రదాయాలను లెక్కచేయకపోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతని కోసం వెతికిన గౌరి గోదావరిలోనే సత్యవసి గుండంలో కలిసిపోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దురాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తరువాత పెళ్లి అయిన ప్రతిజంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని చెప్పి నాగేంద్రుడు కేస్లాపూర్ గుట్టలోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కేస్లాపూర్ గ్రామంగా మారిపోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మించారు. ప్రతిఏటా పుష్యమాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమవుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వెత ఇంటిపేర్లు గల వారంతా మేస్రం వంశంలో వస్తారు.

గిరిజన తెగలు: వందలాది ఏళ్ల చరిత్ర ఉన్న నాగోబా జాతర ఆచార, వ్యవహారాలు చిత్రంగా ఉంటాయి. వందల ఏళ్ల క్రితం గిరిజనుల మూలపురుషులు కేవలం ఏడుగురు మాత్రమే ఉండేవారు. మూలపురుషులు నాలుగు శాఖలుగా విడిపోయి ఈ నాలుగు శాఖలలోని మొదటిశాఖలో మడావి, మర్సకోలా, కుద్మేల్, పూరు, పెందూర్, వెడ్మ, మోస్రం అనే ఏడుగురు సోదరులుండేవారు.

▪పండగ చేసుకునే పద్ధతి...! వృత్తుల ఆధారంగా 17 శాఖలుగా చీలిన మెస్రం వంశస్థులలోని కటోడాదివాకర్‌గాయికి, ఘూడియా సంకేపాయిలర్ వాడే శాఖల వారు కేస్లాపూర్ జాతరకు 16 రోజుల ముందు పుష్యమాస పౌర్ణమికి ఒక రోజు ముందు తమ కులదైవాన్ని పుష్య అమావాస్య రోజున అభిషేకించడానికి పవిత్ర గోదావరి జలం తేవడానికి కాలినడకన బయలుదేరి వెళతారు. ఇదే వంశంలోని మిగతా శాఖల వారు వారి వెంట వెళతారు. కానీ మిగతా ఏడు శాఖల వారు క్రమం తప్పకుండా వెళ్లాలన్నది నియమం. పై ఏడు శాఖలు ముందుగా నాగోబా ఆలయం చేరుకొని కలశం తీసుకొని గోదావరి నదికి బయలుదేరుతారు. వారికి ముందుగా పరధానతెగ, వాయిద్యగోండ్రు వాయిస్తూ ఉంటే వెనుక నుంచి గిరిజనులు వెళ్తుంటారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న కలమడుగు మండలం సమీపాన ఉన్న గోదావరినదిలో అస్తమడుగు వరకు అరణ్యం గుండా నడిచి వెళ్లి గోదావరి జలం కలశంతో తీసుకుంటారు. ఈ అస్తమడుగులో గిరిజనులు పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత ప్రత్యక్షమై దర్శనమిచ్చాడనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్రజలంగా గిరిజనులు భావిస్తుంటారు.


సిరికుంటలు: ఇచ్చోడ మండలం సిరికొండలోని గుగ్గిల్ల వంశీయులు మాత్రమే నాగోబా కోసం కుండలు తయారు చేయడం ఆచారంగా వస్తోంది. గుగ్గిల్ల వంశీయులకు మెస్రం వంశీయుల మధ్య తరతరాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. పుష్యమాసంలో నెలవంక కనిపించిన తరువాత మెస్రం వంశీయులు ఎడ్లబండ్లలో సిరికొండకు వస్తారు. అక్కడి గుగ్గిల్ల వంశస్థుడైన కుమ్మరి గుగ్గిల్ల పెద్ద రాజన్న ఇంటికి చేరుకొని కుండలు తయారు చేయాలని కోరారు. వంటల కోసం రెండు పెద్ద కుండలు, వాటి పై కప్పి పెట్టేందుకు పాత్ర, దీపాంతలు, నీటికుండలు కలిపి సుమారు 130కి పైగా కుండల తయారీకి ఆర్డర్ ఇస్తారు. మెస్రం వంశీయులు ఈ కుండల్లోనే గంగాజలాన్ని తీసుకురావడమే కాకుండా, వంటచేసి జాతరలో భక్తులకు భోజనం పెడతారు.

తిరుమలవాసుల దీక్షలకు ఫలితంఏదీ?


తిరుమల వాసుల దీక్షల్లో చిత్తూరు ఎంపి శివప్రసాద్

తిరుమల,ఫిబ్రవరి5 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో దశాబ్దాల తరబడి జీవనం సాగించుకుంటూ దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న 19డిమాండ్ల పరిష్కారానికి టిటిడి చొరవచూపుతుందా?లేక తిరుమ లవాసుల్లో ఉద్రిక్తతకు కారణమయ్యేలా వ్యవహరిస్తుందా??అనే ఉత్కంఠ అటు తిరుమలలో ఇటు తిరుపతిలో నెలకొంది. గత ఆరురోజులుగా న్యాయసమ్మతమైన డిమాండ్ల సాధనకోసం తిరుమల స్థానిక సంక్షేమసంఘం నాయకులు తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనం వద్ద దీక్షలకు పూనుకున్న విషయం విఠతమే. ఈ దీక్షలు సోమవారం ఆరవరోజుకు చేరాయి.తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు దీక్షలు విరమించేదిలేదని...విక్రమార్కుడి పట్టుసడలబోమని తిరుమల స్థానికులు భీష్మశపథం చేశారు. అంతేగాక అధికారపార్టీ నాయకులు చిత్తూరు ఎంపి డాక్టర్ శివప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ, టిటిడి బోర్డుసభ్యుడు చల్లారామచంద్రారెడ్డి హామీ ఇచ్చినా తిరుమలవాసులు దీక్షలను విరమించలేదు. దీంతో మంగళవారం(నేటి) సాయంత్రం వరకు గడువుకోరారు.తామే టిటిడి ఇవోతో చర్చలు జరిపి పరిష్కారంచేస్తామని ఇచ్చిన హామీతో అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. నిజంగా టిటిడి అధికారుల నుంచి సానుకూలత వస్తే మంచిదని లేకుంటే తిరుమల,తిరుపతిలే దుకాణాలు,హోటళ్ళు, వ్యాపారాల బంద్‌కు స్వచ్ఛందంగా పిలుపునిస్తామని మరోవైపు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాటిచర్చలు సానుకూలంగా జరగకపోతే పరిస్థితి మరోలా మారే సూచనలు కనిపిస్తున్నాయి. తమకు న్యాయం జరిగే వరకు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వద్దనుంచి దీక్షలనుంచి కదిలేదిలేదని తెగేసి చెప్పేశారు. తిరుమల నిర్వాసితులు,తిరుమల స్థానిక సంక్షేమసంఘం నాయకులు మునిరెడ్డి, జెకె, జెబి శ్రీనివాసులు, గిరిరాయల్, సత్యనారాయణ,రామ్మూర్తిరాయల్, దామోదరం,వెంకటేశ్,పెంచలయ్య, ప్రవీణ్‌రాయల్ తమ న్యాయమైన 19 డిమాండ్ల పరిష్కారానికి టిటిడి అధికారుల నుంచి ఎలాంటి భరోసా రాలేదని, కనీసం మానవతాదృక్పథంతో కూడా తమను పరామర్శించలేదని తిరుమలవాసులు వాపోతున్నారు. తిరుమలలో తరతరాలుగా స్థానికంగా వుంటూ వ్యాపారాలు చేసుకుంటున్న తమను పలురకాలుగా ఇబ్బందులకు గురిచేయడం మంచిదికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే వ్యాపారాలు చేసుకోలేక దివాళా తీయాల్సి వస్తుందని అన్నారు. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చివరగా అటు ప్రభుత్వంగానీ ఇటు టిటిడి అధికారులు, అధికారపార్టీ నేతల నుంచి సహకారం అందకపోవడంతో తమకు తామే న్యాయ ం కోసం తిరుపతికి దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తిరుమలవాసులు ఐక్యంగా దీక్షలు చేస్తుండటంతో అధికార టిడిపి నాయకులు ఇస్తున్న భరోసా కూడా నిర్వాసితులకు ఊరటకలిగించడంలేదు. దీంతో యధావిధిగా దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే దీక్షలు విరమింపజేసేందుకు అధికారపార్టీ నాయకులు చేస్తున్న ప్రయత్నాలేవీ పలించలేదు. స్థానికులు మాత్రం తమకు న్యాయంచేసేవరకు ఇక్కడే వుంటామని ప్రతిఘటించారు. మంగళవారం సాయ ంత్రం 4గంటలవరకు తమ సమస్యలు పరిష్కారం కాకుంటే తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తామని తిరుమల వాసులు ఉద్ఘాటించడంతో మంగళవారం సాయంత్రం తరువాత కార్యాచరణ వెల్లడించనున్నారు. నిజంగా తిరుమల,తిరుపతిలో బంద్ జరిగితే భక్తులకు,యాత్రికులకు ఇక్కట్లు తప్పవు.

తిరుమలలో ఆన్‌లైన్ బుకింగ్ గదులకూ అవస్థలే..



తిరుమలలో గదులు కేటాయించే సిఆర్‌వోలో ఏఆర్‌పి కౌంటర్

తిరుమల,ఫిబ్రవరి5 ప్రభాతవార్తప్రతినిధి: లక్షలాది మంది భక్తులు ఇష్టదైవం దర్శనానికి తిరుమలకు చేరుకుంటే కొన్ని గంటలు క్యూలైన్లలోనే నిరీక్షిస్తే ఏడుకొండలస్వామి దర్శనం అవుతుందిగానీ...గంటలుగంటలు నిరీక్షించినా తిరుమలలో వసతి పొందడం గగనమైపోతోంది. తిరుమలకు చేరుకున్న భక్తులు ఇటీవల కొద్దిరోజులుగా గదులు పొందడానికి ఇబ్బంది పడాల్సి వస్తోంది. అందునా ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకున్న భక్తులు తిరుమలకు చేరుకుంటే ఏఆర్‌పి కౌంటర్ వద్ద గదులకోసం నిరీక్షించడం టిటిడి పనితీరును తెలియజేస్తుంది. ఇందుకు తాజాగా గత శుక్రవారం తిరుమలలో జరిగిన డయల్ యువర్ ఇవో"కార్యక్రమానికి పశ్చిమగోదావరినుంచి పుణ్యవతి ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకుని కేవలం నాలుగునిమిషాలు ఆలస్యంగా రావడంతో ఎదుర్కొన్న చేదుఅనుభవం తార్కాణం. ఇలాంటివి షరామామూలేగా జరుగుతున్నాయి. ప్రత్యామ్నాయం చూపడంలో టిటిడి దృష్టిసారించలేదనే భక్తుల వాదన వినిపిస్తుంది.మూడునెలలక్రి ందట తిరుమలలో తనిఖీల్లో సిఆర్‌వో వద్దకు వచ్చిన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌కు కొందరు భక్తులు ఆన్‌లైన్ బుకింగ్‌చేసుకున్న గదులు తీసుకోవడం ఆలస్యమవుతోందని ఫిర్యాదుచేసిన సందర్భం వుంది. అప్పట్లోనే దీనిపై కొంత అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. టిటిడి ఛైర్మన్ భక్తులు గదులకోసం వేచివుండే సమయం తగ్గించాలని సూచించారు. అయినా ఈ విధానంలో ఎలాంటి మార్పురావడం లేదు. తిరుమలలో మొత్తం 7,300వరకు అతిధిగృహాల్లో, కాటేజీల్లో గదులు వున్నాయి. 50రూపాయలనుంచి 3వేలరూపాయలవరకు ఆన్‌లైన్‌లో గదులు వున్నాయి. ఇందులో ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద 1200నుంచి 1500వరకు గదులు కేటాయిస్తున్నారు.ప్రత్యేక పర్వదినాల్లో,రోజుల్లో ఈ గదుల కేటాయింపు వుండదు. మిగిలిన రోజుల్లో ఇలా ప్రతిరోజూ అడ్వాన్స్ బుకింగ్‌లో గదులు పొందిన భక్తులు ఆ తరువాత తిరుమలకు చేరుకుంటే ఆ బుకింగ్‌లో గదులు తీసుకోవడానికి కౌంటర్ వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చింది. తిరుమలకు వచ్చిన భక్తులు ఇచ్చే సూచనలు,సలహాలతో మరింత పారదర్శకంగా సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టిటిడి చెబుతున్నా ఆ దిశగా క్రిందిస్థాయి సిబ్బందిలో మార్పుకనిపి ంచడంలేదని పలువురు భక్తులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు.అంతేగాక ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న భక్తులు అదేరోజు కొన్ని అనివార్య కారణాలతో రాకుంటే ఆ గదులు కేటాయింపు ఏమవుతుందనేది దేవుడికే తెలియాలి. ఈ మధ్యకాలంలో తిరుమలలో సామాన్యభక్తులకంటే ధర్మకర్తలమండలి సభ్యులు చేస్తున్న సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు వున్న భక్తుల అవస్థలు మరీ వర్ణనాతీతంగా వున్నాయి. ఇప్పటికైనా ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న భక్తులు తిరుమలకు చేరుకున్న వెంటనే నిమిషాల వ్యవధిలో ఆలస్యమైనా గదులు కేటాయిస్తే కొ ంతవరకు సంతృప్తిచెందుతారని పలువురు భక్తులు అంటున్నారు.

'రియల్'కు పసుపు-కుంకుమ ఎఫెక్ట్

▪ మహిళా కూలీల కొరతతో నిలిచిన నిర్మాణాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పసుపు-కుంకుమ పథకం రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ పథకం పేరుతో మూడు రోజుల పాటు నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు తమ సొంత ఊళ్లకు వెళ్లిపోవడంతో పట్టణాలలో జరిగే నిర్మాణ రంగాలకు కూలీల కొరత వచ్చేసింది. దీంతో చాలా ప్రాంతాలలో నిర్మాణాలు ఆగిపోయాయి. వాస్తవానికి డ్వాక్రా సంఘాలకు కల్పించే ఈ సదుపాయం కూలీలకు ఎలా వర్తిస్తుందనే అనుమానం రావచ్చు. చాలామంది డ్వాక్రా సభ్యురాళ్లు కూలి పనులకు కూడా వెళ్తున్నట్టు సమాచారం. సంఘాల ద్వారా వచ్చిన డబ్బులు కుటుంబ అవసరాలకు సరిపోవడంతో వీరంతా కూలీ పనులకు వెళ్తున్నట్టు తెలిసింది. అలా వెళ్లిన వారంతా పసుపు కుంకుమ రూపంలో వచ్చే రూ. 10 వేల కోసం తమ ఊళ్లకు తిరుగు పయనమైనట్టు తెలిసింది. దీంతో భవన నిర్మాణాల యాజమాన్యాలు తలలు పట్టుకున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రజల్లో రివ్వున దూసుకుపోతున్నాయి. ముఖ్యంగా ఆర్థిక భరోసా పథకాలతో ఆయన ప్రజల మనస్సులను దోచుకుంటున్నారు. అందులో ముఖ్యమైనది పసుపు కుంకుమ పథకం. రా ష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా సంఘాల సభ్యులకు ఈ పథకం పేరుతో రూ.10 వేలను తిరిగి చెల్లించనవసరం లేనివిధంగా ఆర్థిక సహాయం చేస్తుండటంతో మహిళలంతా వేళం వెర్రిగా సంబంధిత కార్యక్రమానికి హాజరవుతున్నారు. మన జిల్లా విషయానికి వస్తే, డీఆర్‌డిఎ పరిధిలో 49,844 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీరికి అదనంగా నర్సీపట్నం, అనకాపల్లి, యలమంచిలి, భీమిలి, విశాఖపట్నం అర్బన్ పరిధిలో మెప్మా కింద మరో 2,69,680 మంది సభ్యులుగా ఉన్నారు. పొదుపు మహిళలకు మూడు నెలలుకు మూడు చెక్కులను అందించి మొత్తం సొమ్ముని సంఘాల ఖాతాల్లోకి చేరేలా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సంబంధిత చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. గ్రామీణంలో చాలా మంది మహిళలు డ్వాక్రా సభ్యులుగా ఉన్నప్పటికీ చాలామంది పట్టణాలకు కూలి పనుల నిమిత్తం తరలిపోతున్నారు. నిర్మాణ పనుల దగ్గర రోజుకి దినసరి కూలీ ఎంత లేదన్నా రోజుకి కనీసం రూ.300 కిట్టుబాటు అవుతుండటంతో చాలామంది ఆయా పనుల వైపు పరుగులు తీస్తున్నారు.

మున్సి'పోల్స్'కు సిద్ధం

▪కులాల వారీగా ప్రభుత్వానికి చేరిన ఓటరు జాబితా

▪ఎస్సీ, ఎస్టీ, బిసి ఓటర్ల వివరాలు సిద్ధం

▪మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ల రిజర్వేషన్ల కోసం ఎదురుచూపు

మంచిర్యాలప్రతినిధి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త: ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికలకు ముందే ముగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మున్సిపల్ అధికారులు ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తే ఈ నెలాఖరు లోపు ఎన్నికల నోటిఫికేషన్ వెలువరించే అవకాశం లేకపోలేదని అధికారులు భావిస్తున్నారు. మార్చి నెలలో ఎన్నికలు నిర్వహిస్తే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఉండడంతో ఎన్నికలకు వెళ్లాలా లేదా పార్లమెంట్ ఎన్నికల తర్వాత వెళ్లాలా అనేది రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలో స్పష్టమైన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

•రిజర్వేషన్ల టెన్షన్..!

మున్సిపాలిటీల పాలకవర్గం గడువు దగ్గరపడుతోంది. బల్దియా ఎన్నికలకు వెళ్లేందుకు మున్సిపల్ శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీల పరిధిలో సామాజిక వర్గాల వారీగా ఓటరు జాబితాను అధికారులు ప్రభుత్వానికి పంపించారు. మంచిర్యాల జిల్లాలోని 7 మున్సిపాలిటీల్లో వార్డులు, మున్సిపల్ చైర్మన్‌ల రిజర్వేషన్లు ప్రకటించేందుకు పూర్తి జాబితా ప్రభుత్వం వద్దకు చేరుకుంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉండడంతో రాజకీయపార్టీల్లో మున్సిపల్ ఎన్నికల వేడి రాజుకుంది. అయితే మున్సిపల్ ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే నిర్వహిస్తారా లేదా తర్వాత జరిపిస్తారా?అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు.

•మంచిర్యాల మున్సిపాలిటీలో ఓటర్ల వివరాలు :

మంచిర్యాల మున్సిపాలిటీలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మహిళల ఓటరు గణన పూర్తయింది. మంచిర్యాల మున్సిపాలిటీలో నిర్వహించిన సర్వే ఆధారంగా మొత్తం ఓటర్ల సంఖ్య 74,778 ఉండగా పురుషులు37203, స్త్రీలు 37556, ఇతరులు 19 మంది ఉన్నారు. ఇందులో బీసీ ఓటర్లు మొత్తం 50,818 ఉండగా పురుషులు 25,178, స్త్రీలు 25,639 ఉన్నారు. ఎస్టీలో మొత్తం ఓటర్ల సంఖ్య 1131 ఉండగా పురుషులు 546, స్త్రీలు 585 ఉన్నారు. ఎస్సీ మొత్తం ఓటర్ల సంఖ్య 7491 ఉండగా పురుషులు 3652, స్త్రీలు 3839 ఉన్నారు. రిజర్వేషన్ల అనుగుణంగా మిగిలిన ఇతరులు ఓసీలు 15,338 ఉన్నారు.

•రిజర్వేషన్లు ఎప్పుడో..?

మున్సిపల్ ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. మంచిర్యాల మున్సిపల్ ఓటరు జాబితా ప్రకారం చైర్మన్ పీఠం ఏ సామాజిక వర్గానికి అనుకూలంగా వస్తుందోనని నేతలు ఆందోళన చెందుతున్నారు. మంచిర్యాల మున్సిపాలిటీలోని 32 వార్డుల్లో కౌన్సిలర్ పదవికి పోటీ చేయాలని ఈ సారి భారీగా ఆశావాహులు ముందుకు వస్తున్నారు. రిజర్వేషన్ల ప్రకారం వార్డు కౌన్సిలర్లను ప్రకటించిన వెంటనే ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

అతివృష్టి, అనావృష్టిలతో,కుదేలైన పత్తి రైతున్న

✹జమ్మికుంట మార్కెట్‌లో సగానికి పడిపోయిన పత్తి అమ్మకాలు


జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన పత్తి

జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), ఫిబ్రవరి 04, ప్రభాతవార్త : దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద రెండోవ కాటన్ మోడల్ మార్కెట్‌గా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో 2018-19ఆర్థిక సంవత్సరంలో పత్తి దిగుబడులు, అమ్మకాలు సగానికి సగం పడిపోయాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే గత ఖరీఫ్ సీజన్‌లో మార్కెట్ క్షేత్రపరిధిలోని వందలాది గ్రామాల పరిధిలో అతివృష్టి.. అనావృష్టి.. చీడ పురుగుల ప్రభావం పత్తి పంట ఈ ప్రాంత రైతాంగాన్ని నిట్టనిలువున ముంచేసింది. గత సంవత్సరం అక్టోబర్ మాసం నుండి ప్రారంభమైన పత్తి దిగుబడులు ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో క్రయ విక్రయాలు గతంతో పోలీస్తే సగానికి పడిపోయాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) భారత ప్రభుత్వం పత్తి గ్రేడ్ ఎ రకానికి కనీస మద్దతు ధర 5450 ప్రకటించగా ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుండి ప్రతి నిత్యం కొద్దో..గొప్పో.. మద్దతు ధరలకు కొనుగోలు చేసి మిగత వేలాధి క్వింటాళ్ళ పత్తిని గ్రేడ్ ఎ, గ్రేడ్ బి, గ్రేడ్ సి గా విభజించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి... రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని 4500నుండి 5000రూపాయల లోపు లక్షలాధి క్వింటాళ్ళ పత్తిని కొనుగోలు చేసారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి కండి ధరలు బేళ్ళ ధరలు, పత్తి గింజల ధరలు స్థిరంగా ఉన్నాప్పటికి ప్రభుత్వ యంత్రాంగం, అజమాయిషీ కరువవడంతో ప్రవేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేసారు. ప్రైవేట్ వ్యాపారుల దోపిడి నుండి రైతాంగానికి ఆదుకోవడానికి భారత ప్రభుత్వం జమ్మికుంట లాంటి వ్యవసాయ మార్కెట్‌లలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. సిసిఐ అధికారులు పట్టణంలోని పలు జిన్నింగ్ మిలుల్లను లీజుకు తీసుకుని ఐదు మాసాల కాలంలో కేవలం 596క్వింటాళ్ళ పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. కాగా ప్రైవేట్ కాటన్ వ్యాపారులు 3లక్షల క్వింటాళ్ళ పత్తిని కొనుగోలు చేసారు. ప్రభుత్వ రంగ సంస్థ సిసిఐ 33లక్షల పత్తిని కొనుగోలు చేయగా ప్రైవేట్ వ్యాపారులు 168కోట్ల రూపాయల పత్తిని కొనుగోలు చేసారు. గతంతో పోలీస్తే ఈ ఆర్థిక సంవత్సరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ క్షేత్ర పరిధిలో పత్తిసాగు తగ్గిపోవడం వేసిన పంట అతివృష్టి... అనావృష్టితో.. దిగుబడి తగ్గిపోవడం పంటల మార్పిడి పేరుతో భూసారాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రచారం వల్ల ఈ ప్రాంతంలో రైతులు తక్కువ స్థాయిలో పత్తి పంటను వేయడంతో మార్కెట్‌లో సాగానికి సగం క్రయ విక్రయాలు తగ్గిపోయాయి. గ్రామాలలో రైతాంగం వద్ద ఇప్పటికి సుమారు 30శాతం మేలు రకమైన పత్తి వారి ఇళ్ళలో రాబోయే ఖరీఫ్ సీజన్‌లో పంటల పెట్టుబడుల కోసం అమ్ముకోవడం కోసం వారి ఇళ్ళలో నిలువ ఉన్నాయి. ఏది ఏమైనప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ పంట అయిన పత్తి సాగు రైతులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ మద్దతు ధరను 6000రూపాయలకు పైగా పెంచి రైతాంగాన్ని ఆదుకున్నప్పుడే ఈ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు ఆగిపోవడానికి ఆస్కారం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

టివి నటి శిల్పాషిండే కాంగ్రెస్‌లో చేరిక


ముంబైలో కాంగ్రెస్‌లో చేరుతున్న నటి శిల్పాషిండే

ప్రముఖ టీవీ నటి శిల్పాషిండే కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు సంజయ్ నిరుపమ్ ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ నేత చరణ్‌సింగ్ సప్రా కూడా పాల్గొన్నారు. షిండే (42) 1999లో టీవీ రంగంలో ప్రవేశించినప్పటికీ 'సోప్ ఒపేరా బాబీ' పాత్ర ద్వారా బాగా పాపులర్ అయ్యారు. 'బాబీజీ ఘర్ పర్ హై' సీరియల్‌లో అంగూరీ బాబీ పాత్ర ద్వారా శిల్పాషిండే తనను తాను నిరూపించుకున్నారు. ఆమె ఆ పాత్ర ద్వారా బాగా ప్రాచుర్యం పొందినప్పటికీ నిర్మాతలతో వచ్చిన విభేదాల కారణంగా 2016లో ఆమె ఆ టీవీషో నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత ఆమెకు బదులుగా ఆ పాత్రకు శుభాంగీ ఆత్రేను తీసుకున్నారు. ఇదిలా ఉండగా 2017లో శిల్పా షిండే రియాలిటీ టీవీ షో బిగ్‌బాస్ 11లో పాల్గొని విజేతగా నిలిచారు.

సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్డు ప్రమాదాల నివారణ

తడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి కృషి చేస్తున్నామని ఏపీ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్‌ఎవి ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా తడ మండలం భీములవారిపాళెం వద్ద 30వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీములవారిపాళెం రవాణా తనిఖీ కేంద్రం వద్ద ఎలక్ట్రానిక్ సేఫ్టీ మెసేజ్ డిస్‌ప్లే సిస్టంను ప్రారంభించారు. అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రహదారులపై స్పీడ్ కంట్రోల్ చేస్తూ తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారిస్తున్నామని అన్నారు. ఏపీలోని 13 జిల్లాలలో 49 స్పీడ్ గన్‌లు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందులో 13 స్పీడ్ గన్‌లు రవాణాశాఖ అధికారులకు, మిగిలిన 36 పోలీసుశాఖకు అందజేసినట్లు చెప్పారు. రహదారులపై ఓవర్‌స్పీడ్‌ను కనుక్కొని ఎప్పటికప్పుడు ఈ-చలానా ద్వారా రవాణాదారులకు హెచ్చరికలు చేస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ గన్‌లు ద్వారా వాహనాల వేగ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. నిర్దేశించిన వేగానికి మించి వాహనాలను నడిపితే ఆయా ప్రాంతాల్లో మొబైల్ ద్వారా తెలుసుకుంటామని, అనంతరం ఈ-చలానాలు పంపించి జరిమానా వసూలు చేస్తామన్నారు. దీని ద్వారా ప్రభుత్వ ఆదాయం పెరగడమే కాకుండా వేగనియంత్రణ సాధ్యపడుతుందన్నారు. ఎన్నికల్లో పోటీచేసేటప్పుడు, ప్రభుత్వ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు వెళ్లేటప్పుడు కోర్టుకు వెళ్లి ఉన్నారా, ఫైన్ కట్టి ఉన్నారా అనే ప్రశ్నలు ఎదురవుతాయని, ఈ సమస్యను ఎదుర్కోకుండా వేగనియంత్రణ పాటించడం ఎంతో మేలని ఈ సందర్భంగా జెటిసి చెప్పారు. స్పీడ్ గన్‌లతో పాటు ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని నియంత్రించడానికి బ్రీత్ ఎనలైజర్లు ఉపయోగిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఇటువంటివి 400 పరికరాలను పంపిణీ చేసి ఉన్నామని, ఇందులో 300 పోలీసుశాఖకు, 100 రవాణాశాఖకు కేటాయించామన్నారు.

2025కు ప్రమాద రహిత రాష్ట్రంగా ఏపి :

2025కల్లా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు లేకుండా నివారించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ప్రసాదరావు పేర్కొన్నారు. గత రెండేళ్లలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు అన్ని జిల్లాల్లోను జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

కొల్లేటి ప్రాంతం నుండి అంతర్జాతీయ

క్రికెట్ పోటీలకు ఎంపికైన యువకులు


అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన మోరు బాల రామాంజనేయులు,మోరు శ్రీరామ్

మండవల్లి,కృష్ణా,పిబ్రవరి 5(ప్రభాతవార్త): మట్టిలో మాణిక్యంలా అన్ని రంగాలలోను వెనుకబడిన ప్రాంతమైన కొల్లేటితీరం నుండి ఇరువురు సోదరులు అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల కొల్లేటి ప్రాంతం నందు అనందోత్సవాలకు అవధులు లేకుండా పోయింది.తమ ప్రాంతానికి చెందిన యువకులు అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో అటడం వారి సమరోత్సహానికి మార్గమైంది.కృష్ణా జిల్లా మండవల్లి మండలం కొల్లేటి తీర గ్రామమైన ఇంగిలిపాకలంక శివారు శ్రీరామ్‌నగర్ గ్రామానికి చెందిన మోరు బాల రామాంజనేయులు,మోరు శ్రీరాములు ఈ నెల 15వతేది నుండి 19వ తేది వరకు కొలంబోలో నిర్వహించే అంతర్జాతీయ క్రికేట్ పోటీలలో పాల్గొని అడనున్నట్లు తెలిపారు.బాల రామాంజనేయులు సీనియర్ విభాగంలో ఎంపిక కాగా శ్రీరామ్ అండర్ 19 విభాగం నందు ఎంపిక కావడం జరిగింది.యువకులు సమరోత్సహంతో క్రికేట్ నందు నైపుణ్యత చూపి కొల్లేటి ప్రాంతంతోపాటు కృష్ణాజిల్లాతోపాటు అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా పేరు ప్రఖ్యాతలు తేవాలని పలువురు ప్రముఖులు అభినందించారు.అభినందించినవారిలో మాజీఎమ్మెల్యే జయమంగళ వెంకరటమణ,ఘంటశాల వెంకటేశ్వరావు,మోరు రంగారావు,సైదు సత్యనారాయణ,భలే ఏసురాజు,జయమంగళ నాగమునేంద్ర తదితరులు వున్నారు.

గోహత్య ఆరోపణతో ఖాండ్వాలో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు



భోపాల్, ఫిబ్రవరి 5: మొఘత్ పోలీసులు కార్‌కలి గ్రామానికి చెందిన రాజు అలియాస్ నదీమ్, షకీల్, మూడో వ్యక్తి అజామ్‌లను ఆవును చంపారన్న ఆరోపణతో అరెస్టు చేసి నిందితులపై జాతీయ రక్షణ చట్టం విధించినట్లు ఖాండ్వా ఎస్‌పి సిద్ధార్థ బహుగుణ చెప్పారు. ఆవును చంపాడని నిందితులలో ఒకడైన రాజుపై ఇదివరకే కేసు ఉందని మొఘత్ పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి మోహన్ సింగూర్ చెప్పారు. ఆవును చంపారని సమాచారం అందడంతో పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకున్నారన్నారని ఆయన అన్నారు. పాడి ఆవు మృతదేహం లభ్యమైన చోట నుండి నదీమ్, షకీల్‌లు పారిపోవడానికి ప్రయత్నించారని ఆయన చెప్పారు. పట్టుబడిన నిందితులపై గోహత్య నిషేధ చట్టం కింద 4, 6, 9 సెక్షలను విధించామన్నారు. పోలీసు సూపరింటెండెంట్ సిఫారసుతో ఎన్‌ఎస్‌ఎ చట్టం ప్రకారం నిందితులను దీర్ఘకాలంపాటు నిర్బంధంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

పోలవరం పనులు వేగవంతం: సిఎం ఆదేశం

● ప్రారంభానికి సిద్ధమైన 4ప్రాజెక్టులు

విజయవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: సమయం తక్కువగా వుండడం వల్ల పోలవరం పనులను మరింత వేగవంతం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోపు డ్యాం పని పూర్తిచేయాలని నిర్దేశాలు జారీ చేశారు. రోజువారీ పనుల లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలన్నారు. అనుకున్న లక్ష్యాలను అందుకోవాలన్నారు. పోలవరం పనులు, ఇతర సాగునీటి ప్రాజెక్టులపై ఉండవల్లి ప్రజావేదికలో ఆయన సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వివిధదశల్లో పోలవరం పనులు ఏమేరకు పూర్తయినాయి, లక్ష్యాలు చేరుకున్నారా లేదా అని అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. మొత్తం ఇప్పట వరకు పోలవరం ప్రాజెక్టు పనులు 65.04% పూర్తయ్యాయని, హెడ్‌వర్క్స్ 55.37%, ప్రధాన డ్యాంలో 54.99 శాతం, స్పిల్‌వే, స్పిల్‌ఛానల్ తవ్వకాల పనులు 1115 లక్షల క్యూబిక్ మీటర్లకుగాను 953 లక్షల క్యూబిక్ మీటర్లు అంటే 85.5శాతం పనులు, కాంక్రీట్ పనులు 36.79 శాతం క్యూబిక్ మీటర్లకుగాను ఇప్పటికే 23.75



సమీక్షా సమావేశంలో ఏపి సిఎం చంద్రబాబు

లక్షల క్యూబిక్ మీటర్ల మేరకు అంటే 64.55 శాతం పనులు పూర్తి చేశామని సిఎంకు అధికారులు వివరించారు. కాఫర్ డ్యాంకు సంబంధించి 20.7శాతం పనులు పూర్తి చేశారన్నారు. వీటిలో కొన్ని కీలక ఘట్టాల్లో పనులు ఇంకా వేగవంతంచేసి ఏప్రిల్ నెలాఖరుకు పూర్తయ్యేలా అన్నివర్గాలు చేపట్టాలని సిఎం వారికి ఆదేశాలిచ్చారు. గోదావరిలో వరద నీరు రావడానికి ఇంకా 3 నెలల సమయం మాత్రమే వుందని, పోలవరం పనులు ప్రతిష్టాత్మంగా తీసుకుని, ఎర్త్‌వర్క్, కాంక్రీట్‌పనులు ముమ్మరం చేయాలని, ఎడమ, కుడికాలువ పనులు పూర్తి చేయాలని సిఎం సూచించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పురోగతి: మొత్తం అనుకున్న 62 సాగునీటి ప్రాజెక్టుల్లో ఇప్పటికే 19 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని, ఇంకా మరో నాలుగు ప్రాజెక్టులు ఇక ప్రారంభానికి సిద్ధమవుతున్నాయని సిఎం చెప్పారు. కెవిల్ రావ్ సాగర్ పులివెందుల ప్రాజెక్టు, కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు, గొల్లపల్లి రిజర్వాయర్ దిగువన మడకశిర బ్రాంచ్ కెనాల్, అడవిపల్లి రిజర్వాయర్ సిద్ధంగా వున్నాయి. ఈ 4 ప్రాజెక్టుల వ్యయం రు.3,665 కోట్లు, ఇప్పటికే రు.3333 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇంకా రు.332 కోట్ల వ్యయం చేయాలన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 1,70,090 ఎకరాల కొత్త ఆయకట్టు, 13,40,772 ఎకరాల స్థిరీకరణ జరుగుతుందని సిఎం వివరించారు. రు. 28,246 కోట్లతో మరో 26 ప్రజావసరాల పనులు పురోగతిలో వున్నాయని వీటివల్ల 11,87,588 ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని, 23లక్షలకు పైగా ఎకరాలు ఈ ప్రాజెక్టుల ద్వారా స్థిరీకరణ జరుగుతుందని సిఎం తెలిపారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పురోగతి: మొత్తం అనుకున్న 62 సాగునీటి ప్రాజెక్టుల్లో ఇప్పటికే 19 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని ఇంకా మరో నాలుగు ప్రాజెక్టులు ఇక ప్రారంభానికి సిద్ధమవుతున్నాయన్నారు కెవిల్‌రావు సాగర్ పులివెందుల ప్రాజెక్టు, కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు, వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తూ టన్నెల్స్ పనులు ప్రతివారం ఎంత చేశారో చెప్పాలని సిఎం అధికారులను ఆదేశించారు. మదన పలికి 5 కిమి దూరానికి కృష్ణాజలాలను చేరాయన్నారు. ఈ రాత్రికి, లేదా రేపటికి 50 క్యూసెక్కులు చేరతాయని అధికారులు వివరించారు. చెర్లోపల్లి రిజర్వాయర్ నుండి 150 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయని, చిత్తూరు సరిహద్దుకు 85 క్యూసెక్కుల నీరు, కుప్పానికి ఈనెల 25కల్లా నీరు చేరాలని సిఎం తెలిపారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి జి సాయిప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్సీలోకి చీరాల ఎమ్మెల్యే ఆమంచి..?

- ప్రకాశంలో టిడిపికి మరో షాక్?
- చక్రం తిప్పిన దగ్గుపాటి, బొత్స తదితరులు
- నేడు హైదరాబాద్‌లో జగన్‌ను కలిసే అవకాశం
- 13న జగన్ సమక్షంలో వైఎస్సార్సీ తీర్థం పుచ్చుకోనున్న ఆమంచి, మరో మాజీ ఎమ్మెల్యే?

ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు: ప్రకాశం జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార,ప్రతిపక్ష పార్టీలు బలమైన నాయకులను ఆకర్షించే పనిలో నిమగ్నమయ్యాయి. జిల్లాలో అధికార టిడిపికి ఊహించని షాక్‌లాంటి పరిణామం మంగళవారం చోటు చేసుకుంది. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు రుణక్ ఇచ్చేందుకు చీరాల ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. చీరాల ఎమ్మెల్యే అమంచి టిడిపినివీడి వైసిపిలో చేరుతారని కొద్ది కాలంగా ప్రచారం జరుగుతున్నప్పటికి అసెంబ్లీ జరుగుతున్న సమయంలో అకస్మికంగా తన వ్యక్తిగత ముఖ్యఅనుచరుల సమావేశం ఏర్పాటు చేయడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశం అయింది. మంగళవారం ఉదయం తన స్వగ్రామం పందిళ్లపల్లిలో తన ముఖ్య అనుచరులతో సమావేశమైన అమంచి టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరనున్నట్లు అనుచరులకు స్పష్టం చేసినట్లు సమాచారం. 2014 ఎన్నికల్లో స్వతంత్య్ర అభ్యర్థిగా ఆటోగుర్తుపై పోటీ చేసిన అమంచి టిడిపి అభ్యర్థి పోతుల సునీతపై గెలుపొందారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం చీరాలలో రాజకీయంగా జరుగుతున్న పరిణామాల అనంతరం సమస్యల పరిష్కారం కోసం అమంచి టిడిపి తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. అప్పటికే టిడిపిలో తనకు వ్యతిరేఖంగా ఉన్న అప్పటి టిడిపి ఇన్‌చార్జ్ పోతుల సునీత,మాజీ మంత్రి పాలేటి రామారావు వర్గాలతో కలిసి పయనించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికి 3 సంవత్సరాలుగా టిడిపిలో కొనసాగిన అమంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాజకీయంగా దగ్గరయ్యారని, తొలవిడత టిడిపి అభ్యర్థుల జాబితాలో అమంచి పేరును చీరాల అభ్యర్థిగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్న సమయంలో అమంచి పార్టీ మారడానికి రంగం సిద్ధం అయినట్లు జరుగుతున్న ప్రచారంతో టిడిపి నాయకులు ఉలిక్కిపాటుకు గురినట్లు సమాచారం. తనతో రాజకీయంగా విభేదిస్తున్న పోతుల సునీత వర్గానికి టిడిపి అధిష్టానం తగిన ప్రాధాన్యత ఇవ్వడం, ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టడం ద్వారా రెండవ అధికార కేంద్రాన్ని తయారు చేయడంతో టిడిపి అధిష్టానంపై అమంచి లోలోన రగిలిపోతున్నట్లు సమాచారం. టిడిపి అధిష్టానంపై ఆగ్రహంగా ఉన్న అమంచికి ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు మరింత ఇబ్బందికి గురి చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర తెలుగు మహిళాధ్యక్షురాలిగా తన రాజకీయ ప్రత్యర్థి ఎమ్మెల్సీ పోతుల సునీతకు అధినేత చంద్రబాబు ఎంపిక చేయడం అమంచికి మరింత ఇబ్బందిగా మారినట్లు సమాచారం. అటు పార్టీలో ప్రత్యర్థులు ఎదుర్కోవడంతోపాటు, రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ స్థానంలో వైసిపి అధికారంలోకి వస్తుందని సర్వేలు స్పష్టం చేయడం అమంచిని వైసిపి వైపు నడిపించడానికి కారణమవుతున్నట్లు సమాచారం. కొంత కాలంగా టిడిపిపై అసంతృప్తితో ఉంటుండంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమంచి సీరియస్‌గా తీసుకోలేదని జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో 30 వేల మార్కునుదాటి సభ్యత్వ నమోదు జరిగిన చీరాలలో 10 వేల లోపు టిడిపి సభ్యత్వ నమోదు జరగడానికి అమంచి టిడిపి అధిష్టానంపై ఆగ్రహంగా ఉండటమే కారణమని సమాచారం. పందిళ్లపల్లిలో కార్యకర్తలతో సమావేశమైన అమంచి టిడిపిని వీడటానికి, వైసిపిలో చేరబోవడానికి గల కారణాలను అనుచరులకు వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం. గతంలోవలె అందరు తనకు సహకరించి త్వరలో జరుగనున్న ఎన్నికల్లో చీరాలలో అమంచి కుటుంబం గెలుపుకు కృషి చేయాలని కోరినట్లు తెలుస్తోంది. అమంచి ముఖ్య అనుచరులుగా ముద్రపడిన కొందరు అమంచి ఏ నిర్ణయం తీసుకున్న తాము పాటిస్తామని, టిడిపిలో ఉన్న, వైసిపికి వెళ్లిన, ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన తమ సహకారం ఉంటుందని అమంచికి స్పష్టం చేసినట్లు సమాచారం. మరి కొందరు నాయకులు చంద్రబాబునాయుడితో చర్చించి సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా టిడిపిలోనే కొనసాగాలని, టిడిపినివదిలి వైసిపిలో చేరితే క్రమశిక్షణ కలిగిన టిడిపి కార్యకర్తలుగా తాము మీ వెంట నడవడం కష్టమవుతుందని, టిడిపికి రాజీనామాచేసే ముందు ఒక్కసారి అలోచించాలని కోరినట్లు సమాచారం.

చక్రం తిప్పిన దగ్గుపాటి,బొత్స?: అమంచి అధికార తెలుగుదేశం పార్టీని వీడి వైసిపిలో చేరాలనే నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోడల్లుడు, మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు, వైసిపి సీనియర్ నాయకులు, మాజీ పిసిసి అధ్యక్షుడు, అమంచి సామాజికవర్గానికి చెందిన బొత్స సత్యనారాయణ క్రియాశీలకపాత్ర పోషించినట్లు సమాచారం. పర్చూరు వైసిపి అభ్యర్థిగా తన కుమారుడు దగ్గుపాటి హితేష్ చెంచురామ్‌ను పోటీకి దించడానికి రంగం సిద్ధం చేసుకుంటున్న వెంకటేశ్వరరావు ప్రక్కనే ఉన్న చీరాల నియోజక వర్గంలో పట్టున్న అమంచిని టిడిపి నుండి వైసిపిలో వచ్చేలా మాట్లాడి ఒప్పించినట్లు కొంతకాలంగా రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. పర్చూరులో అమంచి సామాజికవర్గ అనుచరులు, చీరాలలో దగ్గుపాటి సామాజికవర్గం అండదండలు అమంచికి కలిసి వస్తుందనే ఉద్దేశ్యంతో పాటు, వైసిపిలో చేరితే సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ అధిష్టానం హామీ మేరకు అమంచి వైసిపిలో చేరాలనే నిర్ణయానికి వచ్చినట్లు రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది.

నేడు హైదరాబాద్‌లో వైసిపి అధినేత జగన్‌ను కలిసే అవకాశం: టిడిపిని వదిలి వైసిపిలోకి రావాలని నిర్ణయించుకున్న అమంచి కృష్ణమోహన్ వైసిపి అధినేత వైఎస్ జగన్‌ను బుధవారం హైదరాబాద్‌లోనిలోటస్‌పాండ్‌లోని స్వగృహంలో కలువనున్నట్లు సమాచారం. మాజీ మంత్రి దగ్గుపాటితోపాటు వైసిపి ముఖ్యులతో కలిసి జగన్ కలిసి పార్టీలో చేరికపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే జిల్లాలోని గ్రానైట్ కిల్లాగా పేరొందిన నియోజకవర్గానికి టిడిపి ఇన్‌ఛార్జ్ వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యేతో కలిసి ఈ నెల 13న జరుగనున్న వైఎస్ జగన్ ప్రకాశం జిల్లా పర్యటనలో అమంచి తన అనుచరులతో కలిసి వైసిపి తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం.

అమంచిని బుజ్జగించేందుకు రంగంలోకి దిగిన మంత్రి శిద్దా: చీరాల ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ టిడిపినివదిలి వైసిపిలో చేరబోతున్నారన్న సమాచారంతో టిడిపి అధిష్టానం అప్రమత్తం అయినట్లు సమాచారం. పందిళ్లపల్లిలోని తన స్వగృహంలో అమంచి పార్టీ మార్పుపై కార్యకర్తలతో చర్చిస్తున్నట్లు సమాచారం అందుకున్న టిడిపి పెద్దలు అమంచిని బుజ్జగించేందుకు మంత్రి శిద్దా రాఘవరావును చీరాల వెళ్ళాలని కోరినట్లు సమాచారం. అధిష్టానం ఆదేశాలతో మంగళవారం సాయంత్రం చీరాల చేరుకున్న మంత్రి శిద్దా నేరుగా పందిళ్ళపల్లి వెళ్ళి ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్‌తోపాటు కుటుంబసభ్యులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ఇలాంటి కేంద్ర ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు

- ఢిల్లీ కేంద్రంగా మమతా బెనర్జీ కోసం ఆందోళన
- ఎన్డియే చర్యల వల్ల దేశసమగ్రతకు భంగం
- మమత ఆందోళనను విరమింపచేసిన బాబు

అమరావతి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఇలాంటి కేంద్ర ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని పశ్చిమ బెంగాల్ మమతా బెనర్జికి జరిగిన అవమానం ఎన్డీయే చర్యలవలన దేశసమగ్రత భంగం కలిగిందని ఎన్డీఏను వదిలేప్రసక్తే లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత,ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేస్తున్న దీక్షకు మద్దతుగా సీఎం బాబు బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నా మమతా బెనర్జీ దీక్షకు మద్దతు తెలిపి మంగళవారం హుటాహుటిన అమరావతినుంచి పశ్చిమబెంగాల్‌కు బయలుదేరి వెళ్ళి ఆమెకు మద్దతు తెలిపి ఆమె దీక్షను విరమింపచేశారు. ఏపి, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల అభివృద్ధిని మోదీ సర్కార్ అడ్డుకుంటుందని బిజేపేతర రాష్ట్రాల పాలనలో సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజ్యాంగపరంగా న్యాయం అడిగితే కేంద్ర సంస్థలచే దాడులు చేయిస్తున్నారని ఇదిఎంతవరకు సబబని బాబు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.దేశవ్యాప్తంగా మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి 23 పార్టీలు ఏకతాటిపైకి వచ్చారని రాష్ట్ర హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి రాష్ట్ర పాలనను తీసుకుంటే చూస్తూ ఊరుకోమని ఆయన ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా సత్యాగ్రహ దీక్షకు దిగిన మమతా బెనర్జీ జాతీయస్థాయిలో అందరి మద్దతు లభించిందని రాజ్యాంగ పరంగా మోదీ వ్యవహరిస్తున్న తీరు దేశవ్యాప్తంగానే ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ పరంగా వ్యవహరిస్తూ అన్ని రాష్ట్రాల హక్కు లను భంగం కల్పించకుండా వ్యవహరించాలని బాబు పేర్కొన్నారు. కేవలం అధికారదాహంతో నరేంద్రమోదీ వ్యవహరిస్తున్న తీరు తెన్నులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని బాబు స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేపట్టిన దీక్ష రాజ్యాంగ పరమైందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏజెన్సీల సమన్వయంతో పనిచేయాలని కేంద్రాన్ని ప్రశ్నించే రా ష్ట్రప్రభుత్వాలపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా కేంద్ర సంస్థలను పురికొల్పి దాడులు చేయడం ఏమాత్రం సమంజసమని సీఎం బాబు ప్రశ్నించారు.

మానసిక వ్యాధికి అద్భుతమైన ఔషధం సంగీతం!

- ద్వారం కుమార్తె మంగతాయారు
- శతజయంతి పురస్కారాన్ని అందజేసిన ఉత్సవ కమిటీ
- ఘనంగా ముగిసిన సంగీత కళాశాల శతజయంత్యుత్సవాలు
- సంగీత సాధన చేస్తామన్న కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్

విజయనగరం,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మానసిక వ్యాధులతో బాధపడేవారికి సంగీతం ఒక అద్భుతమైన ఔషధంగా పని చేస్తుందని సంగీత కళానిధి పద్మశ్రీ డా. ద్వారం వెంకటస్వామినాయుడు కుమార్తె మంగతాయారు అన్నారు. తెలిసిన విద్యను విజ్ఞానాన్ని, విద్యను పదిమందికి పంచితే అది మరింత రాణిస్తుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల శతవార్షిక మహోత్సవాల ముగింపు కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తమ తాత సైన్యంలో పని చేసినప్పుడు ఒత్తిడిని అధిగమించేందుకు సంగీత సాధన చేసేవారని మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సంగీతం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. తమ కుటుంబాన్ని ఆదరిస్తున్న విజయనగరం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మహారాజ ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల శతజయంతి మహోత్సవాలు సందర్భంగా శతజయంతి పురస్కారాన్ని మంగతాయారుకు అందజేసారు. సంగీతం పట్ల ఆసక్తి పెరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. ఆఖరిరోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాల సమయంలో కలెక్టర్‌గా పని చేయడం అదృష్టమని ఇక్కడ తాను సంగీత సాధన చేస్తానన్నారు. సంగీతం పట్ల అభిరుచి ఉన్నప్పటికీ నేర్చుకోలేకపోయాయని, ఇప్పుడు నేర్చుకుంటానని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతిరాణి మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు జిల్లా పుట్టినిల్లు అని, ఇక్కడ జరుగుతున్న కార్యక్రమంలో ఇంతమంది సంగీత విద్యాంసులను చూస్తున్నప్పుడు ఎంతో ఆనందం కలిగిందన్నారు. తాను భరతనాట్యం, కూచిపూడి ఐదు సంవత్సరాలు పాటు నేర్చుకున్నానని, ఇప్పుడు వయోలిన్ నేర్చుకోవాలన్న ఆసక్తి కలిగిందన్నారు. ప్రతిరోజూ సంగీత కళాశాలకు వచ్చి వయోలిన్ నేర్చుకుంటానన్నారు. శతజయంతి పురస్కార గ్రహీత ద్వారం మంగతాయారు మాట్లాడుతూ సంగీత కళాశాలను వారానికొకసారి అధికారులువచ్చి తనిఖీ చేయాలని ఆమె సూచించారు. సంగీతం మంచి గురువులు వద్ద, ప్రతిభ ఉన్నవారి దగ్గర, సాంప్రదాయశక్తి ఉన్నవారి వద్ద మాత్రమే నేర్చుకోవాలన్నారు. విత్తనం చిన్నదైన వృక్షంగా మారి పండ్లు, ఫలాలు అందిస్తాయని అదేవిధంగా సంగీతం కూడా దశదిశలా వ్యాపించాలని ఆమె అన్నారు. వంద



ద్వారం వెంకటస్వామినాయుడు విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

సంవత్సరాల పండగకు నన్ను పిలిచి సత్కరించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దీనికి ముందు సంగీత కళాశాలలో పలు కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా కళాశాల అధ్యాపకులు ఎస్.గోపాలరావు నిర్వహణలో ఎన్. బాస్కరరావు, ఆర్.రాజేష్‌కుమార్, ఐ.లక్ష్మణరావు, ఎ.రఘు, ఎన్.గణేష్, ఎ. శ్రీను, ఎ.దుర్గాప్రసాద్, టి.గణేష్, టి.వెంకటేష్ తదితరుల నాదస్వర సమ్మేళనం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కళాశాల గాత్ర అధ్యాపకులు బి.ఎ.నారాయణ నిర్వహణలో ఆర్.పద్మాసని, ఎ.కె.మహాలక్ష్మి, ఐ.మోహార్‌లత, ఎం.వి రామసుద తదితరులు గురు సాంప్రదాయ గాత్ర సంగీత సమ్మేళనం సంగీత ప్రియులను అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బద్దల నరసింగరావు, ద్వారం వెంకటస్వామినాయుడు కుమారుడు శ్రీనివాస్ సంగీత కళానిధి పద్మశ్రీ డాక్టర్ ద్వారం వెంకటస్వామి నాయుడు విగ్రహావిష్కరణ చేసారు. ద్వారం మంగ తయారుకు శతజయంతి పురస్కారం అందజేశారు. చాగంటి కొండలరావు రచించిన ఫిడేల్ నాయుడు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, కళాశాల ప్రిన్సిపాల్ బురిడి అనురాధ పరశురాం, పలువురు అధికారులు, సంగీత విద్యాంసులు, ప్రముఖులు, ద్వారం శ్రీనివాస్, సంగీతాభిమానులు, కళాకారులు పాల్గొన్నారు.

అన్యాయంపై నిలదీద్దాం: చలసాని

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రతి ఒక్కరం నిలదీద్దామని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనసమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హర్షిణీ కళాశాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హోదా అమలును, విభజన హామీలను కేంద్రం విస్మరించి బడ్జెట్‌లోను అన్యాయం చేయడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకున్నారని, ప్రజల పక్షాన నిలిచి మలిదశ పోరాటానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈనెల 6న బైక్ ర్యాలీ, 8న జాతీయ రహదారిపై వాహనాల పరిశుభ్రం చేయడం, 10న మోడీ పర్యటనలో పగిలిపోయిన కుండలతో నిరసన వుంటుందని, పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకై సివిఎస్ రీడింగ్ రూమ్ ఆవరణలో రామ్ కిషన్‌జీ దీక్షకు తాము మద్దతుగా నిలుస్తామన్నారు. రాష్ట్రానికి ఏదో ఒరగబెట్టామని బిజెపి చేపట్టిన బస్సు యాత్రకు స్పందన కరువైందని, అమిత్‌షా ప్రసంగాన్ని జనం పట్టించుకోలేదన్నారు. ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం జరుగుతున్న ఉద్యమంలో పాత్రికేయులంతా భాగస్వాములు కావాలన్నారు. విలేకరుల సమావేశంలో సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యన్నారాయణ రాజు, హర్షిణి కళాశాల అధినేత గోరంట్ల రవికుమార్ పాల్గొన్నారు.

ఇది కర్షక.. కార్మిక సంక్షేమ బడ్జెట్

❖ ప్రభుత్వ చీఫ్‌విప్ డా.పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ కర్షక, కార్మిక సంక్షేమ వర్గాల బడ్జెట్ అని రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఃంచబడిన బడ్జెట్ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ డా.పల్లె రఘునాథరెడ్డి అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని వర్గాలను దృష్టిలో వుంచుకుని ఈ ఆర్థిక బడ్జెట్‌ను రూపొందించారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవకు రూ.5వేల కోట్లు కేటాయించడం విశేషమన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర సహకారం ఇవ్వకపోయినా సీఎం నిత్యం కష్టపడుతూ ఎన్నో ఆటుపోట్లకు గురైనా ఏపీని దేశంలో అగ్రభాగంలో నిలిపేందుకు యత్నిస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ భృతిని వెయ్యి నుంచి రెండు వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. డ్రైవర్స్ సాధికారత సంస్థకు 150కోట్లు, ఎంఎస్‌ఎం ప్రోత్సాహానికి రూ. 400 కోట్లు, పేదల కోసం ఇంటి స్థలాల భూసేకరణకు రూ.500కోట్లు, చత్రీయ కార్పోరేషన్‌కు రూ.50కోట్లు కేటాయించడం అభినందనీయమని పల్లె పేర్కొన్నారు.

జనసేనతో పొత్తుకు సిద్ధం

❖ ప్రజాశాంతిపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కె.ఎ.పాల్

అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీతో ఎన్నికల్లో పొత్తుకు ప్రజాశాంతిపార్టీ సిద్ధం. తమతో పొత్తులేకపోతే జనసేనకు సీట్లురావు. తమ్ముడు పవన్‌కళ్యాణ్‌కు తమతో పొత్తుపెట్టుకుంటేనే భాగుంటుందని మీరూ చెప్పండంటూ ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కె.ఎ.పాల్ వెల్లడించారు. మంగళవారం కె.ఎ.పాల్ అనంతపురంకు వచ్చిన సందర్భంగా అశోక్ నగర్‌లోని భూపాళెం కాంప్లెక్స్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వపథ కాల అమల్లో అవినీతిఎక్కువైంది. రాబంధుల పాలనలా ప్రజలను పీక్కు తింటున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా, రోడ్లు ఎంత అధ్వానంగా వున్నాయి. రోడ్ల గురించి ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదు. అభివృద్ధి, అవినీతి కార్యక్రమాలపై సీఎం చంద్రబాబుతో తాను చర్చకు సిద్ధం, చర్చకు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని కెఎపాల్ సవాల్ విసిరారు. 175 శాసనసభ స్థానాల్లో 73 స్థానాలు ప్రజాశాంతి పార్టీకి వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబుపాలనలోనూ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో అభివృద్ధే జరగలేదని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ ఎన్నికల బరిలో దిగుతుందని కలిసి వస్తే జనసేనతో పొత్తుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

విజయవాడ పశ్చిమలో జనసేన ప్రజాచైతన్య యాత్ర ప్రారంభం

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: జనంలోకి జనసేన అంటూ జనసేన పార్టీ సిద్దాంతాలను పార్టీ ప్రి మానిఫెస్టోను నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్రజాచైతన్య యాత్ర చేపట్టిన జనసేన పార్టీ కృష్ణాజిల్లా నాయకులు స్పీకర్స్ ప్యానల్ సభ్యులు పోతిన వెంకట మహేష్ మంగళవారం విజయవాడ చిట్టినగర్ సెంటర్లో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని 20 డివిజన్లలోవున్న ప్రధాన సెంటర్లలో ఈ ప్రచారం నిర్వహిస్తామన్నారు. ప్రచార రథంతోపాటు కళాకారులు ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎండగట్టేలా పాటలు, నృత్యరూపకాలు ప్రదర్శిస్తామన్నారు. ఓటు గొప్పదనాన్ని వివరించి నీతి, నిజాయితీలు గల పవన్ కళ్యాణ్‌ను గద్దెనెక్కించేలా ప్రచారం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం కోసం కరపత్రాలను, గోడ పత్రికలను పశ్చిమ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

సహాయ ఆచార్య పోస్టులు భర్తీచేయాలి:

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : రాష్ట్రంలోని 14 విశ్వ విద్యాలయల్లో 1108 సహాయ ఆచార్యుల ఉదో్యగాలు భర్తీ చేయడానికి 2017లో నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం, అభ్యర్థులకు అన్ని పరీక్షలు పూర్తయిన తరువాత ఇంటర్వ్యూలను నిర్వహించకుండా తాత్సారం చేస్తోందని వెంటనే ఆ పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు అన్నారు. విజయవాడలో రెండు రోజులుగా తమకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలిప్పించాలంటూ మంగళవారం రెండోరోజు అసోసియేషన్ ఆఫ్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ స్క్రీనింగ్ టెస్ట్ క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టగా అభ్యర్థులు చేస్తున్న నిరసన దీక్షకు ఆయన మద్దతుపలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వారికి ప్రభుత్వం ఉద్యోగాలివ్వలేదంటూ 3 వేల మంది ఆశావహులైన అభ్యర్థులు వాపోతున్నారని జరిగిన తాత్సారంతో వారి భవిష్యత్తు ఎంతో నష్టపోయారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వారికి ఉద్యోగాలిచ్చే దిశగా చర్యలు తీసు కోవాలన్నారు. ఇప్పటికే సిబ్బంది లేమితో కునారిల్లుతున్న విశ్వవిద్యాలయాల్లో వెంటనే ఈపోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వంతో చర్చించి తగు పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ ఎం విజయ్‌కుమార్, కార్యదర్శి బి రవికుమార్, కోటేశ్వరరావు, డి శ్రీనివాస్, ఎం రమణయ్య పాల్గొన్నారు.

ఇప్పటికీ కాంగ్రెస్ వాదినే

❖ టిడిపిలో చేరతానని చెప్పలేదు - పత్రికలే కథనాలు రాస్తున్నాయి

❖ రైతుల కష్టాలు తీర్చే హామీలు నెరవేరిస్తే టిడిపిలో చేరే విషయం ఆలోచిస్తా

❖ కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి

కోడుమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : మా కుటుంబం మొదటి నుంచి రైతుల పక్షపాతి, రైతుల సంక్షేమం కోసం మేము ఎందాకైనా వెళ్తామని మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. తామెప్పుడూ రైతాంగం అభివృద్ధిని, కార్యకర్తల బాగోగులను కాంక్షిస్తామన్నారు. లాలూచి రాజకీయాలు చేయనని, స్వార్థం కోసం పని చేయనని పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా కోడుమూరులోని సింగిల్‌విండో సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల భవిష్యత్ కోసం, వారి కుటుంబాలు బాగుండటం కోసం, అని వర్గాల ప్రజల సంక్షేమం కోసం, కార్యకర్తలను కాపాడుకునేందుకు కోట్ల కుటుంబం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. టిడిపిలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలపై విలేకర్లు ప్రశ్నించగా తాను టిడిపిలో చేరుతానని ఎప్పుడు, ఎక్కడచెప్పలేదన్నారు. పత్రికలు, మీడియానే కథనాలు రాస్తున్నాయని అన్నారు. తాను ఇప్పటికీ కాంగ్రెస్ వాదినే అన్నారు. అయితే రైతు బతుకుల బాగుకోసం ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి కొన్ని హామీలను ఆయన ముందుంచడం జరిగిందని చెప్పారు. వాటిలో ప్రధానంగా 20టిఎంసిల కెపాసిటితో గుండ్రేవుల ప్రాజెక్ట్ నిరా ్మణం చేపట్టడం, వేదవతి ప్రాజెక్ట్ నిర్మాణం, తుంగభద్ర ప్రాజెక్ట్ నుంచి ఆంధ్ర బార్డర్ వరకు పైపులైన్ వేయడం వంటి హామీలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయానని తెలిపారు. ఇవన్నీ రైతుల సంక్షేమం కోసమే తాను డిమాండ్ చేశానని, ఇందులో నా స్వార్థమేమీ లేదని అన్నారు. ఈ హామీలు నెరవేరితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుం దని, సాగునీటి కోసం రైతులు, మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు.



కర్ణాటకలో అక్రమ ఆయకట్టు విపరీతంగా పెరిగి పోయిందని, మన వాటా సాగునీరు రాకుండా అక్కడి రైతులు అడ్డుకుంటున్నారని చెప్పారు. దీనికి తుంగభద్ర డ్యాం నుంచి ఆంధ్ర బార్డర్‌కు పైపులైన్ వేయడం ఒక్కటే పరిష్కారమన్నారు. ఈ డిమాండ్లను అమలు చేస్తే టిడిపిలో చేరే అంశాన్ని ఆలోచిస్తానని అన్నారు. టిడిపియే కాదు బిజెపి, వైఎస్‌ఆర్ సిపి పార్టీలు కూడా తనను ఆహ్వానించాయని, అయితే టిడిపిలో చేరుతున్నట్లు పత్రికలు పదేపదే కథనాలు రాస్తున్నాయని, వాటితో నాకు సంబంధం లేదన్నారు. అయితే ఇక్కడ ఓ విషయం చెప్పాలని టిడిపిలో చేరుతున్నట్లు కథనాలు వస్తున్నా కాంగ్రెస్ పార్టీ పెద్దలు పార్టీ మారవద్దని ఒక్కమాట కూడా తనతో మాట్లాడలేదని అన్నారు.

అంతరిక్షం నుండి ఎప్పటికప్పుడు 'సమాచారం'

- కమ్యూనికేషన్ ఉపగ్రహాల ద్వారా భారత్‌కు ఎన్నో సేవలు
- జిశాట్ 31 ఆ తరహా ప్రయోగమే

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : అంతరిక్షం నుంచి ఎంతో విలువైన సమాచారం ఎప్పటికప్పుడు అందించడమే కమ్యూనికేషన్ ఉపగ్రహాల ప్రత్యేకత. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఇప్పటికి 39 కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ప్రయోగించింది. ప్రస్తుతం ప్రయోగించిన జిశాట్ 31 ఉపగ్రహం కూడా పూర్తి సమాచార ఉపగ్రహంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్ ఆధ్వర్యంలో ఫ్రెంచి గయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి ఏరియన్ 5 (విఎ 247) రాకెట్ ద్వారా ఈ జిశాట్ 31ని ప్రయోగించారు. బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ పి కున్హికృష్ణన్, ప్రాజెక్టు డైరెక్టర్ వి రామనాథన్ సహా పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు ఫ్రెంచిగయానాకు వెళ్లి ఈ ఉపగ్రహ ప్రయోగ ఏర్పాట్లలో పాల్గొన్నారు. జిశాట్ 31 ఉపగ్రహం గతంలో ఇస్రో ప్రయోగించిన ఇన్‌శాట్ 4సిఆర్, ఇన్‌శాట్ 4ఎ ఉపగ్రహాల పనికాలం పూర్తయిన తర్వాత ఆ సేవల కోసం రూపొందించి ప్రయోగించారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఈ జిశాట్ 31 ప్రయోగించే అవకాశం ఉన్నప్పటికీ చంద్రయాన్ 2 ప్రయోగాన్ని దృష్టిలో ఉంచుకుని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించారు. ఇస్రో ఏరియన్ రాకెట్ల ద్వారా మన ఉపగ్రహాలను ప్రయోగించడం ఇది 23వసారిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇస్రో చైర్మన్ కె శివన్ ప్రయోగానికి ముందు మాట్లాడుతూ ఎటిఎంలలో మెరుగైన సేవల కోసం కూడా జిశాట్ 31 ఉపయోగపడుతుందన్నారు. పి కున్హికృష్ణన్ కౌరు అంతరిక్ష కేంద్రంలో మాట్లాడుతూ ఇప్పటికే అంతరిక్షంలో ఉన్న 18 కమ్యూనికేషన్ శాటిలైట్ల తరపున అత్యాధునిక కెయు బాండ్ ట్రాన్స్‌పాండర్లతో కూడిన ఈ జిశాట్ 31 చేరి దేశానికి 15 సంవత్సరాల పాటు సేవలందిస్తుందని అన్నారు.



జిశాట్ 31 ఉపగ్రహం

అన్నా హజారే దీక్ష విరమణ

- నిరహారదీక్షను విరమింప చేసిన మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రులు
- ఆరుగంటల పాటు హజారేతో చర్చలు
- ఫడ్నవీస్ హామీకి సంతృప్తి చెంది దీక్ష విరమించానన్న హజారే
- 7వరోజు క్షీణించిన అన్నాహజారే ఆరోగ్యం



హజారే దీక్ష విరమింప జేస్తున్న మంత్రులు

రాలేగాన్‌సిద్ధి, ఫిబ్రవరి 5 : కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్త ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే చేపట్టిన నిరవధిక దీక్ష మంగళవారం విరమించారు. ఏడు రోజుల పాటు కొనసాగిన దీక్షను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఇద్దరు కేంద్ర మంత్రులు విరమింపజేశారు. హజారేను కలుసుకుని సుదీర్ఘ చర్చల అనంతరం ఆయనను దీక్ష విరమించేందుకు ఒప్పించారు. ఫడ్నవీస్, ఇతర మంత్రులతో జరిపిన చర్చలు సంతృప్తికరంగా ఉండటంతో నిరాహార దీక్ష విరమించాలని నిర్ణయించానని హజారే ప్రకటించారు. హజారే డిమాండ్‌లు నెరవేరేందుకు తాము అంగీకరించినట్లు ఫడ్నవీస్ తెలిపారు. లోక్‌పాల్ నియామక ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. హజారేతో జరిపిన చర్చల్లో కేంద్ర మంత్రులు రాధా మోహన్ సింగ్, సుభాష్ భమ్రే, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ పాల్గొన్నారు.


త్వరలోనే లోక్‌పాల్ ఏర్పాటు : ఫడ్నవీస్

త్వరలోనే లోక్పాల్‌ను కేంద్రం ఏర్పాటు చేస్తుందని ఫడ్నవీస్ హామీ ఇచ్చారు. లోక్‌పాల్ శోధన కమిటీ ఫిబ్రవరి 13న సమావేశమవుతుందని, సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని నిర్ణయించినట్లు ఫడ్నవీస్ తెలిపారు. దీనికోసం ఒక ఉమ్మడి ముసాయిదా కమిటీ వేయబడిందని, అది ఒక నూతన బిల్లును సిద్ధం చేస్తోందని తెలిపారు. తర్వాత సమావేశంలో ఈబిల్లు ప్రవేశపెడతామని ఫడ్నవీస్ తెలిపారు.ఆరుగంటల పాటు ఫడ్నవీస్‌తో చర్చలు జరిగిప తర్వాత అన్నా హజారే దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఇద్దరు సమావేశం పూరయిన తర్వాత లోక్పాల్ నియామకానికి సంబంధించి ఫడ్నవీస్ హామీ ఇచ్చినట్లు హజారే తెలిపారు. దేవేంద్ర ఫడ్నవీస్ చెప్పినదాంతో తాను సంతృప్తి చెందానని, తన డిమాండ్లకు వారు అంగీకరించినట్లు హజారే తెలిపారు.

జనవరి 30న దీక్ష ప్రారంభించిన హజారే : జనవరి 30న మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా హజారే లోక్‌పాల్‌కోసం నిరాహార దీక్ష ప్రారంభించారు. లోక్పాల్, లోకాయుక్తలను కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అవినీతి వ్యతిరేక సంస్థలను ఏర్పాటు చేయడంలో విఫలమైందని...గతంలో లోక్‌పాల్ ఏర్పాటుకు తాను చేసిన నిరసనకు మద్దతు తెలిపి 2014ఎన్నికల్లో బిజెపి లబ్ధిపొందారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, బిజెపి అధికారంలోకి రావడానికి లోక్‌పాల్‌పై నా ఆందోళనే కారణమని ప్రతి ఒక్కరికి తెలుసుసునని అన్నా హజారే చెప్పారు. ఈదీక్ష ఏడురోజుల పాటు కొనసాగింది.

ప్రజలు భక్తిభావంతో వ్యవహరించాలి

శ్రీవారిని దర్శించుకున్న సుభుదేంద్రతీర్థస్వామి



తిరుమల, ఫిబ్రవరి5, ప్రభాతవార్తప్రతినిధి : ప్రజలు భక్తిభావంతో మెలగాలని, దేవుడిపై భక్తివిశ్వాసాలు కలిగివుండాలని మంత్రాలయం రాఘవేంద్రమఠం పీఠాధిపతి శ్రీసుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం మంగళవారం ఉదయం ఆలయంవద్దకు చేరుకున్న శ్రీసుబుదేంద్రతీర్థస్వామి,ఆయన శిష్యులకు తిరుమల ఆలయ డిప్యూటీ ఇవో పి. హరీంద్రనాథ్,ఆలయ పేష్కార్ రమేశ్ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. మూలవిరాట్టుకును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకలు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు .మేల్‌ఛాట్‌వస్త్రం, శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

పాప ప్రాణం తీసిన అజాగ్రత్త



తిరుమల, ఫిబ్రవరి5ప్రభాతవార్త ప్రతినిధి : తల్లిదండ్రుల అజాగ్రత్త వల్ల ఆరేళ్ల చిన్నారి తిరుమల కల్యాణకట్టమూడంతస్థులభవనం పైనుంచి పడి మృతిచెందింది. ఈ విషాద సంఘటన మంగళవారం ఉదయం జరిగింది.చిన్నారి చంద్రిక (06)ఆడుకుంటూ మూడవఅంతస్థుపైకి వెళ్ళడంతో క్రిందకుచూస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. తల్లిదండ్రులు బ్రతుకుతెరువుకోసం ఇక్కడకు వచ్చి కన్నకూతుర్ని కోల్పోవడంతో ఆ తల్లిదండ్రుల విషాదం చుట్టుపక్కలవారిని కన్నీళ్ళపర్యంతం చేసింది. కర్నాటకరాష్ట్రం రాణిబిదనూరు గప్పినవరం గ్రామానికి చెందిన చంద్రకాంత్, దుర్గాదేవి ఉన్న ఊరిలో జీవనంలేక ఎనిమిదిసంవత్సరాల క్రిందట తిరుమలకు వచ్చారు. తొలుత స్థానికంగా ఓకాంట్రాక్టర్ వద్ద భవన కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసేవారు. ఆ తరువాత తిరుమలలో వీరికి పనులు లభించకపోవడంతో ఇక్కడే హోటళ్ళలో భార్యాభర్తలిద్దరూ సర్వర్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. స్థానికంగా టిటిడికి చెందిన షెల్టర్లలో బసచేస్తారు. యధావిధిగా మంగళవారం ఉదయం తల్లిదండ్రులు ఇద్దరూ కల్యాణకట్ట సమీపంలోని ఓహోటల్‌లో పనులకెళ్ళారు. వీరి కుమార్తె చంద్రిక సమీపంలోనే కల్యాణకట్ట పై ఆడుకుంటూ మూడంతస్థులపైనుంచి క్రిందకు చూసింది. ప్రమాదవశాత్తు క్రిందపడటంతో చిన్నారి మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు కుమార్తె మృతదేహం వద్ద బోరున విలపించారు. తిరుమల 2టౌన్‌పోలీసులు కేసు నమోదు చేశారు.

టెన్షన్..టెన్షన్ చిరుత కనిపించడంతో

భయాందోళనలో ప్రజలు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం, ర్యాలి, లొల్ల గ్రామాలలో మంగళవారం టెన్షన్ టెన్షన్.. చెట్టుపైనుండి పారిపోయిన చిరుత. అంకంపాలెంలో ఆపరేషన్ చిరుత ఫెయిల్. ర్యాలి గ్రామంలోని పొలాలలోకి చిరుత పయనం. ఆయాగ్రామాలలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు. ప్రజలు భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ పొలాలవైపు చూస్తున్నారు. అటవీ, పోలీసు శాఖలవారు చిరుతను పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం జంతుప్రదర్శనశాల ఎక్స్‌పర్ట్ శ్రీనివాసరావు, వెటర్నరీ వైద్యులు ఫణీంద్ర ఆధ్వర్యంలో గాలింపు చేపట్టారు. జిల్లా అటవీ శాఖాధికారి నందినీ సబారియా సోమవారం రాత్రి సంఘటనా స్థలానికి చేరుకుని అటవీశాఖాధికారులతో కలిసి చిరుతను పట్టుకునేందుకు అధికార్లను సమాయత్తం చేశారు. కాగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సోమవారం రాత్రి అంకంపాలెం గ్రామంలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశరు. చిరుతను పట్టుకునేందుకు ఊళ్లో లైట్లన్నీ ఆర్పివేయడంతో చిరుత చీకట్లో తప్పించుకుని పొలాల్లోకి పారిపోయింది. అధికార్లు ఎలాగైనా పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశరు. రెండోరోజు మంగళవారం కాకినాడ అటవీశాఖ రేంజ్ అధికారులు ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. అమలాపురం ఆర్‌డిఓ వెంకటరమణ, డిఎస్.పి రమణల ఆధ్వర్యంలో రెవెన్యూ, అటవీ సిబ్బంది నిరంతరం పులిని పట్టుకునేందుకు ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో రావులపాలెం అటవీ శాఖ అధికారి రవి, డిప్యూటీ రేంజ్ అధికారి కందికుప్ప సత్యనారాయణ, అటవీ బీట్ అధికార్లు చంద్రరావు, సత్యనారాయణ, శ్రీను, గోకవరం రేంజ్ రంగారావులు ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

సిఐ పవన్‌కిషోర్ వెల్లడి

తుని రూరల్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : సభ్యసమాజం సిగ్గుపడే రీతిలో ఒక మైనర్ బాలికపై వరుసకు తండ్రి అయ్యే వ్యక్తి అతిదారుణంగా అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన తూర్పుగోదావరి జిల్లా తుని మండలం తేటగుంట గ్రామంలో చోటుచేసుకుంది. చట్టాలు బలంగా రూపొందించి శిక్షలు కఠినంగా అమలుచేస్తున్నా కన్ను మిన్ను కానని కామాంధులు పైశాచికత్వంతో రెచ్చిపోతున్నారు. అభం శుభం తెలియని చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారు. తేటగుంట గ్రామానికి చెందిన తుట్టా శివకుమార్ ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు తునిరూరల్ సిఐ పవన్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితురాలిని తుని ఏరియా ఆసుపత్రికి వైద్యపరీక్షలు నిమిత్తం తరలించినట్లు తెలిపారు. తేటగుంట గ్రామంలో నిందితుడు శివకుమార్ కొంకాలంగా ఒక మహిళతో సహజీవనం సాగిస్తున్నాడని తెలిపారు. ఆ మహిళ ముందు భర్త కుమార్తె అయిన మైనర్ బాలిక పై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ముద్దాయి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని అతనిపై మానభంగం ఫోక్స్ యాక్టు ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. చట్టాలు కఠినతరంగా అమలవుతున్నాయని, ముద్దాయి నేరం రుజువు అయితే సమారు 20 సంవత్సరాలు వరకు జైలు జీవితం గడపాల్సి వస్తుందని వివరించారు. ఈ సంఘటనపై నిందితుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బాధితురాలికి పూర్తి రక్షణ కల్పిస్తామని తెలిపారు.

తిరుమల శ్రీగంధం వనంలో గజరాజుల బీభత్సం

- వనంలో భారీ నష్టం





తిరుమల, ఫిబ్రవరి5, ప్రభాతవార్తప్రతినిధి : ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారి నిత్యకైంకర్యాలకు అవసరమైన శ్రీగంధం (చందనం)సొంతంగా టిటిడినే తయారుచేసుకునే దిశగా పెంచిన తిరుమలలోని శ్రీగంధం వనంలో గజరాజులు బీభత్సం చేశాయి. తిరుమల పాపవినాశనం మార్గంలోని పార్వేటిమండపం అటవీప్రాంతంలో దాదాపు ఐదుసంవత్సరాల క్రిందట వంద ఎకరాల్లో టిటిడి శ్రీగంధం మొక్కలను నాటింది. ఈ మొక్కలు ఇప్పటికీ ఏపుగా అభివృద్ధిచెందుతున్నాయి. పార్వేటిమండపం ప్రాంతం శేషాచలం అటవీప్రాంతానికి ఆనుకునే వుండటంతో గజరాజుల సంచారం జరుగుతుంది. తాజాగా సోమవారం అర్ధరాత్రిదాటిన తరువాత అటవీప్రాంతం నుంచి గజరాజులు దారితప్పి శ్రీగంధం వనంలోకి జొరబడ్డాయి. దీంతో కొన్ని చెట్లు దెబ్బతినగా అక్కడ వున్న నీటిపైపులైన్‌లను ధ్వంసం చేశాయి. పైపులైను పూర్తిగా విరిగిపోయాయి. గతంలోనూ ఈ ప్రాంతంలో ఏనుగుల గుంపు బీభత్సం చేసిన విషయం విదితమే. మంగళవారం ఉదయం టిటిడి అటవీశాఖ సిబ్బంది, ఉద్యానవనవిభాగం సిబ్బంది శ్రీగంధం వనంలో ఏనుగుల సంచారం.,బీభత్సం పాదముద్రల ఆధారంగా గుర్తించారు. టిటిడి అటవీశాఖ డిఎఫ్‌వో ఫణికుమార్‌నాయుడు, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు శ్రీగంధం వనం వద్దకు చేరుకుని జరిగిన నష్టాన్ని పరిశీలించారు. రానున్న రోజుల్లో గజరాజులు వనంలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకునేవిధంగా టిటిడి చర్యలు చేపట్టనుంది.

బడ్జెట్‌లో ఇచ్చిన హామీల అమలుకు వనరులు..

చెప్పిన స్థాయిలో కనిపించడం లేదు

వైఎస్సార్సీ పిఎసి సభ్యుడు డిఎన్ కృష్ణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : బడ్జెట్ అమలుకు వనరులు వారి చెప్పిన స్థాయిలో కనిపించడం లేదని వైస్సార్సీ పిఏసి సభ్యుడు డి.ఎన్.కృష్ణ అన్నారు. మంగళవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాల్లో లెక్కలు చెప్పారన్నారు. ఓట్ ఆన్ అకౌంట్స్ బడ్జెట్‌లో పాలసీ మేటర్స్, కొత్త పథకాలు ప్రవేశపెట్టే అవకాశం కానీ ఉండదన్నారు. కానీ ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలను బడ్జెట్‌లోకి వస్తే వారు చేసిన దుబారాను కలుపుకుని ఏ విధంగా బడ్జెట్ ఉండబోతుందో అని భావించి ప్రవేశపెట్టిన్లు కనిపిస్తుందన్నారు. వారి మేనిఫెస్టోలో రైతు రుణమాఫి కేటాయింపులు లేవని, దానికి ఇంకా రూ.500కోట్లు ఇంకా చెల్లించాల్సి ఉందన్నారు. బడ్జెట్‌లో డ్వాక్రా రుణమాఫి కేటాయింపులు లేవన్నారు. నిరుద్యోగ భృతి కోసం యువనేత కింద అందకు అనుగుణంగా కేటాయింపులు లేవన్నారు. డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ కింద పదివేల ఇస్తామని ప్రకటించారు. రూ.1700 ... పదివేల రూపాయలు కానుక ... రుణమేనన్నారు. ప్రతిరైతుకు పదివేల రూపాయలు ఇస్తామని చెపినా దానికి కేటాయింపులు లేవు. బడ్జెట్‌లో సంఖ్యలు చూస్తే రూ.2,26,700 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో అప్పులు తీర్చడానికి మినహాయిస్తే రూ.2,11,260 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు ఉందన్నారు. బడ్జెట్‌లో అంకెలన్నింటిని చూస్తే అంతా అంకెల గారడీ కనిపిస్తుందన్నారు. ఏ రాష్ట్రానికైనా రెవెన్యూలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.60వేల కోట్ల రూపాయలలు వస్తాయని చూపుతున్నారు. ముందు బడ్జెట్‌లో రూ.20వేలు కోట్లు దాటిని సందర్భం లేదన్నారు.

మహిళలు ఎదురు తిరిగితే దాడులా ?

- రాప్తాడు వైఎస్సార్సీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఇతర నాయకులు

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికల ముందు లేనిపోని హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, మహిళలకు పసుపు-కుంకుమ కింద రూ.10వేలు ఇస్తున్నారని మహిళలు కచ్చితంగా టీడీపీకి ఓటు వేయాలని పాలతో ప్రమాణం చేయించుకుంటున్నారని ఇది ఏం పద్దతని దేశ చరిత్రలో ఇటువంటి సంఘటన ఎక్కడ చూడలేదని ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోందని రాప్తాడు వైకాపా సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితోపాటు ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త గోరంట్ల మాదవ్, తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్త పెద్దారెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త పీడీ రంగయ్య, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్తశంకర్‌నారాయణ, అనంతపురం పార్లమెంట్‌మహిళా విభాగం అధ్యక్షురాలు బోయగిరిజమ్మ, ఎమ్మెల్సీ ఎన్నపూస గోపాల్‌రెడ్డి, రాప్తాడు జడ్పిటిసి వెన్నపూస రవీంద్రరెడ్డి, వైకాపా నేత భూమామహానందరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాల 9 నెలలు అయ్యిందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. గతంలో డ్వాక్రా మహిళలకు పూర్తిగా రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఒక్కో సంఘానికి నాలుగు లక్షల నుంచి ఐదు లక్షల వరకు బాకీ పడ్డారన్నారు. ఎన్నికల సందర్భంగా పసుపు-కుంకుమ కింద రూ.10వేలు చెక్కులను మూడు విడతలుగా అందజేస్తామని చెప్పడం జరిగిందన్నారు. గ్రామాల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమం సరిగా జరగలేదని వాదించడంతో వారిపై దాడులు చేస్తున్నారన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు కాకుండా రౌడీషీటర్లు జన్మభూమికమిటీ మెంబర్లతో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారన్నారు. పాలతోనూ, మహిళల తాళిబొట్లతో ప్రమాణం చేయించడం ఏం పద్దతని ప్రశ్నించారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా.. ఎన్నికల సంఘం ఏమీ పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై జిల్లాలోని వైఎస్‌ఆర్‌సీపీ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు కలిసి ఎన్నికల సంఘాన్ని కలుస్తామన్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు చెక్కులను పంపిణీ చేసి వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని ప్రమాణం చేయించుకోవడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం దివాలాకోరుతనంతో ప్రజలను మబ్యపెడుతోందన్నారు. రాష్ట్ర ఖజానాను చంద్రబాబు దివాలా తీశారన్నారు. పసుపు-కుంకుమ కార్యక్రమాన్ని ప్రభుత్వం కార్యక్రమంలా కాకుండా పార్టీ కార్యక్రమంలా చేపడుతున్నారన్నారు. హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త గోరంట్ల మాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుకుంటోందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు ప్రజలు నిర్ణయిస్తారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసి గెలవాలనుకుంటే ప్రజలు సరైన సందర్భంలో బుద్ధి చెబుతారన్నారు. కార్పోరేటర్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. మహిళలకు చంద్రబాబు లేనిపోని హామీలు ఇస్తూ మోసం చేస్తున్నారన్నారు. ఈ హామీలన్నీ ఎన్నికల స్టంట్‌కోసమే నన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు సమన్వయం చేసుకుంటాం : డిజిపి

తిరుమల, ఫిబ్రవరి5, ప్రభాతవార్తప్రతినిధి : తెలుగురాష్ట్రాల్లో జరగనున్న సార్వత్రిక పార్లమెంట్,ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకుంటున్నామని తెలుగు రాష్ట్రాల డిజిపిలు వెల్లడించారు. శాంతిభద్రతలు సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలిపారు. తిరుపతిలో జరిగిన ఆరురాష్ట్రాల డిజిపిల సమావేశానికి హాజరయ్యేందుకు ముందు మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లుచేశారు. శ్రీవారిని దర్శించుకున్న డిజిపిలు, ఐపిఎస్ అధికారులు ఆర్‌పి ఠాకూర్, తెలంగాణా డిజిపి ఎం.మహేంద్రరెడ్డి, తమిళనాడు డిజిపి టికె రాజేంద్రన్, కర్నాటక డిజిపి నీలమణిరాజు,ఒడిశా డిజిపి ఆర్‌పి శర్మ, ఛత్తీస్‌ఘడ్ డిజిపి డిఎం అవంతి, తెలంగాణా హోం కార్యదర్శి రాజీవ్‌త్రివేది, ఆంధ్రప్రదేశ్ హోంకార్యదర్శి ఎఆర్ అనురాధ,అడిషనల్ డిజి వెంకటేశ్వరరావు వున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం,శేషవస్త్రం బహుకరించారు. వీరివెంట తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్, టిటిడి సివిఎస్‌వో గోపీనాథ్‌జెట్టీ వున్నారు.

ఇన్‌స్పైర్' జాతీయస్థాయి పోటీలకు నెరమెట్ల విద్యార్థిని ఎంపిక


- విద్యార్థి తయారుచేసిన మాన్యువల్ మొబైల్ చార్జర్'కు ప్రశంసలు



ఎంపికైన మ్యానువల్ మొబైల్ చార్జర్‌తో విద్యార్థిని యు.మమతతో గైడ్, ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు బి.రవికిషోర్

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ఇన్‌స్పైర్-మనక్'-2019 జాతీయ స్థాయి పోటీలకు అనంతపురం జిల్లా ఉరవ కొండ మండలం నెరమెట్ల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని యు. మమత ఎంపికైంది. విశాఖ పట్టణంలోని సీత మ్మ ధారలోగల ఎస్‌ఎఫ్ ఎస్ పాఠశాలలో ఈనెల 3,4, 5 తేదీల్లో జరిగిన ఇన్‌స్పైర్ మనక్ రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్ట్ కాంపిటీషన్‌లో పాఠశాల ఫిజికల్ సైన్సు ఉపాధ్యా యుడు బి.రవి కిషోర్ పర్యవేక్షణలో మమత తయారుచేసినే మ్యానువల్ మొబైల్ చార్జర్' అందరినీ ఆకట్టుకోగా నిర్వాహకులు విద్యార్థినికు జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల 13,14,15 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతాయని గైడ్ రవికిషోర్ తెలిపారు. కాగా విద్యార్థిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు మల్లికార్జున విద్యార్థిని మమతతోపాటు గైడ్ రవికిషోర్‌లను అభినందించారు.

హామీలన్నింటిని నెరవేర్చిన తర్వాతే ఎన్నికలకు..



అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

- ప్రధానమంత్రి ఫసల్‌బీమా అంతా ఫాల్స్
- పిఎం కిసాన్ పథకంతో ఎపికి ఒరిగేదేమీ లేదు
- అన్నదాతా సుఖీభవ ద్వారానే రైతు అభివృద్ధి
- అసెంబ్లీలో బాబు ప్రకటన

అమరావతి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త : ప్రధాన ప్రతినిధి : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టామని 2019-20సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పైనే రాష్ట్రప్రభుత్వం ప్రకటించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.అసెంబ్లీ సమావేశాలను పురస్కరించుకొని మంగళవారం ఆర్థిక శాఖమంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బాబు సుదీర్ఘ ప్రకటన చేశారు.ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం ఫసల్‌బీమా యోజన పథకం రైతుల సంక్షేమం కోసమేనని ప్రకటించి రైతులను మోసం చేసే ఫాల్స్ పథకమని బాబు ధ్వజమెత్తారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కిసాన్ పథకం అంటూ రైతుల వద్దకు వస్తుందని తాము అన్నదాత సుఖీభవకు రూ.500కోట్లు కేటాయించామని అవసరం ఉండే ప్రతిరైతుకు 10శాతం వడ్డీరేటు తక్కువతో రుణం ఇప్పిస్తామని కౌలు రైతులను ఆదుకుంటామని ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా కేంద్రం ఇచ్చేది బిక్షకాదని బాబు కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.గత ఎన్నికల్లో రైతులకు తాము 24వేల కోట్లు పంటరుణాలు మాఫీచేశామని రాష్ట్ర ఆర్థికపరిస్థితితో 4,5విడతల రుణమాఫీ జాప్యం జరిగిందని త్వరలో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని బాబు స్పష్టంచేశారు.అలాగే డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసి పావలా వడ్డి రుణాలతోపాటు తాజాగా పసుపు-కుంకుమ క్రింద రూ.4వేల కోట్లు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టంచేశారు. రైతే రాజ్యమనే చందంగా తాము నీటివనరులు పెంచి పంటల సాగు చేసుకోవడానికి ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.16852.27కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించామని ముఖ్యమంత్రి యువనేస్తం క్రింద ప్రస్తుతం నిరుద్యోగులకు ఇస్తున్న రూ.1000లను రూ.2వేలకు పెంచి రూ.1200కోట్లు కేటాయించామని ఆయన తెలిపారు.యువజన సాధికారత ద్వారా 4.3లక్షలమంది నిరుద్యోగులు లబ్దిపొందుతున్నారని బాబు పేర్కొన్నారు.దేశంలో శరవేగంతో అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ఏపి ఒకటని ఆయన గుర్తుచేశారు.రాష్ట్ర విభజన హేతుబద్దత లేకుండా జరగడం ఆదాయ-వ్యయాలను ఆస్తులు-అప్పులను సక్రమంగా కేంద్రం పంపణీచేయకపోవడమే రాష్ట్ర ప్రజలు నిరాస నిస్పృహాలతో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగులకు జీతభత్యాలు సాధరణ ఖర్చులను కూడా చెల్లించలేని పరిస్థితుల్లో అందరి సహకారంతో ప్రభుత్వాని నెట్టుకొస్తున్నామని రాష్ట్రాభివృద్ధిలో వరుసగా మూడేళ్ళు రెండంకెల వృద్ధి సాధించామని ఆయన స్పష్టంచేశారు.నదులు అనుసంధాన ప్రక్రియలో దేశంలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని ఈనేపధ్యంలోనే గోదావరి-కృష్ణానదులను అనుసంధానం చేసినట్లు ఆయన గుర్తుచేశారు.రాజధాని నగరం అమరావతికి 28,074మంది రైతులు స్వచ్ఛంధంగా భూములిచ్చారని 2,28,559మంది ఉదారంగా విరాళాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టంచేశారు.రాష్ట్రంలో మూడు అంతర్జాతీయ విమానాశ్రయాలు అభివృద్ధి చేసిన ఘనత తమప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.తీవ్ర ఆర్థికలోటు ఉన్నా సామాజిక పెన్షన్లు పదిరెట్లు పెంచామని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకమని బాబు గుర్తుచేశారు.ఈ తరహాలో చెప్పుకుంటూ పోతే 2014లో తాము అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు తమ ఎన్నికల హామీలను నెరవేర్చామని తాము రాబోయే ఎన్నికలకు రావడానికి పూర్తిస్థాయిలో హామీలు నెరవేర్చి ఎన్నికలకు వస్తామని బిజెపి,వైసీపి,మిగిలిన పార్టీలు తమ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని బాబు పేర్కొన్నారు.కేవలం అభివృద్ధి సంక్షేమం తెలియనివారు కూడా తమ పాలనపై ఆరోపించడం తగదన్నారు.గతంలో మిగిలిన ప్రభుత్వాలు ఏమిచేశాయని ఆయన నిలదీశారు.దేశంలోనే వ్యవసాయాం 2.4శాతముంటే,రాష్ట్ర వృద్ధిలో 11శాతం ఉందన్నారు.రాష్ట్రంలో కోటి ఎకరాల్లో ఉద్యాన పంటలుండడమే తన లక్ష్యమన్నారు.ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్ర రైతుల ఉత్పత్తులు ఎగుమతి కావడమనేది తన ఆకాంక్ష అనేది బాబు స్పష్టంచేశారు.

విద్యుత్ సంస్కరణలతో ధరలకు కళ్లెం

ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్

విజయవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి : విద్యుత్తు రంగంలో నష్టాలను తగ్గించి డిస్కంల ఆదాయం పెంచడంతో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విదు్యత్తును అందించగలుగుతున్నామని ఏపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్ అన్నారు. మంగళవారం విజయవాడ నోవాటెల్ హోటల్లో ఏపి ఎనర్జి ఇన్నోవేషన్ సమ్మిట్-2019 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలు ఖర్చును 86% నుండి 76శాతంకు తగ్గించ గలిగామన్నారు. ఈ ఏడాది స్వల్పకాలిక విద్యుత్‌కొనుగోలుకు ప్రయత్నం చేస్తున్నామని, విద్యుత్ వినియోగ చార్జిలు కొంత శాతానికి తగ్గించగలిగామనా న్రు. విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ తదితర విషయాలతో దురదృష్టవ శాత్తుచ నిపోఓయినా గాయాలైన వారికి నష్టపరిహారం అం దించడంలో కమీషన్ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇటీవల విజయనగరం జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడంతో వారికి ఒక్కొక్కరికి రు.5లక్షల నష్టపరిహారం మరియు రు.5లక్షల చంద్రన్న బీమామొత్తం రు.10లక్షలు అందించామన్నారు. విభజన తరువాత రాష్ట్రంలో విప్లవాత్మంగా తెచ్చిన మార్పులతో రాష్ట్రంలో సంస్కరణలు తెచ్చామని విద్యుత్‌చార్జిలు పెం చకుండా నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామన్నారు. దీనికి కృషిచేస్తున్న ప్రతి అధికారిని ఆయన అభినందించారు. హుద్ హుద్, తిత్లి తుఫాన్ వచ్చినప్పుడు విద్యుత్‌శాఖ యంత్రాంగం విశేష కృషి చేయడంతో విద్యుత్తు పునరుద్ధరణ వేగంగా జరిగిందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ఇంత వేగంగా ఎక్కడా విద్యుత్తు పునరుద్ధరణ జరగలేదన్నారు. ఎనర్జి కన స్రర్వేషన్ కార్పొరేషన్ ద్వారా గ్రామాల్ల విద్యుత్తు బల్బులన్నింటిని ఎల్ఇడీ బల్బులుగా మార్చడంతో విద్యుత్ బిల్లులు 50శాతం తగ్గాయన్నారు. రాష్ట్రంలో వున్న న్యాయ నిర్వహణ భవంతులని న్నంటిలో గ్రీన్ ఎలక్ట్రిసిటీని ప్రోత స్రహిస్తున్నామన్నారు. ఏపిని గ్రీన్ జ్యుడిషియరిగాప్రకటించాలని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్‌ను సభాముఖంగా కోరుతున్నామన్నారు. గాలి, నీరు లాగా ఎంతో ముఖ్యంగా విద్యుత్ ఈ రోఓజు ప్రధాన అవసరంగా మారిందని దానిని ఉచితంగ అందజేయడం తమ కల అన్నారు. విజయనగరం జిల్లా ఫెర్రో ఎల్లాయ్ పరిశ్రమకు చెందిన 35 కంపెనీలు విద్యుత్తు భారంతో మూతబడితే విద్యుత్తు రాయితీలు అందించి వాటిని తిరిగి ఏర్పాటు చేయడంతో వాటిమీద ఆధారపడిన 10వేల మంది ఉద్యోగులు, 30వేల కుటుంబాలు నేడు సంతోషంగా వున్నారన్నారు. విద్యుత్తు కోత లేకుండా అందించడంతో పనిదినాలు పెరిగి ఉత్పత్తి గణనీయంగా పెరిగి రాష్ట్రాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు. ఇంధన శాఖకార్యదర్శి అజయ్‌జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇన్నోవేషన్స్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. రాష్ట్రం ఇప్పటికే రెండంకెల వృద్ధిరేటు సాధిస్తూ ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రెండు సంవత్సరాలుగా రాష్ట్రం మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ప్రతిరోజూ 1.5 మిలియన్ కాల్స్ చేసి ప్రజలనుండి ప్రభుత్వ పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామన్నారు. 2019మార్చిలోగా అన్ని గ్రామ పంచాయితీల్లో ఎల్ఇడీ బల్బులు ఏర్పాటు చేస్తామనా న్రు. కార్యక్రమంలో నెట్‌క్యాప్ విసి, ఎండి ఎం కమలాకర్‌బాబు, ఏపి ట్రాన్స్‌కో సిఎండి కె విజయానంద్, విద్యుత్తు రంగ సలహాదారు కె రంగనాథన్, టెరి డైరెక్టర్ జనరల్ అజయ్ మాథుర్, ప్రముఖ విద్యుత్తు సంస్థల ప్రతినిథులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : అన్నివర్గాల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా విడపనకల్లు మండలంలోని పాల్తూరు, హావళిగి, గడేకల్లు గ్రామాల్లో పసుపు-కుంకుమ-2, ఎన్టీర్ భరోసా రెటట్టింపు పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరైన డ్వాక్రా సంఘాలకు చెక్కులు, పింఛన్ లబ్దిదారులకు నగదును పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలుచేసి ఆర్థిక లోటు తీర్చకుండా కక్షసాధింపు చర్యలకు దిగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన అనుభవంతో రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రోజుకు 16 గంటలు పనిచేస్తూ అహర్నిషలు ప్రజాసంక్షేమం గూర్చే ఆలోచిస్తున్నారన్నారు. తనను 25 సంవత్సరాలుగా రాజకీయంగా పెంచి పోషించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓట్లు వేసి ఆదరి ంచాలని మీ ఇంటికి చేతికొచ్చిన కొడుకులా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, కొట్టాలపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు గడేకల్లు భీమలింగచౌదరి, తహశీల్దార్ శంకరయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టెక్నాలజీ సభా అవార్డుకు ఎస్‌పి ఎంపిక

- మొదటిసారి ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు టెక్నాలజీ సభా అవార్డు
- కేరళలో 14,15న అవార్డు స్వీకరించనున్న కర్నూలు ఎస్‌పి డా ఫక్కీరప్ప



కర్నూలు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఆధునిక టెక్నాల జీని ఉపయోగించుకుని నేరాల నియంత్రణలో చొరవ చూపిం చిన కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప టెక్నాలజీ సభా అవార్డు లభించింది. బ్లాక్ చైన్ కేటగిరి కింద టెక్నాలజీ సభా అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. ఈ అవార్డును కేరళ రాష్ట్రంలోని లీ మెరిడిన్ కొచ్చిలో ఈ నెల 14-15 తేదిల్లో స్వీకరిం చను న్నారు. ఇండియన్ ఎక్స్ ప్రెస్ గ్రూప్స్ ఈ అ వార్డును బహుకరిస్తారు. దే శ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ఏజెన్సీలు ఈ గవర్నెన్స్‌లో ఎ లాంటి టెక్నాలజీని అమలు చేస్తున్నారో అనే అంశాలను పరిశీలించి కొత్త కొత్త టెక్నాలజీలను కనుగొన్న వారికి ఈ అవార్డులు ప్రధానం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు టెక్నాలజీ సభా అవార్డు రావడం ఇదే మొదటిసారి. అందులోను ఈ అవార్డును ఎస్పి డాక్టర్ ఫక్కీరప్ప ఎంపిక కావడం గర్వకా రణం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మొదటిసారిగా విశాఖ పట్నంలో డిసిపిగా పనిచేస్తున్నప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్ అనే (ఆర్‌టివిఎంఎస్) యాప్‌ను రూపొందించామన్నారు. ఈ యాప్ ద్వారా విశాఖపట్నం సిటిలోని అన్ని ప్రధాన లాడ్జీలు, వసతి గృహాల్లో ఎవరు వస్తున్నా రు, ఎవరు వెళుతున్నారు అన్నదానిపై ఈ యాప్ ను రూపొందించామన్నారు. ఈ యాప్ ద్వారా లాడ్జీ నిర్వహకులు తమ హోటళ్ళకు వచ్చే వారి ఆధార్ కార్డులు, ఫోటోలు, మొబైల్ నెంబర్, ఐడి కార్డు వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో ఈ యాప్‌లో నమోదు చేస్తారన్నారు. ఈ సమాచారం అంతా ఫెసియల్ సాఫ్ట్‌వేర్ ద్వారా అప్పటికే పోలీసు కంట్రోల్ రూమ్‌లో సిద్ధంగా ఉంచిన డేటాబేస్‌కు అనుసంధానం అవుతుందన్నారు. అందులో ఏవరైనా నేర చరిత్ర కలిగిన వారు ఉంటే వెంటనే తెలిసి పోతుందన్నారు. ఈ డేటాబేస్ సిస్టం ద్వారా సంబంధిత పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం అందించి అప్రమత్తం చేసి నేరాలను పసిగట్టడం జరుగుతుందన్నారు. విజిటర్ మానిటరింగ్ సిస్టమ్ యాప్ వల్ల ఉపయోగాలు : అంతరాష్ట్ర క్రిమినల్ గ్యాంగ్‌లు, మానవ అక్రమ రవాణా గ్యాంగ్, డ్రగ్స్ సరఫరా చేసే వాళ్లు, రౌడీ షీటర్లు తదితర నేరాలకు పాల్పడే వారిని పట్టుకోవడానికి వీలుంటుందన్నారు. విశాఖపట్నంలో ఈ యాప్ విజయవంతం కావడంతో కర్నూలు జిల్లాలోని అన్ని లాడ్జీల్లో కూడా విజిటర్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను ఉపయోగిస్తున్నామన్నారు. ఈ యాప్ ద్వారా నేరాలకు పాల్పడే వారిని ముందుగానే పసిగట్టి, నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. ఈ అవార్డు పొందిన జిల్లా ఎస్పి డాక్టర్ ఫక్కీరప్పని జిల్లా పోలీసుయంత్రాంగం, పలువురు పోలీసు అధికారులు అభినందించారు.

వాణిజ్యవేత్త జయరామ్ కేసులో స్థిరాస్తి వ్యాపారి రాకేష్‌రెడ్డి సహా ఇద్దరు అరెస్ట్

కేసుతో హతుని మేనకోడలు శిఖా చౌదరికి సంబంధంలేని తెల్చిచెప్పిన కృష్ణాజిల్లా ఎస్పీ

నందిగామ,ఫిబ్రవరి5,ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పారిశ్రామిక వేత్త జయరాం హత్య కేసులో కీలక నిందితులు స్దిరాస్ది వ్యాపారి కవకుంట్ల రాకేష్‌రెడ్డి, అతని ఇంటి వాచ్‌మాన్ దున్నే శ్రీనివాస్‌ను పోలీసులు నందిగామ పోలీసులు అరెస్ట్ చేసారు.నిందితులు ఇద్దరిని స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ప్రదర్శించారు.హత్య కేసు దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదని,ప్రస్తుతం పట్టుపడిన నిందితులు కాక ఇతరుల ప్రమేయం ఏమైనా ఉందా అనే దిశలో విచారణ సాగుతుందని ఎస్పీ తెలిపారు.కేసులో ప్రధాన నిందితుడు రాకేష్‌రెడ్డితో హతుని మేనకోడలు,మూతపడిన ఓ ఛానల్ వైస్ ప్రెసిడెంట్ పులవర్తి శిఖా చౌదరికి పరిచయాలున్నా,నేరంతో సంబంధం లేదని ఆయన స్పష్టం చేసారు.హత్యకు దారి తీసిన పరిస్థితుల గురించి వివరిస్తూ గత నెల31వ తేదిన ఇంచుమించు అర్ధరాత్రి సమయంలో నందిగామ మండల శివారు అయితవరం వద్ద 65వ జాతీయ రహదారి పక్కగా గుంటలోకి ఏపీ ఇజీ 0620 నెంబరు గల మారుతీ సుజికి సియాజ్ కారు తోసివున్నట్లు రాత్రి పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు.కారులో ఓ వ్యక్తి శవం పడివుండటాన్ని గమనించి,వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. నందిగామ సిఐ పి,వి.రమణ,ఆ వెంటనే డిఎస్పీ అత్తలూరి సుభాష్ చంద్రబోస్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.కారులో శవాన్ని పరిశీలించగా ముక్కు నుంచి నెత్తురు కారుతూ ఉండటాని న్ని గమనించారు.కారులో మృతుని సెల్‌ను గుర్తించి, అందులోని నెంబర్లు ఆధారంగా హతుని మామ గారయిన విజయవాడకు చెందిన గుత్తా పిచ్చయ్య చౌదరికి సమాచారం అందజేసారు.చౌదరి వచ్చిన తరువాత అతని ద్వారా మృతుడు వాణిజ్యవేత్త చిగురుపాటి జయరామ్‌గాను అతను అమెరికాలోని ఫ్లోరిడాలో ఉంటూ తెలంగాణా,ఆంధ్రాలో వ్యాపారులు చేస్తున్నట్లు తెలుసుకున్నారు. ఆ తరువాత కేసు దర్యాప్తును ప్రారంభించారు.ఈ క్రమంలో హతుని మేనకోడలు శిఖా చౌదరి ప్రమేయాన్ని,ఇతర వ్యాపార భాగస్వా ముల పాత్రను పోలీసులు తొలుత అనుమా నించారు.కేసు విచారణలో వున్న సమయంలో మంగళవారం వేకువ జామున నందిగామ శివారుల్లోని అనాసాగరం వద్ద ఇద్దరు అనుమానితు లు తెల్లరంగు నెంబరు లేని కారులో విజయవాడ వెళ్ళుతున్నట్లు సిఐ పివి రమణకు సమాచారం అందింది.వెంటనే ఆయన సిబ్బందితో వెళ్ళి కారును అడ్డగించగా కారులో ఇద్దరు వ్యక్తులు తమ పేర్లు రాకేష్‌రెడ్డి,శ్రీనివాస్‌లు తెలిపారు.తాము జయరాం ను చంపినట్లు వెల్లడించారు.వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా రాకేష్‌రెడ్డికి హతుని మేనకోడలు శిఖా చౌదరికి స్నేహ సంబంధా లున్నాయి. కొన్ని వ్యక్తిగత,వ్యాపార గొడవల్లో జయరాం జైలుకు వెళ్ళాడు.ఆ సమయంలో రెడ్డి,రామ్‌ల మధ్య సంబంధాలు పెరిగాయి. 2016లో రాకేష్ రెడ్డి జయరాంకుచెందిన బెట్లాస్ పోలిమర్స్ కంపెనీ లాకౌట్ అయింది.ఈ సమయంలో రూ.2.25కోటు రుణం తీసుకుని జయరామ్‌కు వడ్డీకి ఇచ్చాడు రాకేష్ రెడ్డి.2017లో మరల రూ. 1.12 కోట్లు అప్పును జయరామ్‌కు ఇచ్చాడు. తరువాత జయరామ్ అమెరికా వెళ్ళాడు.2018లో జయరాం తిరిగి ఇండియా వచ్చాడు.ఈ సారి జయరాం మరో రూ.80లక్షలు రెడ్డి దగ్గర అప్పుతీసుకున్నాడు.ఇందుకు ప్రతిగా తన ఇల్లు రాస్తానని జయరాం రెడ్డికి చెప్పాడు,అతను అమెరికాలో వున్న సమయంలోనే బెట్లాస్ పోలిమర్స్ కంపెనీకి సంబంధించిన వ్యవహారాల్లో తన కొడలు శిఖా పోన్ చేస్తుందని ఫోన్‌లో తెలిపాడు,శిఖా అతన్ని కలుసుకుంది.ఇద్దరి మధ్య మంచి స్నేహ సంబంధాలు కొంత కాలం కొనసాగాయి.అయితే తరువాత ఇరువురు నడుమ గొడవలు వచ్చినట్లు ఎస్పీ వివరించారు. ఈ నేపథ్యంలో మొత్తంగా తనకు ఇవ్వాల్సి న రూ.4.17కోట్లుకు వడ్డీ కలిపి రూ.ఆరుకోట్లు ఇవ్వాలని రెడ్డి జయరాంను కోరాడు.అయితే ఆ తరువాత నుంచి జయరాం ప్రత్యక్షంగాని, ఫోన్ ద్వారా గాని రెడ్డికి జయరాం అందుబాటులోకి రాలేదు.గత నెల29న జయరామ్ శిఖా ఇంటికి వచ్చాడని తెలుసుకుని ఫోన్ చేయగా అతను లిఫ్ట్ చేయలేదు.దాంతో వీణా అనే వేరే నెంబరుతో జయరామ్‌కు మేసేజ్ పెట్టి తన ఇంటికి రప్పించుకున్నాడు,.రెండు రోజుల పాటు డబ్బు కోసం అతనిపై వత్తిడి చేయగా అందుకు తాను నెలకు రూ.50లక్షలు ఇస్తానని జయరామ్ చెప్పాడు.అయితే 31వ తేది మధ్యాహ్న సమయంలో జయరాం తప్పించుకునే ప్రయత్నం చేయగా అతని రెడ్డి చేయి చేసుకున్నాడు,దవడపై పలుమార్లు కొట్టాడు,దాంతో ముక్కు నుంచి నెత్తురు కారుతుండగా జయరాం సోఫాలో పడిపోయాడు,రెడ్డి తన వాచ్‌మాన్ శ్రీనును పిలిచి జయరామ్ కాళ్ళు కదలకుండా పట్టుకోమనగా,అతని ముఖంపై దిండులు వేసి ఊపరి ఆడకుండా చేసి చంపాడు రెడ్డి.తరువాత నల్లకుంట సిఐ శ్రీనివాస్. ఇబ్రహింపట్టణం ఎసిపి మల్లారెడ్డిల సలహాను అనుసరించి హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసాడు.నిందితులు నేరం అంగీకరించినందున వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.హత్య కేసులో అందరు అనుమానించినట్లు శిఖాకు సంబందం లేదని,ఆమె నిందితురాలనటానికి ఆధారాలు లేవన్నారు.అయితే ఈ కేసు విచారణ ఇంకా సాగుతుందని,రాకేష్ రెడ్డిని పోలీసు కస్టడీకి కోర్టు ద్వారా తీసుకుని విచారిస్తామన్నారు.కేసు నుంచి శిఖారెడ్డిని తప్పించినట్లు వస్తున్న ఆరోపణలులో నిజం లేదన్నారు.ఆమెకు సంబంధించి అనేక వ్యక్తిగత విషయాలు విచారణ సందర్భంగా వెలుగులోకి వచ్చాయని,అవి కేసు పరిధిలోని కావని తెలిపారు.నిందితుడు తనకు తాను హైదారాబాద్‌లో పోలీసులకు లొంగిపోయారనే సమాచారం నిజం కాదన్నారు.

స్త్రీనిధిలో సొమ్ము ఏమైంది? పెట్రోల్ డబ్బాలతో ఆందోళన

- ఎంపిపి సహా రోడ్డుపై బైఠాయించిన మహిళలు



నిరసన తెలుపుతూన్న డ్వాక్రా మహిళలు

సీతానగరం ఫిబ్రవరి 5 ప్రబాతవార్త : మండలంలో డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు తమకు సంబందించిన స్త్రీనిదిలో సోమ్ము లెక్కల్లో కనిపించటంలేదంటూ రోడ్డుపై భైఠాయించారు. మునికూడలి పంచాయితీ పరిదిలో కల సుమారుగా 110 డ్వాక్రా సంఘాలకు చెందిన వీవో1,వీవో2, వెదుళ్ళపల్లి గ్రామాల్లో గత మూడు సంవత్సరాలుగా గ్రూపుకు 4వేల నుంచీ 7500ల రూపాయలు నగదును స్త్రీనిది ఖాతాలో జమ చేస్తూన్నామని అయితే అయా ఖాతాల్లో నగదు ఉండక పోవటం వల్ల తమ సంఘాల సభ్యులకు స్త్రీనిది ద్వారా రుణాలు అందకపోవటంపై విచారణ చేయగా తగినంత నగదు లేదని తెలిసిందని దీనిపై వివరణ కోరగా గత చాలా కాలంగా వివాదం జరుగుతూ రాజకీయ రంగు పలుముకుంది. దీనితో పాటు కోత్తగా ఏర్పాటు చేయబడిన వీవోల విషయంలో కూడా వివాదం చెలరేగింది వీటిపై సంబందిత అదికారులు విచారణ చేపట్టారు. విచారణలో బాగంగా స్త్రీనిది ఏజిఎమ్ ప్రసన్నలక్ష్మి విచారణకు రావాల్సి న దిగా అరోపణలు ఎదుర్కోంటూన్న వారిని స్త్రీశక్తి భవనం వద్దకు రావాల్సిందిగా అదేశించారు. సదరు అరోపణలు ఎదుర్కోంటూన్న వారు కార్యాలయానికి రాకపోవటంతో అక్కడకు చేరుకున్న బాదిత మహిళలు మద్యాహ్నాం రెండు గంటల వరకూ ఎదురుచూసి తమ గ్రామానికి చేరుకని మునికూడలి గ్రామంలో సీతానగరం రాజమహేంద్రవరం రహదారిపై టెంట్లు వేసి భైఠాయించారు. రూ 8లక్షల రూపాయలు అవినీతి జరిగిందంటూ వందకు పైగా మహిళలు తమకు న్యాయం చేయాలని తమ సోమ్ము తమకు ఇప్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. సుమారుగా ఐదు గంటల సమయంలో డ్వాక్రా ఏపిఎమ్ రోజ్ మాణిక్యం సిబ్బ ంది అక్కడకు చేరుకుని వారితో చర్చలు జరిపారు ఎంత సేపసటివారు వినకపోవటంతో అరోపణలు ఎదుర్కోంటూన్న రాయుడు సునీత, బండి పోశమ్మ, అంబటి జ్యోతిలలో పోచమ్మను ఏపిఎమ్ నిరసన తెలుపుతూన్న వారి వద్దకు తీసుకోచ్చారు. దీనిపై వివరణ ఇవ్వాలని బాదితులకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేసారు.


స్థంబించిన ట్రాఫిక్ : గత అరు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూన్నా న్యాయం జరుగలేదని అందుకే తమకు న్యాం చేయాలంటూ సబ్ కలెక్టర్ రావాలని, సంబందిత వీవోలను సస్పెండ్ చేయాలంటూ అందోళన చేపట్టడంతో స్థానిక ఎంపిపి చిట్టూరి శారద, మాజీ ఎంపిపి పెందుర్తి దేవదాస్, ఎంపీటీసీ కరుటూరి విశ్వనాథం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల కోండలరావు తదితరులు అక్కడకు చేరుకున్నారు. అందోళన చేస్తూన్న వారికి సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకులు పలివెల వీరబాబు మద్దతు తెలిపారు. సీఐ రవికుమార్, స్థానిక ఎస్సై ఎ వెంకటేశ్వర్రావులు స్థానిక రాజకీయనాయకులు మహాళలతో చర్చలు జరుపగా చివరకు సాయంత్రం ఏడు గంటల సమయంలో నిరసన విరమించారు. సంబందిత మహిళలపైన పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేపడతామని న్యాయం చేస్తామని హామీ ఇవ్వటంతో చివరకు అందోళన విరమించారు.

నిలిచిపోయిన వాహనాలు : డ్వాక్రా సంఘాల మహిళలు నిరసన చేపట్టటంతో ప్రదాన రహదారిపై సుమారుగా నాలుగు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. అందోళన నేపద్యంలో అంబెలెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. వందల సంఖ్యలో వాహనాలు నిలిచి పోయి ప్రయాణీకులు విద్యార్థులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురైనారు.

ఓటాన్‌ఎకౌంట్ కాదు ఓటమి భయం బడ్జెట్

- పార్థసారథి విసుర్లు

విజయవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిథి : అంతా లెక్కల గారడీ, అంకెలగారడీలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వుందని ఇది ఓటాన్ ఎకౌంట్ బడ్జ్జెట్ కాదని ఓటమి భయంతో టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిథి కొలుసు పార్థసారథి పెదవి విరిచారు. మంగళవారం విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన బడ్జెట్‌పై మాట్లాడుతూ జగన్ ప్రకటించిన నవరత్నాలను కాపీకొట్టి బడ్జెట్లో ప్రకటించారన్నారు. బాద్యతాయుతంగా పనిచేయాల్సి న ప్రభుత్వం కాకిలెక్కలతో బడ్జెట్‌ను రూపొందించిందని ఎలాగూ ఇంటికి వెళుతున్నాం కదా అనే భావనలో టిడిపి ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లుందన్నారు. రెవెనూ్య రిసిట్సు 2017-18లో రు.1,05,062 కోట్లు, 18-19కి రు.1,56,364గా చూపారని, ఈ ఏడాది రు.1.78 లక్షల కోట్లు వస్తున్నట్లు చూపారన్నారు. గ్రాంట్‌ఇన్‌ఎయిడ్స్ 17.108లో రు. 22,760 కోట్లు, 2018-19లో రు.60 వేల కోట్లు చూపారన్నారు. రు.48వేల కోట్లు అదనంగా రావడానికి వీలుంటుందా అనేది ఆలోచించాల్సి న అంశమన్నారు. 2018-19లో మొత్తం రిసీట్స్ రు.1,95,727 కోట్లు, 2019-20కి రు.2,25,705 కోట్లు వస్తుందని చూపారని, అంటే రు.30వేల కోట్లు ఎలా పెరుగుతుందో మాత్రం చెప్పలేదన్నారు. డ్వాక్రా మహిళలకు రు.2,400 కోట్లు ఇవ్వాల్సి వుంటే రు.1100కోట్లు మాత్రమే కేటాయించారని, రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బు లేదు కాబట్టి రు.1100 కోట్లు ఖర్చు కూడా చేయరని స్పష్టం చేశారు. నిరుద్యోగభృతి 2017-18లో రు.500 కోట్లు పెట్టి ఏమీ ఖర్చుచేయలేదని, 2018-19లో వెయికోట్లు కేటాయించి, ఈ ఏడాది రు.1200 కోట్లుగా చూపారన్నారు. అసలు నిరుద్యోగభృతికి కేటాయింపుల్లోనే మోసం చేసినట్లు ఈ కేటాయింపుల ద్వారా అర్థమవుతోందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టడంలో చంద్రబాబుది మొదటిస్థానం అని ఇప్పుడు రెండు లక్షల కోట్లు అప్పుందనా న్రు. ఐదువేల కోట్లతో అన్నదాత సుఖీభవ కేటాయంపులు ఎలా అమలు చేస్తారో చెప్పలేదన్నారు. బలహీన వర్గాలను మోసం చేయగలనని మరోసారి చంద్రబాబు నిరూపించారన్నారు. బిసిల విషయంలో చంద్రబాబు చేస్తున్న మోసం బడ్జెట్లో కేటాయింపు చూస్తేనే తెలుస్తోందన్నారు. కేవలం ఇది ఎన్నికలకోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌మాత్రమేనన్నారు. మూల నిధులు కేటాయింపులు లేకుండా బిసిలపైన కపట ప్రేమ నటిస్తున్నారని సిఎం చంద్రబాబును ఎండగట్టారు. 40 ఏళ్ళ అనుభవమున్న సిఎం వ్యవసాయ రంగాన్ని నాశనం చేయడానికి ఆ అనుభవాన్ని ఉపయోగించారని ఆరోపించారు. లక్షల కోట్ల దోపిడీ తప్ప రైతుల రుణమాఫీ చివరి విడతల చెల్లింపుల ప్రస్తావన మాత్రం లేదంటూ ఎత్తిపొడిచారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారథి

నేడు భారత్-కివీస్ తొలి టీ20





నేటి నుంచి న్యూజిలాండ్ గడ్డపై భారత్-కివీస్ మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. బుధవారం తొలివన్డే వెల్లింగ్టన్ వేదికగా భారత కాలమానం ప్రకారం మద్యాహ్నం 12.30గం.లకు ప్రారంభం కానుంది.

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: నేటి నుంచి న్యూజిలాండ్ గడ్డపై భారత్-కివీస్ మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. బుధవారం తొలివన్డే వెల్లింగ్టన్ వేదికగా భారత కాలమానం ప్రకారం మద్యాహ్నం 12.30గం.లకు ప్రారంభం కానుంది. ఇప్పటికే భారత్ టెస్టు, వన్డే సిరీస్‌లను గెలిచి చరిత్ర సృష్టించింది. టీ20సిరీస్‌ను కూడా గెలిచి మరోమారు తమసత్తా చాటాలని చూస్తోంది. అయితే కివీస్ టెస్టు, వన్డే సిరీస్‌లలో ఓటమిపాలై ఉండటంతో టీ20 సిరీస్‌ను ఎలాగైనా నెగ్గి పరువునిల బెట్టుకోవాలని యోచిస్తుంది. ఈనేపథ్యంలో రెండు జట్లు హోరాహోరీగా తలపడనున్నాయి. అయితే గత ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటే భారత్‌పై కివీస్‌దే పైచేయిగా ఉంది. న్యూజిలాండ్ గడ్డపై భారత జట్టు ఇప్పటివరకు ఒక్క టీ20 మ్యాచ్‌ను కూడా గెలవలేదు. 2008-09పర్యటనలో ధోని సారథ్యంలో టీ20 సిరీస్ ఆడిన టీమిండియా 0-2తో ఓడిపోయింది. వెన్నముక గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో న్యూజిలాండ్ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ టీ20 సిరీస్‌కు దూరం కావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. గప్తిల‌ దూరం కావడంతో అతని స్థానంలో ఆల్‌రౌండర్ జేమ్స్ నీషమ్‌ను న్యూజిలాండ్ జట్టులోకి తీసుకున్నారు. ఇక భారత్ విషయానికొస్తే కెప్టెన్ విరాట్ కోహ్లీకి సెలెక్టర్లు విశ్రాంతినివ్వడంతో రోహిత్ శర్మ నాయకత్వ బాధ్యతలను అందుకున్నాడు. చివరి రెండు వన్డేలతో పాటు న్యూజిలాండ్‌తో బుధవారం ఆరంభమయ్యే మూడు టీ20ల సిరీస్‌కు కూడా రోహిత్ శర్మనే నాయకత్వం వహించనున్నాడు. భారత్ ఎంఎస్‌ధోని, దినేశ్ కార్తీక్‌తో పాటు రిషబ్‌పత్‌లతో కలిపి ముగ్గురు స్పెషలిస్టు వికెట్ కీపర్లతో కివీస్‌తో పోరుకు సిద్ధమైంది. ఈటీ20 సిరస్‌లో రోహిత్ శర్మ మరో 36పరుగులు చేస్తే టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా రోహిత్ వర్మ నిలుస్తాడు.



సిరీస్ విజేత ఎవరో తేల్చేసిన సన్నీ

న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో బుధవారం నుంచి ఆరంభమయ్యే మూడు టీ20ల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంటుందని భారత మాజీ క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ఐదు వన్డేల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకున్న టీమిండియా ప్రస్తుతం మూడు టీ20ల సిరీస్‌పై కన్నేసింది. మూడు టీ20ల సిరీస్‌ను కూడా గెలుచుకుని న్యూజిలాండ్ గడ్డపై మరోసారి తన సత్తాను చాటుకోవాలని దాటుకోవాలని



టీమిండియా భావిస్తోంది. అయితే కనీసం టీ20 సిరీస్‌ను గెలిచి పరువు నిలుపుకోవాలని కివీస్ తహతహలాడుతోంది. ఈనేపథ్యంలో స్టార్‌స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గవాస్కర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో భారత జట్టు ఆతిథ్య న్యూజిలాండ్ కంటే బలంగా ఉందని, టీ20 సిరస్‌ను 2-1తేడాతో టీమిండియా కివీస్‌ను మట్టికరిపించే అవకాశం ఉందని గవాస్కర్ అంచనా వేశారు. అయితే గత ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటే భారత్ పై కివీస్‌దే పైచేయిగా ఉంది. న్యూజిలాండ్ గడ్డపై భారత జట్టు ఇప్పటివరకు ఒక్క టీ20 మ్యాచ్‌ను కూడా గెలవలేదు. 2008-09పర్యటనలో ధోని సారథ్యంలో టీ20సిరీస్ ఆడిన టీమిండియా 0-2తో ఓడిపోయింది. వెన్నముక గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో న్యూజిలాండ్ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ టీ20 సిరీస్‌కు దూరం కావడం భారత్‌కు కలిసొచ్చే అంశం.

ప్రధాన స్పిన్నర్‌గా కుల్దీప్

వెల్లింగ్టన్: మణికట్టు మాంత్రికుడు కుల్దీప్ యాదవ్ విదేశీ గడ్డపై టీమిండియా ప్రధాన స్పిన్నర్‌గా మారాడని కోచ్ రవిశాస్త్రి అన్నాడు. సిడ్నీ టెస్టులో అతడు తీసిన ఐదు వికెట్ల ఘనతను ఇందుకు ఉదాహరణగా చూపిస్తు న్నాడు. ఇప్పుడు మణికట్టు స్పిన్నర్లకే ప్రాధాన్యం ఉందని అశ్విన్, జడేజా కన్నా కుల్దీప్ ముందున్నాడని శాస్త్రి పేర్కొన్నాడు. ఇప్పటికే కుల్దీప్ ప్రధాన స్పిన్నర్. విదేశీగడ్డపై



ఆడుతున్నాడు. ఐదు వికెట్ల ఘనత సాధించాడు. విదేశీగడ్డపై ప్రధాన బౌలర్‌గా అవతరించాడు. మేం ఒక స్పిన్నర్‌తోనే బరిలోకి దిగాల్సి ఉంటే తొలి ప్రాధాన్యం అతడే. మిగతా వారికి అవకాశం ఉంది. కానీ కుల్దీప్ అందరికన్నా ముందున్నాడు. టెస్టులో అతడి బౌలింగ్ సంతృప్తికరంగా ఉందని రవిశాస్త్రి అన్నాడు. టీమిండియా నయావాల్ ఛతేశ్వర్ పుజారా స్టాన్స్‌ను కొద్దిగా మార్చేశామని రవిశాస్త్రి అన్నాడు. క్రీజులో నిలబడే విధానాన్ని కాస్త మార్చారని తెలిపాడు. ఇప్పుడొస్తున్న ఫలితాల కోసం మళ్లీ పుజారాను ఒక మ్యాచ్‌లో తప్పించేందుకు తాను సిద్ధమని వెల్లడించాడు. ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ తర్వాత అతడిని విశ్రాంతి తీసుకోవాలని సూచించా మన్నాడు.

బరిలోకి పాండ్యా సోదరులు

హైదరాబాద్: టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా, అతని సోదరుడు కృనాల్ పాండ్యాలు అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో తొలిసారి కలిసి బరిలోకి దిగనున్నారు. దీనికి న్యూజిలాండ్‌తో జరిగే మూడు టీ20ల సిరీస్ వేదిక కానుంది. పాండ్యా బ్రదర్స్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసినప్పటికీ ఇప్పటివరకు కలిసి ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే టీ20సిరీస్‌లో పాండ్యా బ్రదర్స్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇదే జరిగితే పాండ్యా బ్రదర్స్...అమర్‌నాథ్ బ్రదర్స్, పఠాన్ బ్రదర్స్ సరసన చేరనున్నారు. భారత్ తరుపు తొలి టెస్టు సెంచరీ సాధించిన లాల్ అమర్‌నాథ్ కుమారులైన మహిందర్ అమరనాథ్, సురీంధర్ అమర్‌నాథ్‌లు భారత్ తరుపున బ్రదర్స్‌గా తొలిసారి బరిలోకి దిగారు. అనంతరం ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్‌లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించి ఈ జాబితాలో చేరారు. పఠాన్ బ్రదర్స్ ఎన్నో కీలక మ్యాచుల్లో అదరగొట్టి భారత్‌కు చిరస్మరణీయమైన విజయాలందించారు. ఇందులో 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 59 పరుగుల భాగస్వామ్యంతో అందించిన విజయం హైలెట్. కాకతీయమో కానీ బరోడాకే చెందిన పాండ్యా బ్రదర్స్ ఇప్పుడు భారత్ తరుపున బరిలోకి దిగుతున్నారు. అయితే ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ సందర్భంగానే ఈ ఆల్‌రౌండర్ బ్రదర్స్ కలిసి బరిలో దిగాల్సి ఉండగా...కృనాల్‌కు తుది జట్టులో అవకాశం లభించలేదు. అనంతరం స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా కృనాల్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశారు. అయితే ఆ సమయంలో పాండ్యా గాయంతో జట్టుకు దూరమయ్యాడు. దీంతో ఇప్పటివరకు వీరు కలిసి బరిలోకి దిగే అవకాశం రాలేదు. కివీస్‌తోనైనా కలిసి బరిలోకి దిగుతారా లేదో వేచి చూడాల్సిందే. ఇక ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ తరుపున పాండ్యా బ్రదర్స్ అదరగొట్టిన విషయం తెలిసిందే.



చుక్కలు చూపిస్తున్నాడు

న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టులో ప్రధాన బౌలర్ పాత్ర పోషిస్తున్న జస్ప్రీత్ బుమ్రాపై దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. తన వైవిధ్యమైన బౌలింగ్‌తో ప్రపంచ టాప్ ఆటగాళ్లకు సైతం బుమ్రా చుక్కలు చూపిస్తున్నాడని సచిన్ కొనియాడారు. రాబోవు ప్రపంచకప్‌లో మరింత ప్రమాధకర బౌలర్‌గా ప్రత్యర్థి జట్టుకు వణుకు పుట్టించడం ఖాయమన్నాడు. ఈ ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో బుమ్రాతో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బందులు తప్పవని హెచ్చరించాడు. ఎప్పటికప్పుడు బౌలింగ్‌ను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతున్న బుమ్రా సక్సెస్ నాకేమి ఆశ్చర్యం కల్గించడం లేదు. నేను అతనితో గడిపిన సమయాల్లో బుమ్రాలో ఒక నిజాయితీ చూశా. ప్రధానంగా బౌలింగ్‌లో పరిణితి సాధించడంపై ఎప్పుడూ కష్టపడుతూనే ఉంటాడు. ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాళ్లను సైతం బుమ్రా తన బౌలింగ్‌తో బోల్తా కొట్టించడం ప్రశంసనీయం. అతనొక వైవిధ్యమైన బౌలర్...నిలకడగా వికెట్లు సాధించడం అతని ఖచ్చితమైన బౌలింగ్‌కు నిదర్శనం. అదే అతన్ని ప్రమాదకరమైన బౌలర్‌గా నిలబెట్టింది.

ఎలాంటి విభేదాలు లేవు

సెంచూరియన్: దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఆండిల్ పెహ్లువాకియాపై వర్ణ వివక్ష వ్యాఖ్యలు చేయడంతో పాకిస్తాన్ క్రికెట్ జట్టు కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్‌పై నాలుగు మ్యాచ్‌ల నిషేధం పడిన సంగతి తెలిసిందే. సఫారీలతో రెండో వన్డే సందర్భంగా పెహ్లువాకియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సర్ఫరాజ్ నిషేధానికి గురయ్యాడు. ఈక్రమంలోనే పాక్ వెటరన్ క్రికెటర్



షోయబ్ మాలిక్‌కు ఆ జట్టు పగ్గాలను అప్పజెబుతూ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే మాలిక్‌తో సర్ఫరాజ్‌కు సఖ్యత లేదనే వార్తలు హల్‌చల్ చేశాయి. వీరి మధ్య ఎప్పటు న్నంచో విభేదాలు నెలకొన్నాయనే ఊహాగానాలు వినిపించాయి. ప్రధానంగా సర్ఫరాజ్ సారథ్యంలో మాలిక్ ఆడటానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది ఆ వార్తల సారంశం. కాగా, దీన్ని తాజాగా సర్ఫరాజ్ ఖండించాడు.

ఈ షాట్‌కు పేరేంటి?

వెల్లింగ్టన్: ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన టీమిండియా యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్...కివీస్‌తో టీ20సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత జట్టు ప్రాబబుల్స్‌లో ఎంఎస్ ధోనితో పాటు దినేశ్ కార్తీక్, రిషబ్ పంత్‌లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. దాంతో భారత్ ముగ్గురు స్పెషలిస్టు వికెట్ కీపర్లతో కివీస్‌తో పోరుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే నెట్స్‌లో రిషబ్ పంత్ శ్రమిసు్తన్నాడు. అయితే నెట్ ప్రాక్టీస్‌లో రిషబ్ ఆడిన ఓ షాట్‌ను బిసిసిఐ తన అధికారిక ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఫాస్ట్ బౌలర్ వేసిన లెంగ్త్ బాల్‌ను బ్యాట్ తిప్పి మరీ వెనుకకు ఆడాడు రిషబ్. ఈ షాట్‌కు మీరు ఏపేరు పెడతారు అంటూ బిసిసిఐ ట్వీట్ చేసింది.



హైదరాబాద్ అథ్లెట్‌కు స్వర్ణం



హైదరాబాద్: జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ అథ్లెట్ బి.దివ్య అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. జైపూర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించిన ఆమె స్వర్ణంతో మెరిసింది. సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం వేదికగా జరిగిన 35ప్లస్ మహిళల 5కి.మీ పరుగులో దివ్య విజేతగా నిలిచింది. పరుగును ఆమె అందరి కంటే ముందుగా 24 నిమిసాల 35.16ౡ సెకన్లతో ముగించి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది.

పాండ్యాపై ప్రశంసలు..

ముంబయి: టీమిండియా యువ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యాపై వెటరన్ ఆఫ్ స్పిన్నర్ హార్భజన్ సింగ్ ప్రశంసల వర్షం కురిపిం చాడు. న్యూజిలాండ్‌తో చివరి వన్డేలో అతడి బ్యాటింగ్, బౌలింగ్ అద్భుతమని పేర్కొన్నాడు. హార్థిక్ ఫామ్ చూసి సంతోషిస్తున్నానని వెల్లడించాడు. కివీస్‌పై ఐదో వన్డేలో అతడు 22 బంతుల్లో 45 పరుగులు చేశాడు. భారీ సిక్సర్లు బాదేశాడు. అందులో హాట్రిక్ సిక్సర్లు ఉన్నాయి. బంతితోనూ రాణిం చి రెండు కీలక వికెట్లు తీశాడు. హార్థిక్ పాండ్యా బ్యాటు, బంతితో అద్భుతంగా రాణిం చాడు. అతడి ఫామ్ చూసి చాలా సంతోషిస్తున్నా.



చిన్ననాటి కల



న్యూఢిల్లీ: సుదీర్ఘకాలంగా క్రికెట్ జట్టుకు సేవలందించిన క్రికెటర్లలో గౌతం గంభీర్ ఒకడు. ప్రధానంగా భారత్ గెలిచిన రెండు ప్రపంచకప్ (2007, 2011 ప్రపంచకప్)ల్లో గంభీర్ సభ్యుడిగా ఉన్నాడు. ఈ రెండు ప్రపంచకప్ ఫైనల్లోనూ టాప్ స్కోరర్‌గా గంభీర్ నిలవడం ఇక్కడ మరో విశేషం. 2007టీ20 ప్రపంచకప్ ఫైనల్లో 75పరుగుల వ్యక్తిగత స్కోరు సాధించిన గంభీర్... 2011 ప్రపంచకప్ ఫైనల్లో 97పరుగులు చేసి భారత్ విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించాడు. అయితే భారత క్రికెట్ జట్టు ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉండటమనేది తన చిన్ననాటి కలగా గంభీర్ పేర్కొన్నాడు. ఒక్కసారి నా క్రికెట్ కెరీర్‌ను వెనక్కి తిరిగి చూస్తే చాలా సంతృప్తిగా ఉంది. నాకు రెండేళ్ల వయసు ఉండగా భారత్ జట్టు తొలి ప్రపంచకప్ అందుకుంది. కానీ స్కూల్ డేస్ నుంచి ప్రపంచకప్ గెలిచే భారత జట్టులో ఉండాలనేది నా డ్రీమ్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.